అనుదినం... జనస్వరం

# నవతెలంగాణ

www.navatelangana.com

శనివారం 18-01-2025 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 11 సంచిక : 18 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు వెల : 6.50



సింగపూర్ ఐటీఈ ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి

## సింగపూర్ ఐటీఈతో స్కిల్ వర్సిటీ ఎంవోయూ

### సీఎం విదేశీ పర్యటనలో తొలి రోజే కీలక ఒప్పందం

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలో తొలి రోజే కీలక ఒప్పందం చేసుకున్నారు. సింగపూర్ ఐటీఈతో స్కిల్ యూనివర్సిటీ ఎంవోయూ కుదిరింది. నైపుణ్యాల అభివృద్ధికి పరస్పర సహకారం ఇచ్చి పుచ్చుకోనున్నారు. విదేశీ పర్యటనలో భాగంగా తెలంగాణ రైజింగ్ టీమ్ శుక్రవారం సింగపూర్‌లో పర్యటించింది. ఈ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి వెంట ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీఎల్ వీ ఎస్ఎస్ సుబ్బారావు ఉన్నారు. శుక్రవారరం తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) క్యాంపస్‌ను సందర్శించింది. అక్కడ నిర్వహిస్తున్న స్కిల్ డెవెలప్ మెంట్ కోర్సులు, అధునాతన సదుపాయాలను పరిశీలించింది. అక్కడ శిక్షణను అందిస్తున్న దాదాపు 20 రంగాలకు చెందిన నిపుణులు, కాలేజీ సిబ్బందిని కలిసి మాట్లాడింది. అనంతరం ఐటీఈ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. హైదరాబాద్‌లోని ఫోర్త్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. వివిధ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా వివిధ కోర్సులు నిర్వహిస్తున్న తీరును ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. నైపుణ్యాల అభివృద్ధి (స్కిల్ డెవలప్‌మెంట్) శిక్షణలో భాగస్వామ్యం కోసం పరస్పర సహకారం అందించాలని కోరారు. ఐటీఈ ప్రతినిధి బృందం సానుకూలంగా స్పందించింది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో కలిసి పని చేసేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది.

చర్చల అనంతరం నైపుణ్యాల అభివృద్ధిలో కలిసి పని చేసేందుకు ఐటీఈ, స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందంపై యూనివర్సిటీ వీసీ సుబ్బారావు, సింగపూర్ ఐటీఈ ప్రతినిధి బందం తరపున అకడమిక్ అండ్ అడ్మిన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ పర్వేందర్ సింగ్, ఐటీ ఎడ్యుకేషన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ సంతకాలు చేశారు. త్వరలోనే ఐటీఈ ప్రతినిధి ...6లో

## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

ఉభయ సభల సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం

అదే రోజు ఆర్థిక సర్వే

ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్




13లో

## పట్టపగలు బ్యాంక్ లూటీ



మంగళూరులో రూ.12కోట్లకు పైగా విలువ చేసే ఆభరణాలతో పరార్

మంగళూరు : ఐదారుగురు సాయుధ దుండగులు మంగుళూరు శివార్లలోని ఉల్లాల్ తాలుకా కోటేకర్ బ్యాంక్‌పై పట్ట పగలు దాడి చేసి రూ.10 కోట్ల నుంచి రూ.12 కోట్ల విలువ చేసే ఆభరణాలను ఎత్తుకెళ్లారు.. వీరంతా ...13లో

## నా వ్యాఖ్యలకు కట్టుబడే ఉన్నా..



ప్రవర్తనా సూత్రాలను ఉల్లంఘించలేదు


అలహాబాద్ హైకోర్ట్ చీఫ్ జస్టిస్‌కు న్యాయమూర్తి శేఖర్ కుమార్ లేఖ

వీహెచ్‌పీ కార్యక్రమంలో ముస్లింలకు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యల కేసు

వివరాలు 3లో

# క్రాంతిదర్శి జ్యోతిబసు

### ప్రజాపోరాటంలో ఆయనది స్ఫూర్తిదాయక నాయకత్వం




మాట్లాడుతున్న ప్రకాశ్ కరత్

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఆ మహానేత రాజకీయ బోధనలు సందర్భోచితం

పశ్చిమ బెంగాల్ పురోగతికి దోహదం : 'జ్యోతిబసు సోషల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ సెంటర్' ప్రారంభ సభలో ప్రకాశ్ కరత్

నవతెలంగాణ–న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో కమ్యూనిస్టు ఉద్యమానికి జ్యోతిబసు ప్రతీక అని సీపీఐ(ఎం) సమన్వయకర్త ప్రకాశ్ కరత్ అన్నారు. శుక్రవారం పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని జ్యోతిబసు నగర్ (న్యూటౌన్)లో జ్యోతిబసు సోషల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ సెంటర్ మొదటి దశను ప్రకాశ్ కరత్ ప్రారంభించారు. సరిగ్గా ఏడాది క్రితం జనవరి 17న ఈ భవనానికి సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి శంకుస్థాపన చేశారు. అనంతరం వక్తలు కామ్రేడ్ సీతారాం ఏచూరి, కామ్రేడ్ బుద్ధదేవ్ భట్టాచార్యలను గుర్తు చేసుకున్నారు.

సెంటర్ చైర్మెన్ బిమన్ బసు అధ్యక్షతన జరిగిన సభలో ప్రకాశ్ కరత్ మాట్లాడుతూ.. 'జ్యోతిబసు సోషల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ సెంటర్'తో సామాజిక అధ్యయనాలు, పరిశోధనలు శ్రామిక ప్రజల విముక్తి కోసం పోరాటానికి, దేశ లౌకిక ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే పోరాటానికి వనరులను అందిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జ్యోతిబసు పేరు మీద ఉన్న ఈ కేంద్రం చేసే పరిశోధన ఆధారిత పనులు కార్మికుల ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి సహాయపడతాయని అన్నారు. "జ్యోతిబసు అనాగరికులని పిలిచేవారు అప్పుడు తలుపు వద్ద ఉన్నారు. ఇప్పుడు వారు అధికారంలో ఉన్నారు" అని కరత్ చెప్పారు. వారు దేశంలో మతతత్వ హిందూత్వ రాజ్యాన్ని స్థాపించాలనుకుంటున్నారన్నారు. జ్యోతిబసు బతికి ఉంటే, ఇప్పుడు ఈ చీకటి శక్తులకు వ్యతిరేకంగా పోరాటానికి నాయకత్వం వహించేవారని తెలిపారు. దేశ లౌకిక, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి మనం చేస్తున్న పోరాటంలో ఆయన రాజకీయ బోధనలు మనకు చాలా సందర్భోచితంగా ఉన్నాయని వివరించారు. ఇంగ్లాండ్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత, జ్యోతిబసు రైల్వేలలో ట్రేడ్ యూనియన్ నాయకుడిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారని ప్రకాశ్‌కరత్ తెలిపారు. తర్వాత కమ్యూనిస్ట్ ఉద్యమ వ్యాప్తికి దోహదపడటమే ...5లో

## 99 మంది పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ బ్రేక్

వేర్వేరు ప్రాంతాల్లో పోస్టింగ్

నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు



నవతెలంగాణ–నల్గొండ

నల్లగొండ జిల్లాలో 99 మంది పంచాయతీ కార్యదర్శులు ఎలాంటి అనుమతీ లేకుండా నెలల తరబడి విధులకు గైర్హాజరు కావడంతో కలెక్టర్ ఇలా త్రిపాఠి వారి సర్వీస్‌ను బ్రేక్ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పంచాయతీ కార్యదర్శులు మండల పరిధిలోని ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి అనుమతీ లేకుండా విధులకు హాజరు కావడం లేదు. దాంతో కలెక్టర్ ఇలా త్రిపాఠి వారి సర్వీస్‌ను బ్రేక్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. పంచాయతీ కార్యదర్శులు తిరిగి విధుల్లోకి చేరేందుకు కలెక్టర్ వద్దకు రాగా.. గైర్హాజరైన రెండు నెలల కాలానికి సర్వీస్ బ్రేక్ చేస్తూ వారికి వేర్వేరు ప్రాంతాల్లో పోస్టింగ్ ఇచ్చారు. కలెక్టర్ నిర్ణయంతో భవిష్యత్‌లో రెగ్యులరైజేషన్, ఇంక్రిమెంట్స్, పెన్షన్ల విషయంలో ...13లో

# సబ్‌ప్లాన్ ప్రకారమే నిధులు ఖర్చు చేయాలి

### ప్రతినెలా శాఖల వారీగా వివరాలు ఇవ్వాలి : అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు



నవతెలంగాణ–హైదరాబాద్‌బ్యూరో

ప్రభుత్వంలోని అన్ని శాఖల్లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం ప్రకారమే సకాలంలో నిధులు ఖర్చు చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారుల్ని ఆదేశించారు. శుక్రవారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు తీరుపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. సబ్‌ప్లాన్ చట్టం ప్రకారం శాఖల వారీగా చేసిన ఖర్చు వివరాలను ప్రతి నెలా తనకు అందచేయాలని చెప్పారు. బడ్జెట్ కేటాయింపుల ప్రకారం నిధులను పూర్తిగా వినియోగించాలని చెప్పారు. సబ్‌ప్లాన్ అమలు ద్వారా ఆయా వర్గాల్లో పెరిగిన ఆదాయం, ఆస్తుల వివరాల ప్రణాళికలు కూడా రూపొందించాలన్నారు. ఆయా పూర్తి వివరాలతో ఈనెల 23న జరిగే సమావేశానికి అధికారులు హాజరు కావాలని ఆదేశించారు. సబ్‌ప్లాన్ చట్టం కోటా ప్రకారం ఇప్పటివరకు నిధులు ఖర్చు చేయని శాఖలు, వచ్చే రెండు నెలల్లో లక్ష్యాన్ని చేరుకునేందుకు చేసిన ప్రణాళికలు ఏంటని ఆయన ప్రశ్నించారు. బడ్జెటేతర నిధులు ఖర్చు చేసేటప్పుడు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం జనాభా దామాషాలో నిధుల ఖర్చు వివరాలను అందించాలని ఆదేశించారు. అంతకుముందు గడచిన 8 ఏండ్లలో వివిధ శాఖల్లో అధ్యయనం చేసిన సెస్ నివేదికను ఈ సందర్భంగా అధికారులు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. దీనిపై పలు సందేహాలను డిప్యూటీ సీఎం వ్యక్తం చేశారు. ఇకపై సెస్ అధికారులు తమ నివేదికలను ఫైనాన్స్, ప్లానింగ్ శాఖ అధికారులకు అందజేసి, వారితో తరచూ సమావేశం కావాలని చెప్పారు. అటవీ భూముల్లో సోలార్ పవర్ ద్వారా మోటార్లు వినియోగించడం. ఆయా భూముల్లో వెదురు, అవకాడో, పామాయిల్ వంటి వాటితోపాటు అంతర పంటల సాగు ప్రాజెక్టులు డిజైన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం పనులను అనుసంధానం చేసుకుని, అడవులను సంరక్షించడంతోపాటు ఆదివాసి, గిరిజన రైతులకు ఆదాయాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మూసీ పునరుజ్జీవనం ద్వారా నిర్వాసితులవుతున్న ఎస్సీ, ఎస్టీ మహిళలను గుర్తించి స్వయం సహాయక సంఘ సభ్యులుగా చేర్పించి, వారికి వడ్డీ లేని రుణాలు అందించి, వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని సూచించారు. దానికోసం మున్సిపాలిటీలు, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రవాణా వాహనాలు, క్లీనింగ్ యంత్రాలు వంటివి ఆయా వర్గాలకు అందించాలని సూచించారు. ఇందిర జలప్రభ, మరమ్మతులకు గురైన ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించి ఎస్సీ, ఎస్టీ రైతులకు ఆర్థిక చేయూత అందించాలన్నారు. ఆర్థిక సంవత్సరంలో సబ్ ప్లాన్ చట్టం ప్రకారం నిధులు ఖర్చు చేసేందుకు వివిధ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీలతో ఎస్సీ, ఎస్టీ శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు సమావేశమై ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీలు రామకృష్ణారావు, వికాస్ రాజ్, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దానకిషోర్, ఎస్సీ సంక్షేమ శాఖ ...13లో

## హెగ్డేవార్ వారసుడు రేవంత్‌రెడ్డి

### గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ఓట్ల గారడీ



స్థానిక సంస్థల ఎన్నికల కోసం రైతు భరోసా పేరుతో మరో మోసం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలకు పోతే ఊరుకోం

21న నల్లగొండలో ధర్నా

రేవంత్‌రెడ్డికి దమ్ముంటే లైడిటెక్టర్‌కు రావాలి


షాబాద్‌లో రైతుల ధర్నాలో బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ–రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి/షాబాద్

దేశంలో మతోన్మాదానికి పునాది వేసిన 'హెగ్డేవార్' మూలాలను స్వాగతిస్తూ హెగ్డేవార్ సిద్ధాంతాన్ని పొగిడే సీఎం రేవంత్‌రెడ్డి అసలు సిసలు ఆర్ఎస్ఎస్ వారసుడని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఆలీబాబా ఆరుగురు దొంగల బ్యాచ్ తిరుగుతున్నదని, వీరి వసూళ్లను, బ్లాక్ మెయిల్స్‌ను పక్కదారి పట్టించేందుకు ప్రభుత్వం అనేక అంశాలను తెరమీదికి తెస్తోందని ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన రైతు ధర్నాలో ...13లో

## వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు ప్యాకేజీ

రూ.11,440 కోట్లు ఇచ్చేందుకు నిర్ణయం : కేంద్రమంత్రి ప్రకటన



ఇది శాశ్వత పరిష్కారం కాదు : కార్మిక సంఘాలు

వివరాలు 13లో

## ఆందోళనలో మధ్య తరగతి



- వినిమయం పడిపోతోంది
- వృద్ధి మందగిస్తోంది : ఆర్థిక వ్యవస్థపై రఘురాం రాజన్ విమర్శలు

న్యూఢిల్లీ : భారత ఆర్థిక వ్యవస్థ మందగించడంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్ రఘురాం రాజన్ ఆందోళన వ్యక్తం చేశారు. వినిమయ డిమాండ్‌లో పతనం చోటు చేసుకుంటుందన్నారు. బడ్జెట్ కు ముందు రాజన్ మధ్యతరగతి ప్రజల గురించి ఆందోళన వ్యక్తం చేయడం విశేషం. "దేశంలో డిమాండ్ వినియోగం బలంగా లేదు. మధ్యతరగతిలో ఎగువ శ్రేణీ తప్పా. ఉద్యోగాల కొరత కారణంగా దిగువ మధ్యతరగతి ...13లో

# పాలకులకు పట్టనోళ్లు

### కార్మికులకు కనీసవేతనాల పెంపు మరిచిన అధికార పార్టీలు

పార్టీలు వేరు..జెండాలు వేరు..ఎజెండాలు వేరు..కార్మికుల హక్కులను హరించి కార్పొరేట్లకు మేలు చేయడంలో మాత్రం పాలకపార్టీలన్నింటిదీ ఒకటే తీరు. అధికారం లేనప్పుడు ప్రతిపక్ష నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారు. అధికారంలోకి రాగానే వారికి కార్మికులు పట్టనోళ్లు అవుతున్నారు. పొద్దస్తమానం తిట్టుకున్నా..విధానాలపై ఒకరికొకరు తూర్పారబట్టుకున్నా.. కార్మికులకు అన్యాయం చేసే విషయంలో మాత్రం బూర్జువా పాలకులంతా ఒక్క గూటి పక్షులుగానే వ్యవహరిస్తున్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలోనైనా..ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా కార్మికులకు జరిగిన మేలు అంతంతే. జరిగిన కొద్దిపాటి మేలూ సీఐటీయూ, ఇతర వామపక్ష కార్మిక సంఘాల పోరాటాల ఫలితమే. కార్మికుల పోరాటాలకు ప్రతి విషయంలోనూ అంతిమంగా అండగా నిలుస్తున్నది ఎర్రజెండానే. అందులోనూ సీఐటీయూ ముందువరుసలో ఉంటున్నది.

- లేబర్‌కోడ్‌లను వ్యతిరేకించని కాంగ్రెస్ ప్రభుత్వం
- కంపెనీల్లో కార్మిక శాఖ నిఘా నిల్
- ఇష్టానుసారంగా శ్రమదోపిడీ
- కార్మిక పోరాటాలకు అండగా నిలుస్తున్నది ఎర్రజెండానే



నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

కనీస వేతనాల జీవోలు జారీ చేస్తే ప్రభుత్వంపై పైసా భారం పడదనీ, యాజమాన్యాలే భరిస్తాయని నెత్తీనోరూ బాదుకుంటున్నా పదేండ్లలో బీఆర్ఎస్ పాలకులకు చెవికెక్కలేదు. తాము అధికారంలోకి రాగానే కనీసవేతనాలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో గొప్పగా ప్రకటించింది. అధికారంలోకి వచ్చాక కనీసవేతనాల జీవోల విడుదలలో కార్మికులకు తీరని అన్యాయం చేసింది. కార్మికుల పొట్టగొట్టేలా డ్రాఫ్టును జారీ చేసి మోసం చేసింది. యాజమాన్యాలకు మేలు చేసే చర్యకు ఉపక్రమించింది. దీనిపై సీఐటీయూ అలుపెరుగని పోరాటం చేస్తున్నది. పార్లమెంట్ సాక్షిగా లేబర్‌కోడ్‌లను వ్యతిరేకించే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో మాత్రం చప్పుడు చేయడం లేదు. వాటిని అమలు చేయబోమని అసెంబ్లీ సాక్షిగా తీర్మానం చేయాలని కార్మిక సంఘాలు పట్టుబడుతుంటే ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నది. లేబర్ కోడ్‌ల అమలు గురించి తెలంగాణ కార్మిక శాఖ డ్రాఫ్ట్ రూల్స్ నోటిఫికేషన్‌ను సైతం విడుదల చేసింది. ఇలా చేయడమంటే కార్పొరేట్లకు, కేంద్రంలోని బీజేపీ సర్కారుకు జీహుజూర్ అనడమే. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను పూర్తిగా ప్రయివేటు సంస్థలకు ఇవ్వడానికి పూనుకుంటే సీఐటీయూ నికరంగా కార్మికుల పక్షాన నిలబడి కొట్లాడింది. అమల్లోకి రాకుండా అడ్డుకోగలిగింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీప్రైమరీ విద్య పేరుతో నూతన జాతీయ విద్యావిధానాన్ని అమలు చేయడానికి వ్యతిరేకంగా పోరాడుతున్నది. అంగన్‌వాడీలు, ఆశాలకు, పంచాయతీ, మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెరిగేలా సుదీర్ఘకాలం పోరాటాలు చేసి కొంతమేరకు సక్సెస్ ...3లో

### కార్మికులకు అండగా ఎర్రజెండా : పాలడుగు భాస్కర్, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



నేడు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అనే తేడా లేకుండా బూర్జువా పార్టీలన్నీ కార్పొరేట్లు, పెట్టుబడిదారులకు అనుకూల నిర్ణయాలనే తీసుకుంటున్నాయి. దీని ఫలితంగా ఎక్కువగా నష్టపోతున్నది కార్మికవర్గం, పేదలే. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలనే కాంగ్రెస్ సర్కారు అనుసరిస్తున్నది. నాలుగు లేబర్ కోడ్‌ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరేంటి? వాటిని అమలు చేయొద్దని డిమాండ్ చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదు? పైగా, అమలు చేస్తామని పేపర్లలో లీకులు ఇవ్వడమేంటి? తెలంగాణలోనూ కార్మిక చట్టాల నుంచి ఐటీ సెకార్టును తప్పించడమేంటి? కనీస ...3లో

# ఇంటర్ పరీక్షల ఫీజు గడువు 25 వరకు పొడిగింపు

- ఆలస్య రుసుం రూ.2,500తో చెల్లింపునకు అవకాశం : ఇంటర్ బోర్డు వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 2025, మార్చిలో నిర్వహించే వార్షిక పరీక్షలకు హాజరయ్యేందుకు ఫీజు చెల్లింపునకు గడువును ఈనెల 25వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ (జనరల్, ఒకేషనల్) రెగ్యులర్, ఫెయిలైన విద్యార్థులతోపాటు హాజరు మినహాయింపు ఉన్న ప్రయివేటు విద్యార్థులు కూడా ఫీజు చెల్లించాలని కోరారు. ఆలస్య రుసుం రూ. రెండు వేలతో ఈనెల 25వ తేదీ వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశముందని పేర్కొన్నారు. విద్యార్థులు సకాలంలో ఫీజు చెల్లించాలని కోరారు. ఇప్పటి వరకు ఫీజు చెల్లించని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇటీవలే మిక్స్‌డ్ ఆక్యుపెన్సీలో ఉన్న ప్రయివేటు జూనియర్ కాలేజీలకు రాష్ట్ర ప్రభుత్వం ఫైర్ సేఫ్టీ ఎన్వోసీ నుంచి ప్రస్తుత విద్యాసంవత్సరంలో మినహాయింపు కల్పించిన విషయం తెలిసిందే.



ఆడియో ఆల్బమ్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, చిత్రంలో చుక్కరాములు, జ్యోతి, సాయిబాబు, తదితరులు

# 'నింగినిండా ఎర్రజెండా'

## ఆడియో ఆల్బమ్‌గా ఆనందాచారి విరచిత గీతాలు
## ఆవిష్కరించిన సీపీఐ(ఎం) నేతలు

**నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి**

ఈ నెల 25-28 తేదీల్లో సంగారెడ్డి పట్టణంలో జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా 'నింగినిండా ఎర్రజెండా' పేరిట ప్రముఖ రచయిత ఆనందాచారి విరచిత గీతాలతో రూపొందించిన ఆడియోను శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని గోకుల్ ఫంక్షన్ హాల్‌లో ఆ పార్టీ నాయకులు ఎస్.వీరయ్య, సాయిబాబు, చుక్క రాములు, జ్యోతి చేతుల మీదుగా ఆవిష్కరించారు. 1979 నుంచే పాటల రచయితగా ప్రస్థానాన్ని మొదలుపెట్టిన ఆనందాచారి అనేక రచనలు చేశారు. మార్క్సిస్టు దృక్కోణంలో రచనలు చేస్తున్న ఆనందాచారి సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను పురస్కరించుకుని ఎర్రజెండాపై ఐదు పాటలు, అమరులపై మరో పాట మొత్తం ఆరు పాటలు రాశారు. ఆయన రాసిన పాటలను ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహ పర్యవేక్షణలో పీఎన్ఎం రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్, సుభాషిణి, శశాంక్ గానం చేయగా మద్దూరి ఐలు సంగీత దర్శకత్వం వహించారు. అదే విధంగా సంగారెడ్డి పీఎన్ఎం ఆధ్వర్యంలో మహాసభల సందర్భంగా మరో రెండు పాటలతో రూపొందించిన ఆడియోను చుక్క రాములు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు బాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు జె.వెంకటేశ్, ఎం.అడివయ్య, గొల్లపల్లి జయరాజు, ఆనందాచారి, నాయకులు జె.మల్లిఖార్జున్, నవతెలంగాణ న్యూస్ ఎడిటర్ రాంపల్లి రమేష్, పీఎన్ఎం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆనంద్, కట్ట నర్సింహ, నాయకులు రాములు, రమేష్, బి.మల్లేశం, కె.రాజయ్య, నాగభూషణం, అంజనేయులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రాజకీయాల్లో మార్పులు అవసరం

## ప్రజలను ఓటర్లుగా మాత్రమే చూస్తోన్న పాలకులు

- మహాసభల్లో సమరశీల పోరాట కర్తవ్యాల రూపకల్పన : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య
- పార్టీ జెండాను ఆవిష్కరించిన జ్యోతి





**నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి**

రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు రావాల్సిన అవసరముందని, ఆ దిశగా సంగారెడ్డిలో జరగబోయే సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల్లో సమరశీల పోరాట కర్తవ్యాలను రూపొందించ న్నట్టు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు, జ్యోతితో కలిసి ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ పదేండ్లు, రాష్ట్రంలో బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేండ్లు, కాంగ్రెస్ 13 నెలల పాలనలో.. ప్రజలను ఓటర్లుగా మాత్రమే చూశాయని అన్నారు. ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకొచ్చేందుకు దోహదపడే ఏ ఒక్క మంచి నిర్ణయం, పథకాలు అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో ఉన్న కోటి 30 లక్షల మంది కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ప్రధాని మోడీ రోజుకు రూ.178 వేతనం సరిపోతుందంటూ జీవో జారీ చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఎలాంటి ఆర్థిక భారం పడకపోయినా కార్పొరేట్లు, పెట్టుబడిదారుల లాభాల కోసం కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడానికి ఇష్టపడట్లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అంటూ రాష్ట్ర ప్రభుత్వం, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఇండ్లంటూ కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేయడం తప్ప ఏ ఒక్క పేదకు ఇల్లు కట్టించిన పాపాన పోలేదన్నారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో 3 లక్షల వరకు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, జాబ్ క్యాలెండర్ మొక్కుబడిగా తప్ప చిత్తశుద్ధితో లేదన్నారు. ఈ-ఫార్ములా కారు కేసును విచారించి చర్యలు తీసుకోవాల్సింది పోయి ఆ కేసు చుట్టే రాజకీయాలను తిప్పడం వల్ల ప్రజా సమస్యలు చర్చకు రాకుండా చేస్తున్నారని అన్నారు. లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్‌ను ఓడించామని, ఢిల్లీలోనూ కేజ్రీవాల్‌ను ఓడిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ అవినీతిపై మాట కూడా మాట్లాడకపోవడం దేన్ని సూచిస్తుందని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలోని పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జ్యోతి ఆవిష్కరించారు.

**మహాసభలకు విస్తృత ఏర్పాట్లు : చుక్కరాములు**

సంగారెడ్డిలో తొలిసారి నిర్వహించనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల జయప్రదం కోసం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆహ్వాన సంఘం చైర్మెన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. వెయ్యి మంది ప్రతినిధులు, ఆహ్వానితులు, వీఐపీల కోసం వసతి, భోజనాలు, బస వంటి ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. 25న జరిగే బహిరంగ సభలో సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాశ్‌కరత్, బృందాకరత్, బీవీ రాఘవులు, విజయరాఘవన్, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, నాగయ్య, బి.వెంకట్, సాయిబాబు తదితరులు పాల్గొంటారని చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, ఎం.అడివయ్య పాల్గొన్నారు.

# కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న పాలకులు

## 35 ఏండ్లుగా సరళీకరణ విధానాలు అమలు
### మోడీ పాలనలోనే 4.5 లక్షల కోట్ల పెట్టుబడుల ఉపసంహరణ

**పెట్టుబడిదారులకు గ్రాంట్ల రూపంలో రూ.2 లక్షల కోట్ల రాయితీలు : సెమినార్‌లో సీపీఐ(ఎం) కేంద్ర నాయకులు సాయిబాబు**





**నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి**

పీవీ నర్సింహారావు ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానాలు 35 ఏండ్లుగా కాంగ్రెస్, బీజేపీ పాలనలో శరవేగంగా అమలవుతూనే ఉన్నాయని సీపీఐ(ఎం) కేంద్ర నాయకులు సాయిబాబు అన్నారు. ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా శుక్రవారం సంగారెడ్డి జిల్లాలోని గోకుల్ ఫంక్షన్‌హాల్‌లో "తీవ్రమవుతున్న సరళీకరణ విధానాలు-కార్మిక వర్గం కర్తవ్యం" అనే అంశంపై బీరం మల్లేశం అధ్యక్షతన నిర్వహించిన సెమినార్‌లో సాయిబాబు మాట్లాడారు. గతంలో యూపీఏ, ప్రస్తుతం ఎన్డీఏ రెండు ప్రభుత్వాలూ కూడా మూడు దశాబ్దాలకు పైగా కేంద్రంలో అధికారం చెలాయించి సరళీకరణ విధానాలను శరవేగంగా అమలు చేశాయని గుర్తు చేశారు. వాజ్‌పాయ్ పాలనలో ఏకంగా పెట్టుబడుల ఉపసంహరణ కోసం ప్రత్యేకంగా పోర్ట్‌పోలియోనే ఏర్పాటు చేసిన పరిస్థితి ఉందన్నారు. మోడీ పదేండ్ల పాలనలోనే రూ.4.5 లక్షల కోట్ల మేరకు వాటాల ఉపసంహరణ వల్ల ఆదాయం వచ్చిందంటే సరళీకరణ విధానాల్ని బీజేపీ ప్రభుత్వం ఎంత వేగంగా అమలు చేసిందో అర్థం చేసుకోవచ్చన్నారు. రూ.2 లక్షల కోట్ల మేరకు గ్రాంట్ రూపాన పెట్టుబడిదారులకు రాయితీలిచ్చారని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమల్ని నెలకొల్పడానికి పూనుకోవాల్సింది పోయి ఉన్న సంస్థల్ని నిర్వీర్యం చేసి పెట్టుబడిదారులకు అప్పజెప్ప డంలో పోటీ పడుతున్నాయని విమర్శించారు. నష్టాల పేరిట పెట్టుబడిదారులు కంపెనీలను మూసేసి 68 శాతం బ్యాంకు రుణాలను ఎగవేసి ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారన్నారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో దేశంలో వామపక్షాలు బలంగా ఉన్నందున వారి ఒత్తిడి మేరకే జాతీయ ఉపాధి హామీ చట్టం, అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు వంటి కీలకమైన చట్టాలు చేయబడ్డాయని గుర్తుచేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మూడు చట్టాలను నిర్వీర్యం చేస్తోందన్నారు. 4 లేబర్ కోడ్‌లను తెచ్చి పెట్టుబడిదారుల లాభాలకు పెద్ద పీటవేస్తోందన్నారు. 12 గంటల పని విధానం, కనీస వేతనాల్లేకుండా చేయడం వెనకాల సరళీకరణ విధానాల ప్రభావముందని తెలిపారు. తీవ్రమవుతున్న సరళీకరణ విధానాలను తిప్పికొట్టేందుకు కార్మికులు, కర్షకులు, రైతులు, వృత్తిదారులు, సకల జనులు సమరశీల పోరాటాలు చేయాలన్నారు. సంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల్లో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేసేందుకు అవసరమైన కార్యాచరణను చర్చించి పోరాట కర్తవ్యాలను రూపొందిం చనున్నట్టు తెలిపారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు బాస్కర్ మాట్లాడుతూ.. రాబోయే కాలంలో కార్మిక వర్గం సమరశీల పోరాటాలు నిర్వహించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సరళీకరణ విధానాలను శరవేగంగా అమలు చేస్తున్నందున కార్మిక వర్గం ఉనికికే ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు ఐక్యంగా పోరాడటం ద్వారానే సరళీకరణ విధానాల్ని తిప్పిగొట్టగలమని పిలుపునిచ్చారు.

ఈ సెమినార్‌లో ఆహ్వాన సంఘం చైర్మెన్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు, జె.మల్లిఖార్జున్, జయరాజు, జె.వెంకటేశ్, జి.రాములు, కూరపాటి రమేష్, మల్లేశం, అతిమేల మాణిక్, కె.రాజయ్య, జి.సాయిలు, ఎం.నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకులకు పట్టనోళ్లు

(మొదటి పేజీ తరువాయి)

అయింది. అయితే, పాలకులు పెంచినట్టే పెంచి కొర్రీలు పెట్టడం, అమలు చేయకపోవడం వంటి అంశాలపై మళ్లీ పోరాటాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై నికరంగా పోరాడుతున్నది. ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నది.

### మెరుగైన వేతన ఒప్పందాల్లో...

పలు కంపెనీల్లో కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందాలు చేయించడంలో సీఐటీయూ విజయవంత పాత్ర నిర్వహిస్తున్నది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ సర్కారులు కనీస వేతనాలను సవరించకుండా నాన్చివేత ధోరణిని అవలంబిస్తోన్నాయి. మరోవైపు సీఐటీయూ కార్మికుల సంక్షేమం కోసం యాజమాన్యాలతో పట్టుబట్టి మరీ జీతాలు పెంచించింది.

సంగారెడ్డి జిల్లాలోని సీబీఎల్‌లో కనిష్టంగా రూ.12640, గరిష్టంగా రూ.14,140 చొప్పున వేతనాలు పెరిగాయి. న్యూలాండ్ ల్యాబొరేటరీస్‌లో రూ.11,750, క్రొనీర్ పరిశ్రమలో రూ.11,400, సినర్జీ గ్లోబల్ ఇండియాలో రూ.11,500 నుంచి రూ.13,500, వ్యాగ్వాల్స్‌లో రూ.5,800 చొప్పున వేతనం పెరిగేలా ఒప్పందాలు చేయించడంలో సీఐటీయూ నాయకత్వం విజయం సాధించింది. చర్లపల్లి ప్రాంతంలోని ఎపిరాక్, ట్రైసన్ కృప్, కేవీఆర్, ఎన్‌పీఎం, ఐక్యూ సిస్టమ్ పరిశ్రమల్లో సైతం మెరుగైన ఒప్పందాలు జరిగాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సోలార్ ప్లాంట్ కార్మికుల వేతన ఒప్పందం కోసం సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెతో కార్మికుల వేతనాలు పెరిగాయి. పెద్దపల్లి జిల్లాలోని గౌలిగూడ పంప్‌హౌజ్ కార్మికులకు రూ.1500 చొప్పున వేతనం పెరగడంలో సీఐటీయూ నాయకత్వం కీలక భూమిక పోషించింది. నల్లగొండ జిల్లాలో రైస్ మిల్లు కార్మికులకు నూతన వేతన ఒప్పందాలు జరిగాయి. రైస్‌మిల్లుల హబ్‌గా పేరుగాంచిన మిర్యాలగూడంలో ఇప్పుడున్న వేతనాలపై 16 శాతం పెరిగాయి. ఇవే కాదు చాలా పరిశ్రమల్లో వేతనాలు పెరిగేలా చేయడంలో సీఐటీయూ పోరాటాలు మరువలేనివి.

**సామాజిక పోరాటాల్లోనూ...**

కార్మికుల ఆర్థిక పోరాటాలకే పరిమితం కాకుండా సామాజిక పోరాటాల్లోనూ సీఐటీయూ పాలుపంచు కుంటున్నది. రంగారెడ్డి జిల్లాలో టీచర్‌తో బాలుడి కాళ్లు మొక్కించిన ఘటనపై స్పందించి పోరాడింది. నిజామాబాద్ జిల్లాలో వీడీసీల ఆగడాలకు వ్యతిరేకంగా బాధితులకు అండగా నిలుస్తున్నది. పారిశ్రామిక వాడల్లో సహపంక్తి భోజనాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. కులమతాల పట్టింపులు లేకుండా కలిసిమెలిసి ఉండటం, హక్కుల కోసం జట్టుకట్టి కొట్లాడాలనే వర్గపోరాట చైతన్యాన్ని కార్మికుల్లో పెంపొందిస్తున్నది. పరిశ్రమల్లో మనుషుల పట్ల విభజన సృష్టించి వైషమ్యాలను నూరిపోస్తున్న శక్తులకు వ్యతిరేకంగా నికరంగా పోరాడుతున్నది. పని ప్రదేశాల్లోనే కాకుండా కుటుంబాల్లోనూ కలివిడితనం పెరగాలనే లక్ష్యంతో పారిశ్రామిక బస్తీల్లో, కార్మికుల వాడల్లో మేడే సందర్భంగా ప్రతిఏటా క్రీడాపోటీలను నిర్వహిస్తున్నది. కార్మికుల కుటుంబాలను భాగస్వామ్యం చేస్తున్నది.



**కార్మికులకు అండగా ఎర్రజెండా**

పాలడుగు భాస్కర్, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

(మొదటి పేజీ తరువాయి)

వేతనాలు పెంచాలంటే ఉన్న జీతాలను తగ్గించేలా డ్రాఫ్టును విడుదల చేయడమేంటి? ఇవన్నీ పరిశీలిస్తే పాలకులకు కార్మికవర్గం పట్ల చిత్తశుద్ధి లేదని స్పష్టమవుతున్నది. ఈ నేపథ్యంలో కార్మికులకు అండదండా ఎర్రజెండానే అని నొక్కి చెబుతున్నాను. సీఐటీయూ స్వతంత్ర పోరాటాలు చేస్తున్నది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇతర కార్మికుల సంఘాలను కలుపుకుని ఐక్యపోరాటాలు చేస్తున్నాం. వ్యవసాయ కార్మికులు, రైతులను కూడా కలుపుకుని సంయుక్త పోరాటాలు చేసే కార్యాచరణతోనూ ముందుకెళ్తున్నాం. చట్టసభల్లో పేదలు, కార్మికుల సమస్యలపై సీపీఐ(ఎం), ఇతర వామపక్ష పార్టీల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మాత్రమే నిక్కచ్చిగా మాట్లాడుతున్నారు. రాష్ట్రంలోనూ అనేక రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడంలోనూ, చర్చలు జరపడంలోనూ మాకు సీపీఐ(ఎం) అందించిన మద్దతు మరువలేనిది. ఈ నెల 25, 26, 27, 28 తేదీల్లో సంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి. కార్మికవర్గం తమ కుటుంబం కోసం, ప్రయోజనాల కోసం, జీవనం కోసం అండగా నిలిచే జెండా పోరాటాలకు అండగా నిలబడాలి. 25న జరిగే బహిరంగ సభకు కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుతున్నాను.

# దద్దరిల్లుతోన్న దండకారణ్యం

## తుమిరేలి అడవుల్లో మళ్లీ పేలిన తూటా

### ఐదుగురు మహిళా మావోయిస్టులతో సహా 12 మంది మృతి
### పద్మవ్యూహంలో చిక్కుకున్న మావోయిస్టులు

**నవతెలంగాణ-చర్ల**

వరుస ఎదురుకాల్పులతో దక్షిణ బస్తర్ దండకారణ్యం దద్దరిల్లుతోంది. శుక్రవారం చత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దు బీజాపూర్ జిల్లా ఊసూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అత్యంత మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన తుమిరేలి దండకారణ్యంలో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. పూజారి కాకేరు, మారేడు బాకా దండకారణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్ మరువక ముందే తుమురెల్లి దండకారణ్యంలో మళ్లీ తుపాకీ తూటా పేలడం దేశమంతా చర్చనీయాంశమైంది. ఊసూరు పోలీస్ స్టేషన్ పరిధి మారేడుబాక, పూజారి కాంకేర్, మల్లంపేట తుమ్మిరెలి దక్షిణం బస్తర్ దండకారణ్యలో మావోయిస్టులు శిబిరాలు ఏర్పాటు చేసుకున్నారు. అక్కడ తెలంగాణ మావోయిస్టు క్యాడర్ సైతం ఉందనే విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం బీజాపూర్, దంతేవాడ, సుకుమా జిల్లాల డీఆర్‌జీ బలగాలు, కోబ్రా 204, 205, 208, 210తో పాటు సీఆర్పీఎఫ్ 229 బెటాలియన్‌కు చెందిన సుమారు 2000 మంది భద్రతా బలగాలు అడవిని జల్లెడ పట్టారు. నలుదిక్కుల నుంచి మావోయిస్టులను చుట్టుముట్టడంతో పద్మవ్యూహంలో చిక్కుకున్న మావోయిస్టులు తప్పించుకోలేక ఐదుగురు మహిళా మావోయిస్టులతో సహా 12 మంది మృతిచెందారు. గురువారం ఉదయం ప్రారంభమైన ఆపరేషన్ అర్ధరాత్రి వరకు కొనసాగింది. కాగా, శుక్రవారం ఉదయమే తెలంగాణకు అతి సమీప ఆదివాసీ గ్రామ తుమ్మిరెల్లి సమీప దండకారణ్యంలో భారీగా ఎన్‌కౌంటర్ జరిగినట్టు పోలీసులు అధికారులు తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో సుమారు పదిమంది హార్డ్‌కోరు మావోయిస్టులు మృతి చెందినట్టు పోలీస్ అధికారులు అంచనా వేస్తున్నారు. పూజారి కాంకేర్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన 12 మంది మావోయిస్టులు పీఎల్‌జీఏ, సెంట్రల్ రీజనల్ కమిటీ సభ్యులు అయి ఉంటారని, పూర్తిస్థాయిలో గుర్తింపు జరగలేదని బీజాపూర్ ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. ఎన్‌కౌంటర్ ప్రదేశంలో రెండు 303 రైఫిల్స్, ఒక 315 బోర్ రైఫిల్, ఒక బీజీఎల్ లాంచర్, 6 మజిల్ లోడింగ్ రైఫిల్స్‌తో పాటు పెద్ద ఎత్తున ఆయుధాల తయారీ చేసే సామగ్రి, వైర్లెస్ సెట్లు, పేలుడు పదార్థాలు, సాహిత్యం దైనందిక సామగ్రి స్వాధీన పరుచుకున్నట్టు బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్ లాల్ వివరించారు.

# నా వ్యాఖ్యలకు కట్టుబడే ఉన్నా..

## ప్రవర్తనా సూత్రాలను ఉల్లంఘించలేదు | అలహాబాద్ హైకోర్ట్ చీఫ్ జస్టిస్‌కు న్యాయమూర్తి శేఖర్ కుమార్ లేఖ

**వీహెచ్‌పీ కార్యక్రమంలో ముస్లింలకు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యల కేసు**



**అలహాబాద్** : ప్రయాగరాజ్‌లో జరిగిన వీహెచ్‌పీ కార్యక్రమంలో ముస్లింలను లక్ష్యంగా చేసుకొని తాను చేసిన వ్యాఖ్యలను అలహాబాద్ హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ సమర్థించుకున్నారు. తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని, న్యాయ సంబంధమైన ప్రవర్తనా సూత్రాలను ఉల్లంఘించలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు శేఖర్ కుమార్ యాదవ్ అలహాబాద్ హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి అరుణ్ భన్సాలీకి ఓ లేఖ రాశారు. జస్టిస్ శేఖర్ కుమార్‌ను తన ఎదుట హాజరై వివరణ ఇవ్వాల్సిందిగా సుప్రీంకోర్టు కొలీజియం నెల రోజుల క్రితం ఆదేశించిన విషయం తెలిసిందే.

జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ గత నెల 17న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం ఎదుట హాజరై వివరణ ఇచ్చారు. శేఖర్ కుమార్ వ్యాఖ్యలకు సంబంధించి తాజా నివేదిక అందజేయాలని అలహాబాద్ హైకోర్ట్ చీఫ్ జస్టిస్‌కు సంజీవ్ ఖన్నా సూచించారు. మరోవైపు వీహెచ్‌పీ సమావేశంలో చేసిన ప్రసంగంపై ఓ న్యాయ విద్యార్థి, ప్రభుత్వం నిర్బంధ పదవీవిరమణ చేయించిన ఓ ఐపీఎస్ అధికారి చేసిన ఫిర్యాదులపై స్పందించాల్సిందిగా శేఖర్ కుమార్‌ను అరుణ్ భన్సాలీ ఆదేశించారు. దీనిపై జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ సమాధానమిస్తూ తన ప్రసంగాన్ని కొందరు స్వార్థ ప్రయోజనాలతో వక్రీకరించారని తెలిపారు. న్యాయ వ్యవస్థకు చెందిన వారు తమ చర్యలను ప్రజల మధ్య సమర్థించుకోలేరని, అలాంటి వారికి వ్యవస్థలోని సీనియర్లు రక్షణ కల్పించాలని కోరారు. జస్టిస్ శేఖర్ కుమార్ సమాధానాన్ని పరిశీలిస్తే ఆయన తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పలేదని స్పష్టమవుతోంది. తన ప్రసంగంలో సామాజిక అంశాలపై అభిప్రాయాలను వ్యక్తం చేశానని, అవి రాజ్యాంగ విలువలకు కట్టుబడి చేసినవే తప్ప ఏ సమాజం పట్ల విద్వేషాన్ని సృష్టించేందుకు ఉద్దేశించినవి కావని ఆయన తన లేఖలో సమర్థించుకున్నట్టు తెలిసింది.

### శేఖర్ కుమార్ ఏమన్నారు?

అలహాబాద్ హైకోర్ట్ బార్ అసోసియేషన్ గ్రంథాలయంలో వీహెచ్‌పీ లీగల్ సెల్ గత నెల 8వ తేదీన ఓ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. దీనికి హాజరైన జస్టిస్ శేఖర్ కుమార్ తన ప్రసంగంలో ఉమ్మడి పౌరస్మృతి హిందువులు, ముస్లింల మధ్య చర్చకు తెర లేపిందని చెప్పారు.

హిందువులు సంస్కరణలు చేపడితే ముస్లింలు వాటిని వ్యతిరేకించారని అన్నారు. 'ఒక చట్టాన్ని (యూసీసీ)ని తీసుకొచ్చినప్పుడు అది మీ షరియత్, మీ ఇస్లాం, మీ ఖురాన్‌కు వ్యతిరేకంగా ఉన్నదని తప్పుడు అభిప్రాయంతో ఉన్నారు. కానీ నేను మరో విషయం చెప్పాలని అనుకుంటున్నాను. అది మీ పర్సనల్ లా అయినా, మా హిందూ చట్టమైనా, మీ ఖురాన్ అయినా, మా గీత అయినా... మన ఆచరణలో ఆ జాడ్యాలను పరిష్కరించాము... లోపాలను సవరించాము... అంటరానితనం... సతి, గర్భంలోనే ఆడ శిశువులను హతమార్చడం... ఈ అంశాలన్నింటినీ మేము పరిష్కరించాము. అలాంటప్పుడు మీరు ఈ చట్టాన్ని ఎందుకు రద్దు చేయడం లేదు? మీ మొదటి భార్య ఉండగానే...మీకు ముగ్గురు భార్యలు ఉండవచ్చు...ఆమె అనుమతి లేకుండానే...అది ఆమోదయోగ్యం కాదు' అని చెప్పుకొచ్చారు.

**గో సంరక్షణపై వితండవాదం**

గో సంరక్షణకు సంబంధించి ఆయన గతంలో ఇచ్చిన ఆదేశాలు, దానిపై కొందరు లేవనెత్తిన ప్రశ్నలపై కూడా జస్టిస్ శేఖర్ కుమార్‌ను అలహాబాద్ హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి అరుణ్ భన్సాలీ వివరణ కోరారు. దీనిపై జస్టిస్ శేఖర్ కుమార్ స్పందిస్తూ గో సంరక్షణ అనేది సమాజ సంస్కృతిని ప్రతిబింబిస్తుందని, దాని ప్రాధాన్యతను చట్టం కూడా గుర్తించిందని సమాధానమిచ్చినట్లు తెలిసింది. గో రక్షణకు అనుకూలంగా చట్టబద్ధమైన, సరైన మనోభావాలకు మద్దతు తెలపడాన్ని న్యాయ సూత్రాలు, నిష్పాక్షికత, సమగ్రత, నిష్పాక్షికతకు ఉల్లంఘనగా పరిగణించ కూడదని కూడా ఆ లేఖలో ఆయన చెప్పుకొచ్చారు.

నవతెలంగాణ

మంచి పుస్తకం విందు భోజనం లాంటిది - జెలి విస్కి

శనివారం 18 జనవరి 2025
www.navatelangana.com

సంపాదకీయం

# కుంభ (బాధల) మేళా



'పుణ్యం కోసం వెళ్తే పాపం చుట్టుకుందనే' నానుడికి 'ప్రయాగ్‌రాజ్' సరిగ్గా సరిపోతుంది.ప్రపంచంలోనే ప్రసిద్ధిగల ఆధ్యాత్మిక వేడుకగా పిలువబడుతున్న 'మహా కుంభ మేళా' ఈనెల 13న ఉత్తరప్రదేశ్‌లో ప్రారంభమైంది. ఫిబ్రవరి 26వరకు 45 రోజుల పాటు సాగే ఈ క్రతువుకు దేశ,విదేశాల నుంచి సుమారు యాభై కోట్ల వరకు హాజరవుతారని యూపీ సర్కార్ అంచనా వేసింది. అయితే అందుకు తగిన వసతులు, భద్రతా ఏర్పాట్లు చేసిందా? నూట నలభై కోట్ల మన జనాభాలో మూడొవ వంతు జనం ప్రయాగ్‌రాజ్‌కే తరలుతున్న పరిస్థితి. ఈమూడు రోజుల్లోనే సుమారు ఆరుకోట్ల మంది సందర్శకులు వచ్చినట్టు వార్తలు. గుడి వద్ద వందమంది గుమికూడితేనే వారిని క్రమపద్ధతిలో పెట్టడం ఒక పెద్ద సమస్య. అలాంటిది కోట్లమంది సందర్శించే ప్రాంతం,అక్కడి పరిసర వాతావరణం ఎలా ఉంటుందో ఊహించుకోండి. ఏదైనా ప్రమాదం తలెత్తితే జరిగే నష్టాన్ని అంచనా కూడా వేయలేం.

మతం వ్యక్తిగతం, విశ్వాసాల్ని కాదనలేం. కానీ వాటిని యథేచ్ఛగా ప్రేరేపించి లబ్ది పొందాలనుకోవడమే ప్రమాదకరం. కేంద్రంలో బీజేపీ, యూపీలో యోగి సర్కార్ చేస్తున్నదదే. శాస్త్ర,సాంకేతిక పరిజ్ఞానం పెరిగేకొద్దీ సమాజంలో ఆరాధన, విశ్వాసం తగ్గాలి. కానీ ఆచరణలో అందుకు భిన్నంగా ఉండటం ఆందోళనాకరం. ప్రజల్లో తరతరాలుగా వారి మెదళ్లలో నాటుకున్న విశ్వాసాల్ని వ్యాపార సరుకుగా మార్చిన పాలక పార్టీల నేతలు పుష్కరాలు, ప్రత్యేక దర్శనాలు, మేళాల పేరుతో వారిని స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్న పరిస్థితి బాధాకరం.

పన్నెండేండ్లకు ఓసారి వచ్చే మహా కుంభమేళాలో భాగంగా గంగా, యమునా, సరస్వతీ నదులు కలిసే త్రివేణి సంగమంలో భక్తులు స్నానాలాచరిస్తే పుణ్యం వస్తుందని, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని ప్రజల నమ్మకం, ఆధ్యాత్మికవేత్తల ప్రచారం కూడా. అయితే ప్రజల విశ్వా సాన్ని మూఢత్వంలోకి తీసుకెళ్లే తీరు పెరిగింది. మోడీ అధికారంలోకి వచ్చిన ఈ పదేండ్లలో ఇది మరింత రెట్టింపయింది. పదివేల ఎకరాల్లో ఏర్పాటు చేసిన మహాకుంభమేళాను 55 పోలీస్‌స్టేషన్లు, 45వేల మంది పోలీసులతో భద్రతను పర్యవేక్షిస్తున్నామని యోగి సర్కార్ చెబుతున్నది. కానీ వైద్య సౌకర్యాల పరిస్థితేమిటి? నామమాత్రం. ఇప్పటికే చలికి తట్టుకోలేక పద కొండుమంది చనిపోయినట్టు సమాచారం.దీన్ని ప్రభుత్వం కొట్టిపారేస్తున్నది. ఈ మేళాలో వివక్ష కూడా బయటపడింది. సీఎం యోగి కమ్యూనిటీకి చెందిన వారికే అక్కడ సకల సౌకర్యాల్ని కల్పించి మిగతా భక్తుల్ని గాలికొదిలేసింది.

'పుష్కరాల్లో మునగండి..పుణ్యం తెచ్చుకోండి' అంటూ ఆరెస్సెస్-బీజేపీ పరివారం ప్రచారం చేస్తున్నది. కానీ నదిలో మునిగితే నీళ్ల కలుషితమై రోగాలు వస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వారు చెప్పింది వాస్తవం. ఇటీవల నదిలో స్నానం చేసిన యాపిల్ సహ వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్ భార్య పావెల్ అలర్జీతో బాధపడుతున్నట్టు జాతీయ మీడియా పేర్కొంది. స్నానం చేస్తున్నప్పుడు నీళ్లలోనే మూత్రం వదలడం జీవ సహజ లక్షణం. లక్షలాది మంది పాల్గొనే మేళాలో అన్ని టాయిలెట్లు కూడా ఉండవు. అలాగే ఒళ్లంతా బూడిద పూసుకున్న అఘోరీలు, సాధువులు కూడా ఇందులోనే మునుగుతారు. ఈ నీళ్లన్నీ సహజంగానే భక్తుల నోట్లోకి పోతాయి. అది 'పవిత్ర' జలమా? పుష్కరాల్లో మునిగితే పుణ్యంమాట దేవుడెరుగు అంటువ్యాధులు రావడం మాత్రం ఖాయం.

ఇటీవల తిరుపతిలో జరిగిన ఘటన గుర్తుండే ఉంటుంది. వైకుంఠ ద్వారా దర్శనం టోకెన్లు జారీచేసే కేంద్రం వద్ద తొక్కిసలాటలో ఆరుగురు చనిపోయారు, అనేకమంది గాయపడ్డారు. వేలాది మందిలోనే అంతటి ప్రాణనష్టం సంభవిస్తే, లక్షలాది మంది పాల్గొంటున్న మహా కుంభమేళాలో ఇలాంటిదేదైనా పొరపాటు జరిగితే? ఎవరైనా ఆ దిశగా ఆలోచించారా? గతేడాది హత్రాస్‌లో బోలేబాబా ఆశ్రమంలో జరిగిన ఘోర దుర్ఘటన మరచిపోగలమా? బాబా కాలి దూళిని తాకడానికి ప్రయత్నించిన భక్తులు తొక్కిసలాటలో 238 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇదివరకు జరిగిన ఉజ్జయినీ, నాసిక్ కుంభమేళాల్లోనూ పదుల సంఖ్యలో చనిపోయారు. 1954 నుంచి జరుగుతున్న ఇలాంటి మేళాలు, కార్యక్రమాల్లో రెండువేలకు పైగానే మరణించినట్టు సమాచారం.

మతం వ్యక్తిగతం, విశ్వాసాల్ని కాదనలేం. కానీ వాటిని యథేచ్ఛగా ప్రేరేపించి లబ్ధి పొందాలనుకోవడమే ప్రమాదకరం. కేంద్రంలో బీజేపీ, యూపీలో యోగి సర్కార్ చేస్తున్నదదే. శాస్త్ర,సాంకేతిక పరిజ్ఞానం పెరిగేకొద్దీ సమాజంలో ఆరాధన, విశ్వాసం తగ్గాలి. కానీ ఆచరణలో అందుకు భిన్నంగా ఉండటం ఆందోళనాకరం. ప్రజల్లో తరతరాలుగా వారి మెదళ్లలో నాటుకున్న విశ్వాసాల్ని వ్యాపార సరుకుగా మార్చిన పాలక పార్టీల నేతలు పుష్కరాలు, ప్రత్యేక దర్శనాలు, మేళాల పేరుతో వారిని స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్న పరిస్థితి బాధాకరం. ప్రజల బాధలకు దేవుడు కారణం కాదు, ఆ వైపున ప్రజల్ని మళ్లించడం భావ్యం అంతకన్నా కాదు.ప్రజల కష్టాలు తీర్చాల్సింది, కన్నీళ్లు తుడవాల్సింది ప్రజలెన్నుకున్న పాలకులే.

1990ల్లో వచ్చిన ప్రపంచీకరణ విధానాలు ప్రజలకు ఉపాధి అవకాశాలు తగ్గించాయి. వీటిననుసరించిన ప్రభుత్వాలు ప్రజల్ని భ్రమల్లో ముంచి ఆశలు పెంచాయి. దీంతో అప్పుల ఊబిలో కూరుకుపోయిన జనం ఓ వైపు రాజకీయ పార్టీలను, మరోవైపు మతవిశ్వాసాలను ఆశ్రయించాల్సిన పరిస్థితికి తెచ్చాయి. పాలక పార్టీల వాగ్దానాలను నమ్మి మోసపోవడం ఒకటైతే, కనిపించని దైవం కరుణిస్తుందనే ఆశతో పరుగులు పెట్టడం మరోటి. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని అనుకోని ఘటన జరిగితే కన్నుమూయడం పరిపాటి. ఇలాంటివి పునరావృతం కాకుండా అడుకట్ట వేయాల్సింది ప్రజా చైతన్యం. దాన్ని ముందుకు తీసుకెళ్లాల్సింది పౌర సమాజం.

# గాజాపై యుద్ధ పడగనీడ ఇంకెంతకాలం?

శాంతి సమభావం సమిష్టిక్షేమం ఈనాటి యుగధర్మంగా అభివర్ణించాడు మహాకవి శ్రీశ్రీ. ఎవరు ఏ స్థాయిలో ఉన్నా ఆధునిక యుగంలో ఈ మానవధర్మాలకు కట్టుబడి ఉండాల్సిందేనని ఆ వాక్య తాత్పర్యం. యుద్ధో న్మాదం ఓ మానసిక అంటువ్యాధి అని, కాపట్యం ఉన్నచోట శాంతి సాధించుట అసాధ్యమని మహా రచయిత టాల్‌స్టాయ్ పేర్కొంటాడు. శాంతి సాధన నుండి పిరికితనంగా తప్పించుకోవడం కూడా యుద్ధోన్మాదం కిందకే వస్తుందని ఆయన తెలుపుతాడు.

ప్రస్తుతం గాజా విషయంలో జరుగుతున్నదదే. ఇజ్రాయిల్-హమాస్ మధ్య తాజాగా కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం సంక్షోభంలో పడటం అందుకు తార్కాణం. ఆదివారం నుండి ఈ ఒప్పందం అమల్లోకి రావాల్సి ఉంది. కానీ ఇంతలోనే తనకు కొన్ని అభ్యంతరాలు ఉన్నాయని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు అడ్డం తిరిగాడు. ప్రత్యర్థి హమాస్ మరిన్ని రాయితీలు పొందేందుకు ఒప్పందంలోని




కొన్ని అంశాలనుండి వెనక్కి తగ్గుతున్నదని ఆరోపణ చేశాడు. కానీ ఏయే అంశాల్లో వెనక్కి తగ్గుతున్నది అంటే మాత్రం సూటిగా స్పష్టంగా ఆయన చెప్పడు. దీంతో మధ్యవర్తిత్వం నెరుపుతున్న ఖాతర్‌తో పాటు మిగిలిన ప్రపంచం అంతా నెత్తి పట్టుకోవాల్సి వచ్చింది.

ఒప్పందం కుదిరిందని ఖాతర్‌తో పాటు అమెరికా ప్రెసిడెంట్ జోబైడెన్ కూడా ప్రకటించారు. మరి ఇంతలోనే ఈ పిడుగుపాటు ఏమిటి? అసలు గాజా నుండి ఇజ్రాయిల్ సైనికదళాలు పూర్తి ఉపసంహరణకు యుద్ధో న్మాది నెతన్యాహు సిద్ధంగా లేడనే విషయం తెలుస్తున్నది. బుధవారం రాత్రి కాల్పుల విరమణ ఒప్పందం కుదిరందని తెలియగానే పాపం పాలస్తీనియులు వీధుల్లోకి వచ్చి సంబరాలు చేసుకున్నారు. యుద్ధ పడగనీడ వీడబోతున్నదని, తాము కుడా ఇతర ప్రజానీకం మాదిరి సుఖశాంతులతో పనిపాటలతో హాయిగా జీవించవచ్చునని ఆశపడ్డారు. కాని ఆశించినంత సేపు పట్టలేదు. ఆశా బుడగ చిటికలో పేలిపోయింది. ఆశాభంగమైంది.

మరోవైపు గాజా శాంతి ఒప్పందాన్ని భారత్, రష్యా, చైనా, బ్రిటన్‌తో సహా పలుదేశాలు స్వాగతించాయి. గాజాకు 123 మిలియన్ డాలర్ల ఆర్థిక సహాయాన్ని అందించనున్నట్టు ఐరోపా యూనియన్ ప్రకటించింది కూడా. కానీ గాజాపై ఇజ్రాయిల్ అమానుష దాడులు ఇంకా కొనసాగిస్తూనే ఉన్నది. తాజాగా జరిపిన దాడుల్లో 72మంది మృతిచెందినట్టు గాజా ఆరోగ్య మంత్రిత్వశాఖ తెలిసింది. 2023 అక్టోబరు 7న 'హమాస్' ఇజ్రాయిల్‌పై దాడి చేయ డంతో 1200 మంది మృతి చెందారు. 251 మంది బంధీలుగా పట్టుకుపోయారు. వీరిలో కొందరు ఇప్పటికే విడుదల కాగా మరికొందరు మరణించారు. ఇంకా 62 మంది సజీవంగా ఉన్నట్టు అంచనా. దాదాపు 15 నెలలుగా సాగు తున్న ఈ యుద్ధదాడిలో 46 వేల మందికి పైగా పాలస్తీనియులు మరణించడం గమనార్హం. వీరిలో సగం మందికి పైగా స్త్రీలు, పిల్లలే ఉన్నారు. లక్షా పదివేలమంది క్షతగాత్రులయ్యారు. ఇజ్రాయిల్ సైనికులు 840 మంది మృతి చెందితే, హమాస్ మిలిటెంట్లు 17 వేలమంది చనిపోయారనేది సమాచారం. పదివేలకు పైగా రాకెట్ దాడులు జరిగాయి. గాజా భూభాగం నేడు తొంభై శాతం ఇజ్రాయిల్ ఆక్రమణలో ఉన్నది.

'ఇజ్రాయిల్ - హమాస్ మధ్య 96 గంటల పాటు చర్చలు జరిగాయని, సుదీర్ఘమైన కసరత్తు చేయడం ద్వారా ఒప్పందం సాకారం అయింది' అని ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అంటుంటే, 'నేను అమెరికా అధ్యక్షునిగా పదవి స్వీకరించే నాటికి (జనవరి 20) బంధీలకు స్వేచ్ఛ లభించకపోతే సర్వనాశనం కావడం ఖాయమని హెచ్చరించడం వల్లనే ఒప్పందం కుదిరిందని డొనాల్డ్ ట్రంప్ అంటున్నాడు. అంటే అమెరికా గుప్పెట్లోనే ఇజ్రాయిల్ ఉన్నదనే సంకేతం అర్థమవుతున్నది. అమెరికా, ఇజ్రాయిల్ పాలక వర్గాల యుద్ధోన్మోదం ప్రపంచ ప్రజలకు తెలియంది కాదు. ఆ యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా అనేక దేశాల్లో పెద్దఎత్తున నిరసనలు వెల్లువెత్తుతున్నా వారికి చీమకుట్టి నట్టయినా ఉండటం లేదు. ఇంతకన్నా పెనువిషాదం ఏముంటుంది? ప్రస్తుతం కాల్పుల విరమణ లేదు. యుద్ధదాడి జరుగుతూనే ఉన్నది. మానవ హననం, విధ్వంసం సాగుతూనే ఉన్నది. తొలిదశంగా తాత్కాలిక కాల్పుల విరమణ జరిగితేనే, మలిదశలో శాశ్విత శాంతి పథం వైపు అడుగులు పడుతాయి. అప్పటివరకు గాజు ప్రజల ప్రాణాలు యుద్ధోన్మాదుల పడగనీడలోనే ఉంటాయి.

- కె.శాంతారావు, 9959745723

# నారాయణగురు సనాతన ధర్మంలో భాగస్వామా?



రామ్ పునియానీ


2024 డిసెంబర్ 31న శివగిరి మఠం యాత్రలో భాగంగా ఒక సభను ప్రారంభిస్తూ, కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, దేవాలయాల్లోకి ప్రవేశించే క్రమంలో శరీరంలో మొండెం కనిపించే విధంగా చొక్కాలు తొలగించే ఆచారాన్ని ఆపివేయాలన్న స్వామి సచ్చిదానంద ప్రతిపాదనను సమర్థించాడు.పవిత్ర జంధ్యం ధరించిన వారిని గుర్తించడానికి ఈ ఆచారం ఉనికిలోకి వచ్చిందనీ, కేవలం అగ్ర కులాలకు చెందినవారు మాత్రమే దీన్ని ధరిస్తారని విశ్వసిస్తారు. శరీర మొండెం కనిపించడానికి మరేదైనా కారణం ఉండే అవకాశం లేదని కొందరు అనుమానిస్తూ ఉన్నారు. జంధ్యం ధరించని వార్ని దేవాలయంలోకి ప్రవేశించకుండా నిషేధించాల్సి వచ్చేది.

నారాయణ గురు సనాతన ధర్మంలో భాగంగా ఉన్నాడని ప్రచారం చేసే ప్రయత్నాలు జరిగాయనీ, కానీ ఆయన "ఒకే కులం, ఒకే మతం, ఒకే దేవుడు" అని ప్రచారం చేశాడు కాబట్టి సనాతన ధర్మానికి దూరంగా ఉన్నాడని విజయన్ అన్నాడు. కులం, మతంతో నిమిత్తం లేని ఈ సమానత్వం సనాతన ధర్మానికి చాలా దూరంగా ఉంది. మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టడం ద్వారా హింసకు పాల్పడుతున్న కారణంగా గురు జీవితానికి, ఆయన పనికి నేడు ప్రాసంగిత ఉంటుందని కూడా విజయన్ అన్నాడు. గురు కేవలం ఒక మత గురువు మాత్రమే కాదు, గొప్ప మానవతావాది కూడా. విజయన్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో హిందువులంతా ఇబ్బందులకు గురవుతున్నారని విజయన్ విమర్శకులు విమర్శిస్తున్నారు. వారు శబరిమల గురించి ఉదహరించారు. అక్కడి పవిత్రాలయంలోకి రుతుక్రమం వచ్చే మహిళలకు కూడా ప్రవేశం కల్పించాలన్న సుప్రీంకోర్టు తీర్పును సమర్థించాలని పాలక పార్టీ నిర్ణయం చేసింది. ఈ విషయంలో భారతీయ జనతాపార్టీ అధికార ప్రతినిధులంతా విజయన్‌కు వ్యతిరేకంగా వ్యవహరించారు.

సనాతన ధర్మం చుట్టూ జరుగుతున్న చర్చ రెండవసారి కూడా తెరపైకి వచ్చినట్లు కనిపిస్తోంది. మొదటిసారి, ఆ చర్చ ఉదయనిధి స్టాలిన్ సనాతనధర్మానికి వ్యతిరేకంగా మాట్లాడినప్పుడు వచ్చింది. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు, సనాతన ధర్మాన్ని కేవలం కులం, మతం స్థాయికి తగ్గించడం సాధ్యం కాదని ప్రకటిస్తున్నాయి. యాదృచ్ఛికంగా 2022లో, న్యూఢిల్లీలో గణతంత్ర దినోత్సవం నాడు జరిగిన ప్రదర్శనలలో ఏర్పాటు చేయబడిన ఒక కేరళ శకటం నారాయణ గురుని ప్రదర్శించింది. కేంద్ర రక్షణ శాఖకు చెందిన జ్యూరీ సభ్యులు, కేరళ శకటం నారాయణ గురు కంటే కూడా కలాడికి చెందిన శంకరాచార్యుడ్ని ప్రదర్శించాలని పేర్కొంది. ఇదే, ఆ కేరళ శకటాన్ని తిరస్కరించడానికి ఒక ముఖ్యమైన కారణం.

శాశ్వతత్వానికి నిలబడే సనాతన ధర్మాన్ని బౌద్ధ మతం, జైన మతం, హిందూ మతాల కోసం ఉపయోగిస్తున్నారు. ఒకే ప్రవక్త, ఒకే పవిత్ర గ్రంథం మాత్రమే లేనిది హిందూ మతం."హిందూ" అనే పదాన్ని హిందూమత పవిత్ర గ్రంథాల్లో ఎక్కడా ప్రస్తావించలేదు. దానికి రెండు ప్రధాన స్రవంతులు ఉన్నాయి - బ్రాహ్మణవాదం, శ్రమణవాదం. బ్రాహ్మణవాదం, శ్రేణీగత అసమానత్వం, పితృస్వామిక విలువలపై ఆధారపడి ఉంటుంది. హిందూమతంపై బ్రాహ్మణీయ విలువలు ఆధిపత్యం చెలాయిస్తున్నాయని భావించాడు కాబట్టే అంబేద్కర్ హిందూ మతాన్ని త్యజించాడు. శ్రమణీయ సాంప్రదాయాల్లో అసమానత్వ విలువలకు దూరంగా ఉన్న నాథ్, అజివికాస్, తంత్ర, భక్తి సాంప్రదాయాలున్నాయి. నేటి ప్రజాదరణ పొందిన పరిభాషలో సనాతన ధర్మం, హిందూ ధర్మం పరస్పరం మార్చుకోదగినవి. హిందూమతం ఒక మతం కాదు, కానీ ధర్మం ఆధారమైన ఒక జీవన విధానం అని కొంతమంది సిద్ధాంతకర్తలు చెప్తున్నారు. అదే విధంగా సనాతనధర్మం ముఖ్యంగా వర్ణ వ్యవస్థ, కుల అసమానతలు, వాటి సాంప్రదాయాలకు కట్టుబడి ఉంటుంది. ధర్మం అనేది మతపరంగా నిర్దేశించబడిన విధిగా అర్థం చేసుకోవచ్చు. అసమానతపై ఆధారపడిన ఒక మతాన్ని తిరస్కరించడాన్ని సంఘ సంస్కర్తలు వ్యతిరేకిస్తున్నారు.

బుద్ధుడు, కబీర్, జ్యోతిరావు పూలేలను తన గురువులుగా పరిగణించిన అంబేద్కర్‌ను ఉదాహరణగా తీసుకుందాం. ఆయనకు కుల, లింగ అసమానతలను తిరస్కరించడం ముఖ్యం. మధ్యయుగం నాటి భారతదేశంలో కబీర్, తుకారాం, నమ్దియో, నార్సీ మెహతా లాంటి సాధువులు, వారి ఇష్టాలు నిత్యం కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఉండేవి, వారిలో కొందరు అగ్రకుల పాలకుల నుండి దాడులను కూడా ఎదుర్కోవాల్సి వచ్చింది. నారాయణ గురు కులవ్యవస్థకు వ్యతిరేకంగా గొప్ప సంఘ సంస్కర్తగా వచ్చి, మత విభజనను అధిగమించాడు. బ్రాహ్మణీయ హిందూ మత మార్గదర్శకత్వంలో ప్రస్తుత పాలకవర్గం, కేరళ నుండి నారాయణ గురు శకటం ఏర్పాటును అంగీకరించకపోవడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. నారాయణ గురు మానవత్వంగల వ్యక్తి. ఆయన ఎదుగుతున్న కాలంలో ఆధ్యాత్మికవాదం, యోగా సాధన పనిలో బాగా నిమగ్నం అయ్యాడు.1888లో తన తాత్విక ప్రయాణంలో అరువిప్పురం సందర్శించి, అక్కడ ధ్యానంలోకి వెళ్లాడు. అక్కడున్న సమయంలోనే ఆయన నది నుండి ఒక రాయిని తీసుకొని, దానిని ప్రతిష్టించి, దానినే శివుడి విగ్రహం అని పేరు పెట్టాడు. అప్పటి నుండి ఆ ప్రదేశాన్ని అరువిప్పురం శివాలయంగా ప్రసిద్ధి చెందింది. ఆ తర్వాత అది అరువిప్పురం ప్రతిష్టగా ప్రఖ్యాతి గాంచింది. ఇదొక పెద్ద సామాజిక అలజడిని, ముఖ్యంగా అగ్రవర్ణాల వారి నుండి వ్యతిరేకతను సృష్టించింది. బ్రాహ్మణులు, నారాయణ గురు



పినరయ్ విజయన్ సమర్థించిన స్వామి సచ్చిదానంద సూచన కూడా శరీరంలో మొండెం కనిపించే విధంగా చొక్కాలు విప్పడం వల్ల వైద్యపరంగా నష్టం కలిగిస్తుందని చెపుతుంది. ఎందుకంటే అది శరీరంపై వ్యాధులను వ్యాప్తి చేస్తుంది. కాలానికనుగుణంగా చాలా ఆచారాలు మారాల్సిన అవసరం ఉంది. స్త్రీలు తమ రొమ్ముల్ని కనిపించకుండా కప్పుకునే హక్కు ఉండేది కాదనే విషయం అందరికీ తెలిసిందే. రొమ్ముల్ని కనిపించకుండా కప్పుకునే మహిళలు పన్ను చెల్లించాల్సి వచ్చేది. టిప్పు సుల్తాన్ కేరళను ఆక్రమించుకున్న తరువాత రొమ్ము పన్నును రద్దు చేశాడు, ఆ విధంగా మహిళలు తమ గౌరవాన్ని పొందారు. దేవాలయాలు మన సామాజిక జీవితంలో ఒక భాగం. దుస్తులు ధరించడంలో ఇలాంటి మార్పులు సామాజిక విధానాల్లో మార్పులకు తోడుగా ఉండాల్సిన అవసరం ఉంది. దీనికి ఎలాంటి వ్యతిరేకత వ్యక్తమైనా అది తిరోగమన చర్యే అవుతుంది.

చేపట్టిన విగ్రహ ప్రతిష్టను అంగీకరించలేదు."ఇది బ్రాహ్మణ శివుడు కాదు, కానీ ఇజావ శివుడు" అని వారికి సమాధానమిచ్చాడు. ఈ ఉటంకింపు తర్వాత కాలంలో ప్రసిద్ధి చెంది, కులతత్వానికి వ్యతిరేకంగా ఉపయోగపడింది. ఆయన తన జీవితాన్ని కులతత్వ వ్యతిరేక పోరాటానికి అంకితం చేశాడు. పాతుకుపోయిన కుల వ్యవస్థను సవాల్ చేయడంలో ఆయన కార్యాచరణ పెద్ద ఆచరణాత్మక సాధనమైంది. నారాయణ గురూ విప్లవాత్మక అవగాహన "ఒకే కులం, ఒకే మతం, ఒకే దేవుడు".నారాయణ గురు కులమతాల విభేదాలకు అతీతంగా ఒకే ఒక మానవత్వాన్ని చాటి చెప్పాడు. తరువాత కాలంలో ఆయన, మహారాష్ట్రలో జ్యోతిరావుపూలే మాదిరిగా నిమ్నకులాల వారికి కూడా పాఠశాలలను ప్రారంభించాడు. అంబేద్కర్ కాలారామ్ దేవాలయ ఉద్యమ నిబంధనల వలె, ఆయన అన్ని కులాలకు చెందిన వారి కోసం దేవాలయాలను నిర్మించాడు.

పినరయ్ విజయన్ సమర్థించిన స్వామి సచ్చిదానంద సూచన కూడా శరీరంలో మొండెం కనిపించే విధంగా చొక్కాలు విప్పడం వల్ల వైద్యపరంగా నష్టం కలిగిస్తుందని చెపుతుంది. ఎందుకంటే అది శరీరంపై వ్యాధులను వ్యాప్తి చేస్తుంది. కాలానికనుగుణంగా చాలా ఆచారాలు మారాల్సిన అవసరం ఉంది. స్త్రీలు తమ రొమ్ముల్ని కనిపించకుండా కప్పుకునే హక్కు ఉండేది కాదనే విషయం అందరికీ తెలిసిందే. రొమ్ముల్ని కనిపించకుండా కప్పుకునే మహిళలు పన్ను చెల్లించాల్సి వచ్చేది. టిప్పు సుల్తాన్ కేరళను ఆక్రమించుకున్న తరువాత రొమ్ము పన్నును రద్దు చేశాడు, ఆ విధంగా మహిళలు తమ గౌరవాన్ని పొందారు. దేవాలయాలు మన సామాజిక జీవితంలో ఒక భాగం. దుస్తులు ధరించడంలో ఇలాంటి మార్పులు సామాజిక విధానాల్లో మార్పులకు తోడుగా ఉండాల్సిన అవసరం ఉంది. దీనికి ఎలాంటి వ్యతిరేకత వ్యక్తమైనా అది తిరోగమన చర్యే అవుతుంది. చాలా ప్రాంతాల్లో మతం పేరుతో రాజకీయాలు చేయడమనేది సామాజిక మార్పుకు, రాజకీయ విలువల్లో మార్పుకు వ్యతిరేకమే అవుతుంది. కేరళ, భిన్న రంగాల్లో అనేక వైరుధ్యాలను కలిగి ఉంది. ఇక్కడే ఒకవైపు కలాడికి చెందిన శంకరాచార్యుడు, వాద ప్రతివాదనల్లో బౌద్ధుల్ని ఎదుర్కొన్నాడు. బౌద్ధులు, ప్రాపంచిక సమస్యలపై దృష్టిని కేంద్రీకరించేందుకు భౌతికవాద ప్రాతిపదికన వాదనలు వినిపించారు. అదే క్రమంలో శంకరుడు, ప్రపంచమంతా ఒక భ్రమ అని వాదించడానికి ప్రయత్నించడంతో పాటు ఆదర్శవాద తాత్వికతను సమర్థించాడు.

నేటి భారతదేశంలో కేరళతో సహా నారాయణ గురు, కబీర్ లాంటి సాధువుల మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం ఉంది. వారి మానవీయ విలువలు సమాజంలో స్నేహ సంబంధాలకు మార్గ నిర్దేశం చేశాయి. అనేక విషయాల్లో సాంప్రదాయక "యథాతథ స్థితి", సామాజిక ప్రగతిని ఆటంకపరుస్తుంది.

("న్యూస్ క్లిక్ " సౌజన్యంతో)

అనువాదం : బోడపట్ల రవీందర్, 9848412451

# ప్రైవసీకి ఉరి-డిజిటల్ మీడియాపై గురి




శ్రీ సుందర్
8498084005

దేశంలో తీసుకొచ్చిన డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం-2023పై ఇటీవల ఓ దినపత్రికలో వచ్చిన వ్యాసం సమర్థించే విధంగా ఉంది. మీడియా అంటేనే ప్రభుత్వం తీసుకొచ్చే చట్టాలు వాటి లోపాల్ని బయటపెట్టేది.కానీ అందుకు భిన్నంగా వ్యవహరించం సహేతుకమైనది కాదని అభిప్రాయం. చట్టంలో గోప్యతకు సంబంధించిన అంశం జస్టిస్ కెఎస్ పుట్టస్వామి వర్సెస్ యూనియన్ గవర్నమెంట్ కేసు తీర్పు 2017లో వెలువడింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14,19,21 ప్రకారం గోప్యత పౌరుల ప్రాథమిక హక్కుగా ఉంటుందని, తొమ్మిదిమంది న్యాయమూర్తులతో కూడిన అత్యున్నత ధర్మాసనం ప్రతిష్టాత్మక తీర్పునిచ్చింది. డేటా ప్రొటెక్షన్ ఫ్రేమ్ వర్క్ కోసం, సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జీ జస్టిస్ బిఎన్ శ్రీకృష్ణ సారథ్యంలో కమిషన్‌ను వేసింది కేంద్ర ప్రభుత్వం. ఇది 2018లో రిపోర్టుతోపాటు, డ్రాఫ్ట్ బిల్లును అందించింది. పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్-2018 డ్రాఫ్ట్‌ను పార్లమెంటు ఎగువ, దిగువ సభల్లో 2019లో ప్రవేశపెట్టింది. జాయింట్ పార్లమెంటరీ కమిటీ బిల్లును పరిశీలించి 2021లో 80 సవరణలను ప్రతిపాదించింది. 90 సెక్షన్లతో కూడిన 2018 బిల్లులో 18చోట్ల అవసరమైతే నిర్దేశించవచ్చు అని రాసుకుంది. చట్టాన్ని ఏలికలు తమకు నచ్చినట్లు వాడుకునే అవకాశం కల్పిస్తుంది ఇది. ప్రతిపక్షాలు, మేధావుల నుండి బిల్లుపై పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో కేంద్రం 2022 ఆగస్టు 2న పార్లమెంటులో ఈ చట్టాన్ని ఉపసంహరించుకుంది. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్-2022 పేరుతో మరో డ్రాఫ్ట్‌ను విడుదల చేసింది. 2023 ఆగస్టులో మూజువాణి ఓటింగ్ ద్వారా పార్లమెంటులో చట్టం చేసింది. 2025 జనవరి 3న డిపిడిపి చట్టం అమలు కోసం నియమాల డ్రాఫ్ట్‌ను రిలీజ్ చేసింది.

డిపిడిపి-2023లో ఏముంది? దేశంలోని వ్యక్తిగత డేటా సేకరణ, నిల్వ, ఉపయోగం,షేరింగ్‌కు సంబంధించిన నియమ నిబంధనల్ని, డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం-2023లో పొందు పరిచారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో సేకరించిన డేటా, ప్రాసెసింగ్ ఈ చట్టం పరిధిలోకి వస్తుంది. పౌరుల డేటాను వారి సమ్మతితోనే తీసుకోవాలి. సేకరించిన పనికోసమే డేటాను వినియోగించాలి. ఆ పని పూర్తయితే, ఆ డేటాను మరోపనికి వాడకుండా డిలీట్ చేయాలనే క్లాజులో ప్రభుత్వ ఏజెన్సీలకు మినహాయిం పునిచ్చారు. డేటా మినిమైజేషన్, అక్యురసీ, భద్రత అంశాలు చట్టంలో ఉన్నాయి. 18 ఏండ్లలోపు ఉన్న పిల్లల డేటాను తీసుకోవాలంటే వారి పేరెంట్స్ అనుమతి తప్పనిసరి. ప్రభుత్వ ఏజెన్సీలు ఏదైనా కారణంతో పౌరుల అనుమతి లేకుండానే వ్యక్తిగత డేటా తీసుకోవచ్చు. ఒక కంపెనీని కొనుగోలు చేస్తే దానివద్ద ఉన్న డేటాను కొత్త కంపెనీకి ట్రాన్స్‌ఫర్ చేయొచ్చు. పౌరుల డేటా దుర్వినియోగం చేస్తే రూ.50 కోట్ల నుండి 500 కోట్ల వరకు జరిమానా ఉంటుంది. భారీగా ఫైన్లు వేసే రూల్స్ రూపొందించారు. కానీ డేటాను కోల్పోయిన బాధితుడికి నష్టపరిహారం ప్రస్తావన ఈ చట్టంలో లేదు. వసూలు చేసిన పెనాల్టీ డబ్బులను డేటా ప్రొటెక్షన్ కోసం వాడాలని శ్రీకృష్ణ కమిటీ డ్రాఫ్ట్‌లో ఉంది. దాన్ని నూతన చట్టం నుండి తొలగించారు.

శ్రీకృష్ణ కమిటీ ఇచ్చిన డ్రాఫ్టులో డేటా లోకలైజేషన్ అనే క్లాజు ఉంది.అంటే పౌరుల సెన్సిటివ్ డేటాను దేశ సరిహద్దు లోపలే భద్రపరచాలి. మల్టీ నేషనల్ కంపెనీలు, అమెరికా ఒత్తిడికి కేంద్ర ప్రభుత్వం తలొగ్గింది. ప్రభుత్వం నోటిఫై చేసిన దేశాలను మినహాయించి, మిగతా దేశాలకు డేటాను ట్రాన్స్‌ఫర్ చేయొచ్చని 2023 చట్టంలో చేర్చారు. దేశ పౌరుల వ్యక్తిగత డేటా విదేశాలకు తరలివెళ్లే వెసులుబాటునిచ్చారు. కానీ అక్కడ డేటా భద్రంగా ఉంటుందనే గ్యారంటీ ఈ చట్టం కల్పించదు. దేశ పౌరుల గోప్యతా హక్కుతో పాటు, దేశ సార్వభౌమత్వానికి భంగం కలిగించే రీతిలో క్రాస్ బార్డర్ డేటా క్లాజు ఉందనే విమర్శలున్నాయి. వ్యక్తిగత డేటాను ప్రాసెస్ చేయడం వలన పౌరునికి వచ్చే ఆర్థిక, సామాజిక నష్టాలను ఈ చట్టం నియంత్రించదు. తప్పుడు వ్యక్తిగత డేటా ఇస్తే జరిమానా పది వేల రూపాయలు. ఈ చట్టంలో పలు చోట్ల పబ్లిక్ ఇంట్రెస్ట్, డీమ్డ్ కన్సెంట్ అనే పదాలున్నాయి. వాటికి నిర్దిష్టమైన డెఫినేషన్ ఇవ్వలేదు. ఈ నెపంతో డేటాను దుర్వినియోగం చేసే ప్రమాదం పొంచిఉంది. వివాదాల పరిష్కారం కోసం ఏర్పాటు చేసే డేటా ప్రొటెక్షన్ బోర్డ్ స్వతంత్రంగా ఉండాలని కమిషన్ చెప్పింది. కానీ కొత్త చట్టం ప్రకారం డేటా




ప్రొటెక్షన్ బోర్డ్ ఆఫ్ ఇండియాను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. సభ్యులను ప్రభుత్వమే నియమిస్తుంది. రెండేళ్లకు వీరి పదవీ కాలం ముగుస్తుంది. మళ్లీ వారినే రిక్రూట్ చేసే వెసులు బాటూ చట్టంలో ఉంది. పదవిలో కొనసాగాలనుకుంటే, సభ్యులు ప్రభుత్వ చెప్పుచేతుల్లో ఉండాల్సిందే.

సమాచార హక్కు చట్టం 2005ను వినియోగించుకుని, ప్రభుత్వాలు ఎలా పనిచేస్తున్నాయో లెక్కలు, వివరాలతో సహా తెలుసుకునే హక్కు ప్రజలకు ఉంది. నూతన డేటా చట్టం, ఆర్టిఐ చట్టంలోని సెక్షన్ 8(1)(జె)ను సవరిస్తోంది. డిపిడిపి-23 పేజీ నంబర్ 30(పాయింట్ (30(2))లో ఆర్టీఐ చట్టం ద్వారా ఎలాంటి వ్యక్తిగత సమాచారాన్ని తీసుకోలేమని పొందుపరిచారు. ప్రజాస్వామ్యానికి ఊపిరులూదుతున్న ఆర్టీఐ చట్టానికి ఉరివేసే చర్య ఇది. ఉదాహరణకు బ్యాంకులు కార్పొరేట్లకు వేలకోట్ల రూపాయల లోన్లు ఇస్తున్నాయి. లోన్ తిరిగి చెల్లించకుండా విదేశాలకూ పారిపోతున్నారు. మొండి బాకీల పేరుతో ఆ లోన్లను ప్రభుత్వాలు మాఫీ చేస్తున్నాయి. జనం డబ్బులు తీసుకొని ఎవరు ఎగ్గొడుతున్నారో తెలుసుకునే హక్కు ప్రజలకుండాలి కదా! వ్యక్తిగత డేటా ప్రొటెక్షన్ పేరుతో ఇది నిరాకరించబడుతుంది. ఇలాంటి అనేక అంశాల్లో సమాచారం పొందే అవకాశాన్ని జనం కోల్పోతారు. సమాచారం తెలుసుకోవడం పౌరుల హక్కు, పారదర్శకత ప్రజాస్వామ్య ప్రభుత్వాల బాధ్యత. ఈ రెండూ విస్మరించబడుతున్నాయి.

ప్రభుత్వ వ్యతిరేక అకౌంట్లను, పోస్టులను తొలగించాలని కేంద్రం ట్విట్టర్ సంస్థపై ఒత్తిడి తెచ్చిన వార్తలు చూశాం. వ్యక్తుల డేటా, ప్రయివేట్ ఛాటింగ్స్‌ను ఇవ్వాలని ప్రభుత్వం కోరినట్లు వాట్సాప్ సంస్థ బట్టబయలు చేసింది. ఇకపై సోషల్ మీడియా సంస్థల వద్ద ఉన్న ప్రజల ఏ డేటానైనా ప్రభుత్వం తీసుకునే వెసులుబాటు ఈ చట్టం కల్పిస్తుంది. ఏఐ యుగంలో డేటా అంటే వ్యక్తిగత వివరాలతో పాటు, ప్రజల బిహేవియరల్ డేటా కూడా ప్రభుత్వం తీసుకునే ప్రమాదం లేకపోలేదు. అంటే ఒక వ్యక్తి ఎలా ఆలోచిస్తాడు? ఏం సెర్చ్ చేస్తాడు? ఏం ఇష్టపడతాడు? ఎవరితో ఏం మాట్లాడు తున్నాడు? తమకు వ్యతిరేకంగా ఎవరెవరున్నారు? ఇలాంటి అత్యంత సెన్సిటివ్ డేటాను చట్ట ప్రకారమే ప్రభుత్వానికి సోషల్ మీడియా, టెలికాం సంస్థలు ఇవ్వాల్సి ఉంటుంది. నిరాకరిస్తామంటే కుదరదు. తమకు వ్యతిరేకంగా వాయిస్ వినిపిస్తున్న సోషల్ మీడియా అకౌంట్స్‌ను కట్టడి చేయడానికి ఇది వీలు కల్పిస్తుంది.

ఇక నుండి దేశవ్యాప్తంగా ఏ రకమైన సర్వే చేయాలన్నా ప్రభుత్వ నియంత్రణ ఉంటుంది. ప్రజాసంఘాలు, ఎన్జీవోలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోషియేషన్స్, సర్వే సంస్థలు, మీడియా, ప్రజల జీవన ప్రమాణాలు తెలుసుకోవడానికి సర్వేలు చేస్తాయి. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? ఎంతమందికి అందట్లేదు? నిరుద్యోగిత, పేదరికం ఎలా ఉన్నాయి? ఇలాంటి అనేక సర్వేలు చేస్తుంటాయి. డిపిడిపి చట్టం ప్రకారం ఇలాంటి సర్వేలు చేసేవాళ్లు కూడా డేటా ఫిడుషరీస్ (డేటా సేకరించే వారు) కిందకి వస్తారు. ముందుగా డేటా ప్రిన్సిపల్ (పౌరుడి) నుండి రాతపూర్వక సమ్మతి తీసుకోవాలి. ఆ డేటాను ఏం చేస్తారో నిర్దిష్టంగా వివరించాలి. విస్తృతస్థాయిలో, ఎక్కువ మందిలోకి వెళ్లి సర్వే నిర్వహించేవారిని సిగ్నిఫికెంట్ డేటా ఫిడుషరీ అంటారు. వీరిని కేంద్ర ప్రభుత్వం డిఫైన్ చేస్తుందని ఈ చట్టం చెప్తుంది. మల్టీనేషనల్ కంపెనీలు, ప్రభుత్వానికి ఫండ్స్ ఇచ్చేవారిని అనుమతించి, తమతో రాజకీయంగా భిన్నాభిప్రాయాలున్నవారికి సర్వేలను నిరాకరించే ప్రమాదం ఉంది. డేటా వివాదాల్లో పెనాల్టీ రూ.500 కోట్ల వరకు ఉంది. ప్రత్యర్థులను భయపెట్టడానికి, నియంత్రించడానికి ఇది చాలదా!

గోప్యత పౌరుల ప్రాథమిక హక్కు అనే గొప్ప లక్ష్యాన్ని ముందు పెట్టి, దేశ పౌరుల డేటా మొత్తం కంట్రోల్లోకి తీసుకునే ప్రమాదకర విస్తృతి ఈ చట్టానికి ఉంది. సుప్రీంకోర్టు తీర్పును ఏ మాత్రం ప్రతిబింబించని చట్టమిది. ఇలాంటి చట్టం ప్రజలకు, ప్రజా స్వామ్యానికి, దేశ సార్వభౌమత్వానికి గొడ్డలిపెట్టులాంటిది.

2023లో ప్రతిపక్షాలు బలహీనంగా ఉన్నపుడు, అనేక మంది ఎంపీలపై వేటువేసి, పార్లమెంటు బయటకు పంపి మూజువాణి ఓటుతో, దొంగదారిలో తీసుకొచ్చిన చట్టమిది. ప్రభుత్వం చేసే ఇలాంటి దేశ వ్యతిరేక నిర్ణయాల్ని ఎదుర్కునేందుకే 2024లో బలమైన ప్రతిపక్షాన్ని ఎన్నుకున్నారు జనం. అటు పార్లమెంటులోనూ, ఇటూ ప్రజాక్షేత్రంలోనూ ఫైట్ చేస్తూ, డిపిడిపి-2023 ప్రమాదాన్ని దేశ ప్రజలందరికీ అవగాహన కల్పించాలి. విశాల జన భాగస్వామ్యంతోనే ఇలాంటి ప్రజా వ్యతిరేక చట్టాల్ని తిప్పికొట్టి, భారత రాజ్యాంగ హక్కుల్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది.



## రోడ్లపై మతపరమైన నిర్మాణాలు తొలగించాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

నవతెలంగాణ - ముషీరాబాద్

ప్రధాన రహదారులపై ఆటంకంగా ఉన్న మతపరమైన నిర్మాణాలను తొలగించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం (టీపీఎస్కే), తెలంగాణ సిటిజన్స్ రైట్స్ అసోసియేషన్ సంయుక్తంగా హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టీపీఎస్కే హాల్లో 'రోడ్లపై మతపరమైన నిర్మాణాలు వద్దు.. విశాలమైన రోడ్డు -ప్రగతికి ముద్దు' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీఎస్కే రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో గుడి, మసీదు, చర్చిలు 533 రోడ్లకు ఆటంకంగా ఉన్నాయని తెలిపారు. వీటిని తొలగించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇస్తే.. జీహెచ్ఎంసీ 26 మాత్రమే తొలగించిందని చెప్పారు. 114 శ్మశాన వాటికలు, 357 రోడ్లు ఆక్రమణకు గురయ్యాయన్నారు. మతపరమైన నిర్మాణాలపై కమిటీ వేసి విచారణ చేపట్టి తక్షణమే చర్యలు తీసుకోవాలని 2012లో హైకోర్టు ఆదేశించినా జీహెచ్ఎంసీ నుంచి స్పందన లేదన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల మూలంగానే ఉదాసీనత కొనసాగుతోందని తెలిపారు. రోడ్లపై మతపరమైన నిర్మాణాలు ఉండటంతో ట్రాఫిక్ జామ్ అవుతూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటిని తొలగించాలన్నారు. మతపరమైన నిర్మాణాలే కాకుండా రోడ్లను ఆనుకొని ఇబ్బందికరంగా ఉన్న కట్టడాలను కూడా తొలగించాలని, తద్వారా ప్రయాణం సాఫీగా సాగుతుందన్నారు. అందుకు వెంటనే చర్యలు తీసుకొని పనులు ప్రారంభించాలని కోరారు. సిటిజన్స్ రైట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గిరిష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టీపీఎస్కే గౌరవ అధ్యక్షులు జి.రాములు, కులనిర్మూలన సంఘం అధ్యక్షులు వహిద్, నాయకులు గంజి ఈశ్వర్ లింగం, వై.సౌమ్య, జి.యాదగిరిరావు, తుమ్మ భాస్కర్, శ్రీమన్నారాయణ, ఐద్వా నాయకులు అరుణ శారదాదేవి, మహేష్ దుర్గే పాల్గొన్నారు.

## గిరిజనుల భూములు గిరిజనులకే దక్కాలి

- వెలిమెలలో ఎంపీ రఘునందన్‌రావు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆందోళన
- గిరిజనులు, పోలీసుల మధ్య ఘర్షణ
- రఘునందన్ రావు అరెస్ట్.. పోలీస్ స్టేషన్‌కు తరలింపు



నవతెలంగాణ-రామచంద్రాపురం

సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాల్టీలోని వెలిమెల తండాలో గిరిజనులకు చెందాల్సిన భూములు గిరిజనులకే దక్కాలని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. వెలిమెల తండాలో గిరిజనులకు చెందాల్సిన భూముల్లో ప్రయివేటు వ్యక్తులు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడంతో ఆ ప్రదేశాన్ని రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్యతో కలిసి శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా సాగు చేసుకుంటున్న గిరిజన భూముల్లో ప్రయివేటు వ్యక్తులు వచ్చి ప్రహరీ గోడ నిర్మించడం తగదన్నారు. వారికి పోలీసులు, ప్రభుత్వ అధికారులు సహకరిస్తూ గిరిజన పేర్ల మీద ఉన్న పట్టాలను బడాబాబులకు బదలాయించడం గిరిజనులను మోసం చేయడమేనని తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డికి ఉన్నతాధికారులు తెలియనివ్వ కుండా వేలకోట్ల రూపాయల విలువచేసే భూములను ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గిరిజనులకు న్యాయం జరిగే వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. రాజ్యసభ సభ్యులు ఆర్ కష్ణయ్య మాట్లాడుతూ.. పేద గిరిజన రైతులు ఎన్నో ఏండ్లుగా కష్టపడి సాగు చేసుకుంటున్న భూములను ఇతరులు కాజేసేందుకు ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని, గిరిజనులకు న్యాయం జరిగే వరకు రాష్ట్రవ్యాప్తంగా పోరాడుతామని స్పష్టం చేశారు. కాగా, ఎంపీ రఘునందన్ రావును పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా గిరిజనులు, పోలీసులకు మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకున్నది. ఘర్షణలో పలువురికి గాయాలయ్యాయి. అధికారులకు, పోలీసులకు వ్యతిరేకంగా గిరిజనులు నినాదాలు చేపట్టారు. సంఘటనా స్థలం వద్ద పోలీసులను భారీగా మోహరించారు.

## దూరదర్శన్ హైదరాబాద్ కేంద్రంలో సీనియర్ కరస్పాండెంట్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ దూరదర్శన్ న్యూస్ విభాగంలో అనుభవజ్ఞులైన సీనియర్ కరస్పాండెంట్‌గా పనిచేయడానికి ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిసున్నట్టు ప్రసారభారతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఇది ఒప్పంద ప్రాతిపదికతో కూడిన పూర్తి కాలపు పోస్టు. మరిన్ని వివరాల కోసం ప్రసారభారతి వెబ్ చిరునామాను అభ్యర్థుల సందర్శించాలని సూచించింది. ఆసక్తి గల అభ్యర్థులు ప్రసార భారతి వెబ్ లింక్ https://aplications.prasarbharati.org/register.aspx ద్వారా నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేయాల్సి ఉంటుందని తెలిపింది. అర్హత, వయస్సు, పని విధానం, పారితోషికం వంటి వివరాలను ప్రసార భారతి వెబ్‌సైట్ https://aplications.prasarbharati.gov.in/pbva-canciవం లో చూడాలని కోరింది. ఏ ఇతర విధానంలోనైనా పంపే దరఖాస్తులను పరిగణించే అవకాశం లేదని స్పష్టం చేసింది.

## నీటి వాటాల పాపం బీఆర్ఎస్ దే



- పదేండ్ల పాటు తెలంగాణకు తీరని ద్రోహం : మంత్రి ఉత్తమ్ విమర్శ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కృష్ణా జలాలను పదేండ్లుగా పట్టించుకోని బీఆర్ఎస్ లీడర్లు ఇప్పుడు నీతులు వల్లిస్తున్నారని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. కృష్ణా జలాల నదీ వివాదానికి సంబంధించి తెలంగాణలో ఉన్న పరివాహక ప్రాంతం, ఆయకట్టు ఆధారంగా వాటాలు పెరగాలని కాంగ్రెస్ పార్టీ తొలి నుంచి పోరాటం చేస్తున్నదని గుర్తు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నదీ జలాల వాటాలు దక్కించుకోవడంలో తొలి పదేండ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఘోరంగా విఫలమైందన్నారు.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొద్ది నెలలకే 2015 జూన్‌లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏపీ ప్రభుత్వంతో వాటాల వినియోగానికి సంబంధించి ఒప్పందం చేసుకుందన్నారు. ఉమ్మడి ఏపీకి కేటాయించిన 811 టీఎంసీల్లో తెలంగాణకు 299, ఏపీకి 512 టీఎంసీలు వాడుకునేలా ఒప్పందం చేసుకొని రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసుకున్న ఈ చీకటి ఒప్పందంతోనే తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ తాత్కాలిక కేటాయింపులపై ప్రతియేటా సంతకాలు చేసింది బీఆర్ఎస్ నాయకత్వం కాదా అని ప్రశ్నించారు. కృష్ణా జలాల వాటాలను తేల్చాలని పోరాటం చేయకుండా ఎందుకు తాత్కాలిక కేటాయింపులకు సంతకాలు చేశారని అడిగారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

పారదర్శకంగా గ్రామసభల్లో లబ్దిదారుల జాబితాలు

త్వరలో సర్వేయర్ల, గ్రామాధికారుల నియామకం : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మొదటి విడతలో ఇండ్ల స్థలం ఉన్నవారికి , రెండవ విడతలో ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థ, సర్వేయర్ల నియామకంపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, హౌసింగ్ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండి వి.పి.గౌతమ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, సీఎంఆర్వో డైరెక్టర్ మకరంద్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇంజనీరింగ్ విభాగాన్ని సమకూర్చుకోవడం, ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ అధికారి నియామకం, సర్వేయర్ల నియామకంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్దిదారులకు సంబంధించిన నివాస స్థలం ఉన్నవారి జాబితా, నివాస స్థలం లేని వారి జాబితా ఈ రెండు జాబితాలను గ్రామసభల్లో పెట్టాలని అధికారులకు సూచించారు. దశల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం హౌసింగ్ కార్పొరేషన్‌లో 274 మంది ఇంజనీర్లు మాత్రమే ఉన్నారని రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పర్యవేక్షణకు మరో 400 మంది ఇంజనీర్లు అవసరమని ఈ సందర్భంగా అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఇతర ప్రభుత్వ విభాగాల్లో ఉన్న ఇంజనీరింగ్ సిబ్బంది సేవలను ఏ విధంగా ఉపయోగించుకోవచ్చు తదితర అంశాలను పరిశీలించాలని ఈ సందర్భంగా మంత్రి సీఎస్‌కు సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. విలేజీ రెవెన్యూ వ్యవస్థకు సంబంధించి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తామనీ, ఇందుకోసం వీఆర్వో, వీఆర్ఏ నుంచి అర్హులైన వారిని ఎంపిక చేసి ప్రత్యేకంగా పరీక్ష నిర్వహించాలన్నారు. ఈ పరీక్షకు సంబంధించిన విధి విధానాలను తక్షణమే రూపొందించి పరీక్ష నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 450 మంది సర్వేయర్లు ఉన్నారని అదనంగా మరో వెయ్యి మంది సర్వేయర్లు అవసరమున్న నేపథ్యంలో వారి ఎంపికకు కావలసిన ప్రణాళిక తయారు చేయాలని ఎంపిక విధానం పారదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు.



# అర్హులందరికీ రేషన్ కార్డులు

### పాత కార్డులు రద్దు చేయం

వదంతులు నమ్మొద్దు : రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ - చిగురుమామిడి

అర్హులందరికీ కొత్తగా రేషన్ కార్డులు ఇస్తామని, పాతవి రద్దు చేయబోమని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పాత కార్డులు రద్దవుతాయని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వాటిని నమ్మొద్దని సూచించారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలో శుక్రవారం మంత్రి పొన్నం విలేకరులతో మాట్లాడారు. కొత్త రేషన్ కార్డుల జారీ ఈనెల 26నుంచి ప్రారంభిస్తున్నట్టు వెల్లడించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. తాము కార్డులు ఇవ్వబోతున్నామని, అర్హులు, కొత్తగా పెండ్లయిన వారికి, కొత్త కుటుంబాలకు ఇది శుభవార్తగా చెప్పారు. రాష్ట్రంలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నప్పటికీ.. కొత్త కార్డుల కోసం గ్రామాల్లో సర్వే జరుగుతోందని తెలిపారు. ఇందుర్తి గ్రామానికి ఇప్పటివరకు 71కొత్త రేషన్ కార్డులు అందించారని వివరించారు. రాష్ట్రంలో రూ.2లక్షలలోపు రుణమాఫీ పూర్తయిందన్నారు. అలాగే రూ.12వేల రైతు భరోసా అందిస్తామన్నారు.

భూమిలేని రైతు కూలీలకు ఈ భరోసా వర్తిస్తుందని తెలిపారు. అనంతరం ఇందుర్తి గ్రామంలోని మాజీ సర్పంచ్ పులి నర్సవ్వ కుటుంబంతో పాటు, రోడ్డు ప్రమాదంలో గాయపడిన భూర్ల మల్లేష్, బొమ్మనపల్లి గ్రామంలో మరణించిన దరిపల్లి రవి కుమార్ కుటుంబాలను మంత్రి పరామర్శించి, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్య క్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు సత్య ప్రసన్నారెడ్డి, నాయకులు కర్ణకం టి మంజులారెడ్డి, బద్దం నరసింహారెడ్డి, చిట్టుమల్ల రవీందర్, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

**రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలకు మంత్రి ఆదేశం**

నవాబుపేట గ్రామంలో బాధిత కుటుంబాలను మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించిన సమయంలో ముదిమాణిక్యం గ్రామానికి చెందిన రైతును రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సంపత్ దుర్భాషలాడిన ఆడియో వైరల్ కాగా.. విషయాన్ని ఓ రైతు మంత్రి దృష్టికి తీసుకెళ్లాడు. దీనిపై స్పందించిన మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి ఆర్ఐపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి స్టేట్‌మెంట్ రికార్డ్

మాసబ్‌ట్యాంక్ పీఎస్‌లో విచారణ

తనపై అక్రమ కేసు : ఎమ్మెల్యే



నవతెలంగాణ - బంజారాహిల్స్

హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి శుక్రవారం హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్ పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. తన విధులకు ఆటంకం కలిగించినట్టు గత నెలలో బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై అదే పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసులో మాసబ్‌ట్యాంక్ పోలీస్ స్టేషన్‌కు విచారణ కోసం రావాలని పోలీసులు ఎమ్మెల్యేకు నోటీసు ఇచ్చారు. దాంతో శుక్రవారం ఆయన పీఎస్‌కు వచ్చారు. ఈ మేరకు ఎమ్మెల్యేను పోలీసులు గంటపాటు విచారించి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. విచారణ అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలపై ప్రశ్నిస్తే తనపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. అయినా 420 హామీలు, ఆరు గ్యారంటీలపై ప్రశ్నిస్తూనే ఉంటానన్నారు. డిసెంబర్ 4న తాను ఏసీపీ వెంకటరెడ్డికి ముందస్తు సమాచారం ఇచ్చి బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వెళ్తే తనపై అక్రమ కేసు బనాయించడం సమంజసం కాదన్నారు. తాను ఇచ్చిన ఫిర్యాదుపై మాత్రం ఇప్పటి వరకు ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని ప్రశ్నించారు. పండుగ రోజు కూడా దొంగను అరెస్టు చేసినట్టు చేసి తీసుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణలో అడిగిన ప్రశ్నే అడిగారని, 32 ప్రశ్నలడిగితే అన్నిటికీ సమాధానం ఇచ్చానని చెప్పారు.



## ప్రాణాలు తీసిన ఓవర్ టేక్

- టిప్పర్ లారీని ఢీ కొట్టిన బైక్
- తల్లి, కూతురు మృతి

నవతెలంగాణ-రాజేంద్రనగర్

ముందు వెళ్తున్న టిప్పర్‌ని ఓవర్ టేక్ చేస్తుండగా ప్రమాదవశాత్తు టిప్పర్‌ను ఢీకొట్టడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న తల్లి, కూతురు అక్కడికక్కడే మృతిచెందిన ఘటన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పాతబస్తీకి చెందిన అజీమ్, రుక్సానా బేగం(32) భార్యాభర్తలు వీరు శుక్రవారం ఉదయం లంగర్‌హౌస్ నుంచి ఫలక్‌నామాకు తమ ఇద్దరు పిల్లలు.. ముజమిల్, సిఫా(3)తో కలిసి బైక్‌పై బయలుదేరారు. అయితే పల్లెచెరువు వద్ద ముందు వెళ్తున్న టిప్పర్‌ను ఓవర్‌టేక్ చేయడానికి ప్రయత్నించి టిప్పర్‌ను ఢీకొట్టి బైక్‌పై ఉన్న నలుగురు కింద పడిపోయారు. ఈ ఘటనలో రుక్సానా బేగం, సిఫా తల పగిలి అక్కడికక్కడే మృతిచెందారు. అజీమ్, ముజమిల్‌కి గాయాలయ్యాయి.

వెంట నే స్థానికులు గాయాలైన ఇద్దరిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ప్రమాద విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అక్కడకు చేరుకుని లారీ డ్రైవర్‌ను చితకబాది లారీ అద్దాలను ధ్వంసం చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని లారీ డ్రైవర్‌ని అదుపులోకి తీసుకున్నారు. ఓవర్ టెక్ చేయడం వల్లే ఈ ఘటన జరిగిందని పోలీసులు ప్రాథమిక విచారణలో తేలింది.

## బీజాపూర్ అటవీ ప్రాంతంలో మావోయిస్టుల భారీ బంకర్

గుర్తించిన భద్రతా బలగాలు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

ఎన్‌కౌంటర్లతో దద్దరిల్లుతున్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతంలో భారీ బంకర్‌ను సాయుధ బలగాలు కనిపెట్టాయి. దాదాపు పది అడుగుల లోతు, 52 అడుగుల పొడవులో ఉన్న ఈ బంకర్‌లో ఆయుధాలను తయారు చేసే కొన్ని పరికరాలతో పాటు పెద్ద, పెద్ద కాపర్ వైర్ల బండల్స్‌ను సాయుధ పోలీసులు కనుగొన్నారు. వెలుపల చూసేవారికి చెట్ల పొదలతో కప్పబడి ఉన్న చెత్త కుప్పలా కనిపించే ఆ ప్రాంతంలో అత్యంత రహస్యంగా ఈ బంకర్‌ను మావోయిస్టులు నిర్వహిస్తున్నట్టు తెలిసింది. ముఖ్యంగా, మారణాయుధాలనేగాక రాకెట్ లాంచర్ తయారీకి ఉపయోగపడే కొన్ని పరికరాలను సాయుధ పోలీసులు కనుగొన్నట్టు సమాచారం. దీనిపై ఇంకా లోతుగా సాయుధ బలగాలు శోధనలు జరుపుతున్నట్టు తెలిసింది.





# క్రాంతిదర్శి జ్యోతిబసు

(మొదటిపేజీ తరువాయి)

కాకుండా, శాసనసభలో కార్మిక ఉద్యమ ప్రతినిధిగా కూడా ఒక ఉదాహరణగా నిలిచారని చెప్పారు. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి, ఆ తర్వాత లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వానికి నాయకత్వం వహించడంతో పశ్చిమ బెంగాల్ పురోగతికి ఆయన దోహదపడ్డారన్నారు. నేటి మితవాద మతతత్వ శక్తుల పెరుగుదల నేపథ్యంలో జ్యోతిబసు ప్రత్యేక ఔచిత్యాన్ని ప్రకాష్‌కరత్ ఎత్తి చూపారు. "బాబ్రీ మసీదు కూల్చివేత తర్వాత జ్యోతిబసు అనాగరికులని పిలిచిన వారు ఇప్పుడు తలుపు వద్ద లేరు. వారు ప్రభుత్వంలో ఉన్నారు. వారి మత రాజకీయాలకు, అహేతుకమైన గుడ్డి ప్రచారానికి వ్యతిరేకంగా మన రాజకీయ సైద్ధాంతిక పోరాటంలో జ్యోతిబసు ఒక మార్గదర్శక కాంతి" అని చెప్పారు. 'జ్యోతిబసు సోషల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ సెంటర్' రెండంతస్తుల భవనం మొదటి దశ ప్రారంభోత్సవానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీం, దేశవ్యాప్తంగా ఉన్న సీపీఐ(ఎం) నాయకులతో పాటు రాష్ట్ర నాయకులు హాజరయ్యారు. అనేక మంది ప్రముఖ వ్యక్తులు, విద్యావేత్తలు, న్యాయవాదులు,



కళా, సాంస్కృతిక ప్రపంచానికి చెందిన ప్రముఖులు, జ్యోతి బసు అభిమానులు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బంగ్లాదేశ్ సంగీత కళాకారిణి రెజ్వానా చౌదరి బన్యా ప్రత్యేక అతిథిగా ప్రదర్శన ఇచ్చారు. 'జ్యోతిబసు సెంటర్ ఫర్ సోషల్ స్టడీస్ అండ్ రీసెర్చ్' ప్రచురించిన మొదటి రెండు మోనోగ్రాఫ్‌లను, జ్యోతిబసు స్మారక డైరీని ప్రకాష్ కరత్ ఆవిష్కరించారు.

# కార్పొరేట్‌కు దీటుగా మహబూబ్‌నగర్ ఆస్పత్రి

### ఉగాది నుంచి ఎంఆర్ఐ స్కానింగ్ సేవలు ప్రారంభం

త్వరలో అందుబాటులోకి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు

ఉమ్మడి జిల్లా హాస్పిటళ్ల అభివృద్ధికి సుమారు రూ.వంద కోట్ల కేటాయింపు :

ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో సమావేశంలో మంత్రి దామోదర వెల్లడి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహబూబ్‌నగర్ జనరల్ హాస్పిటల్‌ను కార్పొరేట్ హాస్పిటళ్లకు దీటుగా అభివృద్ధి చేస్తామని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. హాస్పిటల్‌లో ఎంఆర్ఐ స్కానింగ్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తా మన్నారు. సుమారు రూ.10 కోట్లతో ఎంఆర్ఐ యంత్రం ఏర్పాటు చేసి, ఉగాది నుంచి సేవలు ప్రారంభిస్తామన్నారు. త్వరలోనే కార్డియాలజీ, న్యూరో సర్జరీ, యూరాలజీ, నెఫ్రాలజీ వంటి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను సైతం అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని మెడికల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన సమీక్షలో మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి జిల్లాలోని హాస్పిటళ్ల పనితీరు, వైద్యారోగ్య సేవలపై మంత్రి సమీక్షించారు. ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, మధుసూధన్ రెడ్డి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి, కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్, డీఎంఈ వాణి, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్, డీహెచ్ డాక్టర్ రవీందర్ నాయక్, డీఎంహెచ్‌వోలు, డీసీహెచ్ఎస్‌లు, సూపరింటెండెంట్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం వల్ల చికిత్స కోసం రోగులు హైదరాబాద్ వరకూ వెళ్లాల్సి వస్తోందని ఎమ్మెల్యేలు మంత్రికి వివరించారు. మహబూబ్‌నగర్ జనరల్ హాస్పిటల్‌లో కార్డియాలజీ, న్యూరో సర్జరీ, యూరాలజీ, నెఫ్రాలజీ వంటి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి, వీలైనంత తొందరలో సూపర్ స్పెషాలిటీ డిపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న ఐదు మెడికల్ కాలేజీలు, జనరల్ హాస్పిటళ్లు, జిల్లా, ఏరియా హాస్పిటళ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఇందుకోసం సుమారు వంద కోట్లు ఖర్చవుతాయని ప్రాథమికంగా అంచనా వేశారు. సివిల్ వర్క్స్, ఎక్విప్‌మెంట్, ఇతర సర్వీసెస్‌కు సంబంధించి పూర్తి వివరాలతో, వేర్వేరుగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. ఉమ్మడి జిల్లాలో కొత్త సబ్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు బస్తీ దవాఖానల ఏర్పాటుపై సమావేశంలో చర్చించారు. అవసరమైనన్ని కొత్త హాస్పిటళ్లను మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు. ఎమ్మెల్యేలతో చర్చించి జిల్లా భౌగోళిక పరిస్థితులు, హాస్పిటళ్ల మధ్య దూరం, జనాభా తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని శాస్త్రీయంగా కొత్త సబ్ సెంటర్లు, పీహెచ్‌సీలు ఇతర హాస్పిటళ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పేషెంట్ లోడ్‌కు అనుగుణంగా డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని మంత్రి వెల్లడించారు.

ఉమ్మడి జిల్లాలో కొత్తగా నాలుగు సెంట్రల్ మెడిసినల్ స్టోరేజ్ సెంటర్లు ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. మెడిసిన్ సప్లై, పర్యవేక్షణ కోసం ప్రతి జిల్లాకో త్రీమెన్ కమిటీ వేశామన్నారు. హాస్పిటళ్లలో మెడిసిన్ ఉండేలా చూసుకునే బాధ్యత ఈ కమిటీదేనన్నారు. ఎక్కడైనా మెడిసిన్ లేవని పేషెంట్లకు ఇబ్బంది కలిగిస్తే చర్యలుంటాయని హెచ్చరించారు. డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత డీఎంహెచ్‌వోలు, హాస్పిటల్ సూపరింటెండెంట్లదేనని మంత్రి గుర్తు చేశారు. సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాస్పిటళ్లలో ఆకస్మిక తనిఖీల కోసం రాష్ట్ర స్థాయిలో టాస్క్‌ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కమిటీలు ఎప్పుడైనా తనిఖీలకు రావొచ్చుననీ, ఆ సమయంలో డ్యూటీలో లేకపోతే వెంటనే చర్యలుంటాయని అన్నారు. అందరూ బాధ్యతగా పని చేయాలనీ, సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని మంత్రి సూచించారు.

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యేలు తెలిపారు. ఎంఆర్ఐ స్కానింగ్ కోసం ప్రయివేటు స్కానింగ్ సెంటర్లలో ఒక్కో రోగి రూ.3 నుంచి 5 వేలు ఖర్చు పెట్టుకోవాల్సి వస్తోందని చెప్పారు. దశాబ్ద కాలంగా రోగులు పడుతున్న ఇబ్బందులకు ఇప్పుడు పరిష్కారం దొరుకుతుందన్నారు. జిల్లా వైద్యారోగ్య సేవలను మెరుగుపరుస్తున్న ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు, సీఎం రేవంత్ రెడ్డికి జిల్లా ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు.



## షేక్ పేట్‌లో భారీ అగ్నిప్రమాదం

- షార్ట్ సర్క్యూటే కారణం • తప్పిన ప్రమాదం
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన హైడ్రా కమిషనర్

నవతెలంగాణ - బంజారా హిల్స్/సిటీబ్యూరో

హైదరాబాద్‌లో రోజుకో చోట వరుసగా అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా శుక్రవారం షేక్‌పేట్‌లోని డ్యూక్స్ అవెన్యూ భవనంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. తెల్లవారుజామున మొదటి అంతస్తులో ఉన్న జూహి ఫెర్టిలిటీ సెంటర్‌లో తొలుత మంటలు వచ్చాయి. అటు నుంచి గ్రౌండ్ ఫ్లోర్‌లో రిలయన్స్ ట్రెండ్స్ షో రూంకు, రెండు, మూడు ఫ్లోర్‌లలో ఉన్న ఆకాశ్ స్టడీ సెంటర్‌కు వ్యాపించాయి. దాంతో స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. మాదాపూర్, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, మెహిదీపట్నం అగ్నిమాపక అధికారులు, సిబ్బంది, డీఆర్ఎఫ్ సిబ్బంది ఫైర్ ఇంజన్లతో అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగినట్టు వారు తెలిపారు. సుమారు రూ.10 నుంచి 15 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్టు అంచనా. ఫిలింనగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన జరిగినప్పుడు విద్యార్థులెవరూ అందులో లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

### ఘటనా స్థలాన్ని పరిశీలించిన హైడ్రా కమిషనర్

అగ్నిప్రమాదం జరిగిన డ్యూక్స్ అవెన్యూ భవనాన్ని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను హైడ్రా డీఆర్ఎఫ్, ఫైర్ బృందాలను అడిగి తెలుసుకున్నారు. ఆకాశ్ ఇనిస్టిట్యూట్ నడుస్తున్న రెండో అంతస్తు మొత్తం అగ్నికి ఆహుతి అయిందని గుర్తించిన కమిషనర్.. దాన్ని పరిశీలించారు. భవనం మొత్తం పొగ వ్యాపించిందని, రెండో అంతస్తులో వున్న ఆకాశ్ శిక్షణ కేంద్రం బాగా దెబ్బ తిన్నదని డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, ఫైర్ సిబ్బంది హైడ్రా కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. సీసీ టీవీ ఫుటేజీని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను పరిశీలించాలని కమిషనర్ ఆదేశించారు. ప్రమాదం ప్రారంభంలోనే అప్రమత్తం చేసే వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని భవన యజమానులకు సూచించారు. నిప్పు రాజుకున్న క్షణాల్లో ఆ సమాచారం హైడ్రా డీఆర్ఎఫ్ బృందాలకు చేరేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించుకోవడంతోపాటు ఇతర ఉత్తమ పద్ధతులను పాటించాలని చెప్పారు. డీఆర్ఎఫ్, ఫైర్ విభాగాలకు ఫైర్ అలారమ్ వచ్చే వ్యవస్థ ఉంటే ప్రమాదాలు చాలా వరకు తగ్గించొచ్చన్నారు. ఈ ఘటనలో డీఆర్ఎఫ్, ఫైర్ సిబ్బంది వెంటనే స్పందించడంతో నష్టాన్ని కొంతమేర తగ్గించగలిగారన్నారు.

## ముస్లిం ప్రార్థన మందిరాలపైనే గురి..?

- వీహెచ్‌పీ మార్గదర్శక్ మండల్‌లో రానున్న చర్చ
- 24 నుంచి 27 వరకు సమావేశాలు

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా ఉన్న ముస్లిం ప్రార్థన మందిరాలు, కట్టడాలను దక్కించుకోవటమే లక్ష్యంగా హిందూత్వ శక్తులు, సంస్థలు పావులు కదుపుతున్నాయి. విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) సైతం ఇదే ప్రయత్నాలను చేస్తున్నది. ముస్లిం ప్రార్థన మందిరాలే టార్గెట్‌గా, ప్రభుత్వాల ఆధీనంలో ఉన్న ఆలయాలకు విముక్తి కలిగించాలన్న లక్ష్యంతో ఈనెల 24 నుంచి 27 వరకు వీహెచ్‌పీ మార్గదర్శక్ మండల్ బైటక్ (సమావేశం) జరగనున్నట్టు తెలుస్తున్నది. ఇందుకు మహాకుంభమేళ జరుగుతున్న యూపీలోని ప్రయాగ్‌రాజ్‌ను వేదిక చేసుకున్నది. ఇందులో దేశవ్యాప్తంగా ఉన్న పలువురు సాధువులు పాల్గొననున్నారు. ప్రభుత్వాల నుంచి హిందువుల ఆలయాలను విముక్తం చేయాలని, సంభాల్, అజ్మీర్ దర్గా వంటి ముస్లింల మసీదులు, కట్టడాలను దక్కించుకోవాలని హిందూ వర్గాలు చేస్తున్న ప్రయత్నాలకు సంబంధించిన అంశాలు ఇందులో చర్చకు రానున్నాయని తెలుస్తున్నది. ప్రభుత్వాల ఆధీనంలో ఉన్న ఆలయాలను విముక్తం చేయాలన్నది వీహెచ్‌పీ టాప్ ఎజెండా అని ఆ సంస్థ ప్రతినిధి వినోద్ బన్సల్ తెలిపారు. అయితే, ఈ సమావేశంలో పాల్గొనబోయే సాధువులు వారికి, హిందూ సమాజానికి సంబంధించిన విషయాలను లేవనెత్తనున్నారని అన్నారు. అలాగే, ఇటీవలే హిందూ సమాజం దృష్టికి వచ్చిన సమకాలీన అంశాలు కూడా చర్చకు రావొచ్చని చెప్పారు.

## అసమానతలు పెంచుతున్న అవినీతి

- పేదలు, అణగారిన వర్గాలు, మహిళలపై తీవ్ర ప్రభావం :సీజేఐ సంజీవ్ ఖన్నా

**న్యూఢిల్లీ :** అవినీతి అసమానతలకు దారి తీస్తుందని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) అన్నారు. ఇది పేదలు, మహిళలు, అణగారిన వర్గాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలు తమ ఆదాయాల్లో అధిక శాతం లంచాలకే చెల్లిస్తున్నారని అధ్యయనాలను ఆయన ఉటంకించారు. సంపన్నులు, శక్తివంతమైన వ్యక్తులలాగా ఫిర్యాదు చేయరాని కారణంగా ఈ పరిస్థితి ఉన్నదన్నారు. అదేవిధంగా, ఇతర అణగారిన వర్గాలు అవినీతికి తీవ్రంగా దెబ్బతింటున్నారని చెప్పారు. లోక్‌పాల్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అవినీతితో బాధపడుతున్న ప్రజా సేవలపై ఎక్కువగా ఆధారపడుతున్న కారణంగా, ముఖ్యంగా మహిళలు అసమాన భారాన్ని మోస్తున్నారని ప్రపంచ బ్యాంకు నివేదికలను ఆయన ఉదహరించారు. పాలనలో అవినీతి, లంచాలు వంటి వాటితో ప్రజలలో విశ్వసనీయత తగ్గుతుందని వివరించారు. వారిలో అపనమ్మకం పెరుగుతుందనీ, ఇది ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. ప్రజా విశ్వాసం సిద్ధాంత ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. అవినీతిని పరిశీలించటం, పారదర్శకత విషయంలో అవినీతి నిరోధక చట్టం, 1988, సమాచార హక్కు(ఆర్టీఐ) చట్టం, 2005లను సీజేఐ కొనియాడారు.

లోక్‌పాల్ జస్టిస్ ఎ.ఎం ఖాన్విల్కర్ నిర్వహించిన ఈ కార్యక్రమానికి సంజీవ్ ఖన్నాతో పాటు సుప్రీంకోర్టు మాజీ జడ్జి ఎన్.సంతోశ్ హెగ్డే, అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి, పలువురు సుప్రీంకోర్టు జడ్జిలు హాజరయ్యారు. లోక్‌పాల్ కోసం ఉద్యమించిన సామాజిక కార్యకర్త అన్నా హజారే.. మహారాష్ట్ర నుంచి వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టీఎంఎస్టీఏ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి రాజనర్సింహ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (టీఎంఎస్టీఏ) నూతన సంవత్సరం క్యాలెండర్‌ను వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు కింద వేతనాలను చెల్లించాలనీ, ఆరోగ్య కార్డులను ఇవ్వాలనీ, నోషనల్ సర్వీసు కల్పించాలనీ, 317 జీవోను అమలు చేసి పదోన్నతులు ఇవ్వాలనీ, నూతన నియామకాలను చేపట్టాలనీ, కారుణ్య నియామకాలు కల్పించాలని మంత్రి దామోదర రాజనర్సింహకు మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, టీఎంఎస్టీఏ రాష్ట్ర అధ్యక్షులు భూతం యాకమల్లు నేతృత్వంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, టీఎంఎస్టీఏ సహ అధ్యక్షులు ధనుంజయ్, యాదగిరి, రవీందర్‌గౌడ్, ఆంజనేయులు, శ్రీనివాస్, కార్తీక్, చిరంజీవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాసులకు కటకట

## నిధుల్లేక ప్రాజెక్టుల ప్రాధాన్యతలకు చెల్లుచీటి

### రెండు దశాబ్దాలుగా నిర్మాణం

- ఈ ఏడాదిలో రూ.10 వేల కోట్ల వ్యయం
- నాలుగో వంతు ఖర్చు
- సర్కారీ లక్ష్యం వెనక్కి !?



నవతెలంగాణ ప్రత్యేక పతినిధి-హైదరాబాద్

తెలంగాణ సాగునీటి రంగంలో సర్కారు ఆశించిన ప్రగతిని సాధించలేకపోయింది. ఇందుకు నిధుల కటకటనే కారణం. ఉమ్మడి రాష్ట్రంలో ఎదుర్కొన్న నిధుల వివక్ష నేపథ్యంలో ఏండ్ల తరబడి ప్రాజెక్టుల నిర్మాణంలో తీవ్ర జాప్యం జరిగింది. తెలంగాణ వచ్చాక కూడా అవసరాల మేరకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులకు నిధులు ఖర్చుపెట్టలేదని కాంగ్రెస్ ఆరోపించింది. అధికారంలోకి వచ్చాక ప్రాధాన్యత ప్రాజెక్టులను ఏ, బీ కేటగిరీలుగా విభజించింది. ఆ మేరకు బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తామని ప్రకటించింది. కొంత కసరత్తు చేసినా, సర్కారీ ఆదాయం రోజురోజుకు పడిపోతున్న నేపథ్యంలో ప్రాధాన్యతా ప్రాజెక్టులు పక్కకుపోతున్నాయి. ఈ ఏడాది కాలంలో సాగునీటి ప్రాజెక్టుల కోసం సుమారు రూ. 10 వేల కోట్లు ఖర్చు

**జిల్లాల్లో పోరాటం**

ప్రాజెక్టుల నిర్మాణం వేగవంతం చేయాలనీ, శాస్త్రీయంగా నిర్మాణం చేపట్టాలని నిధులు కేటాయించాలని సీపీఐ(ఎం) పోరాటాలు చేసింది. ఆందోళనలు నిర్వహించింది. సదస్సులు, సెమినార్లు నిర్వహించింది. రైతులు, సాధారణ ప్రజల్లో చైతన్యం పెంచేందుకు కృషి చేసింది. నల్లగొండ, వనపర్తి, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, యాదాద్రి-భువనగిరి, మహబూబాబాద్ తదితర జిల్లాల్లో ఉద్యమాలు సాగాయి. యాదాద్రి జిల్లాలో 15 రోజుల పాటు ప్రాజెక్టులు కాలువల నిర్మాణం కోసం సీపీఐ(ఎం) ఉద్యమించి. గోదావరి జలాలను మూసీకి అనుసంధానం చేయాలని డిమాండ్ చేసింది.

చేసింది. గోదావరి జలాలను మూసీలో కలపాలనీ, ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు పెరగాలని ఆయా జిల్లాల్లో సీపీఐ(ఎం) పాదయాత్రతోపాటు సెమినార్లు, సదస్సులు చేపట్టింది.

### ప్రాధాన్యమిదిగో..

బీఆర్ఎస్ కాలంలో ప్రాజెక్టుల నిర్మాణం ఇష్టారాజ్యంగా సాగిందనే ఆరోపణలు, విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో అత్యధికంగా పనులు పూర్తయిన వాటికి నిధులు కేటాయించాలని నిర్ణయించింది. దాదాపు ఆరు లక్షల ఎకరాలను ఆయకట్టులోకి తీసుకురావాలని భావించింది. కాగా నిధుల్లేక ఎటమటమవుతున్నది. 75 శాతం పనులు పూర్తయి ఉమ్మడి రాష్ట్రంలో వివక్షకు గురైన ప్రాజెక్టులకు మళ్లీ నిధుల కరువు వెంటాడుతున్నది. వచ్చే ఖరీఫ్‌కు నీళ్ల ఇవ్వాలనే లక్ష్యం నెరవేరేలా కనిపించడం లేదు. కల్వకుర్తి ఎత్తిపోతలకు 1.44 లక్షల ఎకరాల భూమిని ఖాస్తులోకి తేవాలని భావించింది. బడ్జెట్‌లో రూ.715 కోట్లు కేటాయించింది. కానీ, రూ. 200 కోట్లే విడుదల చేసింది. కోయిల్‌సాగర్, భీమా, ఎస్సారెస్పీ రెండోదశ, పాలెంవాగు, దేవాదుల తదితర ప్రాజెక్టుల పరిస్థితి ఇదే. శ్రీపాద ఎల్లంపల్లి కింద 1.64 లక్షల ఎకరాలను ఆయకట్టు కింద మార్చాలని సర్కారు నిర్ణయించింది. 2024-25 బడ్జెట్‌లో రూ.545 కోట్లు ఖర్చు చేసి మరో 41 వేల ఎకరాలు సాగులోకి తేవాలని అనుకుంది. కానీ, రూ. 172 కోట్లు మాత్రమే ఖర్చు చేయగలిగింది. దీనికి కాసుల కరువే కారణం. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి ఆవేదన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రానికి రూ. 7 లక్షల కోట్లు అప్పులు ఉన్నాయని ప్రకటించిన విషయం విదితమే.

ఈనేపథ్యంలో ఏమీ చేయలేక పోతున్నామని చెప్పారు కూడా. కానీ, అలవికానీ హామీలతో సాధారణ ప్రజలను మభ్యపెట్టడంపై చర్చ జరుగుతున్నది.

### జూన్ నాటికి 6 లక్షల ఎకరాల అదనపు సాగు

రాష్ట్ర ప్రభుత్వం వచ్చే జూన్ నాటికి ఆరు లక్షల ఎకరాల భూమిని అదనంగా సాగులోకి తేవాలని భావిస్తున్నది. ఇందుకు సుమారు రూ. 7 వేల కోట్లు అవసరమని సాగునీటి శాఖ అంచనా వేసింది. ప్రాజెక్టుల ప్రాధాన్యత బాగానే ఉన్నా, నిధుల వ్యయంలో వెనకడుగు వేస్తున్నది. ఆర్థికశాఖ ససేమిరా అంటున్నది. రెండు దశాబ్దాల క్రితం చేపట్టిన ప్రాజెక్టులను వచ్చే ఖరీఫ్ నాటికి పూర్తి చేసేలా సంకల్పించినా ఆ దిశగా కేటాయింపులు లేవు. మూడేండ్లల్లో పూర్తి చేయగలిగే వాటి గురించి ఆలోచనే ప్రస్తుతానికి లేదు. నారాయణ పేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం, కాళేశ్వరంలోని కొన్ని ప్యాకేజీలు, పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల, సీతమ్మసాగర్ ప్రాజెక్టులకు కేటాయింపుల కంటే ఎక్కువ ఖర్చు చేసింది. కాళేశ్వరానికి రూ. 1650 కోట్లకుగాను రూ. 611 కోట్లు వెచ్చించింది. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి ఎన్ని నిధులు ఖర్చు చేస్తారనేది ప్రశ్నార్థకమే.

### పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయాలి



సాగునీటిరంగ నిపుణులు సారంపల్లి మల్లారెడ్డి

రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులు, ఇతర నిర్మాణాలు ప్రాధాన్యత క్రమంలో పూర్తిచేయాలి. కోటి 67 లక్షల ఎకరాల్లో 73.6 లక్షల ఎకరాలకు మాత్రమే నీటి వనరులు అందుబాటులో ఉన్నాయి. అంటే కేవలం 44 శాతమే. 1956 నుంచి 2004 వరకు రూ. 17 వేల కోట్లు ప్రాజెక్టుల నిర్మాణానికి ఖర్చుపెట్టారు. అలాగే 2004 నుంచి 2014 వరకు రూ. 92 వేల కోట్లు వ్యయం చేశారు. 2014 నుంచి 2024 వరకు రూ. 1.32 లక్షల కోట్లు వినియోగించారు. నిర్మాణం చేపట్టిన మధ్యతరహా, భారీ ప్రాజెక్టులు దశాబ్దాలు గడిచినా పూర్తికావడం లేదు. ఇవి పాలకులు, కాంట్రాక్టర్లకు ఏటీఎంలుగా మారాయి. నిర్మాణంలో కాలయాపనతో అంచనా వ్యయం పెరుగుతున్నది. ప్రాధాన్యత క్రమంలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలి.

## కేంద్ర ప్రభుత్వ మతోన్మాద విధానాలు తిప్పికొట్టాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్
- పార్టీ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలన్న లక్ష్యంతో మతాల పేరుతో, హిందుత్వ ఎజెండాతో పరిపాలన చేయాలని చూస్తోందని, వాటిని తిప్పికొట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం గోడపత్రికలను స్థానిక నాయకులతో కలిసి అబ్బాస్ ఆవిష్కరించారు. అనంతరం పాలకుర్తి నియోజకవర్గంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు ఐలమ్మ స్మారక భవనంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇరి అహల్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో మోడీ సర్కార్.. నూతన ఆర్థిక, నయా, ఉదారవాద విధానాలను విస్తృతంగా అమలుచేస్తున్నదని అన్నారు. కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతూ అంబానీ, అదానీలకు తొత్తుగా మారిందని తెలిపారు. ప్రజలపై భారాలు మోపుతూ పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలు బతకలేని దుర్భర స్థితిలోకి నెట్టివేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్లకు దోచిపెడుతున్నదని ఆరోపించారు. తెలంగాణలో ప్రజల మధ్య మత విభేదాలు పెంచేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుండటంతో అన్ని వర్గాల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుందని తెలిపారు. ఆర్థిక విధానాల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు తేడా లేదని అన్నారు. ఈనెల 25-28 తేదీల్లో సంగారెడ్డి పట్టణంలో జరగనున్న సీపీఐ(ఎం) 4వ రాష్ట్ర మహాసభల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పలు తీర్మానాలు చేసి భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సింగారపు రమేష్, రాపర్తి సోమయ్య, సాంబరాజు యాదగిరి, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సింగపూర్ ఐటీఈతో స్కిల్ వర్సిటీ ఎంవోయూ

(మొదటిపేజీ తరువాయి)



బృందం హైదరాబాద్‌ను సందర్శించనుంది.

### సింగపూర్ విదేశాంగ మంత్రితో సీఎం భేటీ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఉన్నతాధికారుల బృందం శుక్రవారం ఉదయాన్నే సింగపూర్ చేరుకుంది. తొలి రోజు పర్యటనలో భాగంగా సింగపూర్ విదేశాంగ మంత్రి వివియాన్ బాలకృష్ణన్‌తో సీఎం భేటీ అయ్యారు. ఆయనతో విస్తృత చర్చలు జరిపారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, నదుల పునరుజ్జీవం, నీటి వనరుల నిర్వహణ, హరిత ఇంధనం, పర్యాటకం, విద్య, నైపుణ్యాల అభివృద్ధి, ఐటీ పార్కుల అభివృద్ధి అంశాలపై చర్చలు జరిపారు. విస్తృత సహకారంతో పాటు పలు అంశాల్లో దీర్ఘకాలిక భాగస్వామ్యాలపై ముఖ్యమంత్రి ఈ చర్చల్లో ప్రధానంగా దృష్టి సారించారు. మూడు రోజుల సింగపూర్ పర్యటన అనంతరం స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో ముఖ్యమంత్రి బృందం పాల్గొంటుంది.

### విమానాశ్రయంలో ప్రవాసుల సందడి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని రెండు దేశాల పర్యటనకు వెళ్లిన రాష్ట్ర ప్రతినిధి బృందానికి సింగపూర్‌లో ప్రవాసులు ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి వస్తున్నారనే సమాచారంతో సింగపూర్ విమానాశ్రయంలో తెలంగాణ ప్రవాసుల సందడి నెలకొంది. వారందరూ ముఖ్యమంత్రి బృందానికి స్వాగతం పలికారు. పర్యటన విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

## పీఆర్టీయూ తెలంగాణ డైరీని ఆవిష్కరించిన స్పీకర్ గడ్డం ప్రసాద్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పీఆర్టీయూ తెలంగాణ నూతన సంవత్సరం డైరీని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ శుక్రవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు కోరుకున్న ప్రభుత్వం అధికారంలో ఉందని చెప్పారు. వారి సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం ప్రయత్నిస్తూనే ఉందన్నారు. గత ప్రభుత్వంలో గుదిబండగా మారిన 317 జీవోకు న్యాయం చేయడానికి ప్రయత్నిస్తున్నదని వివరించారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లుల సమస్య కూడా త్వరలో పరిష్కారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అవసరమైతే తాను కూడా ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతుల సమస్యను ఈ ప్రభుత్వం పరిష్కరించిందని గుర్తు చేశారు. విద్యావ్యవస్థను గాడిలో పెడుతున్నదని వివరించారు. 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు తెచ్చేందుకు పరస్పర, స్పౌజ్, హెల్త్ విభాగాలకు చెందిన వారికి అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి ఎండీ అబ్దుల్లా ధన్యవాదాలు తెలిపారు.

## ఐసీడీఎస్‌కు నిధులు పెంచాలి

- కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఐటీయూ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఐసీడీఎస్‌ను వ్యవస్థీకృతం చేసి క్రమబద్ధీకరించడానికీ, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు గ్రాట్యూటీ చెల్లింపు కోసం 2025-26 వార్షిక కేంద్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపును పెంచాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర అధ్యక్షులు కె.సునీత, ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్‌కు లేఖ రాశారు. డబ్ల్యూహెచ్ఓ నివేదికల ప్రకారం మన దేశంలో ప్రతి ముగ్గురు చిన్న పిల్లల్లో ఒకరు పోషకాహార లోపంతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. 2014-19 కాలంలో దేశంలో సగం మంది పిల్లలు రక్తహీనత, కుంగుబాటు, తక్కువ బరువుతో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని వివరించారు. కేంద్రం ఐసీడీఎస్‌కు సరిగా నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు వేతనాలు పెంచక ఏడేండ్లు దాటిందని గుర్తుచేశారు. టీచర్లు రూ.4,500, ఆయాలు రూ.2,250తో ఎలా బతుకుతారని ప్రశ్నించారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు గ్రాట్యూటీ చెల్లించాలని సుప్రీం కోర్టు ఆదేశించినా కేంద్రం మాత్రం ఇవ్వడం లేదని విమర్శించారు. అంగన్‌వాడీ సెంటర్లలో కనీస సౌకర్యాలు లేవని వాపోయారు. ఐసీసీఈ చట్టం ప్రకారం ఐసీడీఎస్‌కు తగిన నిధులు కేటాయించాలని కోరారు. పోష్టికాహారం పరిమాణాన్ని, నాణ్యతను పెంచాలని విన్నవించారు. అంగన్‌వాడీల క్రమబద్ధీకరణపై గుజరాత్ హైకోర్టు, సుప్రీం కోర్టు తీర్పులను అమలు చేయాలని కోరారు. టీచర్లకు రూ.32 వేలు, సహాయకులకు రూ.26 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నోడల్ ఏజెన్సీలుగా కలిగి ఉన్న ప్రాంతాల్లో మహిళలందరికీ ప్రసూతి ప్రయోజనాల హక్కును నిర్ధారించడానికి చట్టాన్ని రూపొందించాలని కోరారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలను కల్పించాలని విన్నవించారు. ఐసీడీఎస్‌ను ప్రయివేటీరించొద్దని డిమాండ్ చేశారు.

## కార్మిక వర్గానికి ఎల్ అండ్ టీ చైర్మెన్ క్షమాపణ చెప్పాలి

- సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్, ఐద్వా నాయకులు కె.నాగలక్ష్మి
- బషీర్‌బాగ్ ఎల్అండ్‌టీ ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా





నవతెలంగాణ-హిమాయత్ నగర్

భారత కార్మికులనుద్దేశించి వారానికి 90 గంటలు పని చేయాలని ఎల్ అండ్ టీ చైర్మెన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని, కార్మిక వర్గానికి క్షమాపణ చెప్పాలని సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్, ఐద్వా నాయకులు కె.నాగలక్ష్మి డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ఎల్అండ్‌టీ ప్రధాన కార్యాలయం ఎదుట సీఐటీయూ, ఐద్వా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి, గౌతమ్ అదానీ ఇలాంటి వ్యాఖ్యలే చేశారని గుర్తు చేశారు. ఇప్పుడున్న 8 గంటల పని దినం వల్ల 2022 క్రైమ్ రిపోర్ట్స్ ప్రకారం దేశ వ్యాప్తంగా పని ఒత్తిడితో 11,486 మంది ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యల ప్రకారం కార్మికులు, ఉద్యోగస్తులు రోజుకు 15గంటలు పని చేయాల్సిన అవసరం ఏర్పడుతుందన్నారు. ఈ వ్యాఖ్యలు కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చడమేనన్నారు. ఈ వ్యాఖ్యలపై కేంద్ర ప్రభుత్వం, బీజేపీ, అలాగే ఇతర రాజకీయ పార్టీలు స్పందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చిందన్నారు. ఏప్రిల్ నుంచి వీటిని అమలు చేయాలని కుట్ర చేస్తున్నదని, అందులో భాగంగా 12 గంటల పని దినాన్ని ప్రవేశపెట్టాలని చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

అందులో భాగంగానే కార్పొరేట్ వర్గం ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతోందన్నారు.

నేడు దేశంలో టెక్నాలజీ పెరిగిందని, ఆటోమేటిక్ మిషిన్లు, రోబోలు వచ్చాయని, ఉత్పత్తి పెరిగిందని, కార్పొరేట్ కంపెనీలకు 300 శాతం దాకా లాభాలు పెరిగాయన్నారు. కానీ కార్మికుల వేతనాలు మాత్రం తగ్గాయన్నారు. కార్మికులకు రోజుకు 7 గంటల చొప్పున వారంలో ఐదు రోజుల పని ఉండాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గానికి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసి కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని కోరారు. కార్మికుల పని గంటలు పెంచడానికి ఎవరు ప్రయత్నించినా, మాట్లాడినా మేడే స్ఫూర్తితో కార్మికవర్గం ప్రతిఘటిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నగర అధ్యక్షులు జె.కుమారస్వామి, ఐద్వా నగర అధ్యక్షులు ఎ.పద్మ, కార్యదర్శి వై.వరలక్ష్మి, సీఐటీయూ నాయకులు కె.అజయ్ బాబు, వి.కామేష్ బాబు, జి.రాములు, డిఎల్.మోహన్, ఆర్.అశోక్, మెడికల్ రిప్స్ నాయకులు రాజు బట్, అశోక్, ఐద్వా నాయకులు పి.విమల, షబానా, పుష్ప, రోజా, లక్ష్మి పాల్గొన్నారు.

## గ్రూప్-2 ప్రాథమిక కీ విడుదల

- 22 వరకు అభ్యంతరాల స్వీకరణ : టీజీపీఎస్సీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రూప్-2 రాతపరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) విడుదల చేసింది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రూప్-2 పోస్టులకు 5,51,855 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని తెలిపారు. వారి కోసం గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో 33 జిల్లాల్లో రాతపరీక్షలను నిర్వహించామని పేర్కొన్నారు. 4,13,671 (74.96 శాతం) మంది హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని వివరించారు. గతనెల 15న పేపర్-1కు 2,57,981 (46.75 శాతం) మంది, పేపర్-2కు 2,55,490 (46.30 శాతం) 16న ఎకానమి, డెవలప్‌మెంట్ పేపర్-3కి 2,51,738 (45.62 శాతం) మంది, తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర ఆవిర్భావం పేపర్-4కు 2,51,486 (45.57 శాతం) అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. మాస్టర్ ప్రశ్నాపత్రం టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో ఈనెల 22 వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 22న సాయంత్రం ఐదు గంటల వరకు ప్రాథమిక కీపై అభ్యంతరాలను స్వీకరిస్తామని వివరించారు. అభ్యర్థులు ఇంగ్లీష్‌లోనే అభ్యంతరాలను సమర్పించాలని కోరారు. ఈమెయిల్, వ్యక్తిగతంగా అభ్యంతరాలను స్వీకరించబోమని స్పష్టం చేశారు. ఇతర వివరాల కోసం www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. రాష్ట్రంలో 18 శాఖల్లో 783 పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ 29న గ్రూప్-2 నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే.

## బ్రిజేష్ ఆదేశాలు కేసీఆర్ ప్రభుత్వ విజయమే

- తొలి నుంచి సెక్షన్ 3 ప్రకారమే నీళ్ల కేటాయింపునకు పోరు
- కాంగ్రెస్‌తోనే తెలంగాణకు అన్యాయం : మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కృష్ణా జలాల కేటాయింపులో 1956 అంత:రాష్ట్ర జలవివాదాల చట్టం సెక్షన్ 3 ప్రకారం వాదనలు వింటామని బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ మధ్యంతర ఆదేశాలు ఇవ్వడం పట్ల మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. పదేండ్లపాటు నిర్విరామంగా కేసీఆర్ చేసిన పోరాటానికి వచ్చిన ఫలితమే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తాజా ఉత్తర్వులని అభిప్రాయపడ్డారు. ఈమేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇది కేసీఆర్ ప్రభుత్వం పట్టుబట్టి సాధించిన విజయమని తెలిపారు. కృష్ణా జలాల కేటాయింపులు రాష్ట్రాల వారీగా ఉండాలే తప్ప, ప్రాజెక్టుల వారీగా కాదని మొదటి నుంచి కేసీఆర్ చెబుతున్నా రని గుర్తు చేశారు.

## స్మశాన వాటికకు స్థలం కేటాయించండి



**నవతెలంగాణ-కీసర**

నాగారం మున్సిపాలిటీ 4వ వార్డులో స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ బి. లక్ష్మీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో వివిధ కాలనీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో కలిసి నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డికి, నాగారం మున్సిపాలిటీ చైర్మెన్ కౌకుట్ల చంద్ర రెడ్డికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి, మధురానగర్ కాలనీ అధ్యక్షులు గణపురం శ్యాంసుందర్, నితిన్, జయ చందర్ గౌడ్, రామారావు, ఆంజనేయులు గౌడ్, జూలకంటి అశోక్, శ్రీనివాస్, రామచంద్ర రెడ్డి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## టీజీవో హైదరాబాద్ జిల్లా సంఘం డైరీ ఆవిష్కరణ



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

టీజీవో హైదరాబాద్ జిల్లా సంఘం డైరీ ఆవిష్కరిస్తున్నట్టు ఆ సంఘం అధ్యక్షులు ఎంబీ కృష్ణా యాదవ్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ ఖాదర్ శుక్రవారం తెలిపారు. నేడు శనివారం హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మధ్యాహ్నం 1గంటకు డైరీని ఆవిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ప్రత్యేక అతిథిగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావుతోపాటు తదితరులు పాల్గొంటారని తెలిపారు.

'బడంగ్‌పేట్'లో

# అభివృద్ధి పనులకు శ్రీకారం





**మేయర్ పారిజాత నర్సింహా రెడ్డి**


**నవతెలంగాణ-బడంగ్‌పేట్**

రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టినట్టు మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్‌లోని బాలాపూర్ గ్రామంలో, అదేవిధంగా 15వ డివిజన్‌లోని సిపిఎస్ ఆర్, గ్రీన్ సిటీ కాలనీ, సీత హెూమ్స్ కాలనీలలో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డిలతో కలసి శుక్రవారం మేయర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, నాయకులు ఎర్ర జైహింద్, టేకుల శశిధర్ రెడ్డి, ఇక్కే శ్రీనివాస్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

అదే విధంగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్‌గూడలోని 26వ డివిజన్ శ్రీశ్రీ హెూమ్స్ కాలనీలో ఓపెన్ జిమ్, 24వ డివిజన్‌లోని జయశంకర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి.. స్థానిక కార్పొరేటర్లు రామిడి కవిత రాంరెడ్డి, ఏనుగు రాంరెడ్డిలతో కలసి ప్రారంభించారు. తర్వాత కాలనీలో పర్యటించి..సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, తిరుమల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, తిరుమల్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఎస్ఎస్ఐ గైడ్‌లైన్స్ పాటించని

# మామిడి దళారులు



- ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మామిడి పండ్ల మాగింపు
- చర్యలు తీసుకోవాలని ఎఫ్ఎస్ఎస్ఐ సీఈఓకు సీఆర్ఓ విజ్ఞప్తి



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

మామిడి పండ్లను, ఇతర పండ్లు పండించడంలో ప్రమాదకర రసాయనాలైన ఈథెఫాన్, ఇథైల్, వంటి వాటిని విపరీతంగా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ గైడ్ లైన్స్‌ను పట్టించుకోకుండా ఎక్కువ మోతాదును వాడుతున్నారనీ, దీన్ని అరికట్టాలని వినియోగదారుల హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు రామగిరి హరిబాబు ఎఫ్ఎస్ఎస్ఐ సీఈఓ జి.కమలవర్ధన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. గతేడాది పక్వానికి రాకముందుకే చెట్టు నుంచి మామిడి పండ్లు కోసి కృత్రిమ పద్ధతిలో ఎఫ్ఎస్ఎస్ఐ ఇచ్చిన గైడ్ లైన్స్‌ను పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా అధిక మోతాదు హానికరమైన రసాయనాలతో మాగించి మార్కెట్‌లో అమ్మారని తెలిపారు. గతేడాది దాదాపు 25 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి పండ్లను కృత్రిమ పద్ధతిలో ఎక్కువ మోతాదు కెమికల్స్‌తో పండించినవే అని తెలిపారు. ఇవి తినడం వల్ల వినియోగదారుల ఆరోగ్య పరిస్థితి ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా చిన్న పిల్లలు క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉందని తెలిపారు. వెంటనే రానున్న రోజుల్లో సీజనల్ ఫ్రూట్ మ్యాంగో మాగించే విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకుని కృత్రిమ పద్ధతిలో పండిస్తున్న వారిపై దృష్టి సారించాలని కోరారు. సీఈఓను కలిసిన వారిలో సీఆర్ఓ రాష్ట్ర కమిటీ సభ్యులు శివకుమార్, రవి, రాజేష్, క్రిస్టోఫర్, సంజయ్, ప్రీతి, సవిత తదితరులు ఉన్నారు.

## 19న సీజ్ చేసిన వాహనాల వేలం

**నవాతెలంగాణ-తుర్కయంజాల్**

వివిధ కారణాల వలన సీజ్ చేసిన వాహనాలను ఈ నెల 19న ఇబ్రహీంపట్నం ఆర్టీవో కార్యాలయంలో వేలం వేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఆర్టీవో సుభాష్ చంద్రారెడ్డి తెలిపారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి మన్నెగూడలో ఉన్న ప్రాంతీయ రవాణా కార్యాలయంలో ఆదివారం రోజున ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు వేలంపాట ఉంటుందని పేర్కొన్నారు. వేలంపాటలో పాల్గొనదలచినవారు దరఖాస్తు రుసుము 500 రూపాయలు, ధారవత్ 2000 రూపాయలు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని ఆర్టీవో పేర్కొన్నారు.

కౌన్సిల్ సమావేశంలో

## పలు అభివృద్ధి పనులకు తీర్మానం





**నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్**

పెద్ద అంబర్‌పేట్ మున్సిపల్ పాలకవర్గ సాధారణ కౌన్సిల్ సమావేశం లక్ష్మారెడ్డి పాలెంలోని ఎస్ఎస్ఆర్ కళా కన్వెన్షన్ హాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు అధ్యక్షత శుక్రవారం నిర్వహించారు. కౌన్సిల్ సమావేశంలో వివిధ ఎజెండా అంశాలపై చర్చించారు. ప్రతి వార్డుకు రూ.50 లక్షల చొప్పున అభివృద్ధి పనులు చేపట్టడానికి తీర్మానం చేశారు. అలాగే తట్టిఅన్నారం 16వ వార్డులో మురుగు నీరు తరలింపునకు ట్రంక్ లైను నిర్మాణం చేపట్టడానికి రూ.10 కోట్లు కేటాయిండానికి తీర్మానం చేసి అమోదించారు. పెద్దఅంబర్ పేట్ నుండి పసుమా ముల వరకు (సుమారుగా రెండు కి మీ.) గతంలో మంజూరైన ట్రంక్ లైను నిర్మాణానికి రూ.6 కోట్లు, ఇటీవల కొత్తగా మున్సిపాలిటీలో విలీనమైన 4 గ్రామాలకు రూ.25 లక్షల చొప్పున కోటి రూపాయలను కేటాయించడానికి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హాజరై మాట్లాడారు. పెద్ద అంబర్‌పేట్ పురపాలక సంఘం అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించి, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చెర్మెన్ చామ సంపూర్ణ, కౌన్సిలర్లు వడ్డేపల్లి విద్యావతి, కందాడ అనుపమ, రోహిణి, పాశం అర్చన, దేవిడి గీత, జోర్క గీత, ఓరుగంటి సుజాత, అనురాధ, మల్ రెడ్డి దీపిక, గ్యారల శ్రీనివాస్ గౌడ్, పసుల రాజేందర్, సిద్దంకి కృష్ణా రెడ్డి, దండెం కృష్ణా రెడ్డి, మురళీధర్ రెడ్డి, పబ్బతి లక్ష్మణ్, మద్ది నరేందర్ రెడ్డి, కోటేశ్వరరావు, పరశు రామ్, హరి శంకర్, కో-ఆప్షన్ సభ్యులు శంకరయ్య, మహమ్మద్ హజీరా బేగమ్, కమిషనర్ రవీందర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హస్తినాపురంలో ఏసీబీకి చిక్కిన ఆర్ఐ

**కల్యాణ లక్ష్మి ఫైల్‌పై సంతకం పెట్టకుండా వేధించిన ఆర్ఐ.. రూ. 5 వేలు లంచం తీసుకుంటూ దొరికిన వైనం**



**నవతెలంగాణ-హస్తినాపురం**

హస్తినాపురం డివిజన్ పరిధిలోని ఊర్మిళనగర్‌లో నివాసముంటున్న డిండి ఆర్ఐ శ్యామ్ నాయక్ ఇంట్లో శుక్రవారం ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. నల్గొండ జిల్లా డిండి మండలం పడమటి తండాకు చెందిన పాండు నాయక్ తన కూతురుకు సంబంధించిన కల్యాణ లక్ష్మి చెక్కు విషయంలో సంబంధిత అధికారి శ్యామ్ నాయక్ లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. కల్యాణ లక్ష్మి ఫైల్ పై ఆర్ఐ శ్యామ్ నాయక్ సంతకం పెట్టకుండా రెండు సంవత్సరాలుగా పలు ఇబ్బందులకు గురి చేశాడని బాధితుడు ఆరోపించారు. కల్యాణ లక్ష్మి చెక్కు విషయంలో ఆర్ఐ శ్యామ్ నాయక్.. బాధితుడు పాండు నాయక్ నుండి రూ.10 వేలు లంచం ఇవ్వాల్సిందిగా ఒప్పందం చేసుకున్నాడు. మొదటి విడతగా రూ.5వేలు తీసుకోవడం జరిగింది. రెండోసారి రూ.5వేలు ఇస్తుండగా హస్తినాపురంలో ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. గతంలో కూడా పీఏపల్లి ఆర్.ఐగా పని చేస్తున్న సమయంలో ప్రజలను వేధించి సస్పెండ్ అయినట్టు స్థానికులు చెబుతున్నారు.

# రేషన్ కార్డు దరఖాస్తుల పరిశీలన



- **మేయర్ పారిజాత నర్సింహా రెడ్డి**

**నవతెలంగాణ-బడంగ్‌పేట్**

రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమం కోసం మంజూరు చేయనున్న నూతన రేషన్ కార్డుల దరఖాస్తులను మేయర్ పారిజాత నర్సింహారెడ్డి శుక్రవారం పరిశీలించారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 31వ డివిజన్ బాలాజీ నగర్‌లో నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటింటికీ తిరిగి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి.. ఆర్వో వేణుగోపాల్ రెడ్డితో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికీ కూడా రేషన్ కార్డులు మంజూరు చేసిన పాపాన పోలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం ఎంతో కృషి చేస్తుందని కొనియాడారు. ఈ పరిశీలనలో కాలనీ అధ్యక్షులు కొండ శ్రవణ్ కుమార్ యాదవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'బెల్ట్ షాపులపై దాడులు'



**ఐదుగురు అరెస్ట్**

**నవతెలంగాణ -దిల్‌సుఖ్‌నగర్**

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న దుకాణాలపై దాడులు నిర్వహించి, ఐదుగురిని అరెస్ట్ చేసినట్టు సరూర్ నగర్ ఎక్సైజ్, ప్రొహిబిషన్ ఇన్‌స్పెక్టర్ ఎన్. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సరూర్‌నగర్ ఎక్సైజ్ ప్రొహిబిషన్ పరిధిలోని నందనవనం, బాలాపూర్, బడంగ్‌పేట, లెనిన్ నగర్, మీర్‌పేట, అల్మాస్ గూడ, జిల్లెలగూడలలో శుక్రవారం దాడులు నిర్వహించినట్టు ఇన్‌స్పెక్టర్ వెల్లడించారు. ఈ దాడిలో 16.9 లీటర్ల బీరు, 21.52 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయించే వారి పై కఠిన చర్యలు ఉంటాయని ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు. కల్తీ మద్యం అమ్మకాలపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## 'ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోండి'



**నవతెలంగాణ - చంపాపేట్**

ఉచిత కంటి వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని సన్ షైన్ కాలనీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అన్నారు. శుక్రవారం మలక్ పేట్ నియోజకవర్గం సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఈ హసన్య మసీద్‌లో మలక్ పేట్ కేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో స్థానిక ప్రజలకు బీపీ, షుగర్, తదితర టెస్టులు చేసి, అవసరమైన 45 మందికి కండ్ల అద్దాలు ఉచితంగా అందజేసినట్టు వెల్లడించారు. సమాజ సేవలో భాగంగా ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు వైద్యులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి హసన్, ఉపాధ్యక్షులు ఆయాజ్, కోశాధికారి హర్షత్ వహీద్, బుద్ జమ్మ, సభ్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐఎస్ సదన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా



**కార్పొరేటర్ శ్వేతా మధుకర్ రెడ్డి**



**నవతెలంగాణ-చంపాపేట్**

యాకుత్‌పురా నియోజకవర్గం ఐఎస్‌సదన్ డివిజన్‌ను తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి అన్నారు. ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సరస్వతీ నగర్ కాలనీ పార్క్‌ను హార్టికల్చర్ హెచ్ ఏ సుష్మ, ఇంజనీరింగ్ అధికారులు ఏఈ శిరీషలతో కలిసి శుక్రవారం కార్పొరేటర్ పార్కును ప్రారంభించారు. తర్వాత శానిటేషన్ కార్మికులు, అధికారులతో కలిసి పార్కులో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానన్నారు. అందరూ వాకింగ్, వ్యాయామం చేసుకునేందుకు వీలుగా పార్కును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పార్కు ప్రారంభోత్సవంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు అమర్నాథ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చెన్నారెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్, వీరస్వామి, గోవర్ధన్ రెడ్డి, జీహెచ్ఎంసీ అధికారులు, కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షాబాద్ రైతు దీక్షలో బీఆర్ఎస్ నాయకులు



**నవతెలంగాణ-బడంగ్‌పేట్**

ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా షాబాద్ మండలం హెడ్ క్వార్టర్‌లో మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి, పెట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు దీక్ష కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనట్లు విమర్శించారు. రైతుల ఆర్థికాభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయడం జరుగుతుందన్నారు. రైతు దీక్షలో మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు షర్ఫుద్దీన్ హామీద్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని రక్షించాలని వినతి



**నవతెలంగాణ-కాప్రా**

కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ విఠల్ నాయక్ కోరారు. కాప్రా మండల్ వంపుగూడ గ్రామంలోని సర్వే నెంబర్ 104లో ఉన్న ప్రభుత్వ భూమిని భూకబ్జాదారులు నకిలీ పత్రాలు, లే అవుట్ లు సృష్టించి విక్రయిస్తున్నారని, అక్రమ కట్టడాలు జరుపుతున్నారని, ప్రభుత్వ భూమిని ప్రరిరక్షించాలని కోరుతూ కాప్రా మండల తహసీల్దార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ గతంలో కూడా గ్రామస్తులు పలుమార్లు లిఖితపూర్వకంగాను, వార్తాపత్రికల ద్వారా అప్పటి తహసీల్దార్ దృష్టికి భూకబ్జాదారుల విషయాన్ని తీసుకెళ్లినట్టు గుర్తుచేశారు. కాప్రా ఎమ్మార్వో సుచరిత స్పందిస్తూ కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో కాప్రా కాంగ్రెస్ నాయకులు పడమటి మల్లారెడ్డి, పీ బాబూరావ్ , జి సత్యనారాయణ , పీ సంతోష్ చారి తదితరులు ఉన్నారు.

- నాచారం దళిత సంఘాల జేఏసీ డిమాండ్
- త్వరలోనే నియోజకవర్గం స్థాయిలో ఆందోళనలు

# సీఐ, ఎస్ఐలను సస్పెండ్ చేయాలి



**నవతెలంగాణ - చర్లపల్లి**

దళిత పీహెచ్‌డీ స్కాలర్ పులివర్తి దీప్తి మరణానికి కారణమైన నాచారం పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐలను సస్పెండ్ చేయాలని నాచారం దళిత సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఎస్ రావు నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను నాచారం దళిత సంఘాల జేఏసీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాచారం పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజల పట్ల సీఐ ప్రవర్తన బాగోలేదని అన్నారు. ప్రతి సందర్భంలోనూ యువకులపైన రౌడీషీట్ ఓపెన్ చేస్తానని బెదిరిస్తున్నారని ఆరోపించారు. దీప్తి మరణించి నెలరోజులు కావస్తున్నా సీఐ, ఎస్ఐలపైన రాచకొండ కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీప్తి మరణం విషయం పైన త్వరలోనే నియోజకవర్గం స్థాయిలో జేఏసీ నిర్వహించే ఆందోళన కార్యక్రమాలకు మద్దతు తెలపాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నాయకులు నల్లరాధాకృష్ణ, అంజి మాదిగ, ప్రమోద్ కుమార్, హరిబాబు, నాగరాజు, శివకుమార్, అశోక్ బాబు ఉన్నారు.

## తీన్మార్ మల్లన్నకు ఎంసీపల్లి కాంగ్రెస్ నేతలు శుభాకాంక్షలు



నవతెలంగాణ-శామీర్ పేట

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదినం సందర్భంగా శుక్రవారం మూడు చింతలపల్లి మండల విశ్వకర్మ సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలకష్ణ చారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ యూత్ సెక్రటరీ అరవింద్, మాజీ ఉపసర్పంచ్ వంగ వెంకటరమణా రెడ్డి, ఎంసీపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, జర్నలిస్ట్ చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి ఎండీకి కార్పొరేటర్ వినతి



నవతెలంగాణ-చర్లపల్లి

ఎమర్జెన్సీ యూజీడి లైన్స్‌ను సాంక్షన్ చేయాలని కోరుతూ జలమండలి ఎండీ అశోక్ రెడ్డికి చర్ల పల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ వినతిపత్రం అందజేశారు. శుక్రవారం ఖైరతాబాద్‌లోని హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ, ఎండీ అశోక్ రెడ్డిని చర్లపల్లి డివిజన్ పరిధిలోని డెక్కన్ కాలనీ, నేతాజీ నగర్, గణేష్ నగర్, లక్ష్మీ నగర్, వెంకట్ రెడ్డి నగర్, వీఎస్ రెడ్డి నగర్, బీఎన్ రెడ్డి, నాగార్జున నగర్, సోనియాగాంధీ నగర్, ఐజి కాలనీ, హనుమాన్ కాలనీ, చక్రీపురం, పలు కాలనీలలో ఎమర్జెన్సీ యూజీడి లైన్స్ శాంక్షన్ కోరారు. అలాగే అశోక్ రెడ్డి చొరవతో ప్రివెంటింగ్ డీసెల్టింగ్ వర్క్ వల్లన యూజీడీ పైపులోని మట్టి పుడుకలను ముందుగానే తొలగించి, ప్రజలకు ఇబ్బంది కలకుండా చేస్తున్నందుకు కార్పొరేటర్ హర్షం వ్యక్తం చేశారు.

## సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎండీ అండాలి కన్నుమూత

- నివాళ్లర్పించిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్





నవతెలంగాణ-కాప్రా

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, ఈసీఐఎల్ నాయకులు ఎండీ అండాలి(82) అనారోగ్యంతో కన్ను మూశారు. డాక్టర్ ఏఎస్ రావు నగర్‌లోని స్వగృహంలో ఆయన భౌతిక ఖాయాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి. సత్యం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె.చంద్రశేఖర్, కోమటి రవి, జి. శ్రీనివాసులు, ఏ. అశోక్, ఎం.వినోద సందర్శించి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కరు, పి.సత్యం మాట్లాడుతూ "అండాలి 1970లో ఏలూరు నుంచి హైదరాబాద్ వచ్చి కాప్రాలోని ఈసీఐఎల్ కంపెనీలో ఉద్యోగంలో చేరారు. అప్పటినుండి ఈసీఐఎల్ కంపెనీలో సీఐటీయూ కార్మిక సంఘం ద్వారా అక్కడ తోటి కార్మికుల కోసం కార్మిక హక్కులు, ఉద్యోగ భద్రత, మెరుగైన సౌకర్యాల కోసం పనిచేశారు. ఆయన మొదటి నుంచి వామపక్ష భావజాలంతో పనిచేశారు. తర్వాత సీపీఐ(ఎం)లో చేరి ఈసీఐఎల్‌లో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారు. ఈసీఎల్ లో పనిచేస్తున్న ఉద్యోగులను పార్టీ సభ్యులుగా తయారు చేస్తూ ఈసీఐఎల్ ఏ శాఖ కార్యదర్శిగా పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. అదేవిధంగా ఈసీఐఎల్ కన్స్యూ మర్ సోసైటీకి కార్యదర్శిగా కూడా పనిచేశారు. పదవి విరమణ తర్వాత కూడా జనవిజ్ఞాన వేదిక లో పనిచేస్తూ మూఢ ఆచారాలకు వ్యతిరేకంగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచే దాని కోసం చివరిదాకా కృషి చేశారు. డాక్టర్ ఏఎస్‌రావు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో నాయకుడిగా చనిపోయేంత వరకు కాలనీ అభివృద్ధి కోసం కృషి చేశారు. తనతోపాటు తన ముగ్గురు కూతుర్లను కూడా వామపక్ష భావజాలంతో వాళ్లని పార్టీ అభివృద్ధి కోసం పార్టీ వైపునకు తీసుకుని వచ్చారు. అండాలి మరణం పార్టీకి తీరని నష్టం" అని అన్నారు. శనివారం ఉదయం 10.30 గంటలకు సం తాప సభ నిర్వహించి అనంతరం ఆయన భౌతిక కాయాన్ని గాంధీ హాస్పిటల్‌కు అందజేస్తారని తెలియజేశారు. హైదరాబాద్ నగర మాజీ కార్యదర్శి పీఎస్ఎస్ మూర్తి,ఈస్ట్ జోన్ మాజీ కార్యదర్శి జి.యాదగిరిరావు, రంగారెడ్డి జిల్లా కార్యద ర్శి వర్గ సభ్యులు ఎం. చంద్రమోహన్,జిల్లా కమిటీ సభ్యులు జే.వెంకన్న, నాయకులు సిహెచ్ ప్రసాదు పి. గణేష్, కురు నెల్లి వెంకట్,వెంకటేశ్వరరావు సోమయా చారి, పి బీ చారి, నరసయ్య జన విజ్ఞాన వేదిక నాయకులు నాగరాజు, ఎం శ్రీనివాస్, శ్రావణ్‌కుమార్, నాయకులు శ్రీమన్నారాయ ణ, శారద, ఆదినారాయణ తదితరులు సంతాపం తెలిపారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా యంత్రాంగం పనిచేయాలి

- జిల్లా స్పెషల్ ఆఫీసర్, స్టేట్ ఫ్లాగ్ షిప్ ప్రాజెక్టు కమిషనర్ శశాంక
- తహసీల్దార్ కార్యాలయంలో సంక్షేమ పథకాలపై సమీక్ష



నవతెలంగాణ-శామీర్‌పేట

సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి నిరుపేదకు అందించే దిశగా జిల్లా యంత్రాంగం పనిచేయాలని జిల్లా స్పెషల్ ఆఫీసర్, స్టేట్ ఫ్లాగ్ షిప్ ప్రాజెక్టు కమిషనర్ కె.శశాంక అన్నారు. శుక్రవారం శామీర్ పేట తహసిల్దారు కార్యాలయంలో సంక్షేమ పథకాలపై కలెక్టర్ గౌతంతో కలిసి వారు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల వారిగా క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించి సర్వే నంబర్ ప్రకారం భూమి వ్యవసాయ యోగ్యమైనదా, కాదా అనే స్పష్టతను గుర్తించి నివేదికలను తయారు చేయాలని సూచించారు. ఫైనల్ గా తహసీల్దార్ సమగ్ర నివేదికను పరిశీలించాలని తెలిపారు. గుట్టలు, రాళ్లు, లే అవుట్లు, కాలేజీలు, గోడౌన్లు, పౌల్ట్రీ, ఇటిక బట్టిలు వంటి వాటిన వ్యవసాయేతరంగా చూపించాలన్నారు. గ్రామస్థాయిలో గ్రామ సభలు, మున్సిపాలిటీల స్థాయిలో వార్డు సభలను పక్కాగా నిర్వహించే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. గ్రామ సభల పట్ల ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి (ధరణి) పోర్టల్‌లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా చెల్లిస్తుందని, ఇల్లు (లేదా) కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ భూములు, లేఅవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి, సాగుకు అనువుగా లేని భూములను గుర్తించి తొలగించాలని సూచించారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలన్నారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులన్నీ క్రోడీకరించుకోవడంతో పాటు గ్రామాల మ్యాపులను పరిశీలించాలన్నారు. వ్యవసాయానికి యోగ్యం కాని భూముల జాబితాను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తగా రూపొందించాలని, ఈ జాబితాను గ్రామ సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించి చర్చించిన తర్వాతనే వెల్లడించాలని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబానికి రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 నగదు సాయం అందించనున్న నేపథ్యంలో 2023-24 సంవత్సరానికి గాను కనీసం 20 రోజులు ఉపాధి హామీ పని దినాలు పూర్తిచేసుకున్న భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఇందుకోసం రాష్ట్రస్థాయి నుంచి జిల్లాల వారీగా వచ్చిన ముసాయిదా అర్హుల జాబితాలో లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును, ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, లేని వాటిని నవీకరించాలని, ఈ ప్రక్రియకు బాధ్యులుగా ఎంపీడీఓ ఉంటారని, ఎంపీడీఓలు, ఎంపీఓలు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి గ్రామ సభల్లో ఈ జాబితాను ప్రచురించాలని, చదివి వినిపించాలని, ఎలాంటి అపోహలు తలెత్తకుండా గ్రామ సభల్లో చర్చించి, ఆమోదించడం జరుగుతుందని సూచించారు. జిల్లాల వారీగా కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని పేద కుటుంబాల జాబితా ప్రకారం పరిశీలించాలని, ఇందుకోసం అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీసీఎస్ఓ పర్యవేక్షకులుగా వ్యవహరించాలని, మండల స్థాయిలో ఎంపీడీఓ, మున్సిపాలిటీలో మునిసిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా ఉంటారని, భూములు, ఆదాయం తదితర అంశాలను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు గుర్తించాలని, పంచాయతీ కార్యదర్శులు కుటుంబాల వివరాలను సేకరించాలని సూచించారు. ఒక రేషన్ కార్డు ఒక వ్యక్తికి ఒకే చోట ఉండాలన్నారు. గ్రామీణంలో వార్షిక ఆదాయం రూ. లక్ష 1.50 వేలు ఉండాలని, అర్బన్ లో రూ. రెండు లక్షలుగా ఉండాలన్నారు. మట్టి గోడలు, పైకప్పు లేని గహాలు, వితంతువులకు, భూమిలేని వ్యవసాయ కూలీలు, పారిశుధ్య కార్మికులు, వికలాంగులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీఓలు, మునిసిపల్ కమిషనర్ లాగిన్‌లలో ఎటువంటి లోపాలు దొర్లకుండా సూపర్ చెక్ ను పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక కుటుంబానికి ఒకటే ఇల్లు కేటాయించేందుకు గాను ఏఐ, జియో ట్యాగింగ్ ద్వారా డీడూప్లికేషన్ చేయాలని సూచించారు. ఈ మొత్తం సంక్షేమ పథకాల ప్రక్రియలు మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కు సంబంధించిన వివరాలను తెలియజేస్తూ జిల్లాలో 12243 రేషన్ కార్డుల దరఖాస్తులు ఉన్నాయని జిల్లా కలెక్టర్ గౌతం స్పెషల్ అధి కారికి వివరించారు. అనంతరం శామీర్ పేట మండలంలోని అలియాబాదులో స్పెషల్ ఆఫీసర్ శశాంక ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తుదారు పద్మ ఇంటికి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండి తూంకుంటకు వెళ్లి అక్కడ నిర్వహిస్తున్న రేషన్ కార్డుల సర్వేను పరిశీలించి సర్వే నిర్వహిస్తున్న సిబ్బందికి తగిన సూచనలు, సలహాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టరు విజ యేందర్ రెడ్డి,శామీర్ పేట్ తహసీల్దారు యాదగిరి రెడ్డి, డీఆర్‌డీఓ సాంబశివరావు, జిల్లా వ్యవసాయా ధికారి చంద్రకళ, జిల్లా పౌర సరఫరా అధాకారి సుగుణబాయి, హౌజింగ్ పీడీ రమణ మూర్తి, తూంకుంట మున్సిపల్ కమీషనర్ వెంకట గోపాల్, ఎంపిడిఓ మమత బాయి, తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితులకు అన్యాయం జరగనివ్వం

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
- ఆర్‌యూబీ నిర్మిత ప్రదేశాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నేరేడ్ మెట్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్ గౌతమ్ నగర్ ఆర్‌యూబీ నిర్మాణంలో నిర్వాసితులకు ఎలాంటి అన్యాయం జరగనివ్వకుండా చూస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం గౌతమ్ నగర్ ఆర్‌యూబీ నిర్మిత ప్రదేశాన్ని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. స్థానికులు వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, ఆర్‌యూబీ నిర్మాణం వల్ల తమ ఇల్లు కోల్పోవాల్సి వస్తుందని ఎమ్మెల్యే దష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూనిర్వాసితులకు ఎలాంటి అన్యాయం జరగకుండా స్థల సేకరణ జరుపుతామని హామీ ఇచ్చారు. ఇన్నాళ్లు కష్టపడి నిర్మించుకున్న ఇండ్లను కూల్చివేసేందుకు తాము రాలేదని ప్రజల ట్రాఫిక్ సమస్యను తీర్చడానికి తాము ఆర్‌యూబీ నిర్మాణానికి పూనుకున్నామని స్పష్టం చేశారు. ఈ నిర్మాణం కోసం రైల్వే ఎలక్ట్రిసిటీ, మున్సిపాలిటీ తదితర శాఖలకు సంబంధించిన అధికారులతో ఎన్నో సమీక్ష సమావేశాలు నిర్వహించి, ఇప్పటికీ ఒక కొలిక్కి తీసుకురాగలిగామని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు అందించడమే లక్ష్యం



- కమిషనర్ డాకు నాయక్, కార్పొరేటర్ శారదా మనోధర్ రెడ్డి

నవతెలంగాణ-జవహర్‌నగర్

అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కార్పొరేటర్ శారదా మనోధర్ రెడ్డి, కమిషనర్ డాకు నాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 9వ డివిజన్‌లో రేషన్ కార్డుల సర్వే జరుగుతున్న తీరును వారు పరిశీలించారు. కొత్తగా పెళ్లైన వారు, మార్పులు చేర్పులు, అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వాళ్ళు, రేషన్ కార్డు లేని వారు తప్పకుండా సర్వేలో పాల్గొని అధికారులకు వివరాలను తెలియజేయాలని కోరారు. రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే సంబంధిత అధికారికి విజ్ఞాపన పత్రాలు ఇవ్వొచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నగేష్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మురంగా రేషన్ కార్డుల సర్వే

- పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్



నవతెలంగాణ-చర్లపల్లి

రేషన్‌కార్డు దరఖాస్తుదారుల వెరిఫికేషన్ నాచారంలోని సరస్వతి నగర్ కాలనీలో నిర్వహిస్తుండగా కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ శుక్రవారం పర్యవేక్షించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాచారం డివిజన్‌లో దరఖాస్తు చేసుకున్న సుమారు 689 మంది దరఖాస్తుదారుల ఇంటి వద్దకే వచ్చి అధికారులు వెరిఫికేషన్ చేస్తారని తెలియజేశారు. ఇందుకోసం ముగ్గురు అధికారులను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఎవరూ వెరిఫికేషన్ కోసం అధికారులు గాని, వేరే ఇతర వ్యక్తులు గాని డబ్బులు అడిగినా, లేదా ఎవరైనా డిమాండ్ చేసిన కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేయాలని, డబ్బులు ఇవ్వవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాక్ ఇంజనీర్ సంతోష్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేకర్ తదితరులు పాల్గొన్నారు.

## బండబావి స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు విషయమై మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ ఓల్డ్ మీర్పేట్ ఎన్టీఆర్ నగర్‌లో కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, మున్సిపల్ అధికారులతో కలిసి బండబావి స్థలాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతంలో విశాలమైన స్థలం ఉందని, ఈ స్థలం అభివృద్ధి దష్ట్యా అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులతో చర్చించారు. కార్పొరేటర్ ప్రభుదాస్ గతంలో రోనాల్డ్ రాస్ బందం సందర్శించిందని గుర్తు చేశారు. మల్లాపూర్ బండబావి ప్రాంతంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ విషయంలో సహకారం అందించాలని కోరారు. మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు సంబందించిన లెటర్స్ అన్ని జోనల్ కమిషనర్‌కు, ఎస్ఈకి అందించామని ఈ విషయంలో సహకారం అందిస్తే స్థానికులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, ప్రాజెక్ట్ నుండి డీఈ రవీందర్, డీఈ ఉమా మహేశ్వరి, మెయింటెనెన్స్ నుండి డీఈ రూప, ఏఈ లింగారావు, ఏఈ భారత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, స్థానిక నాయకులు కటార్ల భాస్కర్, నరసింహ గౌడ్, భానురి రాకేష్, వేణు గౌడ్, శ్రీనివాస్ యాదవ్, వెంకటచారి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి కౌన్సిలర్ రూ.50వేలు ఆర్థిక సహాయం

నవ తెలంగాణ- మేడ్చల్



రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి తీవ్ర గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి శస్త్ర చికిత్స కోసం కౌన్సిలర్ రామన్నగారి మణికంఠ గౌడ్ శుక్రవారం రూ.50వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఉప్పల్‌లో నివాసముండే సాగి బుల్లబ్బాయి,భార్య లావణ్య, కూతురు హర్షితలు ఎల్లంపేటకు వెళ్తూ రోడ్డు ప్రమాదంలో మతి చెందారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న వారి నాలుగేండ్ల కుమారుడు సిద్ధేశ్వర్‌కు శస్త్ర చికిత్స చేయాల్సిన అవసరం ఏర్పడింది. విషయం తెలుసుకున్న కౌన్సిలర్ మేడ్చల్ సీఐ సత్యనా రాయణ సమక్షంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రోడ్డు ప్రమాదంలో కుటుంబాన్ని కోల్పోయి అనాధగా మిగిలిన బాలుడి శస్త్ర చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించిన కౌన్సిలర్‌ను సీఐ అభినందించారు. కౌన్సిలర్‌పై పలువురు మున్సిపల్ ప్రజలు ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు మోనార్క్ ఉన్నారు.

## ప్రతి విద్యార్థి నిబంధనలు పాటించాలి



- ఎంవీఐ రవీందర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ లక్ష్మిమాధవి

నవతెలంగాణ-ఉప్పల్

ప్రతి విద్యార్థి, రోడ్డు, నియమ నిబంధనలు తప్పకుండ పాటించాలని ఉప్పల్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ రెడ్డి, ఉప్పల్ ట్రాఫిక్ సీఐ లక్ష్మీ మాధవిలు అన్నారు. శుక్రవారం ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ట్రాఫిక్ నిబంధనలపై నిర్వహించిన అవగాహన సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేగం కన్నా ప్రాణం ముఖ్యమని గుర్తుంచుకోవాలనీ, మద్యం సేవించి, సెల్ ఫోన్ లో మాటాడుతూ వాహనాలు నడపరాదని కోరారు. అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదనీ, ట్రాఫిక్ నియంత్రణాధికారులకు సహకరించాలని కోరారు. శిక్షణ పొందిన వాలంటీర్లను వివిధ జంక్షన్‌లలో ట్రాఫిక్ విధులలో వాడుకుంటామని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ విధులలో సేవలు అందిస్తామని, అవగాహన కల్పిస్తామని హామీ ఇస్తూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. ఎ.రవిప్రసాద్, డా.సిహెచ్ సత్యనారాయణ, డా.ఎస్ రాజశ్రీ తదితర అధ్యాపకులు, సెయింట్ పయస్ డిగ్రీ కళాశాల, శ్రేయస్ ఇంజినీరింగ్ కళాశాల, ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేశారు.

## వ్యాపార రంగంలో రాణించాలి

- కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి



నవతెలంగాణ-నేరేడ్ మెట్

స్వయం కషితో ఎదిగేందుకు కృషి చేస్తూ, వ్యాపార రంగంలో మరింతగా రాణించాలని నేరేడ్ మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి అన్నారు. నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని శ్రీ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ అయ్యప్ప ట్రేడర్స్ రైస్ మార్ట్, ఐశ్వర్య రైస్ ప్రాంచైజీని కార్పొరేటర్ ప్రారంభించి మాట్లాడారు. నాణ్యమైన రైస్‌ను వినియోదారులకు అందించి, కస్టమర్ల మన్ననలను పొంది, వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, నిర్వహకులు మురళీధర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఆదిత్య, మహిపాల్ రెడ్డి, శ్యామ్, సుధాకర్, మాణిక్యం రెడ్డి, మల్లికార్జున్, ఆకారం సాయి, రాజిరెడ్డి, శర్మ, పరాస్ జైన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులు



- కార్పొరేటర్ నిహారిక గౌడ్

నవతెలంగాణ - జవహర్ నగర్

ప్రత్యేక నిధులు తీసుకువచ్చి డివిజన్‌ను అన్ని విధాల అభివద్ధి చేస్తానని కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ లో మేడ్చల్ నియోజక వర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారంతో మంజూరైన రూ.22 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టిన డ్రయినేజీ పనులను మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, కాలనీ అధ్యక్షుడు బూడిద వెంకటేష్‌తో కలిసి ప్రారంభించారు. సుస్మిత నగర్ బాలకష్ణ ఇంటి నుంచి అయ్యప్ప కాలనీ అయ్యప్ప టెంపుల్ వరకు 250 మీటర్స్ రూ.11 లక్షలతో లక్ష్మీ నర్సింహా స్వామి కాలనీ కమాన్ నుండి లక్ష్మీ నారాయణ ఇంటి నుంచి శ్రీశైలం ఇంటి వరకు 250 మీటర్లు రూ. 11లక్షల నిధులతో డ్రయినేజీ పనులు మొదలయ్యాయి. కోట్ల చెన్నారెడ్డి, బాషపల్లి రమేష్ చారీ, మహేందర్ యాదవ్, లక్ష్మీ నర్సిహ్మా స్వామి కాలనీ అధ్యక్షులు కే కే చారీ, అనీల్ ముదిరాజ్, అశోక్ దివాకర్, కిషోర్, లక్ష్మి నారాయణ, శ్రీశైలం, వెంకన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

## 19న జవహర్ నగర్‌లో సీపీఐ బహిరంగ సభ



నవతెలంగాణ-జవహర్‌నగర్

19న జవహర్ నగర్‌లో నిర్వహించే సీపీఐ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ మేడ్చల్ జిల్లా సహా య కార్యదర్శి ఉమా మహేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింట ప్రచారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీటీసీ తోటపల్లి శంకర్, పార్టీ కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి, కీసర మండల కార్యదర్శి నక్క కష్ణ యాదవ్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల నర సింహులు, గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి వి. స్వరూప నాయక్, కాప్రా మండల సహాయ కార్యదర్శి మోతే రాజేశ్వరి, డి.హెచ్.పి.ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ మహేష్, బీసీ సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి సూర్య వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామ పరికరాలను బాగు చేయాలంటూ వాకర్స్ ధర్నా

నవతెలంగాణ-ఉప్పల్



ఉప్పల్ సర్కిల్ పరిధిలోనీ పలు కాలనీలలో ఓపెన్ జిమ్, అధ్వానంగా మారి, వ్యాయామ పరికరాలు పూర్తిగా పాడైపోయాయని, వాటిని బాగు చేయాలంటూ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్, నాయకులు భీష్మాచారి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఉపయోగపడతాయని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఓపన్ జిమ్‌లు అధికారుల నిర్లక్ష్యంతో, పూర్తిగా పాడైపోయినాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిపై పర్యవేక్షణ లేకపోవడం వల్ల అక్కడికి వచ్చే ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రామంతపూర్ భగయత్ వద్ద ఓపెన్ జిమ్ చాలా పరికరాలు బేరింగ్ పోయి పనిచేయడం లేదని, చిన్న చెరువు నందుగల జిమ్‌లో కొన్ని పరికరాలు పనిచేయడం లేదని తెలిపారు. కాబట్టి అధికారులు ఈ ఓపెన్ జిమ్ పరికరాలు బాగుచేసి నిత్యం వాటిపై పర్యవేక్షణ ఉండేలా టెక్నికల్ ఉద్యోగిని నియమించాలని కోరారు. మల్లేష్, షీకిల్ పాల్గొన్నారు.

## గట్టు మైసమ్మ జాతర ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ-ఘట్కేసర్

ఈనెల 19 న ఆదివారం జరిగే శ్రీ శ్రీ శ్రీ గట్టు మైసమ్మ అమ్మవారి జాతర ఏర్పాట్లను అమ్మవారి ఆలయ ప్రాంగణంలో మల్కాజిగిరి ఏసీపి చక్రపాణి, ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్‌లు శుక్రవారం పరిశీలించారు ఏసీపీ, చైర్‌పర్సన్ ముందుగా అమ్మవారిని దర్శించుకొని ప్రతేక పూజలు చేసి అనంతరం ఆలయ చుట్టూ పక్కల ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా జరిగే శ్రీ శ్రీ శ్రీ గట్టు మైసమ్మ అమ్మవారి జాతర సందర్భంగా దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పోలీస్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆకాతయులను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, ఉన్నత అధికారులతో చర్చించి ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చూడాలని, పార్కింగ్ పాయింట్లు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగాకట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు కూడా పోలీస్ అధికారులకు, మున్సిపల్ అధికారులకు సహకరించి అమ్మవారి దర్శనం చేసుకోవాలని కోరారు. సీఐ పరశురామ్, ఆలయ ఈఓ భాగ్య లక్ష్మి, కౌన్సిలర్లు బండారు ఆంజనేయులు గౌడ్, మేకల పద్మారావు జహంగీర్ , కుతది రవీందర్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఎర్రోళ సత్యనారాయణ , మాజీ డైరెక్టర్ బొక్క జంగారెడ్డి అంజి , పోలీస్ అధికారులు, మున్సిపల్ అధికారులు, ఎండోమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సివరేజీ డ్రయినేజీ పైప్ లైన్ ఏరియా పరిశీలన



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీలో సివరేజీ డ్రయినేజీ పైప్ లైన్ ఏరియాను హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కాలనీలో ప్రజా సమస్యల పరిష్కారానికి కషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ కృష్ణ ప్రసాద్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జెకె సాయి గౌడ్, స్థానిక కాలనీ వాసులు బండారి రాజు, గురు, జగన్, కుమార్, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక ప్రార్థనలు

నవతెలంగాణ-నేరేడ్ మెట్



మౌలాలిలోని హజరత్ అలీ దర్గాలో శుక్రవారం కాంగ్రెస్ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్, ఉమామహేశ్వరిలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక దర్గా నిర్వాహకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లి ఆంజనేయులు యాదవ్, కాంగ్రెస్ జూబ్లీహిల్స్ సీనియర్ నాయకులు పిల్లి మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నవతెలంగాణ

9

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్

శనివారం | జనవరి 18, 2025 | www.navatelangana.com


## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- జేఎన్‌టీయూ హెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఆరోగ్యం నిలబెట్టుకోవాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా క్రమశిక్షణతో జీవించాల్సిన అవసరం ఉందని జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.బాలకిష్టా రెడ్డి అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్) క్యాంపస్ క్లీన్ కార్యక్రమాన్ని ప్రాముఖ్యంతో నిర్వహిస్తోంది. ఈ నెల రెండవ విడత కార్యక్రమాన్ని బాలుర వసతి గృహంలో విజయవంతంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి సారథ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెక్టర్ డా. కె. విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె.వెంకటేశ్వరరావు, యూనివర్సిటీ డైరెక్టర్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, బోధన, బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మానసిక ఒత్తిడిని తగ్గించడంలో దోహదపడతాయన్నారు. విద్యార్థుల మధ్య సహకార భావాన్ని, సేవా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రేరణగా నిలుస్తాయన్నారు. మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తనకు తెలియజేయాలని, వాటిని పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పరిశుభ్రత, ఆరోగ్యం, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను విద్యార్థుల్లో పెంచడంపై విశ్వవిద్యాలయం దృష్టి సారించినట్లు అధికారులు తెలియజేశారు. జేఎన్‌టీయూహెచ్ భవిష్యత్‌లో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉందని వెల్లడించారు.



# పంచాయతీ ఎన్నికల సందడి షురూ..!

- ఏర్పాట్లలో అధికారుల నిమగ్నం
- విందులు, వినోదాలు ప్రారంభం
- ఆశావహుల తీవ్ర ప్రయత్నాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. ఆప్యాయత, పలకరింపులతో నాయకులు నిత్యం ప్రజల్లో కనిపించేందుకు నాయకులు ప్రయత్నిస్తున్నారు. ఎన్నికలు, రిజర్వేషన్ల గురించి చర్చించేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు. కొందరు ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు ఎన్నికల షెడ్యూల్ వెలువడక ముందే విందులు, వినోదాలు ఇస్తుంటే.. మరికొందరు ఓటర్లను మచ్చిక చేసుకునే పనిలో నిమగ్నమవుతున్నారు. ఓటర్ల నాడి పట్టుకోవడంతోపాటు వారి అభిప్రాయాలు, ఆలోచనలను పంచుకునేందుకు ఆయా పార్టీల నాయకులు తహతహలాడుతున్నారు. ఏడాది కాలంగా పంచాయతీ ఎన్నికలు ఎప్పుడెప్పుడా..? అని ఎదురు చూస్తున్న నాయకులకు త్వరలో ఎన్నికలు నిర్వహిస్తామని స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల చేసిన ప్రకటనతో గ్రామాల్లోని వివిధ పార్టీల నాయకులు, ఆశావహులకు జీవం పోసినట్టుయింది. 2014 జనవరి 31వ తేదీతో సర్పంచుల పదవీ కాలం ముగియడంతో అప్పటి నుంచి గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలక కొనసాగుతోంది. దీంతో ప్రజలే కాకుండా పార్టీల



నాయకులూ చాలా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఇటీవల ప్రభుత్వ ప్రకటనతో రాష్ట్ర ఎన్నికల సంఘం జీపీ ఎన్నికల నిర్వహణకు కసరత్తును ముమ్మరం చేసింది. ఇప్పటికే గ్రామాల్లో ఓటర్ల జాబితా, వార్డుల విభజన ప్రక్రియను అధికారులు సిద్ధం చేశారు. ఈ మేరకు ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఎన్నికల సంఘం సైతం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అధికారులు, సిబ్బంది వివరాలను టీపోల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించింది. ఇప్పటి వరకు గ్రామ పంచాయతీల వారీగా అమల్లో ఉన్న రిజర్వేషన్ల వివరాలను జిల్లా అధికారులను నుంచి సేకరించింది. ఓటర్ల జాబి తాను గ్రామ పంచాయతీ వార్డుల వారీగా విభజించి అభ్యంతరాల స్వీకరణ అనంతరం తుది జాబితాను కూడా ప్రకటించింది. ఎన్నికల ప్రక్రియను నెల రోజుల్లో పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోనున్నారు.

### 34 గ్రామాలు.. 320 వార్డులు..

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 34 గ్రామ పంచాయతీలు, 320 వార్డులు ఉండగా, వీటికి సంబంధించిన వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. ఇదిలా ఉండగా, ఆయా గ్రామాల్లో సర్పంచులుగా పోటీ చేయాలనే ఆశ ఉన్న వివిధ పార్టీల నాయకులు తమ పంచాయతీ, వార్డుల్లో రిజర్వేషన్లపై ఆశగా ఎదురు చూస్తున్నారు. పోటీ చేయాలనుకున్న ఆశావహులు రిజర్వేషన్ల విషయంలో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో ఏ క్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్ వెలువడవచ్చు అనే చర్చ జోరుగా సాగుతోంది. అంతేకాకుండా ఇప్పటి వరకు గ్రామాల్లో ఎక్కువ శాతం బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులే ఉండగా, ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో కొందరు బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమవుతున్నారు. అంతేగాకుండా గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారు ఇప్పటి నుంచే ఓటర్లు, యువతను మచ్చిక చేసుకోవడానికి విందులు ఏర్పాటు చేస్తున్నారు. అంతేగాకుండా అప్యాయంగా పలకరిస్తున్నారు. మేజర్ గ్రామ పంచాయతీల్లో ఓటుకు నోటు ఇచ్చేందుకు ఇప్పటి నుంచే నిధులు సమకూర్చుకుంటున్నట్టు ప్రచారం జరుగుతోంది.

## మోహన్ భగవత్‌ను అరెస్ట్ చేయాలి



- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఆర్.ఎస్.ఎస్.అధినేత మోహన్ భగవత్ దేశ స్వాతంత్ర్యంపై చేసిన వాఖ్యలు అనాలోచితమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ఈ.ఉమామహేష్ అన్నారు. ఈ మేరకు మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ చివరి బస్టాప్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్.ఎస్.ఎస్, బీజేపీ నేతలు తరుచుగా రాజ్యాంగంపై, అంబేద్కర్‌పై, ఇప్పుడు ఈ దేశ స్వాతంత్ర్యంపై వక్రీకరిస్తూ మాట్లాడటం.. వారికి ఈ దేశ స్వాతంత్ర్యంపై ఉన్న ద్వేషాన్ని నిరూపిస్తుందని వ్యాఖ్యానించారు. గతంలో జాతీయ పతకాన్ని ఎగురవెయ్యకుండా అవమానించారని, మళ్ళీ ఇప్పుడు తమ నిజస్వరూపాన్ని బయటపెడుతున్నారన్నారు. దీనివెనుకాల పైకి హిందూ అనే పదాన్ని ఉపయోగించుకుంటున్నారే తప్ప వారి అసలు ఉద్దేశ్యం మను సిద్ధాంతాన్ని ఈ దేశంలో అమలు చెయ్యడేమేనని అన్నారు. ఇది తెలియకుండా క్రింది వర్గాల వారైన బహుజనులు, దళితులు, అగ్రవర్ణాలైన రెడ్డి, కమ్మ, కాపు, వెలమ, కులాల ప్రజలు కూడా వారికి మద్దతు పలుకుతున్నారని కానీ.. నిజం తెలియడం కొద్ది రోజుల్లోనే తెలుసుకొని వారిని గద్దె దింపుతారన్నారు. స్వాతంత్ర్యం అంటే ఒక పరిపాలకులు పోయి మన పరిపాలకులు రావడమని మరి నేడు మోహన్ భగవత్ రాముడిని ప్రతిష్ఠించాకే స్వాతంత్ర్యం వచ్చిందని పలకడం సిగ్గుచేటన్నారు. స్వాతంత్ర్యం కోసం అమరులైన భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్ర బోస్,ఝాన్సీ లక్ష్మీబాయి, శివాజీ మహారాజ్ లాంటి లక్షలాది త్యాగాలను తక్కువ చెయ్యడమేనని అన్నారు. ఆర్ఎస్ఎస్ స్వాతంత్ర్యం పూర్వమే ఆవిర్భావించినప్పటికీ వారు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనకుండా.. బ్రిటిష్ వారు ఇచ్చే ఉద్యోగాలు తీసుకొని బ్రిటిష్ వారికి మద్దతు ఇచ్చిన చరిత్ర తప్ప వారికి స్వాతంత్ర్య సమరయోధులు తెలవరా అని ప్రశ్నించారు. ఇది ప్రజలకు తెలిసి చైతన్యవంతులైతే తమ మనుగడకు ప్రమాదమని గ్రహించి చిత్పన్న బ్రాహ్మణులు చేస్తున్న కుట్ర కాబట్టి బ్రాహ్మణ కుట్రలను ప్రజలు తెలుసుకోవాలన్నారు. మరోసారి స్వాతంత్ర్యంపై వక్రీకరించి మాట్లాడకుండా చెయ్యాలంటే మోహన్ భగవత్‌ను వెంటనే అరెస్టు చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.హరినాథ్, సహాయ కార్యదర్శి కత్తుల దుర్గయ్య, ప్రజానాట్యమండలి అధ్యక్షులు ఏ.ప్రవీణ్, ఉపాధ్యక్షులు చర్లపల్లి రాములు, శాఖ కార్యదర్శులు సహదేవరెడ్డి, వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు వ్యాయామశాలలు ఉపయోగపడుతాయి



నవతెలంగాణ-బాలానగర్

ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు వ్యాయామ శాలలు ఎంతో అవసరమని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని బస్తీలో యువత విజ్ఞప్తి మేరకు.. పార్ధి వాడ బస్తీ కమ్యూనిటీ హాల్ భవనంలో వ్యాయామసాలను ఏర్పాటు శుక్రవారం ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పనులు ప్రారంభించారు. గత ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో రూ.18 లక్షల జీహెచ్ ఎంసీ నిధులతో వ్యాయామ పరికరాల పనులను సర్కిల్ ఏఈ.రాధాకృష్ణ, కాంట్రాక్టర్‌తో కలిసి పరిశీలించారు. 10 నుంచి 15 రోజుల్లో పరికరాలు అమ ర్చి యువతకు జిమ్‌ను అందుబాటులోకి తెస్తామని ఆయన తెలిపారు. నేటి యువత శారీర దృఢత్వాన్ని పెంచుకునేందుకునే విధంగా ప్రతి రోజు వ్యాయా మం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకుని సన్మార్గంలో నడవాలని పార్ధివాడ బస్తీ యువతని ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, జయమ్మ, శోభన్ బాబు, బబ్లూ, రాజేశ్వర్, యువకులు పాల్గొన్నారు.

## ఫ్యాబ్రికేషన్ కార్మికులకు వేతనం ఇప్పించిన రవిసింగ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఫ్యాబ్రికేషన్ కార్మికులకు రావలసిన రెండు నెలల వేతనం బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ ఇప్పించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం ఇండస్ట్రీ ఏరియాలో "భాష్ ఖాన్ ఫ్యాబ్రికేషన్" లో ప్రవీణ్, మున్న ఇద్దరు కార్మికులు ఫ్యాబ్రికేషన్ షాప్‌లో గత కొన్ని సంవత్సరల నుంచి ఫ్యాబ్రికేషన్ ఓనర్ భాష దగ్గర పని చేసేవారు. రెండు నెలల వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో ఫ్యాబ్రికేషన్ వర్క్ మానేయడం జరిగింది. మొత్తం "జూన్, జూలై," రెండు నెలల వేతనం రూ.60 వేల ఇవ్వాల్సి ఉండగా .. పలుమార్లు ఫ్యాబ్రికేషన్ ఓనర్ ఎండి.భాషను ఇంత అడిగిన నిర్లక్ష్యం వహించారు. విసుగు చెందిన కార్మికులు ప్రవీణ్, మున్న తమకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో తెలుసుకున్నారు. బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్.. హుటాహుటిన ఫ్యాబ్రికేషన్ షాప్ దగ్గరికి వెళ్లి ఓనర్ ఎండీ.భాషతో పలుమార్లు చర్చించి.. కార్మికులు ఇద్దరికీ కలిపి మొత్తం రావాల్సిన వేతనం జూన్, జూలై రెండు నెలల వేతనం రూ.60 వేల ఇప్పించడం జరిగింది. ఫ్యాబ్రికేషన్ కార్మికులు మాట్లాడుతూ... మాకు న్యాయం చేసిన రవిసింగ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఎండీ.టి.వంశీకృష్ణ రెడ్డి జన్మదిన వేడుకలు..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

అపురూప కాలనీలోని "టీవీఆర్ మోడల్ హై స్కూల్" వ్యాయామ ఉపాధ్యాయులు లక్ష్మణ చారి ఆధ్వర్యంలో.. టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీకృష్ణ రెడ్డి జన్మదిన వేడుకలను స్కూల్ క్యాబినెట్ స్టూడెంట్స్ వినూత్న రీతిలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి సెలవులలో జనవరి 17న మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీకృష్ణ రెడ్డి పుట్టిన రోజు రావడం, సెలవులు కావడం, వారికి దూరం ఉండడం వల్ల చిన్నారుల మనసుకు కొత్త ఆలోచన తట్టింది. విదేశీ పర్యటనలో ఉన్న టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఎండి వంశీకృష్ణ రెడ్డికి ఎలాగైనా తమ అభిమానాన్ని చాటాలనుకున్నారు. వంశీ కృష్ణారెడ్డి ముఖచిత్రాన్ని ధరించి, కేక్ కట్ చేసి వారితో వేడుకలు జరుపుకుంటున్నట్టు ఆనందించారు. విదేశాల్లో ఉన్నవారికి వీడియో కాల్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. స్పెషల్‌గా వీడియోని తయారు చేసి వంశీకృష్ణ రెడ్డికి పంపించారు. ఈ కార్యక్రమంలో టీవీఆర్ మోడల్ హై స్కూల్ (గ్రూప్స్ (ధర్మ, శాంతి, ప్రేమ, సత్య ) హౌస్ కెప్టెన్స్, స్పోర్ట్స్ కెప్టెన్ సుజిత్, లాస్య, సీసీఏ అనుష్క, ప్రిఫెక్ట్ విద్యార్థిని విద్యార్థులు, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కేటీఆర్ అబద్ధపు మాటలకి లై డిటెక్టర్లు పేలిపోయేలా ఉన్నాయి..

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



నవతెలంగాణ-బాలానగర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లై డిటెక్టర్ పరీక్షకి సిద్ధమా అని సవాల్ విసరడం ఏమిటి..? ఆ అర్హత కేటీఆర్‌కు ఉందా అనే దానిపై శుక్రవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, సంధ్య రెడ్డి, శ్రీకాంత్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కేటీఆర్ ఈడీ ఆఫీస్ నుంచి బయటకు వచ్చి మీసాలు తిప్పుతున్నాడు. కేటీఆర్ వ్యాఖ్యలు చూస్తుంటే కామెడీ సీన్స్ గుర్తుకొస్తున్నా యన్నారు. సుప్రీం కోర్టుకు వెళ్ళాడు. పిటిషన్ విత్ డ్రా చేసుకున్నాడు. నిబంధనలకు విరుద్ధంగా కోట్ల రూపాయలు విదేశాలకు పంపిస్తే తప్పు కదా..? రేవంత్ రెడ్డిని లై డిటెక్టర్‌కు రమ్మనే అర్హత కేటీఆర్‌కు లేదన్నారు. నువ్వు లోపల ఎంత భయపడ్డావో అందరికి అర్థం అవుతుందన్నారు. అవినీతే లేదంటాడు. లొట్టపీసు కేసు అంటాడు. లొట్టపీసు కేసు అయితే నీకు ఎందుకు అంత భయమని అన్నారు. రేవంత్ రెడ్డి పై 80 కేసులు ఉన్నవి, నీలాగా లొట్టపీసు కేసు లు కాదు. ఏ రోజు భయపడలేదు ధైర్యంగా ఎదుర్కోన్నాడు. నువ్వు 55 కోట్లు దోచుకున్న దొంగవు నీకు విచారణ, జైలు కూడు తప్పదు అని అన్నారు. కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా దోచుకున్నవి అన్ని కక్కి స్తాం, నువ్వు 6 నెలలు చంచల్ గూడ జైల్‌లో ఉండటం ఖాయమని నీకు ఏ దారి లేదు జైలుకు పోవడమే తప్పు. తప్పుచేస్తే చట్టం ఎవ్వరిని వదిలిపెట్టదని, ఎవరికైనా శిక్ష తప్పదని అన్నారు. మీరు ముక్కు నేలకు రాసి బట్టలు లేకుండా తిరిగినా ప్రజలు మిమ్మల్ని నమ్మరు అన్ని కేసులు విచారిస్తే కేటీఆర్ 60 సంవత్సరాలు బయటకు రాడు. అవినీతి పునాదుల మీద బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ కట్టారు. అతి చిన్న బీఆర్ఎస్ పార్టీకి అన్నికోట్ల పార్టీ ఫండ్ ఎక్కడిది కేటీఆర్ అని ప్రశ్నించారు.

## రేపు శ్రీ శ్రీ చిత్తరమ్మదేవి'జాతర స్వర్ణోత్సవాలు'



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్, గాజులరామారం గ్రామంలో వెలసిన శ్రీశ్రీ చిత్తారమ్మ దేవి జాతర స్వర్ణోత్సవాలు 17న శుక్రవారం ప్రారంభమయ్యాయి. 19న ఆదివారం నాడు 'జాతర' ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆలయ నిర్వాహకులకు సూచించారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి చిత్తారమ్మ గుడిలో మహాగణపతి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కూన వేద పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కూన అంతయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, సభ్యులు నరసింహ, జి.నరసింహ, అముర ఇంద్రసేన గుప్తా, సత్యయ్య, పి.శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల కోసం కృషి..



- 5వ అగ్రిమెంట్లో రూ.9000 ఒప్పందం
- కార్మిక నేత ముద్దాపురం మదన్ గౌడ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతానని కార్మిక నాయకుడు, శ్రమ శక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్ గౌడ్ అన్నారు. జీడిమెట్ల ఇండస్ట్రీలోని గల "శ్రీనిధి సెక్యూరిటీ ప్రింటింగ్" లో వరుసగా 5 అగ్రిమెంట్లు చేసిన ఘనత కార్మిక నాయకుడు, శ్రమ శక్తి అవార్డు గ్రహీతం ముద్దాపుర మదన్ గౌడ్ కే దక్కింది. 5వ అగ్రిమెంట్లో భాగంగా.. రూ.9000 ఒకేసారి వేసే విధంగా ఒప్పందం జరిగింది. జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియాలో రికార్డ్ బ్రేక్‌గా నమోదయింది. దాంతో కార్మికులందరూ తమ జీతంలో ఒకేసారి రూ.9 వేలు ఇంకూడ్ అవుతుందని ఎంతో సంతోషంతో అగ్రిమెంట్ మీద డీప్యూటీ కమిషనర్ లేబర్ అంజయ్య భవన్‌లో సంతకాలు చేసుకొని, స్వీట్లు పంచుకోవడం జరిగింది. కార్మికులందరికీ ఒకేసారి రూ.9 వేలు పడినందుకు కార్మిక నాయకుడు ముద్దాపురం మదన్ గౌడ్‌కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముద్దాపురం మదన్ గౌడ్ మదన్ కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కార్మిక సంఘాలు ఐక్యంగా ఉన్నప్పుడే కార్మికుల ఎంత క్లిష్టమైన సమస్యలైనా పరిష్కారం అవుతాయన్నారు. ఈ కంపెనీలో జరిగిన ఇంత పెద్ద అగ్రిమెంటు ఒక నిదర్శనం. వరుసగా 5 అగ్రిమెంట్లు తన మీద నమ్మకంతో కార్మికులు ఉంచినందుకు, కార్మికుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, రూ.9000 వేలు ఒకేసారి జీతంలో కలపడం జరిగిందన్నారు. కార్మికులందరూ ఐక్యమత్యంగా యూనియన్‌కు కట్టుబడి ఉండి, సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సుభాష్, సహదేవ్, ప్రధాన కార్యదర్శి అంబదాస్, జనరల్ సెక్రెటరీ, కార్యవర్గం మొత్తం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్‌టీయూలో ప్రయివేట్ కాలేజీల అసిస్టెంట్ ప్రొఫెసర్ రేటిఫికేషన్ ఇంటర్వ్యూలు ప్రారంభం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్‌టీయూ హైదరాబాదులో ప్రయివేట్ కాలేజీల అసిస్టెంట్ ప్రొఫెసర్ రేటిఫికేషన్ ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం జేఎన్‌టీయూహెచ్ ఆధ్వర్యంలో.. నిర్వహించిన ఈ కార్యక్రమానికి జేఎన్‌టీయూ ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫె సర్ వి. బాలకిష్టా రెడ్డి, రెక్టర్ ప్రొఫెసర్ కె. విజయ కుమార్ రెడ్డి, రెజిస్ట్రార్ డా.కె.వెంకటేశ్వ రరావుయలు పాల్గొని పర్యావేక్షించారు. అనంతరం వీసీ, అఫిలియేషన్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డా. ఎస్.తారా కళ్యాణి, అటానమస్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి. రవీంద్ర రెడ్డి, డీప్యూటీ డైరెక్టర్ డా.బి.శ్వేత నిర్వహణలో కొనసాగుతున్న విధివిధా నాలను, ప్రోగ్రామ్ నిర్వహణ కు సంబంధించిన వివరాలను పరిశీలిం చి.. అడిగి తెలుసుకున్నారు. ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులతో వీసీ ప్యానెల్ సభ్యుల సమక్షంలో వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ ఇంట ర్వ్యూలు శుక్రవారం నుంచి 20 వ తేది వరకు జేఎన్‌టీ యూ కొత్త అడ్మిషన్ బ్లాక్‌లో జరుగుతున్నాయని తెలిపారు.

## క్రీడలు శరీర ధారుఢ్యానికి ఎంతగానో దోహదపడతాయి..



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

క్రీడలు శరీర ధారుఢ్యానికి ఎంతగానో దోహపడుతాయని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. కేపీహెచ్‌బీ కల్చర్, వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. ఏర్పాటు చేసిన తెలంగాణ సీఎం వాలీబాల్ టోర్నమెంట్ కప్ వాల్ పోస్టర్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి సంజీవరావు, మేకల మైకల్, కొండల్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, రేష్మ, నజీర్ బాయ్,కుమ్ము బాబూ, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## స్వరూప గౌడ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ కి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు స్వరూప గౌడ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్‌ను బాలానగర్ పార్టీ కార్యాలయంలో కలిశారు. అనంతరం ఆమె చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, కర్కే పెంటయ్య ,కుక్కల రమేష్, యుగేందర్, నరేందర్, నాగార్జున, సునీల్ యాదవ్, రాజేందర్, అస్లాం, పాల్గొన్నారు.

## శ్రీవారి హుండీ ఆదాయం రూ.2,68,658



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట కొండపై వెలసిన శ్రీవారి ఆలయ హుండీ లెక్కింపు శుక్రవారం ఆలయ ప్రాంగణంలో దేవాదాయ ధర్మదాయ శాఖ ఆలయ పర్యవేక్షణాధికారి ప్రసాద్ కుమార్, ఈవో.జె. రామాచార్యులు నేతృత్వంలో.. ధర్మకర్తల మండలి చైర్మెన్ కానుగంటి నరేందర్ రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యుల ఆధ్వర్యంలో..గత ఐదు నెలలతో పాటు ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా వచ్చిన ఆదాయాన్ని లెక్కించారు. రూ.2,68,5658వచ్చిందని సభ్యుల, అర్చకుల, స్థానిక నాయకుల సమక్షంలో సంబంధిత దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ధ్రువీకరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు కే.బుచ్చి రెడ్డి, వి.శ్రీనివాస్ చారి, కే.రవీందర్, ఆర్.వేణు గౌడ్, జె.సునీత, అర్చకులు మాడభూషిని విజయకుమార్ చార్యులు, ఎం.శేషాచార్యులు, స్థానిక నాయకులు జి.సుధాకర్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

### 53వ బ్రహ్మోత్సవాల సందర్భంగా లడ్డు పులిహోర ప్రసాద,కొబ్బరికాయల వేలంపాట..

వసంత పంచమి సందర్భంగా ఫిబ్రవరి 3న జరగనున్న శ్రీవారి 53వ బ్రహ్మోత్సవాలకు లడ్డు పులిహోర ప్రసాద కొబ్బరి ఈనెల 22 న బుధవారం టెండర్, పబ్లిక్ ఆక్షన్ ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్టు ఆలయ పర్యవేక్షణాధికారి ప్రసాద్ కుమార్, కార్యనిర్వహణాధికారి కృష్ణమాచార్యులు తెలిపారు. ఆసక్తి గల భక్తులు ఈ వేలం పాటలో పాల్గొని నేరుగా ఈవోను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆర్చ్‌ను ప్రారంభించిన జంపన్న ప్రతాప్



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ ఆరో వార్డు సీతారాంపురం ,సాయిబాబా కాలనీలో శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ వీరాంజనేయ ఆలయ ఆర్చ్ (కమాన్) నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు జంపనను శాలువా తో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ..ఆలయ అభివద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు శంకర్ గౌడ్, కమిటీ సభ్యులు గోపాల్ గౌడ్,నాగ భూషణం,సాయి బాబా యాదవ్,నారాయణ, విగ్నేష్, శ్రీనివాస్, నందమయ్య,బాల్ రాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..



బన్సీలాల్ పేట డివిజన్ డీ క్లాస్ లో శుక్రవారం నిర్వహించిన గ్యార్వీ వేడుకలలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే బంద మైసమ్మ నగర్ లోని డీ క్లాస్‌లో గల మౌలాలి చిల్లా దర్గాను ఎమ్మెల్యే దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నిర్వాహకులు ఆజామ్, రుక్నుద్దీన్, అబ్బాస్, ఇమ్రాన్, ఫహీం, నాయకులు లక్ష్మీపతి, ప్రేమ్ కుమార్, కుమార్ యాదవ్, సాయికష్ణ, జావేద్ ఆసీఫ్, ఆయూబ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బేగంపేట

## కాల్పుల కేసులో విచారణ వేగవంతం

- రంగంలోకి 10 ప్రత్యేక బృందాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రెండు రాష్ట్రలల్లో సంచలనం రేపిన కాల్పుల కేసులో హైదరాబాద్ పోలీసులు విచారణను వేగవంతం చేశారు. బీదర్‌లో ఏటీఏంలో డబ్బులు నింపేందుకు వచ్చిన ఇద్దరు సెక్యూరిటీ సిబ్బందిపై కాల్పులకు తెగబడిన ఇద్దరు నిందితులు ద్విచక్రవాహనంపై పారిపోయి విషయం తెలిసిందే. అక్కడ నుంచి పరారైన నిందితులు హైదరాబాద్‌లో ప్రత్యేక్షం కావడం సంచలనం రేపింది. నగరంలోకి ప్రవేశించిన నిందితులు పోలీసుల కండ్లుగప్పి అఫ్జల్‌గంజ్ నుంచి బస్సుల్లో రాయ్‌పూర్ మీదుగా పారిపోవాలని ప్రయత్నించారు. అయితే అఫ్జల్‌గంజ్ ట్రావెల్స్ సిబ్బంది బ్యాగ్‌లను తనిఖీ చేయడంతో బ్యాగుల్లో డబ్బులను గమనించారని తెలిసింది. డబ్బుల బ్యాగ్‌ల విషయం సిబ్బంది ట్రావెల్స్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లడం, ఆయన నిందితులను ప్రశ్నించేలోపే నిందితులు కాల్పులు జరపడంతో మేనేజర్‌కు బులెట్ తగిలింది. దాంతో తీవ్రంగా గాయపడడంతో అతన్ని స్థానికులు, సిబ్బంది వెంటనే ఆస్పత్రికి తరలించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు పాతబస్తీతోపాటు అనుమానం ఉన్న ప్రాంతాలల్లో గాలింపు చేపట్టారు. అయితే వారి ఆచూకీ లభించకపోవడంతో ప్రత్యేకంగా సీసీఎస్, టాస్క్‌ఫోర్సు 10 బృందాలను రంగంలోకి దించిన ఉన్నతాధికారులు గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు శివారు ప్రాంతాలేకాకుండా రాయ్‌పూర్, బీహార్, మహారాష్ట్ర తదితర ప్రాంతాలల్లో తీవ్రంగా గాలిస్తున్నారు. కాల్పులకు పాల్పడింది బీహార్‌కు చెందిన అమిత్ కుమార్ ముఠాగా గుర్తించిన పోలీసులు ఆ దిశగా విచారణ చేపట్టారు. బీదర్‌లో గురువారం జరిగిన సంఘటనతో వెంటనే అప్రమత్తమైన రెండు రాష్ట్ర పోలీసులు తనిఖీలను ముమ్మరం చేసి నిందితులు హైదరాబాద్ చేరుకోవడం ఎలా సాధ్యమైందని, ముందస్తు పథకం ప్రకారమే హైదరాబాద్‌కు చేరుకున్నారా అనే కోణంలో సైతం పోలీసులు విచరణ కొనసాగిస్తున్నట్టు తెలిసింది. నిందితులు ఎప్పటి నుంచి రెక్కినిర్వహించారు అనే వివిధ అంశాలపై పోలీసులు దృష్టి సారించారు.

## పిల్లల హక్కులు, చట్టాలపై పటిష్ట చర్యలు చేపట్టండి

- పిల్లల పరిరక్షణే ధ్యేయంగా పనిచేయాలి
- ఆపరేషన్ స్మైల్ XIను పగడ్బందీగా నిర్వహించాలి
- నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు
- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




నవతెలంగాణ -సిటీబ్యూరో

హైదరాబాద్ జిలాలో బాల్యం నుంచి పక్కదారి పట్టిన పిల్లలను ఆపరేషన్ స్మైల్ లో గుర్తించి పిల్లల పరిరక్షణే ధ్యేయంగా హక్కులు,చట్టాలపై అవగాహన కల్పిస్తూ పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కన్వర్జేన్స్ ఆన్ ఆపరేషన్ స్మైల్ XI సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల హక్కులు చట్టాలపై నిరంతరం అవగాహన కల్పిస్తూ పటిష్ట చర్యలు చేపట్టాలని మహిళా శిశు సంక్షేమ శాఖ తో పాటు అనుబంధ శాఖలైన పోలీస్ రెవెన్యూ, లేబర్ శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో బిక్షాటన చేస్తున్నా పిల్లలు, బాల కార్మికులకులు, వీధి బాలలకు విద్యతో పాటు సంరక్షణ చర్యలు తీసుకోవాలని అలాగే పిల్లలు ఈ విధంగా మారడానికి గల కారణాలు పరిశీలన చేయాలని సూచించారు. హాట్ స్పాట్ ఏరియాలలో గస్తీ చేసి రోడ్డు పై వచ్చే పిల్లలను గుర్తించాలని అలాగే పిల్లల ఆధార్, ఇతర డాక్యుమెంట్స్ సేకరించాలని అన్నారు. హైదరాబాద్ జిల్లా మిగతా జిల్లాలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. జిల్లాలో బాల్యవివాహాలను అరికట్టాలని అలాగే 14 నుండి 18 సంవత్సరాల లోపు బాల కార్మికులను రక్షించి సంబంధిత వారిపై కేసులు నమోదు చేసి పిల్లలకు నష్టపరిహారం అందించాలని ఆదేశించారు. ఈ విధంగా జిల్లాలో 28 జోన్లుగా విభజించి ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాల ద్వారా పిల్లల రక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, జెజె యాక్ట్ ప్రకారం స్వచ్ఛంద సంస్థలు 42 అలాగే ప్రభుత్వ హెూమ్స్ 6 లలో 2224 మంది పిల్లలు సంరక్షణలో ఉన్నారని అలాగే అందులో 72 మంది పిల్లలను దత్తత ఇవ్వడం జరిగిందని అన్నారు. అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేయాలని నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే స్ట్రీట్ వెండర్లు పిల్లలతో వ్యాపారం చేయించడం నేరమని పిల్లల తల్లిదండ్రులతో పిల్లల హక్కులు చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నందున అట్టి పిల్లలను రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను, ఆహారం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో సి డబ్ల్యు సి చైర్ పర్సన్ శైలజ, డిసిపి లావణ్య, పిడి ఐ సి డి ఎస్ అక్కేశ్వరరావు, జిల్లా కార్మిక శాఖ అధికారి జాసన్, ఆర్డీవో రామకృష్ణ, తహసీల్దార్లు, పోలీస్ అధికారులు అనుబంధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రాజస్థాన్ నుంచి హెరాయిన్ కొనుగోలు..





- గ్యాస్ సిలిండర్ వాల్వ్‌లో సరఫరా
- ర్యాపిడో, ఉబర్ సేవల వినియోగం
- ఇద్దరు నిందితుల అరెస్ట్

నవతెలంగాణ-సిటీబ్యూరో

సులువుగా డబ్బులు సంపాదించాలని రాజస్థాన్ నుంచి హెరాయిన్‌ను కొనుగోలు చేస్తున్న నిందితులు రాపిడో, ఊబర్ సేవల ద్వారా కస్టమర్లకు సరఫరా చేస్తున్నారు. సమాచారం అందుకున్న రాచకొండ ఎస్ఓటి, నేరెడ్‌మెట్ పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి 190 గ్రాముల హెరాయిన్, ద్విచక్రవాహనం, రెండు సెల్‌ఫోన్లుతోపాటు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.23 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

శుక్రవారం నేరెడ్‌మెట్‌లోని రాచకొండ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ సుధీర్ బాబు వెల్లడించిన వివరాల ప్రకారం... రాజస్థాన్ జోధ్ పూర్ ప్రాంతానికి చెందిన మహేష్, మహిపాల్‌లు ఉపాధికోసం వచ్చారు. నేరెడ్‌మెట్ సైనిక్ నగర్ ప్రాంతంలో గ్యాస్ మెకానిక్‌లుగా స్థిరపడ్డారు. అందులో ఆశించినంత మేరకు డబ్బులు రాకపోవడంతో మాదక ద్రవ్యాలను సరఫరా చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో రాజస్థాన్ కు చెందిన శంషుద్దీన్ పరిచయం అయ్యాడు. రాజస్థాన్‌లో అతని నుంచి హెరాయిన్ తక్కువ ధరకు పంపించేలా ఒప్పందం చేసుకున్నారు. ఈ క్రమంలో మహేష్, మహిపాల్ లు లక్ష రూపాయలకు 190 గ్రాముల హెరాయిన్‌ను కొనుగోలు చేసి దానిని రూ. 20 లక్షలకు విక్రయించేందుకు స్కెచ్ వేశారు. ఒక లక్షను ఫోన్‌పే ద్వారా పంపించారు. ఆ తర్వాత కావాల్సిన వారికి, తెలిసిన వారికి హెరాయిన్ సరఫరా చేసేందుకు పథకం వేశారు. గ్యాస్ సిలిండర్ వాల్వ్ ఆర్డర్ చెప్పాలని, దాంతో హెరాయిన్ డ్రగ్స్ పంపిస్తామని వారికి చెప్పేవారు. పోలీసులకు అనుమానం రాకుండా, గ్యాస్ మెకానిక్ అనుభవంతో సిలిండర్, రెగ్యులేటర్ మధ్యలో ఉండే వాల్వ్‌లో హెరాయిన్‌ను నింపి ఆర్డర్ చేసిన వారికి డెలివరీ చేస్తున్నారు. ఈ డెలివరీ ని కూడా ర్యాపిడో, ఊబర్, పోర్టర్ తదితర వాటిల్లో ఒకరినీ ఒక్కరు కలవకుండానే డెలివరీ చేసేస్తున్నారు. ఈ నెల 10న రాజస్థాన్ నుంచి హెరాయిన్‌ను ట్రైన్‌లో తీసుకువచ్చిన మహేష్, మహిపాల్ ఇంట్లో దాచిపెట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు ఇద్దరిని అరెస్టు చేశారు. ప్రకాష్, సురేష్, సోపు బిషనోయ్, ముకేశ్, బజరంగ్ అనే వ్యక్తులకు నిందితులు హెరాయిన్ సరఫరా చేసినట్టు విచారణలో తేలింది. అన్ని కోణాలో పోలీసులు విచారిస్తున్నారు. సరికొత్త నేర ప్రక్రియ తో పోలీస్ లను బురిడీ కొట్టిస్తున్న ఈ ముఠాను పట్టుకున్న సిబ్బంది, అధికారులను సీపీ ప్రత్యేకంగా అభినందించారు. త్వరలో టాక్సీ సర్వీసెస్ యాప్ నిర్వాహకులు, యాజమాన్యలతో సమావేశం నిర్వహించి మాదకద్రవ్యల సరఫరాకు చెక్ పెడతామని సీపీ చెప్పారు. డ్రగ్స్ దందా చేసే వారు కొత్త కొత్త ప్రక్రియలను తెర పైకి తీసుకు వస్తున్నారని వాటిని ఎప్పటికప్పుడు చేధించి మత్తు దందా చేసే వారి పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని సీపీ తెలిపారు.

## నష్టపరిహారం ఇప్పించే బాధ్యత నాదే

- ఎమ్మెల్యే శ్రీ గణేష్
- ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి భూసేకరణ కోసం గ్రామసభ



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గంలో తలపెట్టిన ఎలివేటెడ్ కారిడార్ కోసం భూములు కోల్పోతున్న వారికి సంతప్తికర స్థాయిలో నష్టపరిహారం ఇప్పించే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. శుక్రవారం భూముల సేకరణకు సంబంధించి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆధ్వర్యంలో చినతోకట్ట కమ్యూనిటీ హాల్లో శుక్రవారం గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భూములు కోల్పోతున్న బాధితులతో మాట్లాడారు. పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా దేశవ్యాప్తంగా రోడ్ల విస్తరణ జరుగుతోందని, అందులో భాగంగానే కంటోన్మెంట్ ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపడుతోందని తెలిపారు. చట్ట ప్రకారమే అందరికీ నష్టపరిహారం అందజేస్తామని హామీనిచ్చారు. అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు కొంతమందికి ఇబ్బంది, నష్టం జరుగుతుందని కానీ నష్టపోతున్న వారికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చూస్తానన్నారు. భూసేకరణలో ఎక్కడైనా ఆలయాల భూమి సేకరించాల్సి వస్తే అక్కడ కూడా భక్తులు ప్రజల మనోభావాలు దెబ్బ తినకుండా తగిన రీతిలో చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం అన్ని పార్టీల సమ్మతితోనే జరుగుతుందని.. ఎవరైనా వారి స్వార్థం కోసం రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే వారి మాయలో పడొద్దని స్థానికులకు విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొని వారి బాధలను ఎమ్మెల్యేకు తెలిపారు.



### గ్రంథాలయాలలో పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో తేవాలి : ఎమ్మెల్యే

పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడే పుస్తకాలను గ్రంథాలయాలలో అందుబాటులోకి తేవాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ గ్రంథాలయ చైర్మెన్ కు సూచించారు. మేడ్చల్ గ్రంథాలయ చైర్మెన్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పోచంపల్లి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఎమ్మెల్యేను వారి నివాసంలో కలిసి ఎమ్మెల్యేతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రంథాలయాలను అభివద్ధి చేయాలని, గ్రంథాలయాల్లో విద్యార్థులకు కావలసినటువంటి పుస్తకాలు అన్నిటిని అందుబాటులోకి తేవాలని సూచించారు.



## మాణికేశ్వరి నగర్‌లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ప్రతిష్టించాలి

- డిప్యూటీ మేయర్‌కు మాదిగ సంక్షేమ సంఘం సభ్యుల వినతి

నవతెలంగాణ-ఓయూ

తార్నాక డివిజన్ మాణికేశ్వరి నగర్ మాదిగ సంక్షేమ సంఘం సభ్యులు శుక్రవారం డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిని , టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోతే శోభన్ రెడ్డిని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మాణికేశ్వరి నగర్‌లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ప్రతిష్టాపన కోసం వినతిపత్రం అందజేశారు. డిప్యూటీ మేయర్ స్పందిస్తూ విగ్రహ ప్రతిష్టాపనకు ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని చర్యలు తీసుకొని ఏర్పాటు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు బోయ . కుమార్, రవి, గిరిబాబు, కళ్యాణ్, వరదరాజు, నేశ్వంత్ పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్‌గా కొండా నాగేశ్వర్

నవతెలంగాణ-ఓయూ



ప్రతిష్టాత్మక ఓయూ ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా ఆంగ్ల విభాగ ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్ నియమితులయ్యారు. ఇప్పటికే వారు పలు పరిపాలన పరమైన పదవులు విజయవంతంగా నిర్వహించారు. యూనివర్సిటీలో అతి కీలకమైన ఓయూసీఐపీకి డైరెక్టర్‌గాను, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్‌గా, సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ డైరెక్టర్‌గా, విజయవం తంగా తన పదవీ కాలాన్ని ముగించారు. గత సంవత్సరం ఓయూ సివిల్ సర్వీస్ అకాడమీకి డైరెక్టర్ బాధ్యతలు స్వీకరించిన ఆయన అనిత కాలంలోనే వేలాది మంది విద్యార్థుల ఆదరభిమానాలను చూరగున్నారు. గత 25 సంవత్సరాలుగా విద్యార్థి, అధ్యాపక ఉద్యమాలకు నాయకత్వం వహించారు. మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్, కాంపిటేటివ్ ఇంగ్లీష్ గ్రామర్ తరగతుల నిర్వహించి, వేలాదిమంది ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావటానికి కృషి చేశారు. ఇటీవలనే సివిల్ సర్వీస్ అకాడమీలో వెయ్యి మంది విద్యార్థులకు ఉచిత అవగాహన తరగతులు నిర్వహించారు. ఆయనను వైస్ ప్రిన్సిపాల్‌గా నియమించడం పట్ల పలువురు విద్యార్థి సంఘాల నాయకులు, అధ్యాపక సంఘాలు, నాన్ టీచింగ్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. స్వతగా మదుభాషి అయిన ప్రొఫెసర్ కొండా విద్యార్థి, అధ్యాపకులలో రాణించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.ఓయూ వీసీ ప్రొ. కుమార్‌ను ప్రొఫెసర్ కొండా మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం శనివారం ఆర్ట్స్ కళాశాలలో తన బాధ్యతలను స్వీకరించబోతున్నారు.

## విజేతలకు బహుమతులు ప్రదానం



నవతెలంగాణ-బేగంపేట్

రాంగోపాల్ పేట్ డివిజన్ కార్పొరేటర్ చీర సుచిత్ర సత్యనారాయణ(శ్రీకాంత్)ఆధ్వర్యంలో సింధుకాలనీ లోని వెంకట్రావు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ గ్రౌండ్‌లో సంక్రాంతి రంగోలి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏబీవీ ఫౌండేషన్ అధ్యక్షురాలు జి.కావ్య కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ ముగ్గుల పోటీలో 54 మంది మహిళలు పాల్గొనగా ఇందులోని రంగవల్లిని పరిశీలించిన అనంతరం ముగ్గురు విజేతలను ఎంపిక చేశారు. మొదటి విజేత భాగ్యలక్ష్మి కి క్రాంప్టన్ మిక్సర్ గ్రైండర్, రెండో విజేత ప్రసన్న కుమారికి బజాజ్ టూ సిలికాన్ రోస్టర్, మూడో విజేత దాక్షాయిని కి ఫిగాన్ స్టెన్లెస్ స్టీల్ ప్రెజర్ కుక్కర్‌ను ముఖ్య అతిథుల చేతుల మీదకు అందజేశారు. అదేవిధంగా పోటీల్లో పాల్గొన్న మిగతా విజేతలకు కన్సోలేషన్ బహుమతులు నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలలో ఉన్న సృజనాత్మకత ను వెలికి తీసేందుకే పోటీలు నిర్వహించినట్టు తెలియజేశారు. ఓబీసీ ఉపాధ్యక్షుడు ఉపాధ్యక్షుడు సత్యనారాయణ (శ్రీకాంత్), స్వప్న, నిర్మల,కవిత,జయ, విజయలక్ష్మి, కోమల శర్మ, సందీప్ ఏనుగుల, నితీష్ బోలే తదితరులు పాల్గొన్నారు..

## అంతర్జాతీయ సాహిత్య సదస్సులో పాల్గొన్న సైదులు



నవతెలంగాణ-ఓయూ

వీరనారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయంలో " భారత దేశ సమకాలీన నాగరికతకు ఉర్దూ భాష సాహిత్యాన్ని ప్రోత్సహించడంలో ముస్లిమేతర కవులు, రచయితల పాత్ర" అనే అంశంపై జరుగుతున్న అంతర్జాతీయ సాహిత్య సదస్సులో సీతాఫల్మండి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు గెస్ట్ లెక్చరర్‌గా పనిచేస్తున్న డా. యడవెల్లి సైదులు పాల్గొని పత్ర సమర్పణ చేశారు. సైదులు దాశరథి కృష్ణమాచార్యుల కవిత్వంలో ఉర్దూ సాహిత్య పరిచయం అనే అంశంపై ప్రసంగించారు. " ఉర్దూ సాహిత్య సౌందర్యాన్ని గజల్, రూబాయిల ద్వారా తెలుగు సాహితీ లోకానికి పరిచయం చేసిన గొప్ప కవి దాశరథి" అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతం నుంచి సినీ గేయాలు రాసిన కవులలో ఉర్దూ సాహిత్యాన్ని ఎక్కువగా ప్రయోగించిన కవులలో దాశరథి ఒకరని చెప్పారు. సదస్సుకు అధ్యక్షత వహించిన కోఠి మహిళా విశ్వవిద్యాలయ వీసీ ప్రో. సూర్య ధనంజయ్ ,విశిష్ట అతిథిగా విచ్చేసిన టీజీపీఎస్‌టీ చైర్మెన్ డాక్టర్ బుర్ర వెంకటేశం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సీతాఫల్మండి ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్రంలు తెలుగు సాహిత్యంలో విశేషంశాలపై పరిశోధనలు, పత్ర సమర్పణలు చేస్తున్న యడవెల్లి సైదులు ను అభినందించారు. సైదులు ఓయూ తెలుగు శాఖలో రాళ్ల బండి కవితా ప్రసాద్ రచనలు పరిశీలన అనే అంశంపై పరిశోధన చేయడమే కాక క్యాంపస్ నానీలు అనే కవితా సంపుటితో సంపుటిని వెలువరించారు. సాహిత్యాన్ని రాయడం చదవటమే కాక ఈ విధంగా సాహిత్య సదస్సులో పాల్గొనడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని సైదులు తెలియజేశాడు.



## తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తనిఖీ

నవతెలంగాణ-కంటోన్మెంట్

తిరుమలగిరి ట్రాఫిక్ పోలీసుల పనితీరును పరిశీలించేందుకు శుక్రవారం నార్త్ జోన్ ట్రాఫిక్ పోలీస్ అధికారులు తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. జోన్ ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ శంకర్ రాజ్ వార్షిక తనిఖీ నిర్వహించారు స్టేషన్ లోని రికార్డులను తనిఖీ చేశారు అలాగే పోలీసుల పనితీరును కూడా గమనించారు. స్టేషన్‌లో అన్ని సక్రమంగా ఉన్నాయని గుర్తించి సంతప్తిని వ్యక్తం చేశారు. అనంతరం

పోలీసు స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది విధులు నిరహించేటప్పుడు పాటించాల్సిన నియమాలు వివరించారు. వాహనదారులకు ఎప్పుడూ ఇబ్బంది లేకుండ ట్రాఫిక్ సాఫీగా వెళ్ళేలా విధులు నిర్వహించాలని, పాదచారులకు రోడ్డు దాటడంలో సహాయం చేయాలని సూచించారు. ట్రాఫిక్ సిబ్బంది తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అప్పుడే మనం సమర్థవంతంగా విధులు నిర్వహించగలుగుతమన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రయాణికులకు ఎల్లవేళలా ఇబ్బంది లేకుండా సాఫీగా ప్రయాణం జరిగేలా తమ సిబ్బంది ఎల్లవేళలా కృషి చేస్తున్నారని తెలిపారు. పౌరులు కూడా విధిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.ప్రతిరోజూ ట్రాఫిక్ నియమాలు పాటించని వారిపై జరిమానాలు విధిస్తూకోర్టు యందు హాజరు పరిచి శిక్ష పడేలా చేస్తున్నామని చెప్పారు. అదేవిధంగా వారంలో 5 రోజులు డ్రంక్ డ్రైవ్ నిర్వహిస్తూ నిందితులపై చార్జిషీట్ ఫైల్ చేసి వారికి శిక్ష పడేల చేస్తూ వారి లైసెన్స్ కూడా రద్దయేలా చూస్తున్నామన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసం లో భాగంగా అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. నార్త్ జోన్ ఏసీపీ శంకర్ రాజు అవగాహన కార్యక్రమాల ద్వారా పౌరులను చైతన్య పరుస్తున్నారని కొనియాడారు. తిరుమలగిరి ట్రాఫిక్ సిబ్బంది ప్రమాదాల నివారణకు కృషిచేసినందుకు అభినందించారు.

## ఎస్సీ వర్గీకరణకు నిలుచున్న నాయకులను కాపాడుకుంటాం

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ



నవతెలంగాణ-ఓయూ

ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా నిలబడి ధైర్యంగా గొంతువిప్పి మాట్లాడుతున్న మేధావుల మీద, ప్రజా నాయకులు మీద, కళానేతల మీద సామాజిక మాధ్యమాల్లో అసభ్యపదజాలంతో దూషిస్తూ అనాగరిక దాడులు చేస్తున్న వారు పద్ధతిని మార్చుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ హెచ్చరించారు. శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగతో కలిసి ఆయన మాట్లాడారు. "ఎస్సీ వర్గీకరణ న్యాయమైనది కాబట్టే లోకమంతా ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతున్నదన్నారు. వర్గీకరణ వ్యతిరేకిస్తూ సమాజంలో ఏకాకిగా నిలబడుతున్నది కేవలం మాలలు మాత్రమేనన్నారు. సమయం ,సందర్భం వచ్చినప్పుడు న్యాయం వైపు,ధర్మం వైపు నిలబడిన వారే నిజమైన వీరుడిగా,మేధావి అవుతారని.. అలాంటి పాత్రనే డా. పథ్వీరాజ్ యాదవ్, తెలంగాణ విఠల్, విమలక్క , డా.దరువు అంజన్న, సయ్యద్ ఇస్మాయిల్, నల్గొండ గద్దర్ , రేలారే గంగ,తీన్మార్ మల్లన్న వంటి నాయకులు,అలాగే ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం,జయప్రకాష్ నారాయణ, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు, కె.శ్రీనివాస్, నందిని సిధారెడ్డి, దేశపతి శ్రీనివాస్, వి. ప్రకాశ్ వంటి మేధావులు పోషిస్తున్నారు" అని అన్నారు. వారిని కంటికి రెప్పలా మాదిగ జాతి కాపాడుకుంటుందన్నారు. మేధావుల మీద సామాజిక మాధ్యమాల్లో బూతులతో దాడులు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. బుద్ధి, జ్ఞానం ఉంటే ఎస్సీ వర్గీకరణను ఎందుకు వ్యతిరేకించాలో చర్చ పెట్టి మేధావుల మద్దతును పొందాలన్నారు. అంబేద్కర్ వాదులు పెరగాల్సిన స్థానంలో అల్లరి మూకలు పెరుగుతున్నారని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకంగా మాల కులంలో విషం నింపడం వల్ల కొంతమంది ఉన్మాద ప్రవర్తనతో రగిలిపోతున్నారని... వాళ్లను నియంత్రించాల్సిన బాధ్యత మాల నాయకులు మేధావుల మీదనే ఉన్నదని చెప్పారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించే వారు తీరు మార్చుకోకపోతే మాదిగ జాతి అలాగే సమాజం చూస్తూ మౌనంగా ఉండదన్నారు. మంద కష్ణ మాదిగ తన నాయకత్వంలో మాదిగ ప్రజలకు సామాజిక విలువలు నేర్పి నిర్మాణాత్మకంగా ముందుకు నడుపుతున్నారని తెలిపారు. కానీ మాల నాయకులు వారి కులానికి విద్వేషాలు నూరిపోయడం, విషాన్ని చిమ్మడం , అనాగరికంగా ప్రవర్తించడం నేర్పారని విమర్శించారు. అన్నదమ్ముల్లా కలిసి ఉండాలని కోరుకునే వాళ్ళు అవలంభించే సంస్కృతి ఇది కాదన్నారు. ఈ విష సంస్కృతి నుండి మాలలు బయటపడాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా తెలంగాణ అధ్యక్షులు ఇనుముల అనీల్ మాదిగ,ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి రొట్టెల సునీల్ మాదిగ, ఎంఎస్ఎఫ్ సీనియర్ నాయకులు సామ్రాట్ అజయ్ మాదిగ," హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి దావు ఆదిత్య మాదిగ, బొల్లికొండ వేణు మాదిగ,నర్వ దాసు మాదిగ,మంద అనీల్ మాదిగ, వంశీ మాదిగ,ప్రదీప్ మాదిగ,సైదులు మాదిగ,హరి ప్రసాద్ మాదిగ పాల్గొన్నారు.

## ఆర్టీఏ కార్యాలయంలో రోడ్డు భద్రత ఉత్సవాలు

నవతెలంగాణ-కంటోన్మెంట్



నార్త్ జోన్ తిరుమలగిరి ఆర్టీఏ కార్యాలయంలో శుక్రవారం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించారు. ఆర్టీఏ అధికారి మట్టం ఎర్రి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో సిబ్బందితో కలిసి రిజిస్ట్రేషన్‌కు వచ్చే వాహన యాజమానులకు కరపత్రాలు అందజేసి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్టీవో స్వామి మాట్లాడుతూ నిర్లక్ష్య ంగా కొంతమంది ఓవర్ స్పీడ్ తో వాహనాలను నడుపుతుంటారని, వారు కుటుంబ సభ్యులకు దూరం కావద్దని, తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు హెల్మెట్ ధరించి ధరించాలని చెప్పారు. అలాగే ఫోర్ వీలర్స్ వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాన్ని నడపరాదని వివరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. ఎప్పటికప్పుడు డ్రైవింగ్ లైసెన్స్ సకాలంలో రెన్యువల్ చేయించుకోవాలని, మోటార్ వెహికల్ లను ఫిట్నెస్ లను 15 సంవత్సరాలకోసారి కాల పరిమితిలోనే రెన్యువల్ చేయించుకోవాలని సూచించారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు జై చందర్, నరసింహస్వామి, నేహా, అవినాష్ నాయక్‌తో పాటు కానిస్టేబుళ్లు హెూంగార్డులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్లు ఆవిష్కరించిన డిప్యూటీ మేయర్

నవతెలంగాణ-ఓయూ



డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డిలు శుక్రవారం తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ క్యాలెండర్‌లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ. కార్మికుల హక్కులను పరిరక్షించడం, వారి శ్రేయస్సు కోసం కార్యాచరణను తీసుకోవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. ఆమె కార్మికుల సేవలను ప్రశంసిస్తూ వారి ఆర్థిక, సామాజిక అభివద్ధికి ఐఎన్‌టీయూసీ వంటి సంఘాలు చేసిన కృషిని అభినందించారు. శోభన్ రెడ్డి మాట్లాడుతూ కార్మిక సంఘాల సమీకరణ ద్వారానే వారి సమస్యలను పరిష్కరించగలమని అభిప్రాయపడ్డారు. తదుపరి కార్యాచరణ పథకాలు, కార్మికుల హక్కుల కోసం చేపట్టబోయే కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ శివకుమార్ , వి సత్యనారాయణ, టీఎన్‌జీఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, జయేందర్, గొల్లపల్లి అనిల్, కే శ్రీనివాస్, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, సంఘ సభ్యులు స్థానిక నేతలు పాల్గొన్నారు.

# జ్యోతి బసుకు స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో నివాళ్లు



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసులో ప్రముఖ మార్క్సిస్టు యోధుడు దీర్ఘకాలం పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేసిన జ్యోతి బసు 15వ వర్ధంతి సందర్భంగా నివాళి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ప్రారంభ సూచికగా వెంకటేశ్వరరావు జ్యోతిబసు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జ్యోతిబాసు స్వాతంత్ర పోరాటంలోనూ, తర్వాత ప్రజా ఉద్యమాల్లో సుదీర్ఘకాలం పోరాటం చేశారని అన్నారు. అంతేకాకుండా పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి దాదాపు 28 సంవత్సరాలు పాటు ముఖ్యమంత్రిగా ఉండి ప్రజలకు ఎంతో మేలు చేశారని చెప్పారు. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ప్రజా సమస్యల కొరకు అనేక పోరాటాలు చేశారని అన్నారు. స్వాతంత్ర పోరాటం నుండి కమ్యూనిస్టు ఉద్యమ వైపు వచ్చి రైల్వే కార్మికుల సమస్యల కొరకు పోరాటం చేశారని చెప్పారు. దేశంలోనే అందరూ గర్వించదగిన గొప్ప నాయకుడని అన్నారు. ఒక దశలో యునైటెడ్ ప్రభుత్వం తరఫున ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించమని అందరూ కోరినప్పటికీ పార్టీ ఆదేశాల మేరకు దానిని నిరాకరించారని చెప్పారు. జ్యోతి బస్ జీవించినంత కాలం ప్రజల పక్షాన నిలబడ్డ గొప్ప యోధుడన్నారు. అనంతరం సబికులందరూ జ్యోతిబాసు చిత్ర పటానికి పూలను వేసి నివాళులర్పించారు. గొడుగు యాదగిరిరావు, శ్రీమన్నారాయణ, గిరీష్, వెంకటేశ్వరరావు, గౌసియా, శోభ, శ్రీనివాస్, లక్ష్మయ్య, ఋషి, రుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం అవినీతిపై ఏసీబీకి ఫిర్యాదు చేశాను

- బక్క జడ్సన్...



నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల పేరుతో జరుగుతున్న అవినీతి అక్రమాలపై తాను ఏసీబీకి ఫిర్యాదు చేశానని, రాష్ట్ర పోలీస్ యంత్రాంగానికి దమ్ముంటే ముఖ్యమంత్రితో పాటు మరో ముగ్గురిపై కేసు నమోదు చేయాలని బక్క జడ్సన్ సవాల్ విసిరారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పటినుంచే ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ అక్రమాలకు బీజం వేశారని ఆరోపించారు. ఇందులో భాగంగానే మెగా కృష్ణారెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల నుంచి పార్టీ ఫండ్‌గా కోట్లాది రూపాయలు ఇప్పించారని అన్నారు. ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆయా సంస్థలకు లబ్ది చేకూర్చే పనిలోనే ఉన్నారని విమర్శించారు. వీటన్నింటికీ ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి కారకుడని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే తాను పూర్తి స్థాయి ఆధారాలను సేకరించి గురువారం బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. స్వయంగా ముఖ్యమంత్రి పైనే 83 కేసులు ఉన్నాయన్నారు. రాష్ట్ర పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి తన ఫిర్యాదు ఆధారంగా కేసులు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసు నమోదు చేస్తాం

- కాప్రా తహసీల్దార్ సుచరిత హెచ్చరిక

నవతెలంగాణ - జవహర్ నగర్

ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తే భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కాప్రా తహసీల్దార్ సుచరిత హెచ్చరించారు. జవహర్ నగర్‌లోని సర్వేనెంబర్ 702 లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను శుక్రవారం కాప్రా ఎమ్మార్వో ఆదేశాల మేరకు ఆర్ఐ రమేష్ కూల్చివేయడానికి రెవిన్యూ సిబ్బందితో వెళ్లగా, రాము నాయక్, శేఖర్ అక్రమ నిర్మాణాలను కూల్చకుండా అడ్డుకున్నారు. అక్రమ నిర్మాణం కూల్చే క్రమంలో ప్రభుత్వ విధులకు ఆటంకం కల్పించి, ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం చేపట్టిన రాము నాయక్, శేఖర్ మీద తగిన చర్య తీసుకోవాల్సిందిగా కాప్రా ఎమ్మార్వో ఫిర్యాదు మేరకు జవహర్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## దయాలసిస్ సెంటర్ ఏర్పాటు అభినందనీయం

- కౌన్సిలర్ కౌడే మహేష్

నవతెలంగాణ - మేడ్చల్

రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ తరపున మేడ్చల్ పట్టణంలోని కమ్యూనిటీ సెంటర్ లో దయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కౌన్సిలర్ కౌడే మహేష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దయాలసిస్ అనేది ఎక్కువ ఖర్చుతో కూడుకున్న చికిత్స అని దానికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి మేడ్చల్‌లో ఐదు బెడ్లతో కేంద్రం ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మేడ్చల్ చుట్టు ప్రక్కల మండలాలతో పాటు జిల్లాల నుంచి చికిత్స కోసం వచ్చే ప్రజలకు ఈ దయాలసిస్ కేంద్రం అందుబాటులో ఉంటుందన్నారు. దూరప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా మేడ్చల్ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మంచి టెక్నాలజీతో కూడిన మిషిన్లతో దయాలసిస్ కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింద న్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా డీఎంహెచ్ వో డాక్టర్ రఘునాథ్ స్వామికి ధన్యవాదాలు తెలిపారు.

## 'సుధాకర్ రెడ్డికి ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి'

నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మున్సిపాలిటీకి సరైన ప్రభుత్వ ఆస్పత్రి ఏర్పాటు చేయకపోవడంపై ప్రశ్నించిన పాతూరి సుధాకర్ రెడ్డిని అసభ్య పదజాలంతో దూషించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి తక్షణం క్షమాపణ చెప్పాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మేడ్చల్ పట్టణంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్లారెడ్డి డబ్బులు, అహంకారంతో మాట్లా డుతూ తమ నాయకుడి పై అసభ్య పదజాలంతో దూషించడం సరికా దన్నారు. రాజకీయాలను వ్యాపారం చేస్తూ డబ్బులు ఇచ్చి ఎమ్మెల్యే, మంత్రి పదవి తెచ్చుకున్నారని ఆరోపించారు. గంగిరెద్దులాగా తిరుగుతూ ఊరేగడం కాకుండా గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. గతంలో కోటి రూపాయలు ఖర్చుపెట్టి హంగు ఆర్భాటాలతో అప్పటి మంత్రి కేటీఆర్ తో ప్రారంభించిన ఐటీ పార్కు పనులు ఏమయ్యాయని ప్రశ్నించారు. మేడ్చల్ మున్సిపాలిటీ, మండలానికి కనీసం వంద పడకల ఆసుపత్రి, డిగ్రీ కాలేజీ తీసుకురాలేదని అన్నారు.

---

**IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT WARANGAL**
**O.S.No 37 of 2023**

Between:
**The State Bank of India (RASMECCC) Rep. by its Manager, Warangal.** .....Plaintiff
And
**1) V. Akhil & others** .....Defendants

**NOTICE**

**1) Vadde Akhil, S/o Chandraiah,** Age 25 Years Occu : Student. R/o. H.No. 1-1-128/7, Bansilal Nagar, Budwel Rajendra Nagar, Ranga Reddy Distict is the defendant. No.1
**2) Vadde Chandraiah, S/o late Maha Muttiaiah,** Age : 56 years Occu : Business, R/o H.No. 1-1-115/1, Budwel Rajender Nagar, Ranga Reddy District is the defendant. No.2

Please take notice that the above said plaintiff has filed the above suit vide O. S. No. 37 of 2023 for recovery of money against the respondents and the same is posted for your appearance on **31-01-2025** at 10.30 AM before the Principal Junior Civil Judge at Warangal. Therefore, you are hereby informed to appear before the aforesaid Hon'ble court on **31-01-2025** at 10.30 AM without fail, either in person or through your advocate, falling which the matter will be decided in your absence.

**// BY THE ORDER OF COURT //**
**CHAKILAM UPENDER**
Advocate
# 8-7-103, Opp: Govindarajulagutta, Warangal -506002

---

**PROCLAMATION OF SALE**
**IN THE COURT OF HON'BLE II ADDL. DISTRICT JUDGE R.R. DISTRICT AT : LB NAGAR**
**E.P.NO. 7 OF 2015**
**IN**
**OS NO.11 OF 2003**

Between:
Narayan Das Jhawar ...DHR/Plaintiff
AND
M/s. Vijay Industries & Others ... JDR'S/Defendants

To,
Vijay Prakash Vijay Varghee, S/o Madanlal Vijay Varhgee age 58 years, occ: Business, R/o. 129/50, Road No.12, opp: Rock Roof Apartments, Old Shaikpet Village, Banjara Hills, Hyderabad.

**SALE OF IMMOVABLE PROPERTY**

Whereas in the above mentioned EP the below mentioned property is brought for sale to realize the Decreetal amount of Rs.13,64,230/- plus interest and costs. Auction is going to be held on 12-02-2025 at court premises at 10.30 AM. Therefore whoever is interested in purchasing the property can attend and participate in bid which opened to one and all.

**SCHEDULE OF PROPERTY**

All that part & parcel of Land in Survey No.172/A & 173/B, totally admeasuring 400 Sq.yards, consisting of roofed structure, situated at Gaganpahad Village, Rajendar nagar, Mandal & Municipality RR Dist., and bounded by
North : Road and SY.No.173 Part,
South : SY.No.173 part of JDR
East : SY.No.173 part and 172 part of JDR,
West : SY.No.173 Part and 172 part and grave yard.

**Terms and conditions :**
1. Upset price will be fixed by the Hon'ble Court at the time of sale.
2. Highest bidder has to deposit 1/4th of sale amount immediately.

**//BY ORDER OF COURT//**
Sd/-
**Damodar Mundra**
**Dinesh Kumar Gilda,**
**B. Krishna Sharma,**
**G. Venkatesh,**
**Shreya Mundra,**
**Divya Mundra,**
Advocates
102, KGN Plaza, Street No.8, Himayat Nagar, Hyderabad -29
Ph : 9848080435

---

**IN THE COURT OF THE DISTRICT JUDGE, CHITTOOR, A.P**
**L.G.O.P.No.200 of 2022**

Between:
K. Jayalakshmi (Died) & others ... Petitioners.
And:
Kothapalle Lokanadha Naidu and others ... Respondents.

**NOTICE TO RESPONDENT NO. 24**

To
D.V. Narayana Reddy,
S/o. D.V. Subba Reddy,
Plot No.185, 186, S.S. Colony,
Hyder Nagar, Kukatpally,
Hyderabad **(24th Respondent)**.

Please take notice that the Petitioners have filed the above Land Grabbing O.P., against you and others. The said O.P. stands posted to **31.01.2025** for your appearance before the District Judge's Court, Chittoor. Please attend before the above said Court on **31.01.2025 at 10-30 a.m.** either in person or through your counsels and file your objections if any, failing which the matter will be decided exparte.

**K.PATTABHI**
**T.TYAGARAJU**
**Advocates for Petitioners,.**
**Place: Chittoor Date: 18.01.2025**

---

**CAUTION NOTICE**

To Whomsoever it may concern, the general public are hereby informed that my client by name Gundu Madhusudhan S/o.Gundu Rangaiah R/o.H.No.6-117, Siri konda, Mothey Mandal, Sirikonda, Nalgonda 508212 entered into an agreement of sale with Smt. G.Nagalakshmi W/o.G.Gangadhar aged about 33 years, Occ: House wife R/o.H.No.7-149-3-2, Srinivas Nagar, Done Mandal, Kurnool District by paying the substantiate sale consideration amount for purchase of land bearing Plot No.15 admeasuring an area of 337 Sq. Yds or its equivalent to 281.73 Sq.Mters in the layout comprising of Survey Nos.358 and 361 situated at Pasumamla village, under Pedda Amberpet Nagara Panchayath, previously under Hayathnagar Revenue Mandal. Presently under Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District is bounded by North: Neighbour's land, South Plot No.16, East: 25' wide road and West: Plot No.14. In case anybody has got any right or claim over the said property or objection of whatever nature to the proposed sale transaction of my client may contact the undersigned with their claims/objections if any supporting material original documents within SEVEN DAYS from the date of this publication otherwise, my dient shall proceed with proposed sale transaction with the above named person treating the said property as free from third party claims and objections any claim or objectonata sed thereafter shall not be binding on my client.

**AMARGANI MALSOOR GOUD**
**Advocate**
H.No.2-1-18, 4th Floor, Rd.No.2, Mamatha Nagar, Nagole, Hyderabad 500068
Cell: 9642667345

---

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NIZAMABAD**
**ARB.No.277 of 2024**

**Between:-**
M/s.Mahija Chit Fund Pvt. Ltd., Nizamabad represented by its Foreman/Director Mr.K.Srinivasa Rao. ...Disputant
**And**
B. Mahipal and others ...Opponents

**To**
**Opp.No.1** Bobbili Mahipal S/o.Devaiah, aged about 43 years, Occ: Business, R/o.H.No.37-163/3, Somaiah Nagar, Opp: Ashok Memorial Chanakya High School, Jagadgiri-gutta, Qutbullapur, Rangareddy. Cell:9010205121.

The Disputant has filed the dispute for recovery of amount and notice sent on your address was returned unserved. Whereas the dispute is posted for your appearance on **29.01.2025 at 11.00 A.M.** You are called upon hereby to appear in person before the Hon'ble Deputy Registrar of Chits/Arbitrator, Nizamabad on the said date failure of which the dispute will be heard and decided exparte.

**// By Order of the Deputy Registrar of Chits/Arbitrator //**
Sd/-
**Deputy Registrar of Chits/Arbitrator, Kavitha Complex, Nizamabad.**

---

**IN THE COURT OF THE HONILE XX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT. AT: HYDERABAD.**
**O.S.NO.5889 OF 2024**

**Between:**
M.K.Pandu & 3 Others ...Plaintiffs
And
1.The MRO, Nampally(M), Hyderabad.
2.All concerned. ....Defendants

Please take notice that, the above named Plaintiffs herein M.K.Pandu and 3 others have filed the above suit for declaration of Legal heirs and this Honorable court has posted the above matter on 24-01-2025 for the appearance of Defendants No.2. If you fail to appear in person or through counsel on the above said date at 10.30 A.M., the matter will be decided in accordance with law in your absence by setting you Exparte.

**//BY ORDER OF THE COURT //**
**M/s Sri V.S.SUDHAKER.,**
**Advocate**
#309, 3rd floor, "B" Block , Lenaine Estate, Opp: Chermas, Abids. Hyderabad-500001
Cell No.9347005557

---

**IN THE COURT OF THE HON'BLE III^rd ADDITIONAL DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT.**
**AT : L.B.NAGAR**
**0.S.NO. 1064 OF 2022**

BETWEEN :
Purvam Satyanarayana .....Plaintiff
AND
Nandyala Ram Reddy & others ....Defendants

To:
The Defendants No.19 & 24 to 26
1. S.Tulasi Das S/o. late Thavitaiah, aged about 70 years, OcC: Advocate, R/o. 36/2RT, Block-6, LIGH, MCH colony, Old Malakpet, Hyderabad - 500036.
2. Purvam Brahmanand S/o. late Yadaiah, aged about 50 years, Occ: Business, R/o.H.No.17-2-556, Saidabad, Hyderabad-500059.
3. Purvam Suri S/o. late Yadaiah, aged about 45 years, Occ: Business, R/o. H.No.17-2-556, Saidabad, Hyderabad-500059.
4. Purvam Vijay S/o. late Yadaiah, aged about 42 years, Occ: Business, R/o. H.No.17-2-556, Saidabad, Hyderabad-500059.

Please take notice that, the Plaintiff has filed a suit against you and others for the relief of Declaration of Ownership, Perpetual Injunction, Mandatory Injunction and other reliefs in respect of the lands bearing Sy.No.271, admeasuring Ac.00-12 gts., and Sy.No. 272/ఉ, admeasuring Ac.01-28 gts., total measuring Ac.02-00 gts., situated at Thurka Yamjal Revenue village, Abdullapurmet Mandal, Ranga Reddy District. The said suit is pending before the Hon'ble III^rd Additional District Judge Court, Ranga Reddy District, At. L.B. Nagar, Vide O.S.No.1064/2022. The said case is posted on 28-01-2025 at 10:30 a.m. for your appearance and filing of written statement on your behalf.

Hence, you have to appear before the Hon'ble III Additional District Judge Court, Ranga Reddy District. At. L.B.Nagar, on 28-01-2025, at 10:30 a.m. by personally or through an Advocate. If you fail to appear on the said date and time, the matter will be heard and decided on merits.

**//BY ORDER OF THE COURT//**
**MOKILLA SRINIVAS REDDY,**
ADVOCATE,
H.No. 7-742, Opp:Government Junior College, Ibrahimpatan, R.R.District.

---

**IN THE HON'BLE COURT OF THE PRL.SENIOR CIVIL JUDGE COURT, AT:SRIKAKULAM(AP)**
**I.A.No.100 OF 2024**
**IN**
**HMOP.21 OF 2024**

**BETWEEN:**
Sri.Yelagada Rama Rao ...Petitioner
AND
Smt.Yelagada Laxmi and another ...Respondents

**NOTICE**

To,
R-2: Sri Duvvarapu Kishore kumar S/o.Veeraraju, D.No.3-5-31, Indiranagar Colony, Ramanthapur, Hyd TS-500013

Please take notice that my clint filed the above HMOP 21 OF 2024 for Divorce and the matter posted on 03-02-2025 for your notice and knowledge. Hence you are Summon to appear in the case by person or through advocate on **03-02-2025 at 10.30 A.M** before the above said Honourble Court , failling which the matter will be decided to ex-parte

**//BY ORDER**
**HONOURBLE COURT//**
**MATHALA CHANDANA**
**ADVOCATE**
Plot No.3/3, Mahalaxmi Nagar Colony, Srikakulam-AP,
Cell:9059514667
8247787745

---

**IN THE COURT OF HON'BLE SENIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT KUKATPALLY**
**O.S.NO.651 OF 2022**

**BETWEEN:**
Sri Allavarapu Venugopal ...PETITIONER / PLAINTIFF
AND
Smt. Alla Bhulakshmi& Ors. ...DEFENDANTS/ RESPONDENTS

To
1.Smt.Alla Bhulakshmi w/o Late A.Srinivas Reddy, aged about 42yrs, Occ:Housewife.
2.Alla Sai Sushmanth Reddy S/o Late A.Srinivas Reddy, aged about 24yrs, Occ: Self Employed Both are R/o Plot No.73, Sri Laksmi Nilayam, Flat No.401, HMT Satavahana Nagar, Kukatpally, Hyderabad.

Please take the notice that you the abovenamedSmt.Alla Bhulakshmi and Alla Sai Sushmanth Reddy, are hereby informed that Sri Allavarapu Venugopal had filed the above Suit for Specific Performance against youalong with I.A No.1340 of 2022 andthe above suit is coming for appearance on 03-02-2025 in the court of the Hon'ble Senior Civil Judge, Medchal-Malkajgiri District at Kukatpally. You are hereby directed to appear in this court in person or by a pleader duly instructed on the 3rd day of February, 2025 at 10.30 O' clock before the above court i.e., Hon'ble Senior Civil Judge, Medchal-Malkajgiri District at Kukatpally and submit your grievances.

**//BY ORDER OF THE COURT//**
**M/s.G.Shanti, Advocates**
**COUNSEL FOR PLAINTIFF**
Near Kukatpally New Courts Complex, Ambedkar Nagar, Kaithalapur, Hyderabad, Telangana - 500 081.
DIAL : +91 98496 19000

---

**DOCUMENT MISSING**

I Yadamma w/o.M.Gopal residience of bhel lig house no.543 bharathi nagar rc puram mandal patancheru sangareddy dist, while travelling from patancheru to sangareddy i have lost **my doucment, no is 3717/89 , ss no 6435, cc no 4677/ 15,** survey no.289 bhanur village mandal patancheru plot no. 34,35, 36, 37 .From **M.Yadamma mobile number 9182318871**

---

**IN THE COURT OF III ADDITIONAL JUNIOR CIVIL JUDGE, AT: MAHABUBNAGAR**
**I.A.No.1 of 2024**
**IN**
**O.S.No.770 of 2022**

**Between:**
Kuchuru Srilekha ...Petitioner/Plaintiff
And
Kuchuru Prathap Reddy & Others ...Respondents/Defendants

To
Respondent No:7:
Sahi systems Ltd. Represented by Operation managing director G. Narsimha Reddy, s/o Late G. Malla Reddy, aged: 54 years, R/o H.No: 3-6-361/8/203, Aashray mansion, street No: 20, 2nd floor, Himayat Nagar, Hyderabad

Take notice that the above named petitioner/plaintiff filed suit seeking partition and separate possession of suit schedule lands against you and others. The petitioner also filed IA No: 1 of 2024 for adding respondent No: 8 & 9 as defendants in the suit. The said IA No: 1 of 2024 is posted to 30-01-2025 for your appearance. You are here by directed to appear in person or through advocate on 30-01-2025 at 10:30 AM before the above Hon'ble court. Otherwise the matter will be decided as exparte in your absence.

**"By the order of the court"**
**Sd/-**
**C.Rajender Kumar**
**Advocate**
Office Door No: 2-8-36, Market road Mahbubnagar - 509001 Telangana state
Mob. 9396311345.

---

**IN THE COURT OF THE HONOURABLE SENIOR CIVIL JUGE R.R DISTRICT, AT: KUKATPALLY**
**O.S No. 630 of 2022**

**Between:**
S.Shiva Kumar (Died) per LR's Smt. M. Haritha & another ...Plaintiffs
AND
Goppana Gari Vittal & another ...Defendants

Please take notice that the Plaintiffs No.2 & 3 who are the legal heirs of the Plaintiff No.1 have filed amended neat copy of the plaint in OS No.630 of 2022 on the file of the Senior Civil Judge, R.R District and Kukatpally and you Sri.Jhansi Lakshmi, W/o.S. Venkateswara Rao, Aged about 46 yrs, Occ: Housewife, R/o H.No.2-128, FCI Colony, Miyapur, R.R. District 500 049 & C/o. Sai Krupa Medical & General Store, Shop. No.3, 1 Block, RBR Complex, Satya Kalyan Apartments, Opp. K.S.Bakery, Miyapur Main Road, Hyderabad - 500049, is arrayed as Defendant No.2. Notices taken out against you remained un-served. Hence, the Honourable Court has ordered notice and posted the case to 29-01-2025 for your appearance. If you fail to appear in person or through your counsel on the said date at 10.30 A.M., the matter will be decided as per law in your absence by setting you Exparte.

**//BY ORDERS OF THE COURT//**
**Sd/-**
**WASIM AHMED KHAN**
**ADVOCATE**
#11-1-777/A, "Aziz Enclave", Chilkalguda, Secunderabad
Mobile: 9246362748

---

**IN THE COURT OF III ADDITIONAL JUNIOR CIVIL JUDGE, AT: MAHABUBNAGAR**
**I.A.No.109 of 2022**
**IN**
**O.S.No.770 of 2022**

**Between:**
Kuchuru Srilekha ...Petitioner/Plaintiff
And
Kuchuru Prathap Reddy & Others ...Respondents/Defendants

To
Respondent No:7:
Sahi systems Ltd. Represented by Operation managing director G.Narsimha Reddy, S/o Late G.Malla Reddy, aged: 54 yrs, R/o H.No: 3-6-361/8/203, Aashray mansion, street No: 20, 2nd floor, Himayat Nagar, Hyderabad

Take notice that the above named petitioner/plaintiff filed suit seeking partition and separate possession of suit schedule lands against you and others. The petitioner also filed I.A.No: 109 of 2022 seeking injunction not to alienate the properties till disposal of suit. The IA No: 109 of 2022 is posted to 30-01-2025 for your appearance. You are here by directed to appear in person or through advocate on 30-01-2025 at 10-30 AM before the above Hon'ble court. Otherwise the matter will be decided as exparte in your absence.

**"By the order of the court"**
**Sd/-**
**C.Rajender Kumar**
**Advocate**
Office Door No: 2-8-36, Market road Mahbubnagar - 509001, Telangana state
Mob. 9396311345.

---

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE, YADADRI BHUVANAGIRI DISTRICT: At: BHONGIR**
**E.A.No. 9 OF 2024**
**IN**
**EP.No.32 OF 2023**
**IN**
**OS.NO.66 OF 2018**

**BETWEEN:**
Busireddy Narsimha Reddy ...Petitioner/DHR/Plaintiff
AND
B.Srinivas Reddy ...Respondent/JDR/Defendant

To,
B.Srinivas Reddy S/O B.Raghava Reddy, Aged 50 Years, Occ: Managing Director, Hydways Properties Pvt Ltd,R/O. H.No. 12-13-393,Street No-1, Tarnaka, Secunderabad.

**NOTICE**

That the above case is filed by Petitioner/DHR/ Plaintiff against Respondent/JDR/ Defendant for execution of delivery of vacant physical possession of suit schedule property situated at Hanumapur Revenue Village, Bhongir Mandal, Yadadri Bhongir District and the said matter is posted on 28/01/2025 for your appearance. If you fail to appear on 28/01/2025 at 10.30 am before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

**(BY ORDER OF THE HON'BLE COURT)**
**S.MARUTI RAO**
**B.MANOHAR REDDY**
**Advocates**
**PLACE-BHONGIR**
**Dated:18-01-2025**

---

**IN THE COURT OF THE HON'BLE MACT-CUM XIV ADDL.CHIEF JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD.**
**M.V.O.P.No 439 OF 2024**

**Between:**
Amgoth Shiva. ...Petitioner
AND
M/s.Akshara The Techno High School ,Rep by Madan Mohan Rao and Others. ...Respondents

To,
1.Mallesh Chilkuri,S/o.Vangatte Chilkuri,,Occ:Driver of School Bus bearing no.AP.28 TD 4681, C/o. Madan Mohan Rao, P.No.152, Madhavaramnagar Colony, Nizampet,Quthubullapur Mandal,Medchal Malkajgiri Dist ...R3

Please take notice that the above named petitioners filed Original Petition against you and others for claiming compensation U/S.166 of M.V.Act. The said matter is posted for your appearance and counter on 13.2.2025 at 10.30 am either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

**(BY ORDER OF COURT)**
**P.CHANDRAMOULI**
**P.Pandu Ranga Swamy,**
**Advocates,**
Bangaru Enclave,Kharman Ghatt,Hyderabad.

---

**IN THE COURT OF THE XI ADDL CHIEF JUDGE CITY CIVIL COURT, AT : HYDERABAD**
**A.S.NO.259 OF 2024**

**Between:**
Hameeda Begum ...Appellant
And
Mohd.Saber and others ...Respondents

To
2.Mohd.Saber, S/o.late Md.Nader (grandson of late Mohd.Anwar) Aged about 40yrs, Occ: Business
3.Mohd.Asraf @ Babu, S/o.late Md.Anwar, Aged about 71 years, Occ: Business,
4.Mohd.Yousuf, S/o.Late Md. Anwar, Aged about 69 years, Occ: Business,
5.Mohd.Qadeer, S/o.late Md. Anwar, Aged about 67 years, Occ: Business,
7.Md.Sarwar, S/o.late Md.Anwar, Aged about 63yrs, Occ: Business, (Respondents No.2 to 5 and R7 all are R/o.H.No.7-2-219, Block No.V, Alladin Area, Sanathnagar, Hyderabad – 16)
8.Mrs.Saroja, W/o.not known to Appellant Aged Major, Occ: Business Running at R/o. H.No. 7-2-219/2, Block No.V, Alladin Area, Sanathnagar, Hyderabad
9.Khairunnissa Begum, W/o. late Mohammed Khurshid Aged about 46 yrs, Occ: Household,
10.Mohammed Salman, S/o.late Mohammed Khursheed Aged about 25 years, Occ: Business,
11.Mohammed Rasheed, S/o.late Mohd. Qader, Aged about 48 yrs, Occ: Business,
12.Mohammed Sayeed, S/o.late Mohd.Qader, Aged about 46 yrs, Occ: Business,
13.Mohammed Fareed, S/o. late Mohd. Qader, Aged about 44 yrs, Occ: Business,
14.Mohammed Javeed, S/o. late Mohd. Qader, Aged about 42 yrs, Occ: Business,
15.Mohammed Mubeen, S/o. late Mohd. Qader, Aged about 40 yrs, Occ: Business,
16.Nikath Begum, D/o.late Mohd. Qader, Aged about 38 years, Occ: Housewife,
17.Mohammed Wajid, S/o.late Mohd. Qader, Aged about 36 yrs, Occ: Business, (Respondents Nos.9 to 17 are R/o.H.No.7-2-219 Block No.V, Alladin Area, Sanathnagar, Hyd-16) ...Respondents No.2 to 5 and 7 to 17

That the above named Appellant has filed an Appeal by setting aside the Judgment and Decree dated 28-12-2023 passed in O.S.No. 114 of 2013 on the file of the Court of the II Senior Civil Judge, City Civil Court, Hyderabad against the Respondents. Hence, the addressee are requested to attend the Hon'ble Court on 04.02.2025 at 10.30 a.m. in person and through an Advocate without fail, failing which, matter will be decided on merits.

**// BY ORDER OF THE COURT //**
**V. ANOOP KUMAR**
**B. Lakshmi, Advocates**
(Counsel for the Appellant)
Office: 601, Sixth floor, Legend Solitaire Apartments, Ameerpet, Hyderabad-16.
Mobile: 8121171502

---

**IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :: BAPATLA**
**E.A.NO.261/2017, E.A.NO.13/2014 in O.S.No.16/ 2009**

**Between:**
బొలిశెట్టి రమేష్ బాబు, S/o.కోటేశ్వరరావు R/o.పటేల్ నగర్, బాపట ...Petitioner/DHR
AND
బొలిశెట్టి సుశీల బాబు, S/o.వెంకట నాగేశ్వరరావు వగైరాలు R/o.రేటూరు గ్రామము కాకుమాను మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర. ...Respondent/JDR

R2-బొలిశెట్టి వెంకట సుబ్బారావు,S/o. కోటేశ్వరరావు R/o.ప్లాట్ నెం.8, డాల్ఫిన్ అపార్ట్మెంట్, హైదరాబాద్.

పై నెంబరు E.A.NO. 261/2017 లో R2 కు Respondent Notice నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.29–1–2025 వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆ రోజు ఉదయం 10.30 గంటలకు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలను తెలుపుకోవలెను. లేని యెడల మిమ్ములను Ex.పార్టీగా చేసి పరిష్కరించుట తీర్మానించబడును.

బాపట్ల,
ది.29–1–2025,

**Nallamothu Subba Rao**
**ADVOCATE**
D.No.1-19, Rajasekhar raopet, Bapatla-522101, Cell:9866331763

---

**IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DIST. AT: HAYATHNAGAR**
**O.S.No.628 of 2022**

**BETWEEN:-**
Uppu Ramesh ....Plaintiff
AND
Kuthuru Vinodini Reddy and another ...Defendants

To,
Gutta Premchander Reddy S/o G. Mohan Reddy, Aged: 49 Yrs, Occ: Business R/o. H No. 11-10-62/1, Flat No. 305, Gayathri Vihar, SBI Colony, Kothapet, Hyderabad (Defendant No. 2)

Please take notice, that the Plaintiff have filed the above SUIT for Declaration and recovery of possession against you (Defendants) in respect of suit schedule property and upon hearing the Plaintiffs the Hon'ble Court was pleased to order the service of summons against you (Defendant No. 2) by way of the publication and the matter has been posted to 03-02-2025 at 10:30 AM for your appearance. Hence, you are advised to appear before the Hon'ble Court on the said date and time, otherwise the matter will be decided against you.

**SCHEDULE OF PROPERTY**

All that that open land bearing plot No. 47, admeasuring 200 Sq.Yds, in Survey No.200, situated at Pedda Amberpet Village, Hayathnagar Mandal (presently Abdullapurmet Mandal), Ranga Reddy District and bounded by
North : Plot No. 39
South : Neighbors land
East : Plot No. 46
West : 66' Ft wide road

**\\ By order of the court **
**M/s. K. Surender Reddy**
**Advocates**
Plot No. 31, Sushma Sai Nagar, Vanathalipuram, Hyderabad - 70
Cell : 9948092567

---

**IN THE COURT OF THE XXII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT, AT: HYDERABAD**
**O.S.No.3250 OF 2022**

**BETWEEN:**
SYNDICATE BANK ....PLAINTIFF
A N D
M/s MamathaSwashakthisangam and 10 others ...DEFENDANTS

To
1.M/s.MamathaSwashakthi Sangam R/o.Manikonda, Rajendranagar, Hyderabad District, Rep. by its Members / Leaders i.e., Smt.MMeerabai, Smt.T.Madhavi.
2.Smt.M Meerabai, W/o.M.Mohan R/o H.No.13-3-108/106, Maqhbara, Jiyaguda, Asifnagar, KarwanSahu, Hyderabad, .
3.Smt.TummalapalyMadhavi, W/o. T.Prasad, R/O plot No.66, Hanuman Nagar, Manikonda,Rajendranagar Mandal, Puppalaguda, KV Rangareddy District, .
4.Smt.BussaniLaxmi, W/o. B.Surya Prakash, R/O.H.No.5-50, NarsimhaMandri Road Shamshabad, KV Rangareddy
5.Miss.AkulaMamatha, D/o. Mallaiah, R/O. Jaireddygudem Mandal, Vardamanukota, Nalgonda Dst, Telangana-508 279
6.Miss.K.Bhagyamma, D/o.K Shivaiah, R/o H.No.6-4-110/1, Sai Baba Nagar, Rajendranagar, Rangareddy District,
7.Smt.M Jamuna, W/o.M.Prakash R/O. Flat. No.301, Seeretai Colony, Manikonda, Rajendranagar Mandal, K.V Rangareddy-Telangana-500 089.
8.Smt.TamaradaBhagyalaxmi, W/o.T.Duragarao,R/o H.No. 8-3-2 22/8/66/S/G-59/60, Madhura Nagar, Hyderabad,
9.Smt.JanapalaPrameela, D/o. Late GovindaRao, R/o.H.No.15-6-64, Kalsiwada, Begam Bazar, Hyd
10.Miss.TamaradaBhavani, D/o. T.Duragarao, R/o H.No.8-3-222/8 /66/S/G-59/60, Madhura Nagar, Hyderabad,
11.Smt.E Laxmi, W/o.E Raghu Babu, R/o. H.No.1-42/2, HS Darga, Shaikpet, Golconda, Hyd

It is to inform you that the above case is filed against you for recovery of money and the case stands posted to 22-01-2025 for your appearance at 10:30 A.M. If you fail to appear on the above date at 10:30 A.M. in the above said Court either in person or through an Advocate, the suit will be decided in your absence.

**(BY ORDER OF THE COURT)**
**Smt. G.RAMA MANOJA**
**(ADVOCATE)**
Flat No.102, Signature Apartment, Begumpet, Hyderabad - 500 016
Mobile No.: 98480 31546

---

**BEFORE THE HON'BLE TELAMMISNA STATE CONSUMER DISPUTES THREDRESSAL COMMISSION:: AT HYDERABAD**
**FAIA.1101/2024**
**F.A.No. 478 of 2024**

**BETWEEN:**
AWARE College of Nursing ...Appellant/ Complainant
And
Mr.Y.Kiran Kumar Proprietor, KR JOHNSON LIFT & SERVICES ...Respondent/ Opp. Party

To
Mr.Y.Kiran Kumar, Proprietor, KR JOHNSON LIFT & SERVICES, Flat No: G2.Nandi Towers, Old Sri Balaji Hospital Building, Sriram Nagar Colony, Road No: 2 Manikonda, Ranga Reddy District, Hyderabad-500089. (Respondent)

Take notice that in FA No.478 of 2024 on the file of the Hon'ble Telangana State Consumer Disputes Redressal Commission, Hyderabad stands posted to 22.01.2025 for your appearance. You are requested to enter appearance either in person or through an advocate at 10:30 AM on 22.01.2025 before Hon'ble Telangana State Consumer Disputes Redressal Commission, Eruvaka Bhavan, Khairatabad, Hyderabad, failing which take notice that the Hon'ble Commission may dispose of the Appeal without any further notice to you.

**(BY THE ORDERS OF THE HON'BLE STATE COMMISSION)**
**V.Gouri Sankara Rao**
**Advocate High Court of Telangana**
Villa No.4, Panchavati, H.No.8-2-293/15/8/4, Road No.14, Bajara Hills, Hyderabad-500 034.
Mobile: 9440960339,

---

**IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD**
**O.S. No. 5869 Of 2024**

**Between:**
Smt.Sanvally Anasuya and others ...Plaintiffs
AND
TO WHOM SO IT MAY CONCERN & ANOTHER, ...Defendants

To.
TO WHOM SO IT MAY CONCERN ...Defendant No.1

Sirs,
Please take notice that the plaintiffs filed above Suit for declaration to declare the plaintiffs are as the legal heirs of the deceased Sanvally Muthyam Reddy. The above suit is posted to 04-02-2025 at 10.30 A.M., for summons to all concern, if any person or persons have any objections or any claims they may appear before the said court on the date and time. If you fails to appear on the said date and time, the matter will be decided in your absence.

**(BY ORDER OF COURT)**
**Kasoju Yadagiri**
**Advocate**
Sri Sai Nilayam, 9-1-33/29/A, Langerhouse, Hyderabad-8.
Cell: 9848827443,

---

**IN THE COURT OF THE I ADDL JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT: RAJENDERNAGAR**
**I.A.No.359 OF 2022**
**IN**
**O.S.No.445 OF 2009**

**Between:**
Mr.Rashed Ali Khan & Others ...Pet/Proposed Defendants
AND
Jitender Kumar Gupta & Others ...Res/Plaintiffs/Defendants

**NOTICE TO RESPONDENT No.3 to 7.**

To,
1.Jitender Kumar Gupta S/o. late. Bal Kishan Gupta Aged 47 years Occ: Business
2.Navneet Kumar Gupta S/o, late. Bal Kishan Gupta Aged 42 yers Occ: Business
Both are R/o.H.No. 6-3-249/2, Road No.1. Banjara Hills, Hyd
3.Smt.Vikarunnisa W/o.Abdul Mateen Khan Aged about 57 yrs Occ: House hold (R-3)
4.Abdul Moid Khan S/o. Abdul Mateen Khan Aged 33 years Occ: Business (R-4)
5.Abdul Moiz Khan S/o.Abdul Mateen Khan Aged 23 years Occ: Business (R-5)
All are R/o.H.No.10-2-385/3, Vijaynagar Colony Hyderabad
6.Mr.Syed.Akber Hussain S/o. Jameel Ur Rahman Aged about 50yrs Occ:Business R/O.H.No. 10-3-74, Humayunm Nagar, Hyd (R-6)
7.Mr. Mujeebur Rahman S/o. Tanzeem Ur Rahaman Aged about 38 yrs Occ:Business R/o. H.No.12-2-823/C/33, SBI Colony. Humayun Nagar Hyderabad.(R-7)

Sirs.
It is hereby informed you that our clients Mr. Rashed Ali Khan & Others have filed IA.No.359 of 2022 in O.S.No.445 of 2009 on the file of I Addl. Junior Civil Judge Rajendernagr R.R.Dist for impleading them as parties to the suit and the said I.A.No. 359 of 2022 is posted to 29//01/2025, for your appearance. So, make it convenient to appear before the said court at about 10.30 A.M without fail., either by person or by pleader.

**(ISSUED BY ORDER OF THE COURT)**
**MUHAMMED RIYAZ PASHA**
**Muhammed. Abdul Kalam Siddiqui**
**Advocates**
Off Flat No. 402, 4th Floor. A.N.Square, Pillar No. 214. Beside Bajaj Electronics, Rajendranagar X Road, Upperpally village, R. R. District
9346316821

## రేషన్ కార్డుల సర్వే కొనసాగుతుంది..

- డిప్యూటీ కమిషనర్ సరళ



నవతెలంగాణ-ధూల్‌పేట్

ప్రభుత్వ ప్రవేశ పెట్టిన రేషన్ కార్డుల సర్వే కొనసాగుతుందని జీహెచ్ఎంసీ చార్మినార్ సర్కిల్ - 9 డిప్యూటీ కమిషనర్ సరళ తెలిపారు. సర్కిల్‌లో 1671 రేషన్ కార్డు దారుల లిస్ట్ వచ్చిందన్నారు. ఈ రెండు రోజుల్లో 25శాతం సర్వే పూర్తి చేశామన్నారు. 21వ తేదీ వరకు పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. 17161 ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో 52 శాతం పూర్తి చేశామన్నారు. మిగి లినవి ఈ 26 లోపు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. సర్వేకు వచ్చిన సిబ్బంది బాధితుల వద్ద ఇండ్ల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారనీ ఆరోపణలు వినిపిస్తున్నాయని అడుగగా .. అలాంటివి దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామన్నారు.



కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ ఆదేశాల మేరకు స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా స్వచ్ఛ సర్వేక్షన్ 2024, కాప్రా డివిజన్, సి.ఎస్. నగర్, మల్లికార్జున్ నగర్, శివ సాయి నగర్ కాలనీలో, శానిటేషన్ విభాగం సిబ్బంది, ప్రత్యేక వాహనంతో త్రిబుల్ ఆర్ వస్తువుల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ వస్తువులు, పాత పుస్తకాలు, బట్టలు, పాత సైకిళ్ళు ,ప్లాస్టిక్ బాటిల్స్, సేకరిం చారు. సీఎస్‌నగర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పూజ, అసోసియేషన్ సభ్యులు శివ సాయి నగర్‌కు చెందిన జగదీష్, మల్లికార్జున్ నగర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, సానిటరీ జవాన్ కృష్ణ, అశోక్ ఇన్‌చార్జి ఎస్ఎఫ్ఏ అంజలి ఎస్ఎఫ్ఏ అరవింద్, సునీల్, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

## 12 శాతం రిజర్వేషన్‌కు బీసీలు పోరాటం చేయాలి



- రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య
- రాజ్యాధికారం సాధిస్తేనే బీసీల సమస్యల పరిష్కారం
- మాజీ స్పీకర్ మధుసూదనచారి

నవతెలంగాణ-అంబర్‌పేట

స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు సాధించుకోవడానికి బీసీలు తెగించి పోరాటం చేయాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. రిజర్వేషన్ల శాతం పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే తీవ్ర స్థాయిలో అడ్డుకుంటామని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని ఆయన హెచ్చరించారు. అసెంబ్లీలో ప్రత్యేక చట్టం తీసుకువచ్చి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలన్నారు. శుక్రవారం కాచిగూడ అభినందన్ గ్రాండ్ హోటల్లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ఆధ్వర్యంలో బీసీ మేధావుల రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం తరహాలో బీసీలు ఉద్యమం చేపడితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి అన్ని సమస్యలను పరిష్కరిస్తాయన్నారు. బీసీలది ఆకలి పోరాటం కాదని ఆత్మగౌరవ పోరాటమన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బీసీ మేధావులు, సామాజిక వేత్తలు, ఆవులపక నేతలు, న్యాయ నిపుణులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే జనగణనలో బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. మాజీ శాసనసభ స్పీకర్ మధుసూదన చారి మాట్లాడుతూ రాజ్యాధికారం సాధిస్తేనే బీసీల అన్ని సమస్యల పరిష్కారమవుతుందన్నారు. ప్రస్తుతం బీసీలకు అందుతున్న సంక్షేమ పథకాలపై సమగ్రమైన చర్చ జరగాలన్నారు. బీసీలలో ఐక్యత లేకపోవడం వల్లనే ఇతర వర్గాలు ఓట్ల కోసం వాడుకుంటున్నారని, ఇది మారాలని ప్రతి బీసీ నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. బీసీ కమిషన్ మాజీ చైర్మెన్ కృష్ణమోహన్ రావు మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్ల పెంపుపై రాష్ట్ర ప్రభ చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. రిజర్వేషన్ల పెంపుపై ఇంత వరకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో పలు బీసీ సంఘాల నేతలు మేకల రాములు, నీల వెంకటేష్, జి. మల్లేష్‌యాదవ్, వేముల రామకృష్ణ, జి.అనంతయ్య, సి. రాజేందర్, మట్ట జయంతిగౌడ్, కొండే కోటేశ్వరి, రాందే వ్మోదీ, చింతల శేఖర్, జి.శంకర్, రమణ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులపై జీహెచ్ఎంసీ అధికారుల కొరడా

- బాగ్‌లింగంపల్లిలో ఫుట్‌పాత్‌లపై చిరు వ్యాపారాల తొలగింపు
- చిరు వ్యాపారుల ఆర్తనాదాలు











నవతెలంగాణ-ముషీరాబాద్

హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య పార్క్ సమీపంలో ఫుట్‌పాత్‌పైన చిరు వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారస్తుల షాపులను జీహెచ్ఎంసీ, ల్యాండ్ ఆడర్, ట్రాఫిక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోప్ ఆపరేషన్‌లో భాగంగా ట్రాఫిక్ సిబ్బంది సహాయంతో శుక్రవారం ఉన్న ఫలంగా తొలగించారు. అకస్మాత్తుగా భారీ సంఖ్యలో పోలీసులు మోహరించి జేసీబీ సహాయంతో ఎక్కడికక్కడ చిన్నాభిన్నంగా షాపులను పూర్తిస్థాయిలో నేలమట్టం చేశారు. ముందస్తు సమాచారం లేకపోవడంతో చిరు వ్యాపారులు ఏమి చేయాలో తెలియని స్థితిలో ఆవేదన వ్యక్తం చేశారు. అకస్మాత్తుగా షాపులను తొలగిస్తే తమ పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ముందస్తు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకునే సమయం ఇవ్వకుండా షాపులు తొలగించడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సెంట్రల్ జోన్ డీసీపీ అశోక్ కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ వ్యాప్తంగా రోప్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నామన్నారు. సుందరయ్య పార్క్ సమీపంలో పార్క్ చుట్టూరా అక్రమంగా స్టాల్స్ ఏర్పాటు చేసుకొని వ్యాపారులు నిర్వహిస్తున్నారని కాలనీవాసులు ఫిర్యాదు చేయడంతో వాటిని తొలగించామన్నారు. ఫుట్ పాత్‌లను ఆక్రమించడంతో రహదారులపై వాహనదారులకు, కాలినడకన బాట సారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలను దష్టిలో ఉంచుకొని ఈ రోప్ ఆపరేషన్ నిర్వహిస్తున్నామన్నారు. ముషీరాబాద్‌లో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారం నిర్వహిస్తున్నారని చాలా ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఇందిరా పార్క్ ధర్నాచౌక్, రాంనగర్ చౌరస్తా నుంచి రాంనగర్ వెళ్ళు ప్రధాన రహదారిపై ఫుట్ పాత్ ఆక్రమణ జరుగుతోందని సమాచారం ఉందన్నారు. అక్రమ వ్యాపారం నిర్వహించే చిరు వ్యాపారులు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఫుట్ పాత్‌లపై వ్యాపారాలు నిర్వహించుకునేందుకు ఎటువంటి అనుమతులు లేవని స్పష్టం చేశారు. ఇకపై రోడ్లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఫుట్‌పాత్‌లపై కొందరు స్టాల్స్ ఏర్పాటు చేసి వాటిని అద్దెకిస్తున్నారని అటువంటి వారిని ఉపేక్షించేది లేదని వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. సెంట్రల్ జోన్ డీసీపీతో పాటు అడిషనల్ డీసీపీ రాందాస్ తేజోవత్, ట్రాఫిక్ ఏసీపీ ఎర్రా, జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ ఏసీపీ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 'రోహిత్ వేముల ఆశయ సాధనకు కృషి'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

హెచ్‌సీయూ రీసెర్చ్ స్కాలర్, బి.ఆర్.అంబేద్కర్ వాది, దళిత బహుజన విద్యార్థి ఉద్యమ ధ్రువతార రోహిత్ వేముల చక్రవర్తి తన జీవిత త్యాగం, మరణం ద్వారానైనా కుల వివక్షత, అణిచివేతలకు వ్యతిరేకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ సమాజం ఐక్యత పోరాటం నిర్వహిస్తారని రోహిత్ వేముల ఆశించాడని, ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని దళిత బహుజన పార్టీ (డీబీపీ) జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ కోరారు.స్వర్గీయ రోహిత్ వేముల 9వ వర్ధంతి సందర్భంగా పార్టీ నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ రోహిత్ వేముల దేశంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలు జరగాలని, యూనివర్సిటీల్లో ప్రజాస్వామ్యం, లౌకిక, సమతా వాతావరణం కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దళిత బహుజన జాతుల విద్యార్థి లోకం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం హెచ్‌సీయూ అధికార యంత్రాంగం, కేంద్ర ప్రభుత్వం, బీజేపీ, ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ, వీహెచ్‌పీ వంటి మనువాద రాజకీయ సంస్థలతో పోరాడి ఆ క్రమంలో వారి కుట్రలతో మరణించిన పోరాట మేధావిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఎస్ఎఫ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటికాల గణేష్, జాయింట్ కో-ఆర్డినేటర్ ఎం.రవీందర్, డీబీపీ గ్రేటర్ హైదరాబాద్ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పరి సుబ్బారావు, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవేందర్ రావు, బేగరి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.సుచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలి

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



నవతెలంగాణ-అంబర్‌పేట

భారత రాజ్యాంగం అనేక దేశాలకు ఆదర్శమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. అనంతరం బీజేపీ నగర కార్యాలయంలో నిర్వహించిన సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమానికి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమమైనదని, ఇది దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి భారతీయుడు రాజ్యాంగాన్ని గౌరవించి, దాని సూత్రాలను పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన గుర్తుచేశారు. రాజ్యాంగం పట్ల గౌరవం చూపడం ద్వారా దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. వివిధ రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు రాజ్యంగ సూత్రాలను విస్మరిస్తున్నాయని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాజ్యాంగాన్ని వక్రీకరిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అదనంగా, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, ప్రజల నమ్మకాన్ని కోల్పోతుందని విమర్శించారు. ఇలాంటి చర్యలను నిరోధించడానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి ఈ జనవరి 26తో 75 సంవత్సరాలు పూర్తి అవుతుండడంతో ఒక సంవత్సరం పాటు ఈ సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్‌రావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాజ్యాంగ సూత్రాలకు కట్టుబడి, దేశాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తుందని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నేతలు బంగారు శ్రుతి, కొల్లి మాధవి, ఆనంద్ గౌడ్, శ్యాం సుందర్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, పూస రాజు, కృష్ణ గౌడ్, సందీప్ సాయి సాయి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపల్‌లో నూతనంగా విలీనమైన మాదారం గ్రామం సర్వేనెంబర్ 195/2లో ప్రభుత్వం క్రైస్తవులకు కేటాయించిన ఐదు ఎకరాల స్మశానవాటిక నుంచి అక్రమంగా మట్టిని తవ్వి విక్రయిస్తున్నారని ఆరోపిస్తూ ఘట్కేసర్ మండల్ పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాస్టర్ చర్చ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు మట్టిని తవ్వి విక్రయిస్తున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకొని క్రైస్తవ స్మశాన వాటికను కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో డి. సుధాకర్ రావు, రాజేష్, ఇబ్రాయిం, మార్టిన్, సునీల్, జాన్ మార్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమకారులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి



- తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నాయకులు

నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ ఉద్యమకారులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మెన్ సుల్తాన్ యాదగిరి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం చిక్కడపల్లిలోని కార్యాలయంలో జేఏసీ నాయకుల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చైర్మెన్ సుల్తాన్ యాదగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రఫుల్ రామ్ రెడ్డి, మాట్లాడుతూ రాబోయే మార్చ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో తెలంగాణ ఉద్యమకారులకు, అమరవీరులకు, కళాకారుల కుటుంబాలకు వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. ఉద్యమకారులకు రూ.30 వేల పెన్షన్, నాలుగు గదులతో కూడిన ఇండ్లను 250 చదరపు గజాల స్థలాన్ని కేటాయించాలన్నారు. ఆరోగ్య గుర్తింపు కార్డు సంక్షేమ పథకాలు ఇచ్చే ప్రత్యేక బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో ఉద్యమకారులను వాడుకొని వదిలేయడం తప్ప చేసిందేమీ లేదన్నారు. ఉద్యమకారులను పూర్తిస్థాయిలో అణిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి లక్షల కోట్లను మూట గట్టుకున్న బీఆర్ఎస్‌ను దరిదాపులకు కూడా రాకుండా తరిమికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బత్తుల సోమయ్య, గంటి చంద్రుడు, యాదగిరి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీ బ్యూరో

రేషన్ కార్డుల జారీ కోసం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మెహిదీపట్నం మండలం విజయనగర్ హుమాయున్ నగర్ కాలనీలో రేషన్ కార్డుల జారీ కోసం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వే కోసం నియమించిన బృందంలోని సిబ్బంది అందరు వచ్చిరా లేదా అని పరిశీలించారు. సర్వే కోసం నియమించిన త్రిసభ్య బృందం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ సర్వే లో తప్పులు లేకుండా భాద్యతతో పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. అర్హులైన వారు ఎవరు కూడ తప్పిపోవద్దని, రిమార్కులు సరిగా రాయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా పౌర సరఫరాల అధికారి రమేష్, రెవిన్యూ, జీహెచ్ఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 26న బోనాల శ్రీనివాస్ ఆమరణ నిరాహార దీక్ష

- దీక్షకు చైర్మెన్ పబ్బ బాలయ్య మద్దతు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

తెలుగు విశ్వ విద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న నుంచి చేపట్టనున్న ఆమరణ నిరాహారదీక్షకు హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్, కొత్తపేట్ కన్యక పరమేశ్వరి ఆలయం చైర్మెన్ పబ్బ బాలయ్య మద్దతు తెలిపారని ప్రజాఏక్తా పార్టీ జాతీయ అధ్య క్షుడు బోనాల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. గౌలిగూడలోని ప్రజాఏక్తా పార్టీ కేంద్ర కార్యాల యంలో ఈనెల 26 తేదీ నుంచి చేపట్టనున్నట్లు ఆమరణ నిరాహారా దీక్షకు పబ్బ బాలయ్య మద్దతు తెలిపారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు దేశ చరిత్రతోపాటు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెలో అమరవీరుడిగా నిలిచిన మహోన్నత నాయకుడని అని ఆయన పేరు తొలగించడం సరికాదన్నారు.

## 27న లక్ష డప్పులు వెయ్యి గొంతులు సన్నాహక సమావేశం

- పంగ ప్రణయ్ మాదిగ



నవతెలంగాణ-కీసర

జనవరి 27న లక్ష డప్పులు వెయ్యి గొంతులు సన్నాహక సమావేశం ఘట్కేసర్ కార్యక్రమానికి మంద కృష్ణ మాదిగ విచ్చేస్తునందున విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ కోరారు. అలాగే ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే వేల గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయడంలో మాదిగ ప్రజలంతా హాజరు కావాలన్నారు.

**కీసర మండల ఎమ్మార్పీఎస్ కమిటీ నియామకం**

కీసర మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా బక్కని కుమార్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా కర్రె గణేష్ మాదిగ, ఉపాధ్యక్షులుగా తుడుం శ్రీనివాస్ మాదిగ , కంచమీది సంతోష్ మాదిగ, కార్యదర్శులుగా దాయర శ్రీనివాస్ మాదిగ, బంటు శ్రీనివాస్ మాదిగ, మంచాల సంజీవ మాదిగ, బొడ లింగయ్య మాదిగ అధికార ప్రతినిధులుగా గంగి అంజనేయులు మాదిగ, తాళ్ల కిరణ్ మాదిగ , కిష్టిగారి రవి మాదిగ, శీలం మల్లేష్ మాదిగ, తుడుం శంకర్ మాదిగ. కార్యవర్గ సభ్యులుగా మొరుగు శ్రీకాంత్ మాదిగ, పొడు గొళ్ళ రవి మాదిగ, బండారి శేఖర్ మాదిగ, నత్తి భూపాల్ మాదిగ, కానుకుంట్ల శ్యామ్ మాదిగ, సందని ప్రవీణ్ కుమార్ మాదిగ, మొరుగు దశరథ మాదిగ, చినింగిని నర్సింహా మాదిగ, మలగల శ్రీనివాస్ మాదిగ, పుంద్రు శివరాజ్ మాదిగలను ఎన్నుకున్నారు. సమావేశంలో కీసర మండల మాజీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బంగారిగాళ్ల శంకర్ మాదిగ, బుడిగే జగన్ మాదిగ, మంచాల రాజలింగం మాదిగ, తుడుం బాల్ రాజ్ మాదిగ, రామారం రమేష్ మాదిగ,మంకి రాజు మాదిగ, మల్లేష్ మాదిగ, స్వామి మాదిగలు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన ఈఎన్‌టీ ఆస్పత్రి సీనియర్ అసిస్టెంట్

- రూ.3 వేలు లంచం తీసుకుంటూ దొరికిన వైనం



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కోఠి ప్రభుత్వ ఈ ఎన్‌టి ఆస్పత్రిలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న సంతోష్ తివారీ ఓ వ్యక్తి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చేందుకు రూ.20 వేలు లంచం డిమాండ్ చేశాడు. మొదట రూ.17 వేలు తీసుకున్నాడు. శుక్రవారం మిగిలిన రూ.3 వేలు తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి రెడ్ హ్యాండెడ్‌గా సంతోష్ తివారిని పట్టుకున్నారు. అతని వద్ద లంచంగా తీసుకున్న మూడు వేల నగదుతో పాటు అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నాంపల్లి కోర్టులో హాజరు పరిచినట్లు అధికారులు తెలిపారు.

## నేడు ఖాద్రీ చమన్‌లో మౌలా అలీ కాన్ఫరెన్స్

నవతెలంగాణ-ధూల్‌పేట్



ఖాద్రీ చమన్ దర్గా షరీఫ్‌లో 18న మౌలా అలీ కాన్ఫరెన్స్ శనివారం సాయంత్రం ఏడు గంటలకు జరగనుందని అల్ అమోది ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఆమెర్ బిన్ సలీమ్ అల్ ఆమోది, ప్రధాన కార్యదర్శి జుబైర్ బిన్ సలీమ్ అల్ ఆమోదిలు తెలిపారు. రెయిన్ బజార్ నివాసంలో వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఖాద్రీ చమన్ దర్గా వారసుడు సయ్యద్ సజ్జాద్ పాషా, అలియాస్ హజ్రత్ హసన్, ఇబ్రహీం హుస్సేనీ, మౌలానా సయ్యద్ షా ఔలియా హుస్సేనీ, ముర్తాజా పాషా ఖాద్రీలు కాన్ఫరెన్స్ సభకు అధ్యక్షత వహిస్తారన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో ప్రత్యేక అతిథిగా మక్కా మసీదు బోధకుడు అలీ పాషాగా, సయ్యద్ అలీ హుస్సేనీ పాటు వక్తలలో హబీబ్ పాషా, సయ్యద్ హబీబ్ ఉమర్ హుస్సేనీ, మహమ్మద్ పాషా, సయ్యద్ మహ్మద్ అబ్దుల్లా హుస్సేనీ, సాదిక్ పాషా, సయ్యద్ ముహమ్మద్ జాఫర్ హుస్సేనీలు పాల్గొని హజరత్ అలీ జీవిత విశేషాలు గురించి వివరిస్తారన్నారు. సుప్రసిద్ధ నాత్ గాయకులు, ముస్లిం సోదరులు అధిక సంఖ్య లో పాల్గొని సభను జయప్రదం చేయాలన్నారు.

## కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్‌కు వేతనాలు పెంచాలి

- ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.ఎల్. పద్మ, పి. అరుణ





నవతెలంగాణ-ముషీరాబాద్

కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్కు బేసిక్ పైతో పాటు వేతనాలు పెంచాలని ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.ఎల్. పద్మ, పి. అరుణ డిమాండ్ చేశారు. శుక్రవారం విద్యానగర్ మార్క్స్ భవన్‌లో టీయుసీఐ అనుబంధ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వర్కర్స్ రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.ఎల్. పద్మ, పి. అరుణ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేజీబీవీ సిబ్బంది పట్ల తీవ్ర నిర్లక్ష్యంను అనుసరిస్తుందని 12 గం.లు పనిచేయిస్తూ కనీస వేతనాలు అమలు చేయకుండా వెట్టిచాకిరి చేయిస్తున్నారని విమర్శించారు. బేసిక్ పే నిర్ణయించి, వాటిపై జీతాలు పెంచాలని పి.ఎ.బి.లో నాన్ టీచింగ్, వర్కర్స్ తగినంత వేతనాలు పెంపు ప్రతిపాదన చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో నడుస్తున్న ఈ పాఠశాలల్లో పని చేస్తున్న సిబ్బందికి ఎలాంటి ప్రయోజనాలు నెరవేర్చటం లేదని, లింగ వివక్షను కొనసాగిస్తున్నాయన్నారు. తీవ్ర పనిభారంతో, అనారోగ్యంతో, ఉద్యోగ భద్రత లేకుండా, వీక్లీ ఆఫ్‌లు అమలు కాకుండా నిత్యం సమస్యలతో కేజీబీవీ సిబ్బంది వాపోతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న 485 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో పనిచేస్తున్న సుమారు 6 వేల మంది నాన్ టీచింగ్, వర్కర్సకూ బేసిక్ పే చెల్లించాలని, వేతనాలు పెంచాలని అన్ని రెసిడెన్షియల్ విద్యా సంస్థలతో సమానంగా జీతభత్యాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, మెడికల్ ఇన్సూరెన్స్‌ను కల్పించాలనీ, డ్యూటీలో వుండి చనిపోయిన కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ కుటుంబానికి రూ. 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. తక్షణమే ప్రభుత్వం చర్చలకు పిలిచి నాన్ టీచింగ్, వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి రేణుక, మౌనిక, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరుణ, మధుర, భద్రమ వినోద, రాజేశ్వరి, సైదమ్మ, లక్ష్మి, రాష్ట్ర నాయకులు అశోక్, సుధాకర్, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌ను రద్దు చేయాలి

- సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ్ నాయక్
- గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు వినతి పత్రం



నవతెలంగాణ-ముషీరాబాద్

ఏజెన్సీ ప్రాంతాలలో కలుపుతూ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌ను రద్దు చేయాలని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ్ నాయక్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మని గిరిజన సంఘాల నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. గవర్నర్‌ను కలిసిన వారిలో సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, టీఎస్ టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర కో కన్వీనర్ బానోతు హుస్సేన్ నాయక్, ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బాడిశ బిక్షం, టీఎస్ టీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బానోతు రాములు, జిల్లా నాయకులు సపావత్ బాలకృష్ణ, సేవాలాల్ సేన నాయకులు బట్టు కృష్ణ, బట్టు వీరన్న వీరు నాయక్, జరుపుల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇలా క్లీన్ చేస్తే...

నల్లా పైప్‌లు మరకలు, రస్ట్ పట్టి చూడ్డానికి ఇబ్బందిగా మారతాయి. వీటిని క్లీన్ చేయడానికి సొల్యూషన్స్‌ని బయట కొనాల్సిన అవసరం లేదు. ఇంట్లో ఉండే పదార్థాలతోనే క్లీన్ చేయొచ్చు. ఆ పదార్థాలేంటి? వీటితో పైపులని ఎలా క్లీన్ చేయాలో చూద్దాం...

**డిష్‌వాష్‌తో..**

ఓ చిన్న గిన్నెలో నీరు పోసి గిన్నెలు కడిగేందుకు వాడే డిష్ వాష్ సోప్ లేదా లిక్విడ్‌ని అందులో వేసి కలపండి. తడిసిన పైపులపై దీనిని రాయాలి. కొద్దిసేపటి ఆ తర్వాత బ్రష్‌తో పైపులని క్లీన్ చేస్తే అవి కొత్తవాటిలా మెరుస్తాయి.

**టూత్‌పేస్ట్‌తో...**

మనం రోజూ వాడే టూత్‌పేస్ట్‌ని కూడా ట్యూబ్‌లు, పైపులపై మరకలు ఉండే చోట రాయాలి. కాసేపు అలానే ఉంచాలి. ఆ తర్వాత వాటిని క్లీన్ చేయాలి. ఈజీగా మరకలు పోతాయి.

**నీటి మరకలు దూరమయ్యేందుకు**


ఇక బాత్‌రూమ్‌లో షవర్, పైపులపై నీటి మరకలు పడుతుంటాయి. వీటిని క్లీన్ చేసేందుకు ఓ గిన్నెలో డిటర్జెంట్ పొడిని వేయాలి. అందులో నిమ్మరసం పిండాలి. దీనిని పేస్టులా చేయాలి. పైపులకి దీనిని అప్లై చేసి 5 నిమిషాల పాటు నానబెట్టాలి. తర్వాత స్క్రబ్‌తో రుద్ది మరకల్ని క్లీన్ చేయాలి.

**బేకింగ్ సోడాతో**

4 చెంచాలా బేకింగ్ సోడా, 2 చెంచాల నిమ్మరసం, డిటర్జెంట్ పౌడర్ కొద్దిగా, అరకప్పు వెనిగర్ తీసుకోవాలి. వీటన్నింటిని ఓ గిన్నెలో పోయాలి. అందులోనే కప్పు నీరు పోయాలి. ఈ మిశ్రమాన్ని ఓ పాలిథిన్ కవర్‌లో పోయాలి. దీనిలో షవర్ మునిగేలా కట్టండి. రాత్రంతా అలానే ఉంచండి. మరుసటి ఉదయం కవర్ తీసేసి పాడైపోయిన టూత్‌బ్రష్‌తో మొత్తం క్లీన్ చేయండి. షవర్ కొత్తదిగా మెరుస్తుంది.

# బెదిరిస్తే ప్రేమ దక్కుతుందా?

**ప్రేమించిన వ్యక్తితో జీవితాంతం కలిసి బతకాలని ప్రతి ఒక్కరూ అనుకుంటారు. కానీ కొందరికి మాత్రమే ఆ అవకాశం దక్కుతుంది. దీనికి ఎంతో ఓపిక, అర్థం చేసుకునే మనసు ఉండాలి. అప్పుడే మనం కోరుకున్న ప్రేమ మన జీవితాంతం తోడుంటుంది. అలా కాకుండా కోపంతో, పగతో, బలవంతంగానో, బెదిరించో ప్రేమను పొందాలని చూస్తే అది నిజమైన ప్రేమ కాదు. దీనివల్ల అసలుకే మోసం వస్తుంది. జీవితాంతం సమస్యలు ఎదుర్కోవలసి వస్తుంది. కోపంలో ఎదుటి వ్యక్తిని హింసిస్తున్నామని అనుకుంటూనే మనం బాధల్లో బతుకుతుంటాము. అలాంటి ఓ కథనమే ఈ వారం ఐద్వా అదాలత్‌లో...**



ఐద్వా అదాలత్
సెల్: 9490098024

రాహుల్ డిగ్రీ మూడో ఏడాది చదువుతున్నాడు. అతనికి ఇంటర్ చదువుతున్న కీర్తితో పరిచయం ఏర్పడింది. అది కొంత కాలానికి ప్రేమగా మారింది. వారి స్నేహం ప్రేమగా మారడానికి ఎక్కువ సమయం పట్టలేదు. రాహుల్‌కు 21 ఏండ్లు. కీర్తికి 18 ఏండ్లు. ఇద్దరూ ఫోన్లో గంటల కొద్దీ మాట్లాడుకునేవారు. సినిమాలకు, పార్కులకు వెళ్లేవారు. మూడేండ్లు వీరి ప్రేమ బాగానే కొనసాగింది. ఆ తర్వాత ఇద్దరి మధ్య చిన్నగా గొడవలు మొదలై ఎవరి పాటికి వారు ఉందామని బ్రేకప్ చెప్పుకున్నారు. అలా ఒకరితో ఒకరు మాట్లాడుకోకుండా ఆరునెలలు ఉన్నారు.

ఆ తర్వాత కీర్తి పుట్టినరోజు వచ్చింది. ఆమెకు పుట్టిన రోజు శుభాకాంక్షలు పంపించాడు రాహుల్. దాంతో ఇద్దరి మధ్య మళ్లీ మాటలు కలిశాయి. తర్వాత వారి మధ్య జరిగిన కొన్ని సంఘటనలు ఫోన్లో రికార్డు చేసుకున్నారు. దాంతో కీర్తి తనను పెండ్లి చేసుకోమంటూ రాహుల్ వెంటపడింది. కానీ అతను ఒప్పుకోలేదు. 'మన చదువులు ఇంకా పూర్తి కాలేదు. నా చదువు పూర్తయి ఉద్యోగం వచ్చిన తర్వాత అప్పుడు పెండ్లి చేసుకుం దాం. అప్పటి వరకు నీ డిగ్రీ కూడా పూర్తవుతుంది. పైగా మా అన్నయ్య పెండ్లి జరిగి ఏడాది కూడా కాలేదు. ఇప్పుడే నా పెండ్లి అంటే ఇంట్లో అస్సలు ఒప్పుకోరు' అని చెప్పాడు.

> **కీర్తి పుట్టిన రోజు వచ్చింది. ఆమెకు పుట్టిన రోజు శుభాకాంక్షలు పంపించాడు రాహుల్. దాంతో ఇద్దరి మధ్య మళ్లీ మాటలు కలిశాయి. తర్వాత వారి మధ్య జరిగిన కొన్ని సంఘటనలు ఫోన్లో రికార్డు చేసుకున్నారు. దాంతో కీర్తి తనను పెండ్లి చేసుకోమంటూ రాహుల్ వెంటపడింది. కానీ అతను ఒప్పుకో లేదు.**

కానీ కీర్తి అతని మాటలు వినే పరిస్థితుల్లో లేదు. పైగా అతన్ని ఏదో రకంగా బాధపెట్టాలని, బెదిరించి అయినా వెంటనే పెండ్లి చేసుకోవాలని అనుకుంది. ఆ బాధ భరించలేక 'పెండ్లి విషయంలో నన్ను ఇబ్బంది పెట్టొద్దు. ఇలా చేస్తే నీతో మాట్లాడను' అని చెప్పి అప్పటి నుండి ఆమెకు ఫోన్ చేయడమే మానేశాడు. ఆమె మెసేజ్ పెట్టినా రిప్లయ్ ఇవ్వడం లేదు. దాంతో కీర్తి పోలీస్ స్టేషన్లో తాము సన్నిహితంగా ఉన్న ఫొటోలు చూపించి బెదిరిస్తున్నాడని రాహుల్‌పై కేసుపెట్టింది. పోలీసులు రాహుల్‌ని అరెస్టు చేసి జైలుకు పంపించారు. బెయిల్ తీసుకొని బయటకు వచ్చాడు.

అయితే కీర్తి చెప్పిన ఫొటోలు రాహుల్ ఫోన్లో లేవు. కీర్తి ఫోన్లోనే ఉన్నాయి. ఇలాంటి ఫొటోలు తన ఫోన్లో ఉంటే బాగోదని అతను ఎప్పుడో వాటిని డిలీట్ చేశాడు. కానీ కీర్తి మాత్రం వాటిని అలాగే భద్రపరిచింది.

రాహుల్ జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత తన అన్నయ్యను తీసుకొని మా ఆఫీసుకు వచ్చి విషయం మొత్తం చెప్పాడు. మేము కీర్తిని పిలిచి మాట్లాడితే 'రాహుల్ అంటే నాకు పిచ్చి ప్రేమ. నన్ను పెండ్లి చేసుకోమంటే నిరాకరించాడు. అందుకే నా పర్సనల్ ఫొటోలు అతని దగ్గర ఉన్నాయని, వాటితో నన్ను బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని కేసు పెట్టాను. కానీ బెయిల్‌పై బయటకు వచ్చాడు. నేను ఈ కేసు వెనక్కు తీసుకోవాలంటే నన్ను పెండ్లి చేసుకోవాలి. అప్పుడే కేసు వాపస్ తీసుకుంటాను. అప్పటి వరకు ఈ కేసు ఇలా నడుస్తూనే ఉంటుంది. మొన్నటి వరకు ఈ విషయం మా ఇంట్లో కూడా తెలియదు. పోలీసులు కూడా నా పేరు బయట పెట్టలేదు. అతను అరెస్టు అయిన తర్వాతనే మా ఇంట్లో తెలిసింది' అని చెప్పింది.

రాహుల్ ఇప్పుడు ఆమెతో మాట్లాడటానికి కూడా ఇష్టపడడం లేదు. 'నేను కీర్తిని మనస్ఫూర్తిగా ప్రేమించాను. కానీ ఆమె నన్ను ఇలా చేస్తుందనుకోలేదు. నేను నిజంగా ఆమెను మోసం చేయాలి, ఇంకేదో చేయాలి అనుకుంటే మా పర్సనల్ ఫొటోలు నా ఫోన్లో ఉండేవి. రేపురేపు ఆమెకు ఎలాంటి ఇబ్బంది ఉండకూడదని, ఇంకెవరైనా చూస్తే బాగోదని వాటిని నేను డిలీట్ చేశాను. కానీ ఆమె వాటిని అడ్డం పెట్టుకొని నేనే బ్లాక్ మెయిల్ చేస్తున్నానని కేసు పెట్టింది. కావాలంటే నా ఫోన్ మొత్తం చెక్ చేసుకోండి. అయినా నేను ఏదైనా తప్పు చేస్తే కోర్టే నన్ను శిక్షిస్తుంది. నేను ఏ తప్పు చేయలేదని నమ్మితే వదిలేస్తుంది. ఆమెను ఇక్కడి వరకు పిలవడానికి కారణం తను చేసిన తప్పు తెలుసుకుంటుందని మాత్రమే. ఇప్పటికే నా వాళ్ల దగ్గర నేను దోషిగా నిలబడాల్సి వచ్చింది. అయినా నా కుటుంబం నాకు అండగా నిలబడింది. ఇప్పటికైనా కీర్తి తన తప్పు తాను తెలుసుకోవాలి. నాలాంటి అబ్బాయిలు కూడా బుద్ధి తెచ్చుకోవాలి. ఫోన్లు చేతిలో ఉన్నాయి కదా అని ఇష్టం వచ్చినట్టు దాన్ని వాడే వారికి అవగాహన రావాలి' అంటూ తన మాటలు ముగించాడు.

> **'రాహుల్ అంటే నాకు పిచ్చి ప్రేమ. నన్ను పెండ్లి చేసుకోమంటే నిరాకరిం చాడు. అందుకే నా పర్సనల్ ఫొటోలు అతని దగ్గర ఉన్నాయని, వాటితో నన్ను బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని కేసు పెట్టాను. కానీ బెయిల్‌పై బయటకు వచ్చాడు. నేను ఈ కేసు వెనక్కు తీసుకోవాలంటే నన్ను పెండ్లి చేసుకోవాలి. అప్పుడే కేసు వాపస్ తీసుకుంటాను.**

కీర్తిలో మాత్రం తను చేసిన పనికి కనీసం పశ్చాత్తాపం కూడా లేదు. పైగా కేసు కోర్టులో వుంది కదా! అక్కడే తెల్చుకుంటాను. కోర్టు, కేసులు ఏమీ వద్దని మా అమ్మానాన్న కూడా చెప్పారు. నేను వాళ్ల మాటే వినలేదు. నా జీవితం నాకు నచ్చినట్టు ఉంటాను. నా దగ్గర స్మార్ట్ ఫోన్ ఉంది కాబట్టి ఈ ఫొటోలతో రాహుల్‌పై కేసు పెట్టగలిగాను. టెక్నాలజీని ఎవరి ఇష్టం వచ్చినట్టు వాళ్లు వాడుకుంటున్నారు. నా అవసరానికి నేను వాడుకుంటున్నాను' అని చెప్పి వెళ్లిపోయింది.

అయితే రాహుల్‌కు అతని కుటుంబం మొత్తం సపోర్ట్ చేస్తుంది. కానీ కీర్తిని మాత్రం ఎవ్వరూ సమర్థించడం లేదు. ఫోన్లో ఉన్న ఫొటోలే తనకు న్యాయం చేస్తాయనుకుంటుంది. స్మార్ట్ ఫోన్‌తో ఏమైనా చేయొచ్చు అనుకుంటుంది. మానవ సంబంధాలకు అస్సలు విలువ ఇవ్వడం లేదు. ప్రేమను ప్రేమతోనే పొందాలనే చిన్న విష యాన్ని అర్థం చేసుకోలేక సమస్యలు తెచ్చిపెట్టు కుంది. కనీసం ఎదుటి వాళ్లు చెప్పినా వినే పరిస్థితుల్లో లేదు. ఇక ఆమె జీవితం ఎలాంటి మలుపు తిరుగుతుందో చూడాలి.

- వై వరలక్ష్మి
9948794051

## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఖరారయ్యాయి. రెండు విడతలుగా జరిగే ఈ సమావేశాల్లో తొలి విడత జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు, రెండో విడత మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు జరుగుతాయి. పార్లమెంటు సమావేశాల షెడ్యూల్ ప్రకారం.. ఈనెల 31న పార్లమెంట్ ఉభయ సభలనుద్దేశించి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసే ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. అదే రోజు ఆర్థిక సర్వేను ఉభయ సభల్లో ప్రవేశపెడతారు. ఫిబ్రవరి 1న 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సాధారణ బడ్జెట్‌ను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెడతారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కారణంగా ఫిబ్రవరి 5న, రవిదాస్ జయంతి నేపథ్యంలో ఫిబ్రవరి 12న పార్లమెంట్ కార్యకలాపాలకు సెలవు ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఉభయ సభల్లో చర్చ జరుగుతుంది. అనంతరం ఈ చర్చకు ప్రధాని మోడీ సమాధానం చెప్తారు. అలాగే కేంద్ర బడ్జెట్‌పై కూడా ఉభయ సభల్లో చర్చ జరుగనుంది. అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమాధానమిస్తారు.

## పింఛన్ నిధిని సమర్థవంతంగా నిర్వహించండి

### సీఎమ్‌పీఎఫ్ఓ బోర్డు సమావేశంలో నిర్ణయం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

బొగ్గుగనుల్లో పనిచేస్తున్న కార్మికుల కోసం ఉద్దేశించిన పింఛన్ నిధిని సక్రమంగా, మరింత సమర్థవంతంగా అమలు చేయాలని కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎమ్‌పీఎఫ్ఓ) 183వ బోర్డు ఆఫ్ ట్రస్టీల సమావేశం నిర్ణయించింది. శుక్రవారంనాడిక్కడి సింగరేణిభవన్ బోర్డు ట్రస్టీల సమావేశం కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్‌దత్ అధ్యక్షతన జరిగింది. కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, సీఎమ్‌పీఎఫ్ఓ అధికారులు, బొగ్గు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. దేశాభివృద్ధికి బొగ్గు ఉత్పత్తి ద్వారా విశేష సేవలు అందిస్తున్న కార్మికులకు సామాజిక భద్రత కల్పించడం ఆయా సంస్థల విధి అని ఈ సందర్భంగా కేంద్రమంత్రి చెప్పారు.పింఛన్ సేవలను మరింత మెరుగు పరిచి, ఆర్థిక భద్రతను వారికి అందించాలని తెలిపారు. దానికోసం పింఛన్ నిధిని ఆర్థికంగా మరింత పరిపుష్టి చేసి, పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి రూపిందర్ బ్రార్, సంయుక్త కార్యదర్శి, ఆర్థిక సలహాదారు నిరుపమా కొట్రూ, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సంతోషి, సీఎమ్‌పీఎఫ్ కమిషనర్ విజయ్‌కుమార్ మిశ్రా, యూనియన్ల నుంచి బోర్డు ఆఫ్ ట్రస్టీలు రామేంద్రకుమార్, కే లక్ష్మారెడ్డి, డీడీ రామానందన్, రాకేశ్ కుమార్, ఆశీశ్ కృష్ణమూర్తి, డీఎస్ సింగ్, సింగరేణి సీఎమ్‌డీ ఎన్ బలరామ్, ఎస్ఈసీఎల్ సీఎమ్‌డీ డాక్టర్ ప్రేమ్‌సాగర్ మిశ్రా, కోలిండియా డైరెక్టర్(పర్సనల్) డాక్టర్ వినయ్ రంజన్, డైరెక్టర్ (ఫైనాన్స్) ముకేశ్ అగర్వాల్‌తో పాటు సింగరేణి డైరెక్టర్లు డీ సత్యనారాయణరావు, జీ వెంకటేశ్వరరెడ్డి, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్‌డీఎమ్ సుభానీ, జీఎం (వెల్ఫేర్) శ్రీనివాసరావు, సీఎమ్‌పీఎఫ్ రీజినల్ కమిషనర్ హరిపచౌరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 3,053 దరఖాస్తులు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 3053 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 111, విద్యుత్‌శాఖకు సంబంధించి 100, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 55, ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం 2,691 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 96 దరఖాస్తులు అందినట్టు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జీ చిన్నారెడ్డి స్వయంగా దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు.

## ఆందోళనలో మధ్య తరగతి

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలు బాధపడుతున్నారు. సమస్య ఇప్పటికీ అలాగే ఉంది." అని రాజన్ ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. 2024-25లో భారత జీడీపీ 6.4శాతానికి పరిమితమై.. నాలుగు నెలల కనిష్టానికి పడిపోనుందని ఇటీవల కేంద్ర గణంకాల శాఖ (ఎన్ఎస్ఓ) అంచనా వేసింది. గడిచిన జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో ప్రయివేటు వినిమయ డిమాండ్ 6 శాతం తగ్గిందని అంచనా. ఇంతక్రితం త్రైమాసికంలో 7.4 శాతంగా ఉంది. 'మనం ఒక విధమైన సర్దుబాట్లకు వచ్చాము స్థిరమైన వృద్ధి స్థాయి వైపు కదులుతున్నాము. ఇది 6 శాతం పరిధిలో ఉంది. ఇది కొత్త విషయం కానప్పటికీ ఆందోళన కలిగిస్తుంది. ఎందుకంటే 6 శాతం మనకు సరిపోదు. మనకు మరింత మెరుగైన వృద్ధి అవసరం. జనాభా డివిడెండ్‌కు అనుగుణంగా ఫలితాన్ని పొందాలి" అని రాజన్ పేర్కొన్నారు.గడిచిన ఐదు త్రైమాసికాలుగా పట్టణ డిమాండ్ తగ్గుతోంది. మధ్యతరగతి, తక్కువ ఆదాయ కుటుంబాలు నిత్యావసరాలపై కూడా తక్కువ ఖర్చు చేస్తున్నాయి. అధిక ఆహార ద్రవ్యోల్బణం సబ్బులు, షాంపూల నుంచి కార్లు, ద్విచక్ర వాహనాల వరకు, ముఖ్యంగా నగరాల్లో వస్తువుల డిమాండ్‌ను దెబ్బతీస్తోంది. రాబోయే బడ్జెట్‌లో పన్ను తగ్గింపు సామాన్యుల జేబుల్లో ఎక్కువ డబ్బును ఉంచుతుంది, ఇది ప్రపంచంలోని ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో వినిమయం పెంచడానికి దోహదం చేయనుంది.

## 99 మంది పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ బ్రేక్

(మొదటిపేజీ తరువాయి)

తమకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశముందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్న వార్తలపై కలెక్టర్ వివరణ**

నల్లగొండ జిల్లాలో సుమారు 99 మంది గ్రామపంచాయతీ కార్యదర్శుల విషయంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్న వార్తలపై కలెక్టర్ ఇలా త్రిపాఠి వివరణ ఇచ్చారు. "ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా నెలల తరబడి విధులకు గైర్హాజరు కావడం జరిగింది. వీరిలో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, రెగ్యులర్ కార్యదర్శులు ఉన్నారు. ముందస్తు అనుమతి లేకుండా దీర్ఘకాలం విధులకు గైర్హాజరైనందుకు క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెన్షన్‌కు గురయ్యేవారు. కానీ మానవతా దృక్పథంతో వారిని సస్పెండ్ చేయకుండా సర్వీస్ బ్రేక్‌తో విధుల్లోకి తీసుకోవడం జరిగింది. దీనివల్ల 99 మంది పంచాయతీ కార్యదర్శులకు మేలు జరిగిందే తప్ప ఎలాంటి నష్టమూ జరగలేదు" అని వివరించారు.

## హెడ్గేవార్ వారసుడు రేవంత్‌రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

కేటీఆర్ మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయని సీఎం రేవంత్‌రెడ్డి 'తల్లికి అన్నం పెట్టనోడు పినతల్లికి బంగారు గాజులు చేపిస్తా' అన్న చందంగా ఢిల్లీలో కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. నిన్నటిదాకా కాంగ్రెస్‌తో కలిసొచ్చిన ఆమ్ ఆద్మీ నేత అరవింద్ కేజ్రీవాల్‌పై రేవంత్‌రెడ్డి అడ్డగోలుగా నోరుపారేసుకోవడం సరికాదన్నారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించేందుకు కాంగ్రెస్ ప్రయత్నం చేస్తోందని, కానీ ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరించడం ఖాయమని తెలిపారు.

రాష్ట్రంలో గ్యారంటీల పేరుతో గారడి చేసి ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రజలను మోసం చేసేందుకు రైతు భరోసా రాగమెత్తుకుందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్స్ ఇవ్వకుండా ఎన్నికలకు వెళ్తామంటే ఊరుకునేది లేదన్నారు. చేవెళ్లతో పాటు పార్టీ మారిన 10మంది ఎమ్మెల్యేల స్థానాల్లో తొందరలోనే ఉప ఎన్నికలు రాబోతున్నాయని, సిద్ధంగా ఉండాలని పార్టీ నాయకులకు సూచించారు. బీఆర్ఎస్ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యే కాలె యాదయ్య అభివృద్ధి కోసం పార్టీ మారానని చెప్పుకుంటున్నారని, ఏడాది నుంచి చేవెళ్లను ఏమి అభివృద్ధి చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కొడంగల్ నియోజకవర్గం ప్రజలు రేవంత్‌రెడ్డికి ఓట్లు వేసి సీఎం కుర్చీలో కూర్చోపెడితే.. అక్కడి రైతులకు బేడీలు వేసి జైలుకు పంపించి రైతు వ్యతిరేకిగా చరిత్ర సృష్టించారని అన్నారు. తనపై కేసు వాదించేందుకు న్యాయవాదులకు ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ఏసీబీ, ఈడీ దాడులు ఇలా అనేక అంశాలను తీసుకుని ప్రభుత్వం టైమ్ పాస్ చేస్తోందని విమర్శించారు. షాబాద్‌లో రైతుల తరఫున చేపట్టిన పోరాటం ఆరంభం మాత్రమేనని, ఈ నెల 21 నల్లగొండలో రైతు ధర్నా ఉందని, భవిష్యత్‌లో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు ఉండనున్నాయని స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే.. లైడిటెక్టర్ పరీక్షకు సిద్ధం కావాలని కేటీఆర్ సవాల్ విసిరారు. అంతకుముందు కేటీఆర్‌కు పూలతో బీఆర్ఎస్ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మహ్మద్‌అలీ, ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ముఠాగోపాల్, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్‌రెడ్డి, మెతుకు ఆనంద్, కొప్పుల మహేశ్ రెడ్డి, అంజయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు కార్తీక్‌రెడ్డి, నాగేందర్‌గౌడ్, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, క్యామ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌ప్లాన్ ప్రకారమే నిధులు ఖర్చు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, ఎస్టీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలు బ్యాంక్ లూటీ

(మొదటిపేజీ తరువాయి)

25 నుండి 35 ఏళ్ల లోపువారే. కోటేకర్‌లోని కెసి రోడ్‌లో గల కోటేకర్ వ్యవసాయ సహకార సేవా సంఘ శాఖ కార్యాలయంలోకి తుపాకులు, కత్తులు, తల్వార్ వంటి ఆయుధాలతో చొరబడ్డారు. ఆ సమయంలో బ్యాంక్‌లో నలుగురైదుగురు ఉద్యోగులు మాత్రమే వున్నారు. భద్రతా సిబ్బంది ఎవరూ లేకపోవడంతో వీరి పని సులువైంది. శుక్రవారం ఉదయం 11.30-12.30 గంటల మధ్య ఈ లూటీ జరిగింది.పోలీసు కమిషనర్ అనుపమ్ అగర్వాల్ చెప్పారు. కన్నడం, హిందీలో మాట్లాడుతున్న నిందితులు బ్యాంక్ సిబ్బందిని బెదిరించి, ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులతో నిండిన సేఫ్టీ లాకర్లను తెరిపించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం దోపిడీకి గురైన వాటి విలువ రూ.10 కోట్ల నుండి 12కోట్లు వుంటుందని భావిస్తున్నారు. ఆ వెంటనే ఆ సొమ్ముతో వారు నల్లటి ఫియట్ కారులో పారిపోయారని కమిషనర్ చెప్పారు. వారిని పట్టుకునేందుకు, కేసును దర్యాప్తు చేసేందుకు పలు పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. సాంకేతిక నిఘాతో వారి ఆచూకీ కనిపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దోపిడీ వార్త తెలిసిన వెంటనే మంగుళూరులోనే అధికార కార్యక్రమంలో వున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సీనియర్ పోలీసు అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఇంతమంది వుంటుండగా ఇదంతా ఎలా జరిగిందని ఆయన ప్రశ్నించారు. టోల్‌గేట్లను మూసివేయకుండా ఎలా పంపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులను పట్టుకునేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. నాలుగు జిల్లాల వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేయాల్సిందిగా ఆదేశించారు. టోల్‌గేట్ల వద్ద తనిఖీలు ముమ్మరం చేయాలని సూచించారు.

# వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు ప్యాకేజీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించేందుకు కానీ, సెయిల్‌లో విలీనం చేసేందుకు కానీ కేంద్రం మొగ్గు చూపలేదు. కేవలం ప్యాకేజీ పేరుతో మాత్రమే రూ.11,440 కోట్లు ఇచ్చేందుకు సిద్ధపడింది. అయితే, రూ.11,440 కోట్ల ప్యాకేజీలోరూ. 10,300 కోట్లు పెట్టుబడిలో భాగంగా పెడతారు. మిగిలిన రూ. 1,140 కోట్లను వర్కింగ్ క్యాపిటల్ లోన్‌లో ప్రాధాన్యత వాటా మూలధనంగా మార్చారు. ఈ ప్యాకేజీ శాశ్వత పరిష్కారం కాదనీ, వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించడమంటే సొంత గనులు కేటాయించడమో లేక సెయిల్‌లో విలీనమో చేయాలని కార్మిక సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలు ఆందోళన చేస్తోన్నాయి. సొంత గనులు కేటాయించటమో, సెయిల్‌లో విలీనం చేయటమో చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. అయితే, కేంద్రంలోని మోడీ సర్కారు మాత్రం కేవలం ప్యాకేజీ పేరుతో హడావుడి చేస్తోంది.

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పునరుద్ధరణ ప్యాకేజీ రూ.11,440 కోట్లకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదించినట్టు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి తెలిపారు. శుక్రవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రులు కె.రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాసవర్మతో కలిసి మాట్లాడారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ 2014 వరకు లాభాల్లో నడిచిందని తెలిపారు. ప్రస్తుతం వైజాగ్ స్టీల్‌ప్లాంట్ అప్పు రూ.35 వేల కోట్లు ఉన్నదనీ, బ్యాంకు రుణాలు, వడ్డీ, సరకు సరఫరాకు చెల్లింపులు చేయాల్సి ఉన్నదని తెలిపారు. తొలుత బ్యాంకర్లతో సమీక్షించామనీ, ప్లాంట్‌కు సహాయ సహకారాలు అందించాలని కోరామన్నారు. అందుకు బ్యాంకులు అంగీకరించలేదని వివరించారు. దీంతో, ప్రధాన మంత్రి కార్యాలయం(పీఎంఓ), కేంద్ర ఆర్థిక మంత్రితో చర్చించాననీ, పీఎంఓతో చర్చల తర్వాత సత్ఫలితాలు రావడం మొదలైందన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు సహాయ సహకారాలు అందించాలని ప్రధాని నిర్ణయించారని తెలిపారు. పీఎంఓతో చర్చల తరువాత సెప్టెంబర్‌లో రూ.500 కోట్లు విడుదల చేశామనీ, 2024 అక్టోబర్ 9న ఆర్థిక సాయాని కి కేంద్ర ఆర్థికమంత్రి అంగీకరించారని తెలిపారు. ఆర్థిక మంత్రి సూచనలతో ఎస్బీఐ నేతృత్వంలో కమిటీ వేశామనీ, కమిటీ నివేదికపై జీఓఎం చర్చల తర్వాత రూ.11,440 కోట్ల ప్యాకేజీకి నిర్ణయం జరిగిందన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పునరుద్ధరణను మంత్రివర్గం సవాల్‌గా తీసుకుందనీ, మూడు ఫర్నేస్‌లతో 92.3 శాతం ఉత్పత్తి సామర్థ్యం లక్ష్యమని చెప్పారు. రెండేండ్లలో దేశంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తుందని తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌ను అప్పుల్లో నుంచి బయటకు తేవడమే ప్రథమ కర్తవ్యమనీ, పూర్తిస్థాయిలో ప్లాంట్ పునరుద్ధరణ తర్వాత సెయిల్‌లో విలీనంపై ఆలోచిస్తామన్నారు.

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ప్యాకేజీ ప్రకటించిన ప్రధాని మోడీ, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి రాష్ట్ర ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఎన్నో ఏండ్లుగా నెలకొన్న స్టీల్‌ప్లాంట్ సమస్యల పరిష్కారానికి అడుగులు పడ్డాయని తెలిపారు. 'విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు' నినాదాన్ని కేంద్రం కాపాడిందన్నారు. కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ మాట్లాడుతూ.. కార్మికుల భద్రతే ధ్యేయంగా కేంద్రం చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్లాంట్‌ను మరింత సమర్థంగా నడిపించాలని నిర్ణయించిందన్నారు. ఇదే విషయాన్ని కేంద్ర రైల్వే, సమాచార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కూడా మీడియాకు వెల్లడించారు.

**ఇది శాశ్వత పరిష్కారం కాదు : కార్మిక సంఘాలు**

స్టీల్‌ప్లాంట్ పునరుద్ధరణకు ప్యాకేజీ శాశ్వత పరిష్కారం కాదని కార్మిక సంఘాలు తెలిపాయి. ప్యాకేజీతో ప్లాంట్ పునరుద్ధరణ సాధ్యం కాదని సీఐటీయూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సి.హెచ్ నర్సింగరావు అన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను పునరుద్ధరించాలనే చిత్తశుద్ధి ఉంటే, సొంత గనులు కేటాయించాలని సూచించారు. లేకపోతే సెయిల్‌లో విలీనమైనా చేయాలని అన్నారు. కానీ, కేంద్రం ఆ రకంగా ఆలోచన చేయలేదని విమర్శించారు. కార్మికుల పోరాటం స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా సొంత గనులు, సెయిల్‌లో విలీనం వంటి శాశ్వత పరిష్కారాల కోసం జరుగుతోందని, అంతేతప్పా.. ప్యాకేజీ కోసం కాదని స్పష్టం చేశారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలకు ప్యాకేజీలు ప్రకటించి, ఆ తర్వాత మూసివేసిన ఉదాహరణలున్నాయన్నారు. రాయబరేలీలోని రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి కూడా ప్యాకేజీ ప్రకటించినట్టే ప్రకటించి, ఆ తర్వాత ప్రయివేట్ పరం చేశారని గుర్తు చేశారు. కేంద్రానికి ఇలాంటి కుయుక్తులు సరికాదని అన్నారు. రాష్ట్రంలోని టీడీపీ, జనసేన పార్టీల మద్దతుతో కేంద్ర ప్రభుత్వం ఉందనీ, కనుక వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించేలా చేయాల్సిన బాధ్యత ఆ రెండు పార్టీలపైనే ఉందని ఆయన సూచించారు.

ఆటలు
నవతెలంగాణ
హైదరాబాద్ శనివారం 18 జనవరి 2025
14

# 19న మొదటి విడత బందీల విడుదల ?



### గంటల తరబడి అనిశ్చితి తర్వాత ఇజ్రాయిల్ క్యాబినెట్ ఆమోదముద్ర

### ఒప్పందం తర్వాత కూడా కొనసాగుతున్న దాడులు : 110మంది మృతి

**జెరూసలేం, గాజా :** ఇజ్రాయిల్, హమాస్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ, బందీల విడుదల ఒప్పందం 19వ తేదీ నుండి అమల్లోకి రానుంది. అదే రోజు మొదటి విడత బందీలు విడుదలవుతారని భావిస్తున్నట్లు ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు కార్యాలయం తెలిపింది. గాజా నుండి వచ్చే బందీలకు సాదరంగా స్వాగతం పలకడానికి సన్నాహాలు చేయాల్సిందిగా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందానికి ఆదేశాలు జారీ చేసినట్లు నెతన్యాహు తెలిపారు. ఒప్పందం కుదిరిన విషయాన్ని బందీల కుటుంబాలకు కూడా తెలియజేయాల్సిందిగా కోరినట్లు చెప్పారు. ఈ ఒప్పందానికి ఇజ్రాయిల్ క్యాబినెట్ తుది ఆమోద ముద్ర లభించడానికి ముందు గంటల తరబడి అనిశ్చితి నెలకొంది. అనంతరం ప్రభుత్వం ఒక ప్రకటన జారీ చేస్తూ భద్రతా క్యాబినెట్ , ప్రభుత్వం ఆమోదముద్ర వేశాయని, అంగీకరించిన ప్రకారం ఆదివారానికి మొదటి విడత బందీల విడుదల జరుగుతుందని ఆశిస్తున్నట్లు ఆ ప్రకటన పేర్కొంది.

అమెరికా అధ్యక్షుడు బైడెన్, కీలక మధ్యవర్తి కతార్ ప్రధాని ఒప్పందం కుదిరిందని ప్రకటించిన మరుసటి రోజు ఒప్పందం అమలు పట్ల నెతన్యాహు పాలక సంకీర్ణంలో ఆందోళనలు తలెత్తాయి. ఈ ఒప్పందాన్ని ఆమోదిస్తే తాము రాజీనామా చేస్తామని ఇద్దరు మంత్రులు బెదిరించారు. దాంతో క్యాబినెట్ ఓటింగ్ ఆలస్యమైంది. కానీ, హమాస్‌తో చివరి నిముషంలో తలెత్తిన వివాదం వల్లనే కాల్పుల విరమణపై ఓటింగ్ జరపడంలో జాప్యం చేసినట్లు ఇజ్రాయిల్ వ్యాఖ్యానించింది. మధ్యవర్తులు ప్రకటించిన ఒప్పందానికి తాము కట్టుబడి వున్నామని హమాస్ సీనియర్ అధికారి ప్రకటించారు. హమాస్‌తో వివాదానికి సంబంధించి ఇజ్రాయిల్ ప్రభుత్వ ప్రతినిధి డేవిడ్ మెన్సర్ చేసిన వ్యాఖ్యలను తోసిపుచ్చారు.

జనావాస ప్రాంతాల్లో ఇజ్రాయిల్ దాష్టీకం

ఇదిలావుండగా, ఒప్పందం కుదిరిందని ప్రకటన వెలువడిన తర్వాత కూడా గాజాలో ఇజ్రాయిల్ ఉధృతంగా దాడులు, దురాగతాలు కొనసాగిస్తూనే ఉంది. తాజా దాడుల్లో 110మంది మరణించారని గాజా ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. వీరిలో 28మంది పిల్లలు, 31మంది మహిళలు వున్నారు. గాజా నగరంతోపాటూ ఉత్తర సరిహద్దు పట్టణాల్లో జనం ఎక్కువగా వుండే ప్రాంతాలపైనే దాడులు జరుగుతున్నాయి.

ఇళ్ల పై కప్పులపై బాంబులను, గ్రెనెడ్లను ఇజ్రాయిల్ క్వాడ్‌కాప్టర్ డ్రోన్లు జారవిడుస్తున్నాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఇప్పటివరకు గాజాలో 46,788మంది మరణించగా, 1.10,453మంది గాయపడ్డారు. గత 15మాసాలుగా ఇజ్రాయిల్ భీకరంగా కొనసాగించిన దాడుల్లో రోజుకు కనీసం 15మంది చొప్పున పిల్లలు గాయపడ్డారని, వారిలో చాలామంది వికలాంగులుగా మారారని ఐక్యరాజ్య సమితి పాలస్తీనా శరణార్థుల సంస్థ పేర్కొంది.

# అమెరికాకే కాదు, అంతర్జాతీయ వాణిజ్యానికే ఎదురు దెబ్బ

### రక్షణ వాదంపై అమెరికా ఆర్థిక వేత్త వ్యాఖ్యలు

### అదనపు టారిఫ్‌ల ఆలోచనే వద్దని సూచన



**వాషింగ్టన్ :** ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య ఆంక్షలను విస్తరించినట్లైతే, అంతర్జాతీయ సరఫరా వ్యవస్థకు పెద్ద షాక్ తగులుతుందని ప్రముఖ అమెరికా ఆర్థికవేత్త జెఫరీ శాషె వ్యాఖ్యానించారు. అదనపు టారిఫ్‌లు విధించడం వంటి రక్షణవాద చర్యల వల్ల అమెరికా వినిమయదారులపై భారం పడుతుందన్నారు. అమెరికా-చైనా వాణిజ్యాన్ని దెబ్బ తీస్తుందన్నారు. అలాగే ప్రపంచ ఆర్థిక వ్యవస్థను బలహీనపరుస్తుందని హెచ్చరించారు. రాబోయే ట్రంప్ ప్రభుత్వం ఇటువంటి రక్షణవాద విధానాలను అమలు చేయడాన్ని నివారించాలని ఆయన కోరారు. కొలంబియా యూనివర్శిటీలో ఎకనామిక్స్ ప్రొఫెసర్‌గా వున్న శాషె అమెరికా వాణిజ్య భాగస్వాములపై అదనపు టారిఫ్‌లటు విధించడమనే ఆలోచన మంచిది కాదని తాను భావిస్తున్నట్లు స్పష్టం చేశారు. దీనివల్ల యావత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రమాదంలో పడుతుందన్నారు. అన్నీ వ్యయాలు పెరిగిపోతాయన్నారు. అమెరికా, చైనాల మధ్యే కాదు ఇతర దేశాలతో కూడా పరస్పర సంబంధాలు దెబ్బ తింటాయన్నారు. ఉత్పత్తి నష్టం, అంతర్జాతీయ వాణిజ్య ప్రయోజనాల నష్టం ఇలా చాలా రకాలుగా వుంటున్నారు. ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తిలో అమెరికా కన్నా చైనా ముందంజలో వుందన్నారు. ఇతర హరిత సాంకేతికతల విషయంలో కూడా చైనా ముందు స్థానంలోనే వుందన్నారు. అలాగే 5జి సాంకేతికతల్లో కూడా ఇదే పరిస్థితి అన్నారు. అందువల్లే చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లు విధించాలన్న రక్షణ వాద ధోరణి అమెరికా ప్రభుత్వంలో పెరుగుతోందన్నారు. చైనాకు ఇతర ప్రపంచ దేశాలతో బలమైన వాణిజ్య సంబంధాలున్నాయన్నారు. కాబట్టి మిగిలిన దేశాలతో చైనా తన వాణిజ్యాన్ని కూడా పెంపొందించుకుంటుందన్నారు.



# ప్రీ క్వార్టర్స్‌కు సబలెంక, గాఫ్

## ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల సింగిల్స్ ప్రి క్వార్టర్‌ఫైనల్లోకి టాప్‌సీడ్, బెలారస్‌కు చెందిన అర్యానా సబలెంక, అమెరికా యువ సంచలనం కోకా గాఫ్ ప్రవేశించారు. శుక్రవారం జరిగిన మూడోరౌండ్ పోటీలో వీరు వరుససెట్లలో ప్రత్యర్థులను చిత్తుచేశారు. గాఫ్ 6-4, 6-2తో కెనడాకు చెందిన 30వ సీడ్ ఫెర్నాండెజ్‌పై సునాయాసంగా విజయం సాధించింది. ఇక సబలెంక 7-6(7-5), 6-4తో టౌసన్(డెన్మార్క్)పై పోరాడి నెగ్గింది. ఇతర పోటీల్లో 7వ సీడ్ పెగూల(అమెరికా) 7-6(7-3), 6-1తో డానిలోవిక్ (క్రొయేషియా), 14వ సీడ్ రష్యాకు చెందిన ఆండ్రీవా 6-2, 1-6, 6-2తో 23వ సీడ్ ఫ్రెచ్(పోలండ్)ను చిత్తుచేసింది. ఇక మూడుసెట్ల హోరాహోరీ పోరులో 18వ సీడ్ వేకిక్(క్రొయేషియా) 7-6(7-4), 6-7(3-7), 7-5తో 12వ సీడ్ ష్నైడెర్(రష్యా)ను ఓడించింది. మరో పోటీలో జపాన్ భామ నవోమీ ఒసాకా 6-7(3-7)తో బెన్సిక్(డెన్మార్క్) చేతిలో తొలిసెట్‌ను కోల్పోయిన తర్వాత మ్యాచ్ మధ్యలో అర్థాంతంగా వైదొలిగింది.

**జకో జోరు..**

పురుషుల సింగిల్స్‌లో అత్యధిక గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల విజేత, సెర్బియాకు చెందిన నొవాక్ జకోవిచ్ జోరు కొనసాగుతోంది. శుక్రవారం జరిగిన మూడోరౌండ్ పోటీలో జకోవిచ్ 6-1, 6-4, 6-4తో 26వ సీడ్ మఛాక్(చెక్)ను చిత్తుచేశాడు. మరో పోటీలో 2వ సీడ్ జ్వెరేవ్(జర్మనీ) 6-3, 6-4, 6-4తో ఫర్నిలే(బ్రిటన్)పై, 14వ సీడ్ హంబర్ట్(ఫ్రాన్స్) 4-6, 7-5, 6-4, 1-0తో సహచర ఆటగాడు, 20వ సీడ్ ఫెల్స్‌ను ఓడించాడు. ఇక ఐదుసెట్ల హోరాహోరీ పోరులో 15వ సీడ్ డ్రాపర్ 6-4, 2-6, 5-7, 7-6(7-5), 7-6(10-8)తో యూవిక్(ఆస్ట్రేలియా)ను ఓడించి ప్రి క్వార్టర్స్‌కు చేరాడు.

**రెండోరౌండ్‌కు బొప్పన్న జోడీ..**

మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్ బొప్పన్న-జంగ్(చైనా) జంట రెండోరౌండ్‌కు చేరింది. తొలిరౌండ్‌లో వీరు 6-4, 6-4తో క్రొయేషియా-ఫ్రాన్స్ జంటను ఓడించారు.

# హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ షురూ



**హైదరాబాద్ :** 20వ హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ శుక్రవారం ఘనంగా ఆరంభమైంది. సికింద్రాబాద్ క్లబ్ టెన్నిస్ కాంప్లెక్స్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజీపీ) ఎం. రమేశ్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ.. '20వ సారి మెగా ఈవెంట్‌ను నిర్వహిస్తున్న హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ అసోసియేషన్‌కు అభినందనలు. వయసుకు ఎదురీదుతూ ఉత్సాహంగా పోటీపడుతున్న క్రీడాకారులు యువతకు స్ఫూర్తిదాయకం. ఈ రోజుల్లో ఆటలను జీవన శైలిలో భాగం చేసుకోవటం అనివార్యం. క్రీడలతో ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం దక్కుతుంది. పోలీసు స్పోర్ట్స్ ఐజీగా క్రీడల ప్రాధాన్యత నాకు తెలుసు. ఇటువంటి టోర్నీలు మరిన్ని నిర్వహించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 220 మంది క్రీడాకారులు పోటీపడుతున్నారు. నాలుగు వయో విభాగాల్లో సింగిల్స్, డబుల్స్‌లో విజేతలకు నిలిచిన అథ్లెట్లకు రూ. 2 లక్షల నగదు బహుమతి ఇవ్వనున్నట్టు హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద్యాల నర్సింహారెడ్డి వెల్లడించారు. టోర్నమెంట్‌లో పోటీపడే క్రీడాకారులకు ఉచిత భోజనం, బస వసతి సౌకర్యాలు నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

### మను, గుకేశ్, హర్మన్, ప్రవీణ్‌కు

# ఖేల్‌రత్న అవార్డులు

## రాష్ట్రపతి భవన్‌లో స్పోర్ట్స్ అవార్డుల ప్రదానం



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అర్జున అవార్డు అందుకుంటున్న వరంగల్‌కు చెందిన పారా అథ్లెట్ జీవాంజి దీప్తి

**న్యూఢిల్లీ:** జాతీయ స్పోర్ట్స్ అవార్డుల ప్రదానం రాష్ట్రపతి భవన్‌లో శుక్రవారం అట్టహాసంగా జరిగింది. దేశ అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డులను ఈ ఏడాది నలుగురు అథ్లెట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా అందుకున్నారు. ఖేల్‌రత్న అవార్డులు అందుకున్న వారిలో పారిస్ ఒలింపిక్స్‌లో రెండు పతకాలు కొల్లగొట్టిన యువ మహిళా షూటర్ మను బకర్‌తోపాటు ప్రపంచ చెస్ ఛాంపియన్ డి. గుకేశ్, రెండుసార్లు ఒలింపిక్స్‌లో భారత హాకీజట్టు కాంస్య పతకాలు సాధించడంలో కీలకపాత్ర పోషించిన హర్మన్‌ప్రీత్ సింగ్, పారా ఒలింపిక్స్ హైజంపర్ ప్రవీణ్ కుమార్ ఉన్నారు. 22ఏళ్ల మను బకర్ గత ఏడాది ఆగస్టులో జరిగిన పారిస్ ఒలింపిక్స్‌లో 10మీ. ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంపాటు 10మీ. ఎయిర్ స్టిల్ మిక్స్‌డ్ టీం విభాగాల్లో కాంస్య పతకాలను సాధించింది. ఈ క్రమంలో ఒక ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి మహిళా అథ్లెట్‌గా బకర్ చరిత్ర సృష్టించింది. ఇక 18ఏళ్ల గుకేశ్.. 2024 డిసెంబర్‌లో జరిగిన ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో చైనాకు చెందిన డింగ్ లిరెన్‌ను ఓడించి విజేతగా నిలిచాడు. దీంతో విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ఈ ఘనత సాధించిన భారత రెండో గ్రాండ్‌మాస్టర్ గుకేశ్ రికార్డుల్లోకెక్కాడు. అలాగే చెస్ లిపియాడ్‌లోనూ భారత పురుషుల జట్టు బంగారు పతకం సాధించడంలోనూ గుకేశ్ కీలకపాత్ర పోషించాడు. వీరితోపాటు 32మంది అథ్లెట్లు రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా అర్జున అవార్డులు అందుకున్నారు. వీరిలో 17మంది పారా అథ్లెట్లు ఉన్నారు. తొలి పారా ఒలింపిక్ స్వర్ణ పతక విజేత మురళీకాంత్ పేట్కర్, సచ్చా సింగ్‌లకు జీవితకాల సాఫల్య అర్జున అవార్డుతో ఘనంగా సత్కరించారు. వీరితోపాటు నలుగురికి ద్రోణాచార్య, ఇద్దరికి లైఫ్‌టైమ్ కేటగిరీ, రాష్ట్రీయ ఖేల్ ప్రోత్సాహన్ పురస్కార్ అందజేశారు. మౌలానా అబుల్ కలామ్ అజాద్ ట్రోఫీ ఓవరాల్ విజేతగా ఛండీగర్ యూనివర్శిటీకి, తొలి రన్నరప్ లౌల్లీ ప్రొఫెషనల్ యూనివర్శిటీ, రెండో రన్నరప్‌గా అమృత్‌సర్‌లోని గురునానక్ దేవ్ యూనివర్శిటీలకు సర్టిఫికెట్లు రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు.

# సెమీస్‌కు భారతజట్లు

## ఖోఖో ప్రపంచకప్



**న్యూఢిల్లీ:** ఖోఖో ప్రపంచకప్ ఫైనల్లోకి భారత జట్లు దూసుకెళ్లాయి. శుక్రవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో భారతజట్లు ఏకపక్ష పోరులో ప్రత్యర్థి జట్లను చిత్తుచేశాయి. ముఖ్యంగా భారత మహిళలజట్టు క్వార్టర్‌ఫైనల్లో 109-14పాయింట్ల తేడాతో బంగ్లాదేశ్‌పై ఘన విజయం సాధించింది. కెప్టెన్ ప్రియాంక అద్భుత ప్రదర్శనతో అదరగొట్టింది. ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న ఖోఖో ప్రపంచకప్ పోటీల్లో వారం రోజులుగా జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇక పురుషుల జట్టు శ్రీలంకను చిత్తుచేసింది. ఇతర క్వార్టర్‌ఫైనల్ పోటీల్లో ఇరాన్ జట్టు 86-18పాయింట్ల తేడాతో కెన్యాను ఓడించి సెమీస్‌కు చేరగా.. మహిళల విభాగంలో ఉగాండా జట్టు 71-26పాయింట్ల తేడాతో న్యూజిలాండ్‌ను, దక్షిణాఫ్రికా జట్టు హోరాహోరీ పోరులో 51-46పాయింట్ల తేడాతో కెన్యాను ఓడించి సెమీస్‌కు చేరాయి.

# నవచిత్రం

# 'గాంధీ తాత చెట్టు' రిలీజ్‌కి రెడీ



సుకుమార్, సుకృతి వేణి, తబితా సుకుమార్

దర్శకుడు సుకుమార్ తనయురాలు సుకృతి వేణి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'గాంధీ తాత చెట్టు'. పద్మావతి మల్లాది దర్శకురాలు.
మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, గోపీ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి తబితా సుకుమార్ సమర్పకురాలు. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, శేష సింధురావు నిర్మాతలు.
ఇప్పటికే ఈ చిత్రం పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ప్రదర్శితమై, ఎన్నో అవార్డులు కైవసం చేసుకుంది.
ఉత్తమ బాల నటిగా సుకృతి వేణి కూడా పురస్కారం పొందారు. ఈ చిత్రాన్ని ఈనెల 24న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు.
ఈ సందర్భంగా సుకుమార్ మాట్లాడుతూ, 'సుకృతికి చిన్నప్పటి నుంచి సింగింగ్ అంటే చాలా ఇష్టం. తనకు నటన మీద పెద్దగా ఆసక్తి లేదు. కానీ దర్శకురాలు పద్మ, నిర్మాతల్లో ఒకరైన సింధు యాక్టింగ్‌కు ఒప్పించారు. ఇందులో సుకృతి యాక్టింగ్ చూసిన తరువాత షాక్ అయ్యాను. అంత బాగా నటించింది. ఈ సినిమా సుకృతి లైఫ్‌లో ఒక మంచి జ్ఞాపకంలా మిగిలిపోతుంది. సినిమాలో అందరూ బాగా నటించారు. నవీన్, రవి ఈ సినిమాను నిర్మించడం, విడుదల చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు మేసేజ్ ఇచ్చే సినిమా ఇది' అని అన్నారు.
సినిమా చూసిన తరువాత ఇంటెన్సిటీ..అందరి నటన చూసి ఇది డబ్బులు తెచ్చే సినిమా అనిపించింది. ముఖ్యంగా సుకృతి నటన చాలా బాగా చేసింది. అందరికి 'చిన్నారి చేతన, లిటిల్‌సోల్జర్స్' సినిమాలను గుర్తుచేస్తుంది. ప్రతి ఒక్కరూ చిన్న పిల్లలతో కలిసి చూడాలి. అందరి హృదయాలను హత్తుకునే సినిమా ఇది' అని నిర్మాతలు రవిశంకర్, నవీన్ ఎర్నేని అన్నారు. సమర్పకురాలు తబితా సుకుమార్ మాట్లాడుతూ, 'సుకృతి ఇంత బాగా నటిస్తుందని నాకు తెలియదు. ఈ సినిమా ఫెస్టివల్స్‌కు వెళితే చాలు అనుకున్నాను. అవార్డులు వచ్చిన తరువాత అందరూ అప్రిషియేట్ చేస్తుండటం చూసి సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్, రవి సపోర్ట్‌తో విడుదల చేస్తున్నాం' అని తెలిపారు.
'ఒక చెట్టుకు, మనిషికి మధ్య ఉన్న అనుబంధంతో ఈ సినిమా ఉంటుంది. సుకృతి నటన ఈ సినిమాలో ప్రధాన ఆకర్షణ' అని దర్శకురాలు పద్మావతి చెప్పారు. సుకృతి మాట్లాడుతూ, 'ఈ సినిమాను ఎంతో కంఫర్టబుల్‌గా చేశాను. దర్శకురాలు పద్మ నా మీద ఎంతో నమ్మకం పెట్టుకుంది. ఆమె కోసమే నా హండ్రెడ్ పర్సెంట్ ఎఫర్ట్ పెట్టాను' అని అన్నారు.

# బోల్డ్ కన్నన్



విజయ్ సేతుపతి

విజయ్ సేతుపతి లీడ్ రోల్ నటిస్తున్న 'ACE' చిత్రానికి సంబంధించి స్పెషల్ గ్లింప్స్ విడుదలైంది. అరుముగకుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రుక్మిణి వసంత్, యోగి బాబు, బి.ఎస్. అవినాష్, దివ్య పిళ్లై, బబ్లు, రాజ్ కుమార్ కీలక పాత్రల్లో నటించారు.
కరణ్ భగత్ రౌత్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ, జస్టిన్ ప్రభాకరన్ పవర్ ఫుల్ మ్యూజిక్ తో ఇదొక పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని గ్లింప్స్ చెప్పకనే చెప్పింది. 7సీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. సినిమా టైటిల్ టీజర్ విడుదలైన వెంటనే సంచలనం సృష్టించింది. మిలియన్ల వ్యూస్ సంపాదించి రికార్డులు సృష్టించింది. ఇప్పుడు విజయ్ సేతుపతి పుట్టినరోజు సందర్భంగా టీమ్ ఈ ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఇది అభిమానులలో మరింత ఉత్సాహాన్ని పెంచడమే కాకుండా భారీ అంచనాలనూ పెంచింది. ఈ గ్లింప్స్‌లో విజయ్ సేతుపతి 'బోల్డ్ కన్నన్'గా అలరిస్తున్నారు. "విజయ్ సేతుపతి 'బోల్డ్ కన్నన్' పాత్రను పోషించడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. తన విలక్షణమైన నటనా ప్రతిభతో ప్రేక్షకుల హృదయాలను దోచుకోవడమే కాకుండా చైనాలోనూ భారీ అభిమానులను సంపాదించుకున్నారు అని చిత్ర యూనిట్ తెలిపింది.



పవన్ కళ్యాణ్

# 'వీరమల్లు మాట చెప్తే వినాలి'..

పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్'. నిర్మాత ఎ.ఎం.రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్‌రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి 'మాట వినాలి' అంటూ సాగే మొదటి గీతాన్ని నిర్మాతలు రిలీజ్ చేశారు. ఈ పాటను స్వయంగా పవన్ కళ్యాణ్ ఆలపించడం విశేషం.
సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేసే 'మాట వినాలి' లిరికల్ వీడియోతో 'హరి హర వీర మల్లు' సంగీత ప్రయాణం మొదలైంది. 'వినాలి, వీరమల్లు మాట చెప్తే వినాలి' అంటూ తెలంగాణ మాండలికంలో పవన్ కళ్యాణ్ చెప్పే హృద్యమైన పంక్తులతో పాట ప్రారంభమైన తీరు అమోఘం. అందరూ పాడుకునేలా అర్థవంతమైన పంక్తులు, శక్తివంతమైన జానపద బీట్‌లతో 'మాట వినాలి' గీతం మనోహరంగా ఉంది. పెంచల్ దాస్ అందించిన సాహిత్యం లోతైన భావాన్ని కలిగి ఉంది. మంచి మాటలను వినడం, వాటి నుండి వచ్చే జ్ఞానం ప్రాముఖ్యతను తెలియజేస్తూ అద్భుతమైన సందేశంతో ఈ పాట సాహిత్యం నడిచింది. ప్రతి వాక్యం విలువైన జీవిత పాఠాలను అందిస్తుంది. జీవితంలో సానుకూలత, ధర్మాన్ని స్వీకరించడానికి శ్రోతలను ప్రోత్సహిస్తుంది. ఇక పవన్ కళ్యాణ్ గ్రేస్ ఫుల్ డ్యాన్స్‌లు పాట విడుదలైన కొద్ది నిమిషాల్లోనే సామాజిక మాధ్యమాల్లో సంచలనంగా మారాయి. ఎం.ఎం. కీరవాణి స్వరపరిచిన ఈ మనోహరమైన, ఆకర్షణీయమైన గీతం సంగీత ప్రియుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకునేలా ఉంది. ఈ చిత్రానికి జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ తుది దశలో ఉంది. మార్చి 28న విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.

అటవీ నేపథ్యంలో చిత్రీకరించిన ఈ పాట విజువల్స్ ఆకట్టుకున్నాయి. ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ఐదు భాషల్లో అలరించనుంది. ఈ క్రమంలో మొదటి గీతాన్ని తెలుగులో 'మాట వినాలి', తమిళంలో 'కెక్కనుం గురువే', మలయాళంలో 'కేల్‌క్కనం గురువే', కన్నడలో 'మాతు కేలయ్యా', హిందీలో 'బాత్ నీరాలి'గా విడుదల చేశారు. కీరవాణి అద్భుతమైన స్వరకల్పనకు తెలుగులో పెంచల్ దాస్, తమిళంలో పి.ఎ. విజయ్, మలయాళంలో మంకొంబు గోపాలకృష్ణన్, కన్నడలో ఆజాద్ వరదరాజ్, హిందీలో అబ్బాస్ టైరేవాలా సాహిత్యం అందించారు.

# ఊహించిన దాని కంటే..



వెంకటేష్, అనిల్ రావిపూడి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కాంబోలో రూపొందిన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'.
దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మించారు.
ఈనెల 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అందరినీ అద్భుతంగా అలరించి, హౌస్‌ఫుల్ కలెక్షన్స్‌తో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. అలాగే సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ పొంగల్ బ్లాక్ బస్టర్ జాతర సెలబ్రేషన్స్‌ని గ్రాండ్‌గా నిర్వహించారు.
వెంకటేష్ మాట్లాడుతూ, 'కష్టపడి పని చేస్తే ఫలితం వస్తుందని నా నమ్మకం. ఆ నమ్మకాన్ని ఈ విజయం మరోసారి రుజువు చేసింది. ఇది మా విజయమే కాదు ఇంత గొప్పగా సపోర్ట్ చేసిన ప్రేక్షకులు, అభిమానులది కూడా. ప్రేక్షకులు ఈ విజయాన్ని కోరుకున్నారు. ఇది ప్రేక్షకుల విజయం. ప్రేక్షకులు కోరుకుంటే ఆ ఎనర్జీ వస్తుంది. అనిల్ స్క్రిప్ట్ చెప్పినప్పుడే ఆ ఎనర్జీ వచ్చింది. ఆడియన్స్ పాజిటివ్ వైబ్స్‌తో సినిమా చూశారు. ఫిల్మ్ ఇండస్ట్రీలోని అందరూ ఫోన్ చేసి మనస్ఫూర్తిగా సినిమాని అభినందిస్తున్నారు. సినిమాని ఫ్యామిలీ అందరితో కలిసి చూడటం చాలా ఆనందంగా ఉంది. మహేష్ బాబు తనకి సినిమా చాలా నచ్చి, ట్వీట్ చేశారు' అని తెలిపారు.
'మేము ఊహించిన దాని కంటే సినిమాని ఎక్కువ స్థాయికి తీసుకెళ్ళిన ప్రేక్షకులకు నా పాదాభివందనాలు. ఇప్పటి వరకూ నేను తీసిన ఎనిమిది సినిమాలు.. ఒక్కొక్క సినిమా ఒక్కో జర్నీ. ఇందులో లాస్ట్ ఐదు సినిమాలు కంటిన్యూగా వందకోట్ల గ్రాసర్స్. లాస్ట్ ఐదు సినిమాలు యూఎస్‌లో వన్ మిలియన్ గ్రాసర్స్. ఒక దర్శకుడిగా ఆడియన్స్‌కి ఎంత థాంక్ ఫుల్‌గా ఉండాలో అర్థం కావడం లేదు' అని డైరెక్టర్ అనిల్ రావిపూడి చెప్పారు. నిర్మాత శిరీష్ మాట్లాడుతూ,'ఇంత పెద్ద విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకులు థ్యాంక్స్. ఈ సినిమా మా ప్రాబ్లమ్స్ అన్నీ తీరుస్తుందనే అనిల్ షూటింగ్‌లో చెప్పేవారు. ఆయన మాట నిజమైంది' అని తెలిపారు. 'ఈ సినిమా మేము ఊహించని మహా అద్భుతం. ఇది మాకు బ్లాక్ బస్టర్ పొంగల్. ఈ సంక్రాంతిని మర్చిపోలేం' అని నిర్మాత దిల్ రాజు చెప్పారు.



విశ్వక్‌సేన్

# 'లైలా..' సర్‌ప్రైజ్ చేస్తే..?

విశ్వక్‌సేన్ నటిస్తున్న యూత్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లైలా'. రామ్ నారాయణ్ దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. ఈ మూవీ ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. శుక్రవారం మేకర్స్ 'లైలా ఇచిపాడ్' టీజర్‌ను విడుదల చేశారు.
'ఈ టీజర్ విశ్వక్‌సేన్ పాత్ర డ్యుయాలిటీని ఎగ్జైటింగ్‌గా ప్రజెంట్ చేస్తోంది. ఇందులో ఆయన సోను మోడల్, లైలాగా కనిపించారు. ఇద్దరూ డిఫరెంట్ పర్సనాలిటీస్‌గా ప్రేక్షకులను నవ్వించి ఆశ్చర్యపరుస్తారు. సోను మోడల్ క్యారెక్టర్‌కు సిటీలో ఒక బ్యూటీ పార్లర్ ఉంది. ఆ ప్రాంతంలోని మహిళలతో అతను మాట్లాడటం అక్కడ మగవాళ్ళకి నచ్చదు.
సోను చరిష్మా అతన్ని మరిన్ని ఇబ్బందుల్లోకి నెట్టివేస్తుందనే సమయంలో విధి ఊహించని మలుపు తీసుకుంటుంది. ఇది అతను లైలాగా మారడానికి దారితీస్తుంది.విశ్వక్‌సేన్ రెండు పాత్రల అద్భుతంగా పోషించారు. సోను క్యారెక్టర్‌లో ఎనర్జీ అదిరింది. లైలాగా కట్టిపడేశారు. ఒక్కమాటలో చెప్పాలంటే విశ్వక్‌సేన్ నట విశ్వరూపాన్ని చూడబోతున్నారు. దర్శకుడు రామ్ నారాయణ్ ఫ్రెష్ స్టోరీ టెల్లింగ్ ప్రత్యేకంగా నిలిచింది. రిచర్డ్ ప్రసాద్ ఛాయాగ్రహణం స్టైలిష్ షాట్‌లతో టీజర్ విజువల్ ఎట్రాక్షన్‌ని పెంచుతుంది. లియోన్ జేమ్స్ నేపథ్య సంగీతం ఎనర్జీని పెంచుతుంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మాణ విలువలు గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందిస్తున్నాయి.
స్క్రీన్‌ప్లేను వాసుదేవ మూర్తి రూపొందించగా, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్ పనిచేస్తున్నారు. టీజర్ ఎగ్జైట్‌మెంట్‌ని క్రియేట్ చేయడంతో పాటు, క్యూరియాసిటీని పెంచింది. ఆకాంక్ష శర్మ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం రొమాన్స్, యాక్షన్, కామెడీ పర్ఫెక్ట్ బ్లెండ్‌గా ఉంటుంది' అని చిత్ర యూనిట్ పేర్కొంది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

## టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా లక్ష్మణ్‌నాయక్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ (టీఎస్‌టీటీఎఫ్) రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఎన్నికల అధికారులుగా భూక్య శంకర్ నాయక్, మాలోత్ బిచ్చు నాయక్, కపిల్ కుమార్, జాదవ్ చంద్రకాంత్ వ్యవహరించారు. టీఎస్‌టీటీఎఫ్ నూతన అధ్యక్షులుగా ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా రాథోడ్ గణేష్ ఏగ్రీవంగా ఎన్నికయ్యారు. గిరిజన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.

## ఉద్యోగ విరమణ వయస్సు పెంపు సరికాదు : బీసీటీఏ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల విరమణ వయస్సును పెంచాలని ప్రభుత్వం ఆలోచన చేయడం సరైంది కాదని బీసీటీఏ తెలిపింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె కృష్ణుడు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగ విరమణ వయస్సును పెంచాలనుకోవడం సమంజసం కాదని తెలిపారు. ఈ నిర్ణయం అమల్లోకి తెస్తే నిరుద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ వయస్సును గత ప్రభుత్వం 58 నుంచి 61 ఏండ్లకు పెంచిందని వివరించారు. అవసరమైతే ఉద్యోగ విరమణ వయస్సును మళ్లీ 58 ఏండ్లకు కుదించాలని డిమాండ్ చేశారు. 61 ఏండ్ల నుంచి మళ్లీ పెంచితే ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువకులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. వారికి ఉద్యోగావకాశాలకు కోత పడుతుందని వివరించారు. మరోవైపు ఉద్యోగ విరమణ వయస్సును పెంచితే వయోభారంతో అనారోగ్య సమస్యలతో సీనియర్ ఉద్యోగులు ప్రజలకు సరిగ్గా సేవలు అందించలేరని తెలిపారు. ఏటా ఉద్యోగ విరమణ ద్వారా ఖాళీ అయ్యే పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలను కల్పించాలని సూచించారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు తపస్ మద్దతు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శాసనమండలి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న మల్క కొమురయ్య, సి అంజిరెడ్డి, పులి సరోత్తంరెడ్డిలకు తపస్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. శుక్రవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం అధ్యక్షులు హన్మంతరావు,ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏబీఆర్ఎస్ఎం ప్రతినిధులు లక్ష్మణ్‌జీ, విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకట్రావు, రాష్ట్ర పదాధికారులు నరేందర్‌రావు, పాపిరెడ్డి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శులు బండి రమేష్, తెల్కలపల్లి పెంటయ్య, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువు 15

- ఇంటర్ బోర్డు కార్యదర్శి శ్రీదేవసేన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువు ఈనెల 15 వరకు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శ్రీదేవసేన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్‌ను విద్యార్థులకు అందిస్తున్నదని తెలిపారు. జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్ కోసం తాజాగా దరఖాస్తు చేసుకోవడంతోపాటు పునరుద్ధరణ దరఖాస్తులను ఈనెల 15 వరకు సమర్పించేందుకు అవకాశముందని పేర్కొన్నారు. 2024 వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు తాజాగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అంతకుముందు ఉత్తీర్ణులైన వారు దరఖాస్తులను పునరుద్ధరణ చేసుకోవాలని కోరారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలనుకునే విద్యార్థులు http://scholarship.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. ఇన్‌స్టిట్యూట్ నోడల్ అధికారులు (ఐఎన్ఓ) పరిశీలించేందుకు చివరి తేదీ ఈనెల 30 వరకు ఉందని తెలిపారు. టాప్ 20 పర్సెంటైల్ సాధించి తాత్కాలికంగా ఎంపికైన 59,355 మంది విద్యార్థుల జాబితాను tgbie.cgg.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరిచామని వివరించారు. వారిలో జనరల్ అభ్యర్థులు 13,676 మంది, ఓబీసీలు 32,392 మంది, ఎస్సీలు 8,089 మంది, ఎస్టీలు 5,198 మంది ఉన్నారని తెలిపారు.


## కవితకు స్టాలిన్ సంక్రాంతి శుభాకాంక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన కవితకు లేఖ రాశారు. స్టాలిన్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ తిరిగి ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. తమిళనాడు ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆమె కోరుకున్నారు.

# భూ పోరాటాలకు అండగా.. సీపీఐ(ఎం) జెండా..






ఉమ్మడి ఖమ్మంలో పోడుదారులు..
భూ నిర్వాసితుల పక్షాన పోరు
58వేల మందికిపైగా గిరిజనులకు
అటవీ హక్కు పత్రాల సాధన
గ్రీన్‌ఫీల్డ్ హైవే.. వివిధ ప్రాజెక్టుల
భూసేకరణపై ఉద్యమాలు
పరిహారం పెంపు.. అలైన్‌మెంట్ల
మార్పుల్లో క్రియాశీలకం

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

పోడుదారులకు.. భూ నిర్వాసితులకు ఎల్లవేళలా అండగా నిలబడింది సీపీఐ(ఎం). ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గడిచిన మూడేండ్లలో సీపీఐ(ఎం) సాగించిన పోరాటాలు అనేకం విజయవంతం అయ్యాయి. పోడుదారులకు అండగా చేసిన పోరాటం.. గ్రీన్‌ఫీల్డ్ హైవేతో పాటు రైల్వే, నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణపై చేసిన ఉద్యమాలతో చాలా వరకూ సత్ఫలితాలు వచ్చాయి.

ఉమ్మడి ఖమ్మం జిల్లా అంటేనే కమ్యూనిస్టులు.. కమ్యూనిస్టులంటేనే పూర్వ ఖమ్మం జిల్లా అంటారు. పోరాటాలకు పురిటి గడ్డగా నిలిచిన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో మూడేండ్లలో సీపీఐ(ఎం) పోడుదారులు, భూ నిర్వాసితుల పక్షాన అనేక ఉద్యమాలు చేసింది. పోడుదారుల కోసం సాగించిన పోరాటంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 58వేల మంది గిరిజనులకు అటవీ హక్కుపత్రాలు లభించాయి. గ్రీన్‌ఫీల్డ్ హైవే, రైల్వే మూడో లైన్, సీతారామ ప్రాజెక్టు, సీతమ్మసాగర్, జిల్లా మీదుగా వెళ్లే రైల్వేలైన్ల అలైన్‌మెంట్ మార్పులో కీలకంగా వ్యవహరించింది. ఫలితంగా విలువైన, సారవంతమైన భూములు అనేకం రక్షించబడ్డాయి. కొన్ని ప్రాంతాలు అధికంగా నష్టపోయే ప్రమాదం నుంచి బయట పడ్డాయి. నిర్వాసితులకు మెరుగైన పరిహారం లభించింది. ఈ క్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభ సందర్భంగా ప్రత్యేక కథనం..

### పోడు పోరాటం

పోడు రైతుల పొలికేక సభలతో గిరిజనుల్లో సీపీఐ(ఎం) చైతన్యం తీసుకొచ్చింది. కొణిజర్ల, కారేపల్లి మండలాల్లోని గుబ్బగుర్తి, చీమలపాడు మండలాల్లో పొలికేక సభలు నిర్వహించింది. వీటికి 5వేల మందికిపైగా గిరిజనులు కదిలి వచ్చారు. పోడు పట్టాల కోసం 2022 అక్టోబర్‌లో అశ్వారావుపేట-ఆదిలాబాద్ వరకు రోడ్ల దిగ్బంధం చేశారు. కొణిజర్ల, ఏన్కూరు, కారేపల్లి కేంద్రంగా మహా రాస్తారోకో చేపట్టారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మెడలు వంచి ఖమ్మం జిల్లాలో 8వేల మంది గిరిజనులకు పోడు పట్టాలను సాధించడంలో సీపీఐ(ఎం) కీలకంగా వ్యవహరించింది. పెనుబల్లిలో 500 ఎకరాల పోడు భూమిని సాగులోకి తీసుకురావడంలో ఎర్రజెండా పాత్ర ఉంది. కారేపల్లి మండలం ఎర్రబోడులో అధికారులు పోడు భూములను లాక్కొని ప్లాంటేషన్ వేయడాన్ని నిరసిస్తూ ఆందోళనలు చేశారు. సీపీఐ(ఎం) ఆఫీస్‌పై అధికారులు దాడి చేసి రైతులను అరెస్టు చేశారు. ల్యాండ్ పూలింగ్‌లో భాగంగా ప్రజల నుంచి తీసుకున్న 820 ఎకరాల భూములను సీపీఐ(ఎం) కాపాడగలిగింది. 350 గ్రామాల్లో పోరాటాలు నిర్వహించి కూలి రేట్లు పెంచగలిగింది.

### భద్రాద్రి జిల్లాలోనే అత్యధిక పోడు పట్టాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోడు పట్టాల కోసం అనేక ఉద్యమాలు జరిగాయి. రెండుసార్లు జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలకు వేలాది మంది హాజరయ్యారు. పోడు భూములకు ట్రెంచ్ వేయడాన్ని నిరసిస్తూ మండల డీఎఫ్‌వో కార్యాలయాల ముందు ఆందోళనలు చేశారు. పోడు సమస్యలపై జిల్లాలోని 24 కేంద్రాల్లో సీపీఐ(ఎం) నేతలు సర్వేలు నిర్వహించారు. ఫలితంగా రాష్ట్రంలోనే అత్యధికంగా అటవీహక్కు పత్రాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల ఎకరాలు, 1.50 లక్షల మందికి హక్కుపత్రాలు ఇవ్వగా.. దీనిలో భద్రాద్రి జిల్లాలోనే 50,595 మందికి 1.51 లక్షల ఎకరాలకు సంబంధించిన హక్కు పత్రాలు లభించడంలో సీపీఐ(ఎం) కీలక పాత్ర పోషించింది. రాష్ట్రంలోనే అత్యధికంగా 15,971 మందికి 53,353 ఎకరాలకు పినపాక నియోజకవర్గంలో పోడు పట్టాలు ఇప్పించింది.

### భూ నిర్వాసితుల పక్షాన..

నాగపూర్ టూ అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవే, దేవరపల్లి -ఖమ్మం రోడ్డు, మూడో రైల్వేలైన్, సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు పరిహారం ఇప్పించటంలో సీపీఐ(ఎం) పోరాటాలు నిర్వహించింది. అవార్డు సొమ్మును వెంటనే అకౌంట్లలో జమ చేసేలా కృషి చేసింది. కామేపల్లి ఏన్కూరు మండలంలో పరిహారాన్ని రూ.8 లక్షల నుంచి రూ.10.50 లక్షలకు పెంపులో సక్సెస్ అయింది. గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్వాసితుల పక్షాన ఉద్యమాన్ని గ్రామస్థాయి నుంచి నేషనల్ ట్రిబ్యునల్ వరకు తీసుకెళ్లడంలో సీపీఐ(ఎం) సఫలమైంది. ఈ పోరాటంలో భాగంగా 200 మందికి పైగా అరెస్టు అయ్యారు. కేసులు నమోదయ్యాయి. మధిర, రఘునాథపాలెం ప్రజాభిప్రాయ సేకరణ సభలకు హాజరై గ్రీన్‌ఫీల్డ్ హైవే వద్దని కొరవి-కోదాడ రహదారిని నేషనల్ హైవేగా మార్చాలని ఏకగ్రీవ తీర్మానం చేయించారు.

పాలేరు నియోజకవర్గం నుంచి ప్రతిపాదించిన రెండు రైల్వే లైన్‌ల అలైన్‌మెంట్‌ల మార్పుకోసం ఉద్యమించారు. ఖమ్మం రూరల్ మండలం నుంచి అనేక ప్రాజెక్టులకు భూసేకరణ చేసిన దృష్ట్యా రైల్వేలైన్‌ల నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) చేసిన ఈ ప్రయత్నం దాదాపు సఫలమైంది. రఘునాథపాలెం మండలం కుక్కలగుట్ట గిరిజనుల తరఫున పోరాడి వారికి చెందిన 300 ఎకరాల భూములను కాపాడటంలో సీపీఐ(ఎం) కీలకంగా వ్యవహరించింది.

### భూసమస్యలపై ప్రధాన ఉద్యమాలు



భూ సమస్యలపై పోరాటాలు నిర్వహించాం. పోడుభూములకు పట్టాలిప్పించడంలో క్రియాశీలకంగా వ్యవహరించాం. వివిధ ప్రాజెక్టుల నిర్వాసితుల పరిహారం పెంపులోనూ సీపీఐ(ఎం) పోరాటాలు ఫలించాయి. గిరిజనులకు పోడు పట్టాలిచ్చిన నాటి ప్రభుత్వం.. మూడు తరాలుగా ఉంటున్న గిరిజనేతరుల నుంచి భూములు లాక్కునేందుకు ప్రయత్నించింది. దీనిని తీవ్రంగా వ్యతిరేకించి పోరాటాలు నిర్వహించటంతో సత్ఫలితాన్ని ఇచ్చింది. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, పంట నష్టపరిహారాలు ఇప్పించడంలోనూ ప్రధాన భూమిక పోషించాం.

-నున్నా నాగేశ్వరరావు, సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి

## ప్రజలను, దేవుళ్లను మోసగించిన సీఎం రేవంత్ రెడ్డి

- బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బోగస్ హామీలతో రాష్ట్ర ప్రజలతో పాటు ఆయా దేవుళ్లను సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, గెల్లు శ్రీనివాస్ యాదవ్ , మన్నె గోవర్ధన్ రెడ్డి , రాంబాబు యాదవ్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎగవేతలు, కోతలు తప్ప కాంగ్రెస్ చేసిందేమి లేదని కొట్టిపారేశారు. రాష్ట్రంలో హామీలు అమలు చేయని సీఎం ఢిల్లీలో హామీల అమలు బాధ్యత తీసుకుంటాననటం దిగజారుడుతనమని ఎద్దేవా చేశారు. జనవరి 26 నుంచి అమలు చేస్తానంటూ ఆ రోజును కూడా అపవిత్రం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యానికి బోనస్ అని గద్దెనెక్కి సన్నాలకే పరిమితం చేశారనీ, ఆ బోనస్ ఎత్తివేతలో భాగంగా 55 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని రిపోర్ట్ ఉన్నా...20 లక్షల టన్నులనే కొనుగోలు చేశారని ఆరోపించారు. 50 శాతం మందికి కూడా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. రైతుభరోసా రూ.17,500కు బదులుగా రూ.6 వేలు ఇస్తామంటూ కాంగ్రెస్ సర్కారు తప్పించుకుంటున్నదని తెలిపారు. స్థానిక ఎన్నికల కోసం గ్రామాల్లో పర్యటిస్తే ప్రజలు నిలదీస్తారనే భయంతోనే బోగస్ ప్రకటన చేశారని తెలిపారు. ప్రతి వ్యవసాయ కూలీకి రూ.12 వేలు అని అధికారంలోకి వచ్చాక, జాబ్ కార్డు కలిగి, 20 రోజులు పని చేసిన వారికే అంటూ కొర్రీలు పెడుతున్నారని చెప్పారు. వరంగల్ జిల్లాలో 11 గ్రామాల్లో సర్వే చేస్తే 5 వేల మందికి జాబ్ కార్డులున్నాయనీ, వారిలో భూమి లేని కుటుంబాలు 780 అయితే, 20 రోజుల పని దినాలు పూర్తి చేసిన వారి సంఖ్య 331 (5.6 శాతం మాత్రమే) ఉన్నారని తెలిపారు. ఈ లెక్కన ఒక్క వరంగల్ జిల్లాలోనే 3,27,700 మంది కూలీలకు సాయాన్ని ఎగనామం పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మోసానికి వ్యతిరేకంగా కార్మిక విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలకు కార్యాచరణ ప్రకటించనున్నట్టు తెలిపారు. తెల్ల రేషన్ కార్డుల కోసం 18 లక్షల దరఖాస్తులు వస్తే కాంగ్రెస్ తెచ్చిన నిబంధనలతో 3 నుంచి 4 లక్షల మందికే రేషన్ కార్డులు దక్కనున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

## అలహాబాద్ హైకోర్టు సిట్టింగ్ జడ్జిపై ఎఫ్ఐఆర్ నమోదు

- చీఫ్ జస్టిస్‌కు సీనియర్ న్యాయవాదుల లేఖ

న్యూఢిల్లీ : అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి శేఖర్ కుమార్ యాదవ్ చేసిన మతోన్మాద వ్యాఖ్యలను సుమోటోగా పరిగణనలోకి తీసుకుని ఆయనపై ఎఫ్ఐఆర్ దాఖలు చేయాల్సిందిగా సిబిఐని ఆదేశించాలని సీనియర్ న్యాయవాదులు భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నాకు శుక్రవారం లేఖ రాశారు. గత నెల 8వ తేదీన విశ్వ హిందూ పరిషత్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సుప్రీం కోర్టు సెక్రటరీ జనరల్‌కు పిటిషన్‌ను, ఇతర సీనియర్ న్యాయమూర్తులకు పిటిషన్ కాపీలను అందచేశారు. రెండు మతాల మధ్య వున్న తీవ్రమైన తేడాలను ఎత్తిచూపుతూ ఆయన వ్యాఖ్యలు చేశారని వారు ఆ లేఖలో పేర్కొన్నారు. న్యాయపరమైన నిష్పాక్షికతను గాలికి వదిలి విచ్ఛిన్నకరమైన రీతిలో దారుణంగా వ్యాఖ్యలు చేశారని వారు పేర్కొన్నారు. తాను ఒకమతానికి చెందిన వాడినని చెప్పుకుంటూ మరో మతాన్ని అప్రతిష్టకరమైన రీతిలో చూపించేందుకు ప్రయత్నించారని వారు ఆ లేఖలో తెలిపారు.

## మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలి

- ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్‌రెడ్డికి పీఎంటీఏటీఎస్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలను చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని పీఎంటీఏటీఎస్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్‌రెడ్డిని శుక్రవారం హైదరాబాద్‌లో పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డితో కలిసి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తరాల జగదీశ్ వినతిపత్రం సమర్పించారు. 010 పద్దు కింద వేతనాలు చెల్లించే దస్త్రాన్ని త్వరితగతిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదించేలా చూడాలని కోరారు. మోడల్ స్కూళ్లను పాఠశాల విద్యాశాఖ సంచాలకుల కార్యాలయంలో విలీనం చేయాలని తెలిపారు. ఒకే నోటిఫికేషన్ కింద ఎన్నికై రెండో దశలో నియామకమైన మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు మొదటి దశ వారితో సమానంగా నోషనల్ సర్వీస్, నోషనల్ ఇంక్రిమెంట్ వర్తింపజేయాలని సూచించారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్డులను మంజూరు చేయాలని పేర్కొన్నారు. మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలను కల్పించాలని తెలిపారు. సీపీఎస్ ఉద్యోగులు మరణిస్తే డెత్ గ్రాట్యుటీ, కుటుంబ పెన్షన్ వెంటనే అందించాలని వివరించారు. పదోన్నతులు వెంటనే చేపట్టాలని తెలిపారు. పెండింగ్ బకాయిలను చెల్లించాలని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేలా కచ్చితంగా న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు.

## కె.ఎల్.యూనివర్సిటీ మొదటి విడత ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కె.ఎల్.యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్‌లలో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి జాతీయ స్థాయిలో నిర్వహించిన మొదటి విడత ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. యూనివర్సిటీ ఉప కులపతి డాక్టర్ పార్థసారథి వర్మ గురువారం విజయవాడలోని యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆన్‌లైన్ ద్వారా ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో జాతీయ స్థాయిలో నిర్వహించిన మొదటి విడత పరీక్షలో లక్ష మంది విద్యార్థులు హాజరయ్యారని చెప్పారు. ఇందులో 80 శాతం మంది విద్యార్థులు అర్హత పొందారని తెలిపారు. ఫలితాలను యూనివర్సిటీ వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చునీ, అలాగే విద్యార్థులకు కూడా నేరుగా పంపిస్తామని చెప్పారు. కె.ఎల్.ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలో వచ్చిన ర్యాంకులు, ఇంటర్ మార్కుల ఆధారంగా విద్యార్థులకు స్కాలర్‌షిప్ ద్వారా ఫీజులో మినహాయింపు ఇవ్వనున్నట్టు వివరించారు. ఇంజినీరింగ్ కోర్సుల్లో చేరాలనుకునే మెరిట్ విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్స్ ఎంతో ఉపయోగపడతాయని స్పష్టం చేశారు. రెండో విడుత ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షను ఫిబ్రవరి 7 నుంచి 9 వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించిన విధంగానే డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్, సైన్స్ కోర్సుల అడ్మిషన్స్ కోసం కూడా జాతీయ స్థాయిలో మెరిట్ ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్టు చెప్పారు. అలాగే ఇంజినీరింగ్ మొదటి విడత ప్రవేశ పరీక్షలో మెరుగైన ర్యాంకు పొందలేని విద్యార్థులు రెండవ విడత నిర్వహించే ప్రవేశ పరీక్ష రాసుకోవచ్చని చెప్పారు. ఈ సమావేశంలో కన్వీనర్ డాక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు. ప్రవేశ పరీక్షల ఫలితాలు, పూర్తి వివరాల కోసం www.kluniversity.in ద్వారా లేక 96482 29999 నెంబర్ ద్వారా తెలుసుకోవచ్చు.

# సర్కార్, యూబీ యాజమాన్యం నిర్లక్ష్యం

## మూత పడుతున్న కంపెనీలు.. రోడ్డున పడుతున్న కార్మికులు

బకాయిలు చెల్లించని సర్కార్..
ధరలు పెంచాలని యూబీ డిమాండ్
అక్రమంగా లేఆఫ్ ప్రకటించిన
కంపెనీ యాజమాన్యం
1947 పారిశ్రామిక వివాదాల
చట్ట ఉల్లంఘన
వేలాది మందికి ప్రత్యక్ష, పరోక్షంగా
ఉపాధి అవకాశాలు బంద్
లోపాయికారి లావాదేవీలు
కుదరకపోవడమే అసలు కారణం
పరిశ్రమలో ఉత్పత్తిని ప్రారంభించాలి:
సీఐటీయూ

రాష్ట్ర ప్రభుత్వం, యూబీ కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల పరిశ్రమలు మూతపడుతున్నాయి. ఫలితంగా వేలాది మంది కార్మికులు రోడ్డున పడుతున్నారు. ప్రభుత్వం బీర్ల కంపెనీలకు వందల కోట్ల బకాయిలు చెల్లించకపోవడంతో యూబీ కంపెనీ బీర్ల సరఫరాను నిలిపేస్తామని ప్రకటించింది. ధరలు పెంచి బకాయిలు విడుదల చేయకపోతే తెలంగాణలో సరఫరా చేయబోమని చెప్పడమే కాకుండా కంపెనీలను మూసేసి కార్మికుల్ని బయటికి నెడుతోంది. యూబీ కంపెనీ, రాష్ట్ర ప్రభుత్వం మధ్య లోపాయికారి లావాదేవీలు కుదరకపోవడంతోనే ప్రత్యామ్నాయ కంపెనీలను ప్రోత్సహించాలని చూస్తున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే అదనుగా భావించిన యూబీ కంపెనీ కార్మిక చట్టాలను ఉల్లంఘించి అక్రమ లేఆఫ్ ప్రకటించింది.



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కింగ్ ఫిషర్ బ్రాండ్ బీర్లను తయారు చేసే యునైటెడ్ బ్రూవరీస్(యూబీ) కంపెనీ బీర్ల తయారీలో రారాజు. రాష్ట్రంలోని మార్కెట్‌లో 72 శాతం యూబీ తయారు చేసే బ్రాండ్ల బీర్లే అమ్ముడుపోతున్నాయి. యూబీ బీర్ల తయారీ కంపెనీలు సంగారెడ్డి జిల్లా కొండాపూర్, సంగారెడ్డి ప్రాంతాల్లో ఉన్నాయి. బీర్ల తయారీలో పెద్ద కంపెనీగా ఉన్న యూబీ కొంత కాలంగా ధరలు పెంచాలని కోరుతూ వస్తోంది. యూబీ కంపెనీ తయారు చేసిన బీర్లను తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్(టీజీబీసీఎల్)కు సరఫరా చేస్తోంది. కేస్‌కు రూ.289 చొప్పున తయారుదారులకు చెల్లిస్తారు. బేసిక్ ధరను పెంచాలని డిమాండ్ చేస్తూ యూబీ కంపెనీ సెక్రటరీ నిఖిల్ మల్హానీ ఇటీవలే ఎన్ఎస్ఈ(నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్), బీఎస్ఈ (బాంబే స్టాక్ ఎక్ఛేంజ్)కు సమాచారమిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం యూబీ కంపెనీ కోరిన విధంగా ధరల్ని పెంచడం వీలుకాదని తేల్చి చెప్పడంతో బీర్ల సరఫరాను నిలిపివేస్తున్నట్టు కంపెనీ ప్రకటించిన విషయం తెలిసిందే.

### ధరల పెంపు.. బకాయిల పంచాయితీ

రాష్ట్ర ప్రభుత్వం వర్సెస్ యూబీ కంపెనీ మధ్య బేరసారాలు కుదరకపోవడంతో వివాదం ముదిరిపోయినట్టు చెబుతున్నారు. 2019, 2020 నుంచి యూబీ కంపెనీ సరఫరా చేస్తున్న బీర్ల బేసిక్ ధరల్ని పెంచాలని కంపెనీ కోరుతూ వస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అందుకు అంగీకరించడం లేదు. ఈ ప్రభుత్వం కూడా ధరల్ని పెంచడం వీలుకాదని తేల్చింది. ఒక్కో బీరుకు 33.1 శాతం పెంచాలని కంపెనీ డిమాండ్ చేస్తోంది. ఆ ప్రకారం ధరలు పెంచితే ప్రస్తుత బీరు ధర రూ.150 నుంచి రూ.250 వరకు పెరిగే ప్రమాదముందని సర్కార్ ఆందోళన చెందుతోంది. మార్కెట్‌లో అత్యధికంగా తాగే బీరు కావడం వల్ల ధరలు పెంచితే ప్రజలపై భారాలు పడతాయని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పడం ద్వారా ధరల పెంపు ప్రక్రియ జరగదని తేల్చారు. అదే విధంగా 2023 అక్టోబర్ నుంచి యూబీ కంపెనీకి రావాల్సిన రూ.900 కోట్ల బకాయిలు కూడా పెండింగ్‌లో ఉన్నట్టు కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. పాత బకాయిల చెల్లింపు, ధరల పెంపు రెండు విషయాల్లోనూ రాష్ట్ర ప్రభుత్వం, యూబీ కంపెనీ యాజమాన్యం మధ్య పెద్ద మొత్తంలో తేడాలొచ్చినట్టు విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వం ఆశించినదేదో కంపెనీ యాజమాన్యం నెరవేర్చకపోవడంతో వచ్చిన తేడా వల్లనే ఈ వివాదం అపరిష్కృతంగా ఉండిపోయినట్టు చెబుతున్నారు.


### అప్రజాస్వామికంగా కంపెనీ లే ఆఫ్

యూబీ కంపెనీ యాజమాన్యం అప్రజాస్వామికంగా లే ఆఫ్ ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించలేదని, ధరలు పెంచలేదనే సాకులు చెప్పి కంపెనీ మూసేసింది. ఈ నెల 8న సంగారెడ్డి జిల్లాలోని కొండాపూర్ మండలంలోని కొత్లాపూర్ ప్లాంట్‌ను లేఆఫ్ ప్రకటించింది. 1947 పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారం 100 మంది కార్మికులు పనిచేసే కంపెనీలో లేఆఫ్ ప్రకటించాలంటే ముందస్తుగా ప్రభుత్వం నుంచి అనుమతి పొందాల్సి ఉంది. యూబీ మాత్రం ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి పొందకుండానే నేరుగా లేఆఫ్ ప్రకటించింది.

### రోడ్డున పడ్డ కార్మిక కుటుంబాలు

యూబీ కంపెనీ లేఆఫ్ ప్రకటించి బీర్ల తయారీని నిలిపివేయడం వల్ల వేలాది మంది కార్మికుల కుటుంబాలు వీధినపడ్డాయి. పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులతో పాటు ప్యాకింగ్, క్లీనింగ్, డ్రైవర్స్, లోడింగ్, ట్రాన్స్‌పోర్ట్ ఇతర పనుల ద్వారా ఉపాధి పొందుతున్న మూడు, నాలుగు వేల మంది కార్మికులు ఉపాధిని కోల్పోవాల్సి వచ్చింది. పర్మినెంట్ కార్మికుల ఉద్యోగ భద్రతకు ప్రమాదమేర్పడింది. కాంట్రాక్టు కార్మికులు పూర్తిగా పని కోల్పోయి వీధిన పడాల్సి వచ్చింది. ఉత్పత్తిని పూర్తిగా నిలిపివేస్తూ లేఆఫ్ ప్రకటించడం వల్ల యూబీ కంపెనీలో వివిధ పనులు చేస్తున్న కార్మికులు, ఉద్యోగులను ఉన్నట్లుండి బయటికి నెట్టిన యూబీ యాజమాన్యం తీరును కార్మికులు పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తున్నారు.

### అక్రమ లేఆఫ్‌ను రద్దు చేయాలి



యూబీ కంపెనీ అక్రమంగా ప్రకటించిన లేఆఫ్‌ను వెంటనే రద్దు చేయాలి. ఉన్నట్లుండి లేఆఫ్ ప్రకటించడంతో ఎన్నో ఏండ్లుగా పనిచేస్తున్న పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులు ఉపాధిని కోల్పోవాల్సి వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించి యూబీ కంపెనీ ఉత్పత్తిని కొనసాగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం, యూబీ కంపెనీల దోబూచులాటల మధ్య కార్మికుల జీవితాలు దెబ్బతినే ప్రమాదముంది. లేఆఫ్‌ను రద్దు చేసి యూబీ కార్మికులకు పని కల్పించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించాం. కంపెనీ దిగిరాకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.

## బిజినెస్

### ఆటోమొబైల్ రంగంలో విస్తృతావకాశాలు

- ఆటో ఎక్స్‌పోలో ప్రధానీ మోడీ
- 100 ఆవిష్కరణలు



**న్యూఢిల్లీ :** దేశంలోనే అతిపెద్ద వాహన ప్రదర్శన అయినా భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో రెండో ఎడిషన్ సంబరంగా ప్రారంభమైంది. న్యూఢిల్లీలోని భారత మండపం, ద్వారకలోని యశోభూమి, గ్రేటర్ నోయిడాలోని ఢిల్లీ అండ్ ఇండియా ఎక్స్‌పో సెంటర్ అండ్ మార్ట్‌ల్లో సమాంతరంగా ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నారు. భారత మండపంలోని ఎక్స్‌పోను శనివారం కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, హెచ్‌డి కుమారస్వామి, జితన్ రామ్ మంఝీ, మనోహర్ లాల్, పియూష్ గోయల్, హర్దీప్ సింగ్ పూరితో కలిసి ప్రధాని నరేంద్ర మోడీ లాంచనంగా ప్రారంభించారు. జనవరి 22వ తేది వరకు జరగనున్న ఈ ప్రదర్శనలో వివిధ కంపెనీలు దాదాపు 100 కొత్త కార్లను ఆవిష్కరించనున్నాయి. వాహన తయారీదారుల నుంచి ఆటోమొబైల్ విడిభాగాలు, ఎలక్ట్రానిక్ విడిభాగాలు, టైర్లు, ఇంధన స్టోరేజీ వ్యవస్థల తయారీదారులు, ఆటోమొబైల్ సాఫ్ట్‌వేర్ కంపెనీలు, మెటీరియల్ రీసైక్లింగ్ చేసే సంస్థల వరకు ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నాయి.

ఇటీవల మరణించిన టాటా సన్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా, సుజుకి మోటార్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ ఒసము సుజుకి భారత ఆటోమొబైల్ రంగానికి విశేష సేవలను అందించారని ప్రధానీ గుర్తు చేసుకున్నారు. దేశంలో ఈ రంగం వృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. దేశంలో పెరుగుతున్న మధ్యతరగతి, పట్టణీకరణ వేగవంతం, మౌలిక వసతుల అభివృద్ధి, మేక్ ఇన్ ఇండియా వాహనాలు ప్రధానంగా ఆటో రంగ వృద్ధికి మద్దతును ఇవ్వనున్నాయన్నారు. గతేడాది కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారులు, మౌలిక వసతుల కోసం రూ.11లక్షల కోట్ల వ్యయం చేసిందన్నారు. 5,100 జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు పాల్గొంటాయని అంచనా. ఈ ప్రదర్శనను భారత్ సహా ప్రపంచ దేశాలకు చెందిన 5 లక్షల మంది సందర్శించే అవకాశం ఉంది. పరికరాల ప్రదర్శనలో 60 కొత్త ఉత్పత్తుల ఆవిష్కరణలు జరగనున్నాయి.

### టాటా మోటార్స్ కొత్త మోడళ్ల ఆవిష్కరణ




భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో టాటా మోటార్స్ పలు కొత్త మోడళ్లను ప్రదర్శించింది. వీటిలో హారియర్ ఇవి, అవిన్య ఎక్స్ కాన్సెప్ట్, న్యూ సియోర వాహనాలున్నాయి. కొత్త ఎస్‌యువి సియోరా ఐసిఇ కంబ్యూషన్ ఇంజిన్, ఎలక్ట్రిక్ వర్షన్‌లోనూ రానుందని ఆ కంపెనీ తెలిపింది. వీటి ఆవిష్కరణకు టాటా సన్స్ చంద్రశేఖరన్ హాజరయ్యారు. టాటా హరియర్ ఇవి తొలి మిడ్ సైజ్ ఎలక్ట్రిక్ ఎస్‌యువి అని ఆ కంపెనీ తెలిపింది. అవిన్యా ఎక్స్ కాన్సెప్ట్ ప్రీమియం ఇవి మోడల్ అని తెలిపింది. ఇది 2026 నుంచి అందుబాటులోకి రానుందని ఆ కంపెనీ తెలిపింది.

### మారుతీ సుజుకీ నుంచి ఇ-విటారా




మారుతీ సుజుకీ తన తొలి విద్యుత్ కారు ఇ-విటారాను ప్రదర్శించింది. ఈ కారును 100కు పైగా దేశాలకు ఎగుమతి చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు సుజుకీ మోటార్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ తోషిహిరో సుజుకి వెల్లడించారు. అతిపెద్ద బ్యాటరీ వేరియంట్ 500 కిలోమీటర్లకు పైగా రేంజ్ ఇస్తుందని ఆ కంపెనీ తెలిపింది. మరికొన్ని నెలల్లోనే గుజరాత్ ప్లాంట్‌లో ఇ-విటారా ఉత్పత్తిని ప్రారంభించనున్నట్లు తోషిహిరో సుజుకీ వెల్లడించారు.

### హ్యుందాయ్ క్రెటా ఇవి విడుదల..



హ్యుందాయ్ మోటార్ ఇండియా తన క్రెటా విద్యుత్ కారును విడుదల చేసింది. దీని ఎక్స్‌షోరూం ధరల శ్రేణీ రూ.17.99-23.29 లక్షలుగా నిర్ణయించినట్లు హెచ్ఎంఐఎల్ ఎండి ఉన్సో కిమ్ తెలిపారు. హ్యుందాయ్ పాపులర్ కార్లలో క్రెటా ఒక్కటి. కొత్త కారు సింగిల్ ఛార్జ్‌తో 390 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది.

### బిఎండబ్ల్యు నుంచి కొత్త ఇవి




ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ కంపెనీ బిఎండబ్ల్యు కొత్తగా ఎస్‌యువిలో బిఎండబ్ల్యు ఎక్స్1 ఇవిని ఆవిష్కరించింది. దేశంలో తయారు చేసిన తమ తొలి విద్యుత్ వాహనమని బిఎండబ్ల్యు గ్రూప్ ఇండియా సిఇఒ విక్రమ్ పాహ్ తెలిపారు. దీని ప్రారంభ ధరను రూ.49,00,000 లక్షలుగా నిర్ణయించింది.

### కొత్త ద్విచక్ర వాహనాలు..

హోండా మోటార్‌సైకిల్ కంపెనీ గతేడాది ఆవిష్కరించిన కొత్త 'యాక్టివా ఇ' ధరలను తాజాగా ప్రకటించింది. రూ.1.17 లక్షల నుంచి రూ. 1.52 లక్షల మధ్య నిర్ణయించింది. ఇది ఒక సింగిల్ ఛార్జితో 102 కిమీ రేంజ్ అందిస్తుందని సమాచారం. మరో మోడల్ హోండా క్యూసి1ను కూడా ప్రదర్శించింది. ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ.90,000గా ఉంది. టివిఎస్ అపాచీ ఆర్‌టిఎక్స్ 300ను విడుదల చేసింది. 299 సిసితో తెస్తోన్న ఇది ఆ బ్రాండ్ తొలి అడ్వెంచర్ బైక్. టివిఎస్ తన జూపిటర్ సిఎన్‌జిని ప్రదర్శించింది. దీని ధర రూ. 1 లక్ష నుంచి రూ. 1.10 లక్షల మధ్య ఉండొచ్చని అంచనా.

# లేని భూమి కోసం 65 ఏండ్లకుపైగా న్యాయ పోరాటం

**ఆస్మాన్ జాహి పైగా భూములపై పిటిషన్లు మూసేసిన హైకోర్టు | 1958 నుంచి జరుగుతున్న లిటిగేషన్‌కు తెర**

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

క్షేత్ర స్థాయిలో లేని భూమి కోసం ఆస్మాన్ జాహి పైగా వారసులు, వారి నుంచి భూమిని కొనుగోలు చేసిన వారు గత 66 ఏండ్లుగా న్యాయపోరాటంపై హైకోర్టు తీర్పు వెలువరించింది. రాజీ విధానంలో భాగస్వామ్య పరిష్కారం చేసుకోవాలనే నిర్ణయానికి కక్షిదారులు వచ్చినప్పటికీ అసలు అక్కడ భూమే లేదని హైకోర్టు వెల్లడించింది. భూమే లేనప్పుడు భాగస్వామ్య పరిష్కారమనే అంశమే ఉత్పన్నం కాబోదని తేల్చి చెప్పింది. 25 గ్రామాల్లో భౌతికంగా ఉనికిలోలేని భూముల కోసం ఆస్మాన్ జాహి పైగా వారసులు, వారి నుంచి కొనుగోలు చేసినవారు 66 ఏళ్లుగా న్యాయపోరాటం చేయడంపై హైకోర్టు ఆ విధమైన తుది నిర్ణయానికి వచ్చింది. కమిషనర్ ఆఫ్ సెటిల్మెంట్ సర్వే 1977లో ఇచ్చిన నివేదికను తోసిపుచ్చుతున్నట్టు వెల్లడించింది. 2022లో నియమితులైన కమిషనర్ కమ్ కోర్టు రిసీవర్ సమర్పించిన రిపోర్టు ప్రకారం ఆయా గ్రామాల్లో పిటిషనర్లు చెబుతున్న భూములు లేవని గుర్తు చేసింది. లేని భూముల కోసం ఇనేళ్లుగా లిటిగేషన్ కొనసాగడంపై విస్మయాన్ని వ్యక్తం చేసింది. క్షేత్ర స్థాయిలో భూములే లేనప్పుడు వాటిపై 66 ఏళ్ల కిత్రం అంటే 1958 ఏడాది నాటి కేసులో విచారణ కొనసాగింపు అవసరం లేదని వెల్లడించింది. పిటిషన్‌పై విచారణను మూసేస్తున్నట్టు ప్రకటించింది. 1977 ఏడాదిలో కమిషనర్ ఆఫ్ సెటిల్మెంట్ సర్వే రిపోర్టు మేరకు జారీ చేసిన ఫైనల్ డిక్రీ చెల్లదని చీఫ్ జస్టిస్ ఆలోక్ ఆరాధే, జస్టిస్ ఎస్ వి శ్రవణ్ కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ ఇటీవల తీర్పు చెప్పింది.



#### ఏం జరిగిందంటే..

నవాబ్ మొయిన్-దౌలా బహదూర్, అస్మాన్ జహ్ బహదూర్‌ల చట్టపరమైన వారసుల్లో, కుటుంబ మాతృక ఆస్తులపై రాయదుర్గ్, షంషిగుడాల్లో అనేక మక్తాలు ఉన్నాయి. మాతక అస్తులకు సంబందించి భాగపరిష్కారానికి సుల్తానా జహాన్ బేగం 1953లో సిటీ సివిల్ కోర్టులో కేసు వేశారు. ఆ తర్వాత ఈ వివాదం 1958లో హైకోర్టుకు చేరింది. రాజీ డిక్రీ ద్వారా 1950 ఏప్రిల్‌లో ప్రిలిమనరీ డిక్రీ జారీ కూడా వెలువడింది. ప్రిలిమనరీ డిక్రీ అమలు చేయాలని కోరుతూ రాజా కిషన్‌దాస్, నవాబ్ సలీం ఖాన్‌లు కమిషనర్/ రిసీవర్లుగా నియమితులయ్యారు. 1959 ఏప్రిల్ 6న ప్రిలిమినరీ డిక్రీ జారీ సూట్‌లోని ఆస్తుల వ్యవహారాలను పరిశీలించేందుకు కమిషనర్ల నియామకం జరిగింది. ఏడాదికి పొడిగిస్తూ వచ్చారు. 230 నుంచి 254 వరకు 25 గ్రామాల్లోని సుమారు 320 ఎకరాల అస్తులు రెవెన్యూ శాఖ వివాదంలో ఉన్నాయి. ఇవి ప్రభుత్వం నుంచి విడుదలై ఆస్మాన్ జాహి పైగాకు చెందినప్పుడు వాటిని రిసీవర్లు తమ భాగాలను పంపిణీ చేయాలన్నది రాజీ డిక్రీ సారాంశం. దీనిపై దాఖలైన పిటిషన్‌లో 1968 నుంచి ఒకటి తర్వాత మరొకటి చొప్పుడు అప్లికేషన్లు దాఖలౌతూ వచ్చాయి. దీనిపై ప్రాదమిక డిక్రీ ఆధారంగా తుది డిక్రీ జారీకి 2012 డిసెంబరు 20న జిల్లా మాజీ జడ్జీలు మహ్మద్ బాండే అలీ, కె.అజిత్ సింహారావులను రిసీవర్ కమ్ కమిషనర్స్‌గా హైకోర్టు నియమించింది. నివేదిక సమర్పించాలన్న ఆదేశాల మేరకు 2023 జులై 6వ తేదీన కమిషనర్ సమర్పించిన నివేదికలో అందుబాటులో ఉన్న భూముల పంపిణీ జరిగిందనీ, 230 నుంచి 251 వరకు ఉన్న 25 మక్రాల భూములు ప్రభుత్వం నుంచి విడుదల కాలేదని పేర్కొన్నారు. 1977 నాటి రిసీవర్ నివేదిక మేరకు రాయదుర్గ్ పైగా, షంషీగూడ పైగా గ్రామాల భూములకు తుది డిక్రీ జారీ అయినట్టు కూడా పేర్కొన్నారు. వాస్తవాలను పరిశీలించకుండా నివేదిక జారీ అయ్యిందన్నారు.

#### వాదప్రతివాదనలు

1977 నివేదిక ఆధారంగా ఫైసల్ డిగ్రీ జారీ అయిందనీ, ఆస్మాన్ జాహి వారసుల నుంచి భూములు కొనుగోలు చేశామనీ, వాటిని తమకు అప్పగించాలని కోరుతూ ఇతరులు కూడా పిటిషన్లు వేశారు. సీసీఎల్ఏ ప్రొసీడింగ్స్, కోర్టు ఉత్తర్వులను పరిశీలించకుండా రిసీవర్ సమర్పించిన నివేదిక చెల్లదన్నారు. రిసీవర్ నివేదిక ఆధారంగా హైకోర్టు, సుప్రీం కోర్టుల తీర్పులు చెల్లవనడం సబబు కాదన్నారు. ప్రిలిమనరీ డిక్రీలో పేర్కొన్న ప్రకారం ఆస్తులను భాగ పరిష్కారం చేయాలే గానీ పరిధిని అతిక్రమించి రిసీవర్ భూములు లేవనడం చెల్లదన్నారు. ప్రభుత్వం తరపున అదనపు అడ్వొకేట్ జనరల్ ప్రతివాదన చేస్తూ జాగీర్ రద్దు అయినందున భూములన్నీ ప్రభుత్వానివేనని చెప్పారు. కొందరు మోసపూరితంగా భూముల్ని పొందాలనే ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరారు.

#### లేని భూమి కోసం 66 ఏళ్లుగా లిటిగేషన్

వాదనల అనంతరం హైకోర్టు, 1959 ఏప్రిల్ 8న ప్రాథమిక డిక్రీలోని 230 నుంచి 254 వరకు ఆస్మాల్ జాహి పైగాకు అనుకూలంగా విడుదల చేసినట్టు లేదని తేల్చింది. కమిషనర్ ఆఫ్ సెటిల్మెంట్ సర్వే మక్తా భూములను రిలీజ్ చేస్తూ 1977 డిసెంబరు 30న ఇచ్చిన ఉత్తర్వులు ఉన్నాయని పిటిషనర్లు చెబుతున్నప్పటికీ, 230 నుంచి 251 వరకు విస్తీర్ణం ఎంతో చెప్పలేదని ఆక్షేపించింది. 1977 నివేదిక ద్వారా విడుదలైందనే పిటిషనర్ల వాదనలకు అనుగుణంగా ఆధారాలు చూపలేదని తప్పుపట్టింది. నిజంగానే 1977లో విడుదలైతే భూముల్ని ఎందుకు స్వాధీనం చేసుకోలేదో పిటిషనర్ల నుంచి వివరణ లేదని పేర్కొంది. ప్రభుత్వం నుంచి భూములు విడుదలైతేనే భాగ పరిష్కారానికి ఆస్కారం ఉంటుందనీ, ఇక్కడి కేసులో ప్రభుత్వం నుంచి భూమి విడుదల కానప్పుడు భాగ పరిష్కారానికి తావే ఉండదని స్పష్టం చేసింది. ఉనికిలో లేని భూముల కోసం 66 ఏళ్లుగా లిటిగేషన్‌ను కొనసాగించారని వ్యాఖ్యానించింది. కక్షిదారులకు చట్టప్రకారం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టేందుకు సీఎస్ 7/1958 పిటిషన్‌పై విచారణను మూసేస్తున్నట్టు తీర్పులో పేర్కొంది.

### బతుకమ్మకుంట భూమి వివాదంలో జోక్యానికి హైకోర్టు నిరాకరణ

**సివిల్ కోర్టులో తేల్చుకోవాలని సూచన**

హైదరాబాద్, బాగ్ అంబర్‌పేటలోని ఏడు ఎకరాలు బతుకమ్మకుంట భూమి అంటున్నది వాస్తవం కాదనీ, అది మైదాన భూమనీ, తనదేనని పేర్కొంటూ ఆదే ప్రాంతానికి చెందిన సుధాకర్‌రెడ్డి దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. ఈ నెల మొదటి వారంలో సింగిల్ జడ్జి కూడా ఆయన పిటిషన్‌ను కొట్టేశారు. భూమికి చెందిన ఆధారాలు, రెవెన్యూ రికార్డుల్లో పేర్లు వంటివి చూపలేదనీ, అయినా సివిల్ వివాదంపై సివిల్ కోర్టును ఆశ్రయించాలనీ, నేరుగా హైకోర్టులో పిటిషన్ వేయడానికి వీల్లేదని తీర్పు చెప్పారు. దీనిపై అప్పీల్ పిటిషన్ వేయగా, సింగిల్ జడ్జి తీర్పులో జోక్యం చేసుకోలేమని ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే ఆధ్వర్యంలోని ద్విసభ్య ధర్మాసనం తీర్పు చెప్పింది

# వేగంగా కోలుకుంటున్నారు

- సైఫ్ అలీ ఖాన్ ఆరోగ్యంపై డాక్టర్లు
- దాడి వెనుక ఏ అండర్ వరల్డ్ ముఠా లేదు దొంగతనమే లక్ష్యమన్న మహారాష్ట్ర మంత్రి

**ముంబయి :** గురువారం తన ఇంట్లో దుండగుడి కత్తిపోట్లకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ ఆరోగ్యం ప్రస్తుతం బాగుందని, చాలా వేగంగా కోలుకుంటున్నారని డాక్టర్లు శుక్రవారం తెలిపారు. రెండు మూడు రోజుల్లో ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ చేసే అవకాశం వుందని చెప్పారు. ఆయన ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు డాక్టర్ల బృందం నిశితంగా పర్యవేక్షిస్తున్నందని, తాము అనుకున్నట్లుగానే ఆయన చాలా వేగంగా కోలుకుంటున్నారని ఇదే పరిస్థితి కొనసాగితే త్వరలోనే ఇంటికి పంపించేస్తామని లీలావతి ఆస్పత్రి న్యూరోసర్జన్ డాక్టర్ నితిన్ డాంగే తెలిపారు. ఇంటెన్సివ్ కేర్ నుంచి ఆయనకు స్పెషల్ రూమ్‌కు కూడా తరలించినట్టు చెప్పారు. చేతిపై, మెడపై, వెనుక వెన్నెముకపై మూడు గాయాలయ్యాయని చెప్పారు. మరో 2 మి.మీ లోతుకు కత్తి వెళ్ళి వున్నట్లైతే ఇంకా తీవ్రంగా గాయమయ్యేదని, అప్పుడు పరిస్థితి కొంచెం క్లిష్టమయ్యేదని డాక్టర్ వ్యాఖ్యానించారు. కాసేపు నడిపించామని, ఆయన కూడా నడవడానికి సౌకర్యంగానే ఫీలయ్యారని చెప్పారు. అయితే ఆయన బెడ్‌రెస్ట్‌లో వుండడం మంచిదని సూచించినట్లు చెప్పారు. అందుకే సందర్శకులపై కూడా ఆంక్షలు పెట్టినట్లు చెప్పారు.



**ముందుగానే ఇంట్లో నక్కాదా ?**

సైఫ్ ఇంట్లో దొంగతనానికి వచ్చిన వ్యక్తి తనకు కోటి రూపాయిలు కావాలన్నాడని ఇంట్లో వుండే ఆయా ఎలియమ్మా ఫిలిప్ పోలీసులకు తెలిపారు. ఆగంతకుడు బలవంతంగా ఇంట్లోకి చొరబడినట్లు కనిపించలేదని బహుశా దొంగతనం కోసమే అంతకుముందే ఇంట్లోకి చొరబడి దాక్కుని వుండవచ్చని భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సైఫ్ రెండో కొడుకు జహంగీర్‌ను పడుకోబెట్టి ఆ రూమ్‌లోనే తానూ పడుకున్నానని, రాత్రి 2గంటల సమయంలో శబ్దాలు వినిపించాయని, నిద్రపోతున్న పిల్లాడి వద్దకు ఒక వ్యక్తి రావడంకనిపించిందని, వెంటనే భయంతో పెద్దగా కేకలు వేశానని, పిల్లాడిని గట్టిగా పట్టుకుని ఆ వ్యక్తిని అవతలకు నెట్టివేశానని ఆయా చెప్పారు.

**ఏ అండర్ వరల్డ్ ముఠా కుట్ర లేదు**

ఈ దాడి వెనుక ఏ అండర్ వరల్డ్ ముఠా కుట్ర లేదని, కేవలం దొంగతనానికి పాల్పడాలన్న ఉద్దేశ్యంతోనే ఇదంతా జరిగిందని మహారాష్ట్ర మంత్రి యోగేష్ కదమ్ తెలిపారు. ప్రస్తుతం పోలీసుల అదుపులో వున్న అనుమానితుడు కూడా ఏ ముఠాకు చెందిన వాడు కాదన్నారు. ప్రాథమిక విచారణలో ఈ విషయాలు తేలాయంటూ పూనేలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. తనకు బెదిరింపులు వస్తున్నాయని సైఫ్ కూడా ఇంతవరకు ఎలాంటి సమాచారం పోలీసులకు ఇవ్వలేదని చెప్పారు.

### చర్లపల్లి టెర్మినల్ స్టేషన్‌లో ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీకి స్టాల్ కేటాయింపు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

చర్లపల్లి రైల్వే టెర్మినల్ స్టేషన్‌లో ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సభ్యులకు 'వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్' స్టాల్, ట్రాలీ స్టాండ్‌ను కేటాయించినట్టు దక్షిణ మధ్య రైల్వే శుక్రవారంనాడొక పత్రికా ప్రకటనలో తెలిపింది. ఈ స్టాల్‌ను ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీకి చెందిన వ్యక్తులు నిర్వహిస్తారనీ, స్నాక్స్, జూట్ బ్యాగ్‌లు, సబ్బులు సహా చేతితో తయారు చేసిన పలు ఉత్పత్తులను వీరు విక్రయిస్తారని వివరించారు. ట్రాన్స్‌జెండర్ ఎంటర్‌ప్రెన్యూర్ జాస్మిన్ ఈ స్టాల్‌ను ప్రారంభించారు. దీనివల్ల తమ కమ్యూనిటీకి ఆత్మవిశ్వాసం, స్వయం శక్తి పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు లభించడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్‌జైన్ అన్నారు. ప్రయాణీకుల అవసరాలకు ఈ స్టాల్ ఉపయోగపడుతుందని చెప్పారు.


# ఢిల్లీ ఓటర్ల జాబితాలో అవకతవకలపై దర్యాప్తు చేపట్టాలి

**ఎన్నికల కమిషన్‌కు మాజీ ప్రభుత్వ కార్యదర్శి ఈఏఎస్ శర్మ లేఖ**

**న్యూఢిల్లీ :** ఢిల్లీలో ఓటర్ల జాబితాలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఆరోపణలు చేసిన నేపథ్యంలో వాటిపై అత్యవసరంగా దర్యాప్తు జరపాలని ప్రభుత్వ మాజీ కార్యదర్శి, సామాజిక కార్యకర్త ఈఏఎస్ శర్మ కోరారు. ఈ మేరకు ఆయన ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌కు ఒక లేఖ రాశారు. దర్యాప్తు వల్ల మాత్రమే ఇటువంటి ఆరోపణల వెనుక గల వాస్తవాలు బయటపడతాయని అన్నారు. ఇటువంటి అవకతవకలు ఏమైనా జరిగాయంటే ఎన్నికల కమిషన్‌పై ప్రజలు పెట్టుకున్న విశ్వాసాన్ని తీవ్రంగా ఉల్లంఘించడమే అవుతుందని ఆ లేఖలో శర్మ పేర్కొన్నారు. ఆప్ చేసిన ఆరోపణలను ఎన్నికల కమిషన్ ఇప్పటికే కొట్టిపారేసింది. ఆప్ నేత సంజయ్ సింగ్ వెల్లడించిన సమాచారంలో ఏదైనా నిజముందని తేలినట్టైతే, అందుకు బాధ్యులైన వారిపై సంబంధిత ఎన్నికల చట్టాలు, భారత న్యాయ సంహిత నిబంధనల కింద కచ్చితంగా చర్యలు తీసుకోవాల్సి వుందని శర్మ పేర్కొన్నారు. ఆప్ నేత, ఎంపీ సంజయ్ సింగ్ నాలుగు రోజుల క్రితం ఈ ఆరోపణలు చేశారు. ప్రజా జీవితంలో బాధ్యతాయుతమైన స్థానాల్లో వున్న అనేకమంది, మరికొందరి ప్రోద్బలంతో ఢిల్లీ ఓటర్ల జాబితాలో



అనేక ఎంట్రీలను తప్పుగా చేర్చారని సంజయ్ సింగ్ ఆరోపించారు. ఇలా పట్టుబట్టి చేర్పించిన వారందరూ కూడా ఒకే పార్టీ బీజేపీకి చెందినవారని ఆయన పేర్కొన్నారు. ఈ ఆరోపణలు తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్నాయని శర్మ ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు అవకతవకలు, అవినీతి చోటు చేసుకోవడం నిజమేనని నిర్ధారించబడినట్లైతే మన ఎన్నికల వ్యవస్థపై అది తీవ్రమైన ప్రభావం చూపుతుందని శర్మ పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణా బాధ్యతలు చూసే అందరి విశ్వసనీయత దెబ్బతింటుందన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వచ్చే నెలలో పదవీ విరమణ చేయనున్నారని తెలిసిందని, ఆయన రిటైరైన తర్వాత కొన్ని నెలల పాటు హిమాలయాల్లో గడపాలని, తనను తాను పరిశుద్ధుడిని (డీ టాక్స్‌పై) చేసుకోవాలని భావిస్తున్నట్లు ఒక వార్తను తాను చదివానని శర్మ ఈ సందర్భంగా ఆ లేఖలో గుర్తు చేసుకున్నారు. ఆయన అలా చేయాలనుకోవడాన్ని తాను స్వాగతిస్తానన్నారు. సంజయ్ సింగ్ చేసిన ఆరోపణలపై ఎన్నికల కమిషన్ ఇప్పటికే కూలంకషంగా దర్యాప్తునకు ఆదేశించి వుంటుందని భావిస్తున్నట్లు శర్మ పేర్కొన్నారు. అలా జరగకపోతే ఎన్నికల కమిషన్ విశ్వసనీయతతో పాటు ఆ కార్యాలయంలో పనిచేసే సీనియర్ అధికారులందరి విశ్వసనీయత కూడా దెబ్బతింటుందని శర్మ పేర్కొన్నారు. ఎంతకైనా తెగించి ఎన్నికల్లో గెలుపొందాలనుకునే పార్టీకి ఎన్నికల్లో పాల్గొనే బృహత్తర బాధ్యతను అప్పగించరాదని వ్యాఖ్యానించారు. ఒకవేళ ఎవరైనా ఇలాంటి అవకతవకలకు పాల్పడినా వారిని ఉపేక్షిస్తున్నామంటే ఎన్నికల కమిషన్ వ్యవస్థపై ప్రజలు పెట్టుకున్న విశ్వాసాన్ని ఉల్లంఘించినట్లే అవుతుందని శర్మ తన లేఖలో స్పష్టం చేశారు.



### ప్రజల దృష్టిని మళ్లించేందుకే రైతు దీక్ష

- బీఆర్ఎస్‌పై జీవన్‌రెడ్డి ఫైర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను అమలు చేయనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నదని ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఆ పార్టీ నేతలు రైతు దీక్ష చేపడుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సీఎల్పీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్ ఒకవైపు విచారణ ఎదుర్కొంటూనే...ఇంకోవైపు జడ్జి దగ్గరకు విచరణకు సిద్ధం అంటున్నారని ఎద్దేవా చేశారు. తమ దీక్ష వల్లే ప్రభుత్వం రైతు భరోసా ఇచ్చిందని చెప్పుకునేందుకు ఆ పార్టీ నేతలు తాపత్రాయపడుతున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ రైతు రుణమాఫీ గురించి మాట్లాడలేదని గుర్తు చేశారు.

ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి కేటీఆర్ ఈడీ విచారణానంతరం అడ్డగోలు ఆరోపణలు చేశారని తెలిపారు. కేటీఆర్ చేసిన తప్పులు బయటపడుతుంటే, అక్కసుతో సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కక్షపూరితంగా రేవంత్‌పై ఎన్ని కేసులు పెట్టిన ఆయన ధైర్యంగా ఎదుర్కొన్నారే తప్ప కేటీఆర్‌లా భయపడలేదని గుర్తు చేశారు. ఇప్పటికైనా కేటీఆర్ తన తీరు మార్చుకుని, విచారణకు సహకరించాలని ఆయన సూచించారు.

# పెరిగిన రష్యా చమురు ఉత్పత్తులు

**ఏడాదిలోనే అత్యధిక స్థాయికి • బ్లూమ్‌బెర్గ్ వెల్లడి**




**మాస్కో :** గత వారం అమెరికా.. రష్యా ఇంధన రంగంపై కొత్త ఆంక్షలు విధించినప్పటికీ శుద్ధి చేసిన రష్యా ఇంధన ఎగుమతులు దాదాపు ఒక సంవత్సరంలో అత్యధిక స్థాయికి చేరుకున్నాయని బ్లూమ్‌బెర్గ్ వార్తా సంస్థ వివరించింది. జనవరి మొదటి పది రోజుల్లో రష్యా పెట్రోలియం ఉత్పత్తుల సముద్ర రవాణా 11 నెలల గరిష్ట స్థాయికి చేరుకుందనీ, అది సగటున రోజుకు 2.5 మిలియన్ బ్యారెళ్లు (బీపీడీ) అని విశ్లేషణ సంస్థ వోర్టెక్సా డేటాను ఉటంకిస్తూ బ్లూమ్‌బెర్గ్ పేర్కొన్నది. డిసెంబర్ రోజువారీ సగటుతో పోలిస్తే ఈ పెరుగుదల 12 శాతంగా ఉందనీ, గతేడాది ఫిబ్రవరి తర్వాత ఇది అత్యధిక స్థాయిని సూచిస్తుందని సదరు వార్తా సంస్థ వివరించింది. బ్రిటన్‌తో సమన్వయం చేసుకుని అమెరికా గత వారం రష్యాపై సరికొత్త ఆంక్షలు విధించింది. ఈ ఆంక్షలు రష్యాలోని ప్రధాన చమురు కంపెనీలైన గాజ్‌ప్రోమ్ నెఫ్ట్, సుర్గుట్నెఫ్టెగాస్‌లను, అలాగే పాశ్చాత్య ఆంక్షలను ధిక్కరించి రష్యన్ చమురును రవాణా చేయడానికి ఉపయోగించిన డజన్ల కొద్దీ నౌకలను (వీటిని అమెరికా 'షాడో ఫ్లీట్'గా అభివర్ణించింది) లక్ష్యంగా చేసుకున్నాయి.

ఈ ఆంక్షలను రష్యా ఖండించింది. వాటిని 'చట్టవిరుద్ధం' అని పేర్కొన్నది. క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ ఇవి ప్రపంచ ఇంధన మార్కెట్లను అస్థిరపరచవచ్చని హెచ్చరించారు. తాజా రౌండ్ ఆంక్షలు రష్యన్ వాణిజ్యంలో పాల్గొన్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న 180 కంటే ఎక్కువ ట్యాంకర్లను లక్ష్యంగా చేసుకున్నాయి. ప్రధానంగా ముడి చమురు రవాణాపై దృష్టి సారించాయి. అయితే, జనవరి 1 నుంచి 10 మధ్య ఎగుమతి చేయబడిన పెట్రోలియం ఉత్పత్తులలో కేవలం నాలుగు శాతం మాత్రమే ఆంక్షలు విధించబడిన ట్యాంకర్ల ద్వారా రవాణా చేయబడ్డాయని వోర్టెక్సా డేటాలో రికార్డ్ అయింది. ఇంతకు మించి ఈ నౌకల ప్రయాణాలలో ఎటువంటి విచలనం జరగలేదని బ్లూమ్‌బెర్గ్ వివరించింది.

రష్యా పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతుల్లో ఇటీవలి పెరుగుదల ప్రధానంగా డీజిల్, ఇంధన చమురు ఎగుమతుల పెరుగుదల కారణంగా ఏర్పడిందని బ్లూమ్‌బెర్గ్ పేర్కొన్నది. డిసెంబర్‌లో ఇంధన ఎగుమతుల నుంచి వచ్చే ఆదాయాలు ముడి చమురు ఆదాయాల క్షీణతను మించిపోయాయనీ, దీనికి పెరుగుతున్న గ్యాసోలిన్ ప్రవాహాలు, మార్కెట్‌లో వాటి ధరల పెరుగుదల కారణమని అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఈఏ)ను ఉటంకిస్తూ బ్లూమ్‌బెర్గ్ చెప్పింది. రష్యా శుద్ధి చేసిన ఇంధన ఎగుమతుల్లో దాదాపు 40 శాతం ఉన్న డీజిల్, గ్యాసోలిన్ ఎగుమతులు డిసెంబర్ స్థాయిల నుంచి 17 శాతం పెరిగి 1.08 మిలియన్ బీపీడీలకు చేరుకున్నాయి. ఇది గత ఫిబ్రవరి తర్వాత అత్యధికం. బాల్టిక్ ఓడరేవుల నుంచి వచ్చే ఎగుమతులు 50 శాతానికి పైగా పెరిగాయి. ఇది వృద్ధికి దోహదపడిందని డేటా చూపించింది. ఇంధన చమురు ప్రవాహాలు కూడా పెరిగాయి. అవి 792,000 బీపీడీలకు చేరుకున్నాయి. ఇది 19 శాతం పెరిగి, జులై, 2023 తర్వాత అత్యధిక స్థాయికి చేరుకున్నది. ఆఫ్రికాకు ఎగుమతి అయిన రష్యా చమురు ఉత్పత్తులు అత్యంత గణనీయమైన పెరుగుదలను చూశాయి.

### నార్కోటిక్ డ్రగ్ టెస్ట్ చేయించుకోవాలి

- కేటీఆర్‌కు లింగం యాదవ్ సూచన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మాజీ మంత్రి కేటీఆర్ ముందుగా నార్కోటిక్ డ్రగ్ టెస్ట్ చేయించుకోవాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ లింగం యాదవ్ సూచించారు. తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి లైడిటెక్ట్ టెస్ట్‌కు వస్తారని తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కేటీఆర్ రైతుల పేరు మీద మరొక్కసారి దొంగ దీక్ష చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఆయనకు రైతులు ఏనాడూ గుర్తుకురాలేదని చెప్పారు. అధికారం కోల్పోయాక అన్నదాతలు గుర్తుకొస్తున్నారని ఎద్దేవా చేశారు. పార్ములా ఈ కార్ రేసులో ఏసీబీ, ఈడీ విచారణ జరుగుతున్నదనీ, త్వరలో కేటీఆర్ జైలుకు పోవడం ఖాయమని హెచ్చరించారు. కేంద్రంలోని బీజేపీ సర్కారు తెచ్చిన నల్ల చట్టాలకు బీఆర్ఎస్ మద్దతు పలిందని విమర్శించారు.

### అల్ ఖదీర్ ట్రస్టు కేసులో ఇమ్రాన్ దంపతులకు జైలు

**న్యాయవ్యవస్థ ప్రతిష్ట దిగజారిందన్న పిటిఐ నేత**

**ఇస్లామాబాద్ :** దాదాపు 19 కోట్ల పౌండ్లకు పైగా అవినీతి చోటు చేసుకుందన్న అల్ ఖదీర్ ట్రస్టు కేసులో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, ఆయన భార్య బుష్రా బీబీలను పాకిస్తాన్ కోర్టు దోషులుగా నిర్ధారించింది. వారిరువురికి వరుసగా 14 ఏళ్లు, ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. వివిధ కారణాల వల్ల ఇప్పటివరకు ఈ కేసులో తీర్పును మూడుసార్లు వాయిదా వేస్తూ వచ్చారు. శుక్రవారం అవినీతి నిరోధక న్యాయస్థానం న్యాయమూర్తి నాజిర్ జావేద్ రాణా తీర్పు చెబుతూ జైలుశిక్షలతో పాటు ఖాన్‌కు 10 లక్షల రూపాయలు, బుష్రా బీబీకి 5లక్షల రూపాయలు జరిమానా విధించారు. జరిమానా చెల్లించడంలో విఫలమైతే మరో ఆరుమాసాలు ఖాన్, మరో మూడు మాసాలు బీబీ అదనంగా జైలుశిక్షను అనుభవించాల్సి వుంటుంది. వారు ఏర్పాటు చేసిన అల్ ఖదీర్ యూనివర్శిటీ భూమిని జప్తు చేసుకోవాల్సిందిగా కూడా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఖాన్ ఇప్పటికే జైల్లో వుండగా, బుష్రాను కోర్టులోనే అరెస్టు చేశారు. ఈనాటి తీర్పుతో దేశంలో న్యాయ వ్యవస్థ ప్రతిష్ట దిగజారిందని ఖాన్ విమర్శించారు. తాను లాభపడింది లేదని, ప్రభుత్వం కోల్పోయింది లేదని వ్యాఖ్యానించారు. ఖాన్, బీబీలతోపాటు మరో ఆరుగురిపై నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో కేసు దాఖలు చేయగా, మిగిలిన వారందరూ దేశం వీడి వెళ్లడంతో వీరిద్దరిపైనే విచారణ జరిగింది. ఈ కేసులో దేశ ఖజానాకు ఐదు వేల కోట్ల రూపాయలు (19 కోట్ల పౌండ్లు) నష్టం జరిగిందని అకౌంటబిలిటీ బ్యూరో నేరాభియోగాన్ని మోపింది.

### విత్తనాలపై జాగ్రత్తగా వ్యవహరించండి

- కంపెనీలకు వ్యవసాయ కమిషన్ సూచన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వరితోపాటు ఇతర పంటల విత్తనాలపై సీడ్ కంపెనీలు జాగ్రత్తగా వ్యవహరించాలని వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సూచించింది. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్‌లో ఆయా విత్తన కంపెనీలతో కమిషన్ భేటీ అయ్యారు. సమావేశంలో రైతు కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి, సభ్యులు కేవీఎస్ రెడ్డి, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, భవానీ రెడ్డి, రాములు నాయక్, గడుగు గంగాధర్, సీడ్ కార్పొరేషన్ చైర్మెన్ అన్వేష్‌రెడ్డి, సీడ్ కంపెనీల ప్రతినిధులు, వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు ఉన్నారు. రాష్ట్రంలో నకిలీ విత్తనాలతో రైతులు ఏ విధంగా నష్టపోతున్నారో, వాటిని అరికట్టడంలో సీడ్ కంపెనీల భాగసామ్యం కావాలని ఆయన కోరారు.